

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00


సంపుటి: 16 సంచిక: 150

ఆదివారం 20-8-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



22 YEARS OF RECOGNITION
HALLMARK
CMR
JEWELLERY
For your golden moments !
#YourFamilyJeweller
Subha
SRAVANAM
లక్ష్మీ కాసులు
లభించును
*T&C Apply
గ్రాము బంగారంపై
₹250*
వరకు తగ్గింపు
*కొద్ది రోజులు మాత్రమే
శుభకరమైన శ్రావణానికి
సాంప్రదాయ ఆభరణాల శ్రేణి
3% నుండి
బంగారు ఆభరణాలపై V.A.
సిల్వర్ రెగ్యులర్ ఆర్టికల్స్ పై
తరుగు మజూరీ లేదు
Avail The Lowest Gold Rate In Town
Explore Our Exclusive Collection Of Wedding Jewellery
+91 63097 98686
CUSTOMER CARE
916 22 CARAT
18K GOLD
LOW V.A.
HALLMARK GOLD
Shop Online Now
cmrjewellery.com
cmrjewelleryindia
cmrjewellery
Stores Across Andhra Pradesh & Telangana


'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్య్రానికి అర్థం లేదు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం   వెల: ₹ 7.00   సంపుటి: 16   సంచిక: 150

SUNDAY Special   ఆదివారం 20-8-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ఆర్చరీలో 'డబుల్' ధమాకా

ప్రపంచకప్ స్టేజ్–4 ఆర్చరీ ఈవెంట్ కాంపౌండ్ టీమ్ విభాగంలో భారత పురుషుల, మహిళల జట్లు స్వర్ణ పతకాలతో మెరిశాయి. ఏపీ స్టార్ ఆర్చర్ జ్యోతి సురేఖ అంతర్జాతీయ పోటీల్లో పతకాల 'ఫిఫ్టీ' పూర్తి చేసుకుంది.

- వివరాలు 10లో



సంపద కరిగిపోతోంది

అగ్రరాజ్యం అమెరికా సహా ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నాయి. ప్రపంచ దేశాల్లో సంపద హరించుకుపోతూ ఉంటే భారత్‌లో సంపద పెరుగుతోంది.

- వివరాలు 6లో



ఛత్తీస్‌గఢ్‌లో ఆప్ 'గ్యారంటీ కార్డు'

ఛత్తీస్‌గఢ్‌లో పాగా వేయడానికి ఆప్ ప్రయత్నాలు ప్రారంభించింది. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ 10 ఉచిత పథకాలను ప్రకటించారు.

వివరాలు 6లో ▸



తైవాన్ చుట్టూ 'చైనా'

తైవాన్ చుట్టూ చైనా సైనిక విన్యాసాలు చేపట్టింది. శనివారం యుద్ధ విమానాలు, నౌకల్ని మోహరించింది.

వివరాలు 6లో ▸



లద్దాఖ్‌లో బైక్‌పై రాహుల్

కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ తొలిసారి లద్దాఖ్ వెళ్లారు. అక్కడి నుంచి బైక్‌పై పాంగోంగ్ సరస్సుకు చేరుకున్నారు.

వివరాలు 6లో ▸



వాషింగ్టన్‌లో కార్చిచ్చు బీభత్సం

వాషింగ్టన్‌లోని స్పోకాన్‌లో మొదలైన కార్చిచ్చు కొద్ది గంటల్లోనే 3 వేల ఎకరాలను భస్మం చేసింది. భారీగా ఆస్తినష్టం ఏర్పడింది.

వివరాలు 6లో ▸

'పల్లె'కు కొత్త రూపు!

సచివాలయాలు, ఆర్బీకేలు, కొత్త స్కూళ్లు, విలేజ్ క్లినిక్‌లు

అభివృద్ధి ఫలాలు కళ్లజూస్తున్న కుగ్రామాలు, గ్రామాలు

- ఒక్కో కుటుంబానికి రూ.5.85 లక్షల వరకు లబ్ధి
- టీడీపీ పాలిత ఊర్లకూ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు
- 1,850 కుటుంబాలున్న అల్లిపూడిలో అన్ని విధాలా అభివృద్ధి
- పూరిపాకల నుంచి పక్కా ఇంటికి మారుతున్న చంద్రయ్యపాలెం
- 18 కుటుంబాలున్న ఈ ఊరి ప్రజలకు డీబీటీ ద్వారా రూ.91 లక్షల లబ్ధి
- సర్కారు పథకాల ద్వారా పాడి, మేకలు, ఆవులు, ఇతరత్రా ఉపాధి
- ఏటా రెండు మూడుసార్లు ఎమ్మెల్యే సందర్శన
- బుడ్డోడుపాడు 70 ఏళ్ల రోడ్డు కల తీర్చిన సీఎం జగన్
- జనజీవన స్రవంతికి దగ్గరవుతున్న గ్రామీణులు

2లో



అనకాపల్లి జిల్లా చంద్రయ్యపాలెంలో ఇప్పటివరకు స్థానికులు నివాసమున్న గుడిసెలు



చంద్రయ్యపాలెంలోని జగనన్న కాలనీలో చురుగ్గా జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులు

నాలుగేళ్ల క్రితం ఈ ఊళ్లో పక్కా ఇల్లు అంటే తెలీదు

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలోని పాతమల్లంపేట పంచాయతీలో 18 గిరిజన కుటుంబాలు మాత్రమే ఉన్న కుగ్రామం చంద్రయ్యపాలెం. ఇక్కడి ప్రజలకు నాలుగేళ్ల క్రితం వరకు పక్కా ఇల్లు ఎలా ఉంటుందో తెలియదు. పేదరికానికి మారుపేరుగా ఉన్న వీరు పగలంతా కాయకష్టం చేయడం, కొద్దిపాటి పొలంలో జీడిమామిడి పంట సాగు చేసుకోవడం, రాత్రయితే గుడిసెల్లో బతుకులీడ్చడం.. ఎన్నో తరాలుగా ఇదే వారి జీవన విధానం. గుడిసెల్లోకి వచ్చే విష సర్పాల బారి నుంచి పిల్లలను పంచకు కట్టిన ఊయల్లోనే ఉంచాల్సిన పరిస్థితి. ఇలాంటి ఈ కుగ్రామం పరిస్థితి వైఎస్ జగన్ సీఎం కాగానే ఒక్కసారిగా మారిపోయింది. ఆ 18 కుటుంబాలకు పక్కా ఇళ్లు మంజూరయ్యాయి. అమ్మ ఒడి నుంచి రైతు భరోసా వరకు వివిధ పథకాల ద్వారా ఇప్పటి వరకు రూ.91,40,000 వీరి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ఈ డబ్బుతో గొర్రెలు, మేకలు, పాడి గేదెల పెంపకం చేపట్టి కూలి/ వ్యవసాయానికి అనుబంధంగా ఆదాయం పొందుతున్నారు. వీరి ఇళ్ల వద్దకే రేషన్, 104 ద్వారా వైద్యం అందుతోంది.



కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురంలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల సంబరాలు

'పంచాయతీ' ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయ భేరి

సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో కొనసాగిన ప్రభంజనం

66 సర్పంచ్ పదవుల్లో ఏకగ్రీవాలతో కలిపి 53 చోట్ల వైఎస్సార్‌సీపీ గెలుపు

10 చోట్ల టీడీపీ, ఒక స్థానంలో జనసేన విజయం

రెండు చోట్ల ఎన్నిక వాయిదా..

1,062 వార్డుల్లో 756 ఏకగ్రీవం,

ఎన్నికలు జరిగినవి 243, జరగనివి 63

మొత్తంగా ఏకగ్రీవాలతో కలిపి వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు 810, టీడీపీ 182, జనసేన 7 వార్డుల్లో విజయం

కుప్పం ఆరింటికి ఐదు వార్డుల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల జయకేతనం

ఎన్నిక ఏదైనా ఫ్యాన్ గాలికి ఎదురులేదని మరోసారి రుజువు

సాక్షి, అమరావతి/నెట్‌వర్క్: పంచాయతీ ఉప ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు విజయ దుందుభి మోగించారు. ఎన్నిక ఏదైనా, ఎప్పుడొచ్చినా విజయ పరంపర కొనసాగుతూనే ఉందని మరోమారు రుజువైంది. రాష్ట్రంలో ఫ్యాన్ స్పీడ్‌కు ప్రత్యర్థి పార్టీలు పత్తాలేకుండా పోయాయి. రాష్ట్రంలో మొత్తం 66 గ్రామాల సర్పంచ్ పదవులకు గాను 64 గ్రామాల్లో ఎన్నికలు జరిగాయి. వాటిలో ఏకగ్రీవమైన 30 సర్పంచ్ పదవులు

మిగతా 9వ పేజీలో ▶

ఫ్యాక్ట్ చెక్

అవుకుపై అవాకులేల రామోజీ!

- మీ బాబు వల్లకానిది జగన్ చేశారనేగా మీ ఏడుపు?
- గాలేరు–నగరి అవుకు సొరంగాల్లోని ఫాల్ట్ జోన్‌లో పనులు చేయలేక చంద్రబాబు చేతులెత్తేశారు
- ఒక సొరంగంలో లూప్ ద్వారా కేవలం ఐదారు వేల క్యూసెక్కులే ఆయన తరలించారు
- కానీ, జగన్ అధికారంలోకి వచ్చాక తొలి సొరంగంలో పది వేల క్యూసెక్కులు తరలించేలా అభివృద్ధి
- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రెండో సొరంగం ఫాల్ట్‌జోన్‌లో లైనింగ్‌తో సహా పనులు పూర్తి
- ప్రస్తుత డిజైన్ మేరకు 20 వేల క్యూసెక్కుల తరలింపునకు లైన్‌క్లియర్
- ఇది ఓర్వలేకే ప్రభుత్వంపై రామోజీ దుష్ప్రచారం
- అవుకు వద్ద జంట సొరంగాలను మహానేత వైఎస్సార్ చేపడితే, వాటిని చంద్రబాబు చేపట్టినట్లు తప్పుడు రాతలు

- వివరాలు 3లో ▸

ఉన్నత విద్యపై ఉన్మాదపు రాతలెందుకు?

- విద్యా క్యాలెండర్ గాడి తప్పిందెక్కడ రామోజీ?
- ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే సెట్స్ కౌన్సెలింగ్
- సెంట్రల్ వర్సిటీల ప్రవేశాలూ అప్పుడే అని మరిచిపోయారా?
- జేఈఈ చేరికలు పూర్తయ్యాకే ఆర్‌సెట్ కౌన్సెలింగ్ చేపట్టాలని కూడా తెలియదా?
- సజావుగా జరుగుతున్న ప్రక్రియపై ఈ విష ప్రచారం ఎందుకు?
- విద్యా రంగంలో సంస్కరణలు కనిపించడం లేదా?

- వివరాలు 12లో ▸

మన పిల్లలకు అండగా నిలుద్దాం

అమెరికా నుంచి తెలుగు విద్యార్థులను వెనక్కి పంపిన ఘటనపై సీఎం జగన్ ఆరా

- పూర్తి వివరాలు తెలుసుకోవాలని అధికారులకు ఆదేశం
- విదేశీ వ్యవహారాల శాఖతో చర్చించాలని సూచన
- ఏపీఎన్‌ఆర్టీఎస్ ద్వారా ఇమ్మిగ్రేషన్ సహాయం.. అమెరికా వెళ్లే వారి కోసం హెల్ప్‌లైన్ నంబర్లు
- వెనక్కి పంపిన విద్యార్థులను తిరిగి పంపేలా విదేశాంగ శాఖతో చర్చలు



సాక్షి, అమరావతి: అమెరికా వెనక్కు పంపిన భారతీయ విద్యార్థుల్లో కొంత మంది తెలుగు విద్యార్థులూ ఉన్నారనే విషయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఆరా తీశారు. ఆ విద్యార్థుల పూర్తి వివరాలు తెలుసుకుని, వారికి అండగా నిలవాలని సీఎంవో అధికారులను ఆదేశించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో కలిసి ఈ అంశంపై దృష్టి పెట్టాలని సూచించారు. అమెరికాలో ఇమ్మిగ్రేషన్ సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్ర విద్యార్థుల కోసం సీఎం ఆదేశాల మేరకు.. ప్రభుత్వం వేగంగా స్పందించి పలు కీలక నిర్ణయాలు తీసుకొంది. విదేశాంగ శాఖతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా

మిగతా 2వ పేజీలో ▶

భారత్ ఒక ఆదర్శ ప్రయోగశాల

"ప్రాచీన సంప్రదాయాల నుంచి లేటెస్ట్ టెక్నాలజీ వరకు.. ప్రతి ఒక్కరికీ అవసరమైనవి భారత్‌లో ఉన్నాయి. అనేక సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనేందుకు భారత్ ఒక ఆదర్శ ప్రయోగశాల. ఇక్కడ విజయవంతమైన పరిష్కారాన్ని ప్రపంచంలో ఎక్కడైనా సులభంగా అన్వయించుకోవచ్చు.

– జీ20 డిజిటల్ ఎకానమీ వర్కింగ్ గ్రూప్ మంత్రుల సమావేశంలో ప్రధాని మోదీ



- వివరాలు 6లో ▸

80% సబ్సిడీపై విత్తనాలు



కృష్ణా జిల్లా పెనుమల్లి ఆర్బీకేలో సబ్సిడీపై రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేస్తున్న సిబ్బంది

- కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల్లో వరి విత్తనాలు
- రాయలసీమలో అపరాలు, చిరుధాన్యాలు జోరుగా పంపిణీ
- రూ.98.92 కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం.. రైతులను ఆదుకునేందుకు అన్ని చర్యలు

2లో

లోయలో పడిన ఆర్మీ వాహనం..

9 మంది సైనికులు మృతి



లేహ్ నుంచి నియోమా వెళ్తున్న ఆర్మీ వాహనం కియారి సమీపంలో అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 9 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోగా.. ఒకరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు.

- వివరాలు 6లో ▸

అతివలకు తలవంచిన కిలిమంజారో!



కిలిమంజారోపై భారత జెండాతో పర్వతారోహకురాలు సత్తి లక్ష్మి

కాకినాడ మహిళలు 19,341 అడుగుల ఎత్తు గల కిలిమంజారో పర్వతాన్ని 7 రోజుల్లో అధిరోహించారు. ఈ ఘనతను సాధించిన సత్తి లక్ష్మి, కోనేరు అనిత, వాడకట్టు పద్మజ, శ్రీశ్యామల, స్రవంతి చేకూరిలను పలువురు ప్రముఖులు అభినందించారు.

- వివరాలు 3లో ▸

స్వర్ణంతో పారిస్ ఒలింపిక్స్‌కు మేహులి



భారత యువ షూటర్ మేహులి ఘోష్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పసిడి పతకంతో మెరిసింది. అజర్‌బైజాన్‌లో జరుగుతున్న ఈ టోర్నీ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో స్వర్ణం సాధించింది.

- వివరాలు 10లో ▸

ఇదేమీ మాయరోగం!!





మంచి పథకంపై మాయదారి రాతలు

ఆరోగ్యశ్రీ కష్టాల్లో ఉందంటూ రామోజీ అసత్య కథనం

- ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తుంటే నిందలా?
- రామోజీ ఇష్టుడు బాబు హయాంలోనే ఆరోగ్యశ్రీ నిర్వీర్యం
- 1,059 ప్రొసీజర్లు, 748 నెట్‌వర్క్ ఆస్పత్రులతో తూతూమంత్రంగా పథకం.. నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ. 631.56 కోట్లు బకాయిలు
- రోజుకు 1,570 మందికి మాత్రమే చికిత్స
- వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక వైఎస్సార్ ఆరోగ్యశ్రీకి తిరిగి జవసత్వాలు
- ప్రొసీజర్లు 3,257కు, నెట్‌వర్క్ ఆస్పత్రులు 2,282కు పెంపు.. పక్క రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లోనూ చికిత్సలు.. రోజుకు 3,300 మందికి వైద్య సేవలు
- బాబు పెట్టిన బకాయిలూ ఆస్పత్రులకు చెల్లించిన వైఎస్ జగన్ ప్రభుత్వం
- వైఎస్సార్ ఆరోగ్య శ్రీ అమలుకు నీతి ఆయోగ్ ప్రశంసలు
- ఇవన్నీ దాచిపెట్టి తప్పుడు లెక్కలతో ఈనాడు అసత్య కథనం

ఫ్యాక్ట్ చెక్

- సాక్షి, అమరావతి

టీడీపీ హయాంలో

2014–19 మధ్య ఆరోగ్యశ్రీ పథకం కింద రూ. 5,171.29 కోట్లు ఖర్చు చేసినట్టు చూపించారు. ఇందులో రూ. 631.56 కోట్లు నెట్‌వర్క్ ఆస్పత్రులకు చెల్లించకుండా బకాయిలు పెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ బకాయిలను చెల్లించింది. అప్పట్లో పథకం పరిధిలో 1,059 ప్రొసీజర్లు, 748 నెట్‌వర్క్ ఆస్పత్రులు మాత్రమే ఉండేవి. రోజుకు సగటున 1,570 మంది మాత్రమే చికిత్స పొందేవారు.

వైఎస్ జగన్ ప్రభుత్వంలో

డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద 2019 నుంచి ఈ ఏడాది జూలై వరకూ రూ.8,816.57 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసింది. 44.21 లక్షల మంది రోగులు ఉచితంగా చికిత్సలు చేయించుకున్నారు. రోజుకు సగటన 3,300 మంది చికిత్స పొందుతున్నారు. ప్రొసీజర్లను 3,257కి పెంచారు. 2,282 నెట్‌వర్క్ ఆస్పత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చారు. వీటిలో ఏపీతో పాటు పక్క రాష్ట్రాల ఆస్పత్రులు కూడా ఉన్నాయి. మరోవైపు శస్త్ర చికిత్సల అనంతరం రోగులకు విశ్రాంత భృతిగా ఆరోగ్య ఆసరా కింద రూ.1,449.49 కోట్లు ఈ నాలుగేళ్లలో ప్రభుత్వం సాయం అందించింది. రూ.5 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న వారందరికీ పథకాన్ని వర్తింపజేసి మధ్య తరగతి కుటుంబాలకు భారీ ఊరట కల్పించింది. ఇది కాక రూ.350 కోట్లతో 108 అంబులెన్స్‌లు 768 వాహనాలు, 104 మొబైల్ మెడికల్ యూనిట్‌లు 910 వాహనాలను ప్రవేశపెట్టింది.

ఈ వివరాలను పరిశీలిస్తే కాస్తంత ఇంగితం ఉన్న ఎవ్వరికైనా ఆరోగ్యశ్రీ పథకం గతంతో పోలిస్తే చాలా మెరుగ్గా ఉన్నట్టు అర్థమవుతుంది.. ఒక్క రామోజీరావుకు తప్ప. అందుకే.. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంపై విషం చిమ్ముతూ

మిగతా 3వ పేజీలో ▶

ఇదండీ సంగతి



మీరు స్టీల్ ప్లాంట్ కోసం సిద్ధంగా ఉండాలట.. ఆయన ఆల్రెడీ సీఎం పోస్టుకి ఫిక్సయిపోయారట!

క్లుప్తంగా...

సీఎం జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం..

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంట్రాక్ట్ అధ్యాపకులు



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కాంట్రాక్టు అధ్యాపకులు తదితరులు

చిలకలపూడి(మచిలీపట్నం): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తూ తమ జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని కాంట్రాక్టు జూనియర్ అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం ఆవరణలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ షేక్ సలార్‌దాదా, మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, పార్టీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి(కిట్టు), అర్బన్ బ్యాంక్ అధ్యక్షుడు పల్లపాటి సుబ్రహ్మణ్యం, పలువురు కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఈ–స్కూటర్లు

అవేరా ఫౌండర్ సీఈవో డాక్టర్ రమణ



సాక్షి, అమరావతి: పర్యావరణ పరిరక్షణలో ప్రభుత్వ ఉద్యోగులకు తక్కువ ధరలోనే ఈ–స్కూటర్లను అందించడానికి రాష్ట్రానికి చెందిన ఈ స్కూటర్ల తయారీ సంస్థ అవేరా ముందుకొచ్చింది. లక్ష రూపాయల్లోపు ధరకే ఈ స్కూటర్లను అందించే విధంగా నెడ్‌క్యాప్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు అవేరా ఫౌండర్ సీఈవో డాక్టర్ ఏ రమణ తెలిపారు. నెలకు రూ.2,800 ఈఎంఐ కట్టే విధంగా ధరను నిర్ణయించినట్లు తెలిపారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా నున్నలోని ప్లాంట్ ప్రధాన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఒప్పందంలో భాగంగా ఇప్పటికే మూడు నగరాల్లో రోడ్‌షోలు నిర్వహించగా మూడు వేల స్కూటర్ల కొనుగోళ్లకు నెడ్‌క్యాప్‌కు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

80 శాతం సబ్సిడీపై విత్తనాలు

- కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల్లో వరి విత్తనాలు
- రాయలసీమలో అపరాలు, చిరుధాన్యాలు
- జోరుగా పంపిణీ
- రూ.98.92 కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం
- రైతులను ఆదుకునేందుకు అన్ని చర్యలు



సాక్షి, అమరావతి: ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో అధిక వర్షాలు, వర్షాభావ పరిస్థితులతో ఇబ్బంది పడుతున్న రైతులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 80 శాతం సబ్సిడీపై విత్తన పంపిణీకి శ్రీకారం చుట్టింది. 30 వేల క్వింటాళ్ల వరి విత్తనాలతో పాటు లక్ష క్వింటాళ్ల అపరాలు, చిరుధాన్యాల విత్తనాలను సిద్ధం చేసింది. అధిక వర్షాలతో నారుమడులు, నాట్లు దెబ్బతిన్న కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేస్తోంది. అలాగే రాయలసీమలో అపరాలు, చిరుధాన్యాల విత్తనాలను అందిస్తోంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.98.92 కోట్లు ఖర్చు చేస్తోంది.

5.14 లక్షల క్వింటాళ్లు పంపిణీ

ఖరీఫ్ సీజన్‌లో 89.37 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయాలనే లక్ష్యంతో వ్యవసాయ శాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందుకోసం 5.73 లక్షల క్వింటాళ్ల విత్తనాన్ని సమకూర్చుకుంది. ఇందులో భాగంగా 7.32 లక్షల మంది రైతులకు 5.14 లక్షల క్వింటాళ్ల సబ్సిడీ విత్తనాన్ని సీజన్‌కు ముందుగానే ఆర్బీకేల ద్వారా పంపిణీ చేసింది. అయితే ఊహించని రీతిలో జూన్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. జూలైలో కురిసిన వర్షాలతో కాస్త ఊపిరిపీల్చుకున్నప్పటికీ ఆగస్టులో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు కాస్త ఇబ్బందికరంగా మారాయి. సీజన్‌లో ఇప్పటివరకు 341.10 మిల్లీమీటర్ల వర్షపాతం కురవాల్సి ఉండగా, 261.60 మి.మీ. మాత్రమే కురిసింది. కృష్ణా జిల్లాలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదైంది. అయితే.. అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలతో పాటు పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాల్లో 20–59 శాతం మధ్య లోటు వర్షపాతం రికార్డైంది. మిగిలిన జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా రాయలసీమలో సుమారు 132 మండలాల్లో బెట్ట పరిస్థితులు నెలకొన్నట్టుగా గుర్తించారు. దీంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అక్కడ ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అమలుకు అధికారులు శ్రీకారం చుట్టారు.

రైతులు ఇబ్బంది పడకుండా..

గతంలో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు రైతుల నుంచి వచ్చిన డిమాండ్ మేరకు రాయలసీమలో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక కింద ఉలవలు, అలసందలు, పెసలు, మినుములు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, రాగుల విత్తనాలను అందించారు. ఇలా 2018–19 సీజన్‌లో 63,052 క్వింటాళ్లు, 2019–20 సీజన్‌లో 57,320 క్వింటాళ్ల విత్తనాలను పంపిణీ చేశారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఏ ఒక్క రైతూ విత్తనం కోసం ఇబ్బంది పడకుండా.. గతంలో ఎన్నడూ లేనివిధంగా లక్ష క్వింటాళ్ల అపరాలు, చిరుధాన్యాల విత్తనాలను ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ సిద్ధం చేసింది. మరోవైపు అధిక వర్షాలతో పంటలు దెబ్బతిన్న జిల్లాల్లో రైతుల కోసం తక్కువ కాలపరిమితి కలిగిన ఎంటీయూ–1121, ఎంటీయూ–1153, బీపీటీ–5204, ఎస్ఎల్ఆర్– 34449, ఎంటీయూ–1010 రకాలకు చెందిన 30 వేల క్వింటాళ్ల వరి విత్తనాన్ని ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచారు.

ఆర్బీకేల ద్వారా విత్తన పంపిణీ

కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు వరి విత్తనాలను ఆర్బీకేల ద్వారా పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికే కృష్ణాలో 1,221 క్వింటాళ్లు, ఎన్టీఆర్ జిల్లాలో 278 క్వింటాళ్లు, ఏలూరు జిల్లాలో 24 క్వింటాళ్ల విత్తనాన్ని రైతులకు పంపిణీ చేశారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న రాయలసీమలో కూడా అపరాలు, చిరుధాన్యాల విత్తనాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లాలో 25,750 క్వింటాళ్లు, అనంతపురం జిల్లాలో 14,650 క్వింటాళ్లు, అన్నమయ్య జిల్లాలో 11,500 క్వింటాళ్లు, చిత్తూరు జిల్లాలో 6 వేల క్వింటాళ్లు, వైఎస్సార్ జిల్లాలో 670 క్వింటాళ్లు, తిరుపతి, ప్రకాశం జిల్లాల్లో 250 క్వింటాళ్ల చొప్పున ఆర్బీకేల్లో విత్తనాలు అందుబాటులో ఉంచారు. ఉలవలు, అలసందలకు 85–90 రోజులు, కొర్రలకు 80–85 రోజులు, మినుములకు 70–75 రోజులు, పెసలకు 65–75 రోజుల పంట కాలం ఉంటుంది. కాస్త వర్షాలు కురిస్తే విత్తుకోవాలని రైతులు ఎదురుచూస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోకపోతే మళ్లీ నాట్లు వేసే వాడిని కాదు..



ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో నేను 20 ఎకరాల్లో ఎంటీయూ–1318 రకం వరి వేశా. వర్షాలు, వరదలతో నాట్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎకరాకు రూ.8 వేలు నష్టపోయా. ఆర్బీకే ద్వారా ఎంటీయూ 1121 రకం 4.5 క్వింటాళ్ల విత్తనాన్ని 80 శాతం సబ్సిడీపై ప్రభుత్వం అందించింది. సబ్సిడీపోనూ రూ.3,402 మాత్రమే చెల్లించాను. ప్రభుత్వం ఆదుకోకపోతే మళ్లీ నాట్లు వేసే వాడిని కాదు. గతంలో ఇంత వేగంగా స్పందించిన ప్రభుత్వాలు లేవు.

– చలమలశెట్టి రామ్మోహన్ రావు, మోటూరు, గుడివాడ మండలం, కృష్ణా జిల్లా

ప్రభుత్వం ఆదుకుంది



3.5 ఎకరాలు సొంతంగా, 2 ఎకరాలు కౌలుకు సాగు చేస్తున్నా. ఖరీఫ్‌లో వరి సాగు చేస్తే జూలైలో కురిసిన కుండపోత వర్షాలతో నారుమళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో ఎకరాకు రూ.7 వేలకు పైగా నష్టం వాటిల్లింది. ఏం చేయాలో పాలుపోలేదు. ఖరీఫ్ సాగుకు దూరంగా ఉండాలని భావించా. ప్రభుత్వం 80 శాతం సబ్సిడీపై కోరుకున్న విత్తనం ఆర్బీకే ద్వారా అందించి ఆదుకుంది. ఆ విత్తనంతో నాట్లు వేసుకున్నాం. గతంలో ఎప్పుడూ ఇలా అదును దాటక ముందే 80 శాతం సబ్సిడీపై విత్తనం సరఫరా చేసిన దాఖలాలు లేవు. సీఎం వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటాం.

– యెరగాని వీరరాఘవులు, దిరుసువల్లి గ్రామం, పెదన మండలం, కృష్ణా జిల్లా

ఆంధ్రప్రదేశ్‌లో ఇంగ్లిష్ మీడియం భేష్

- జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ ఆశయ సాధన దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి



తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విద్యావిధానం ప్రవేశపెట్టడం ద్వారా జ్యోతిరావు పూలే, బీఆర్ అంబేడ్కర్, పెరియార్ రామస్వామి వంటి మహానుభావుల ఆశయాలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని సినీ నటుడు, దర్శకుడు, నిర్మాత ఆర్.నారాయణమూర్తి అన్నారు. తాను దర్శకత్వం వహించి నిర్మించిన 'యూనివర్సిటీ' సినిమా ప్రమోషన్‌లో భాగంగా శనివారం తిరుపతి వచ్చిన ఆయన మాట్లాడుతూ.. తెలుగు భాష అమ్మ అయితే.. ఇంగ్లిష్ భాష నడిపించే నాన్న అని, జీతం, జీవితం ఇంగ్లిష్‌పై ఆధారపడి ఉందని అన్నారు.

భక్తుల రక్షణకు కర్ర ఓ ఆయుధం

తిరుమల కాలినడక మార్గంలో క్రూర మృగాలు భక్తుల ప్రాణాలు తీయడం మనసును కలచివేసిందని నారాయణమూర్తి పేర్కొన్నారు. నడకదారి భక్తులకు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి చేతి కర్ర ఇవ్వాలని నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. అడవులకు, పొలాలకు వెళ్లే సమయంలో అడవి జంతువుల నుంచి తమకు తాము కాపాడుకోవాలంటే కర్రనే ఉపయోగించారని చెప్పారు. కర్ర పైకి ఎత్తి మనిషి గాండ్రిస్తే ఎంతటి క్రూర మృగమైనా పారిపోవాల్సిందేనన్నారు. దీనిపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయకుండా వీలైతే సలహాలు ఇవ్వాలని ఆయన సూచించారు. కాగా, విద్యావ్యవస్థ, నిరుద్యోగ సమస్య, పేద విద్యార్థుల, తల్లిదండ్రుల వేదన, నిరుద్యోగ భారతం కాదు ఉద్యోగ భారతం కావాలని, విద్యా వైద్యాన్ని జాతీయం చేయాలనే విషయాలు ప్రధానాంశాలుగా యూనివర్సిటీ సినిమా తీశానని, అక్టోబర్ 4న విడుదల కానుందని చెప్పారు.

సీఎం వైఎస్ జగన్‌ను కలవడం ఆనందంగా ఉంది

జేఎస్‌డబ్ల్యూ చైర్మన్ అండ్ ఎండీ సజ్జన్ జిందాల్ ట్వీట్



సాక్షి, అమరావతి: 'ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి పేదల అభ్యున్నతి కోసం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించడం ఆనందంగా ఉంది' అని జేఎస్‌డబ్ల్యూ సంస్థ చైర్మన్ అండ్ ఎండీ సజ్జన్ జిందాల్ శనివారం ట్వీట్ చేశారు. సీఎం వైఎస్ జగన్ తనకు వేంకటేశ్వర స్వామి ప్రతిమను బహూకరిస్తున్న ఫొటోను షేర్ చేస్తూ సజ్జన్ జిందాల్ ఈ ట్వీట్ చేశారు. 'గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్‌ను కలవడం ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుంది. రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతి కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సీఎంతో చర్చించటం జరిగింది.' అని ఆయన పేర్కొన్నారు.

మన పిల్లలకు అండగా నిలుద్దాం

► మొదటి పేజీ తరువాయి

అధికారులు దృష్టి సారించారు. వెనక్కి వచ్చిన విద్యార్థులు వ్యాలిడ్ వీసాలను కలిగి ఉండటంతో వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సమస్యను త్వరగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరుపుతున్నారు. అమెరికా నుంచి బహిష్కరణకు గురైన తెలుగు విద్యార్థులు ఏపీఎన్ఆర్టీఎస్‌ను సంప్రదించాలని అధ్యక్షుడు వెంకట్ ఎస్ మేడపాటి తెలిపారు. ఇందుకోసం ఏపీఎన్ఆర్టీఎస్ ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ నంబర్ కేటాయించిందన్నారు. ఈ హెల్ప్‌లైన్ నంబర్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని, +91 8632340678, 8500027678 సంప్రదించాలని సూచించారు. లేదా info@apnrts.com, helpline@apnrts.com కు మెయిల్ చేయాలని చెప్పారు.

నిబంధనలు క్షుణ్ణంగా తెలుసుకోండి

అమెరికా వీసా ఉన్నంత మాత్రాన ఆ దేశంలోకి ప్రవేశం గ్యారెంటీ కాదని, విద్యార్థులు యూఎస్ ఇమ్మిగ్రేషన్ (పోర్ట్ ఆఫ్ ఎంట్రీ) వద్ద కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) అధికారులు అడిగే అన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలివ్వాలని నిపుణులు చెబుతున్నారు. ల్యాప్‌టాప్, మొబైల్‌లో అమెరికా నిబంధనలను ఉల్లంఘించేలా సందేశాలు (పార్ట్‌టైమ్ జాబ్, బ్యాంక్ బ్యాలెన్స్ మేనేజ్ తదితర) ఉండకూడదని తెలిపారు. ఆ దేశంలోకి ప్రవేశం ఎందుకనే అంశాన్ని చెప్పి, వారిని ఒప్పించాల్సి ఉంటుందన్నారు. ఈ విషయంలో ముందుగానే విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచిస్తున్నారు. విద్యార్థి దశలో అమెరికాలో జీవించడానికి అవసరమైన ఆర్థిక స్థోమతకు తగిన రుజువులు, యూనివర్సిటీ అడ్మిషన్ లెటర్, తదితరాల గురించి మన విద్యార్థులను అడిగినప్పుడు సంతృప్తికర సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అధికారుల ప్రశ్నలకు సంతృప్తికర సమాధానాలు ఇవ్వకుంటే విద్యార్థులు యూఎస్ ఇమ్మిగ్రేషన్ చట్టాలను ఉల్లంఘించే అవకాశం ఉందని వారు భావిస్తారని చెప్పారు. ఈ విషయాలపై విద్యార్థులు ముందుగానే అవగాహన పెంచుకోవాలని చెబుతున్నారు. పేరున్న ఏజెన్సీల ద్వారానే విద్యార్థులు అమెరికా వెళ్లేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచిస్తున్నారు.

'పల్లె'కు కొత్త రూపు!

అభివృద్ధి ఫలాలు కళ్ల జూస్తున్న కుగ్రామాలు, గ్రామాలు	ఒక్కో కుటుంబానికి రూ.5.85 లక్షల వరకు లబ్ధి	టీడీపీ పాలిత ఊర్లకూ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు



అల్లిపూడిలో నిర్మించిన సచివాలయం



ఈయన పేరు కురచ అప్పారావు. కాకినాడ జిల్లా అల్లిపూడి గ్రామానికి చెందిన ఈయన నాలుగేళ్లలో వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా రూ.5,85,285 లబ్ధి పొందారు. రైతు భరోసా నుంచి ఇంటి స్థలం వరకు 12 ప్రభుత్వ పథకాలను అందుకున్నారు. 'ఎన్నికల్లో రాజకీయ నాయకులు ఎన్నో హామీలు ఇస్తుంటారు.. అధికారంలోకి రాగానే ఒక్కటీ చేయరు. 2019 ఎన్నికల్లోనూ అలాగే అనుకున్నాను. కానీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన దాని కంటే ఎక్కువే చేశారు. అందుకు నేనే ఉదాహరణ. మా అబ్బాయికి ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యం చేయించాను. ఒక్క రూపాయి ఖర్చు కాకుండా పూర్తి ఆరోగ్యంతో ఇంటికి పంపించారు. ఇంత గొప్ప పాలన ఏ ప్రభుత్వంలోనూ చూడలేదని సంబరపడుతున్నాడు.



ఇతను అనకాపల్లి జిల్లాలో అటవీ ప్రాంతంలో ఉన్న బుడ్డోడుపాడు గిరిజన గ్రామానికి చెందిన సెగ్గే రాజబాబు. దాదాపు 15 సంవత్సరాలు టీడీపీ తరఫున వార్డు సభ్యుడిగా పని చేశారు. పాతమల్లంపేట పంచాయతీ పరిధిలో 42 కుటుంబాలున్న ఈ గ్రామానికి రోడ్డు కోసం దశాబ్దాలపాటు శ్రమించారు. 'మా గ్రామం చుట్టూ కొండ వాగులే, నడిచే మార్గం ఉండేది కాదు. వర్షాకాలంలో ఎవరికైనా జబ్బు చేస్తే డోలీల్లో వాగులు దాటించే క్రమంలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. రోడ్డు కోసం స్థానిక టీడీపీ నాయకుడిగా ఎంతో పోరాడాను. ఎమ్మెల్యేకు వినతి ఇస్తే పక్కన పడేసేవారు. కానీ జగన్ సీఎం అయ్యాక ఎమ్మెల్యేను ఒక్కసారి కలిసి అడగ్గానే హామీ ఇచ్చారు. కానీ రోడ్డు వేయకుండా మా టీడీపీ నాయకులు అడ్డుపడితే పట్టుబట్టి రోడ్డు వేయించారు. మోటారు సైకిలు చూడని మా ఊరికి ఇప్పుడు 104, 108 వాహనాలు నేరుగా వస్తున్నాయి. మా తాత, తండ్రుల కాలంలో ఊరికి రోడ్డు ఉంటే బాగుండు అని ఆశ పడ్డారు. నా తరంలో కూడా రోడ్డు చూస్తానన్న ఆశ పోయిన తరుణంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అది సాకారమైంది' అని తెలిపాడు.



ఈ చిత్రంలో ఉన్నది టీడీపీకి కంచుకోటలాంటి పాతమల్లంపేట పంచాయతీలోని 18 కుటుంబాలున్న చంద్రయ్యపాలెం గిరిజన గ్రామానికి చెందిన రుత్తల పెంటయ్య. ఇప్పటిదాకా కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకున్న ఈయన ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలతో గొర్రెలను కొనుక్కొని రైతుగా మారాడు. 'ఎకరం పొలం ఉంది. కొన్ని రోజులే వ్యవసాయ పనులు ఉంటాయి. మిగిలిన రోజుల్లో కూలి చేసుకోవాలి. ఇప్పుడు పాపకు అమ్మ ఒడి ఇస్తున్నారు. అమ్మకు పెన్షన్ వస్తోంది. ప్రభుత్వం బ్యాంకులో వేసిన డబ్బులతో గొర్రెలు పెంచుతూ ఆదాయం పొందుతున్నా. ఇల్లు కూడా మంజూరైంది. సంతోషంగా బతుకుతున్నాం' అని ఆనందంగా చెబుతున్నాడు.

నానాజీ అంకంరెడ్డి, సాక్షి ప్రతినిధి :

అభివృద్ధి, సంక్షేమానికి దూరంగా ఉన్న గ్రామాలు నాలుగేళ్లుగా కొత్త మార్పు దిశగా పరుగులు తీస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా గ్రామాలు కొత్త రూపును సంతరించుకుంటున్నాయి. దాదాపు 26 సంక్షేమ పథకాల్లో వ్యక్తిగతంగా ప్రజలు సగటున నాలుగు పథకాల ద్వారా లబ్ధి పొందుతూ సొంత కాళ్లపై నిలదొక్కుకుంటున్నారు. 'కులం, మతం చూడం, ఏ పార్టీ అని చూడం, అర్హులా కాదా అన్నది మాత్రమే చూస్తాం, ఆ ప్రాతిపదికనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి' అని సీఎం వైఎస్ జగన్ తరచుగా చెప్పే మాట మారుమూల పల్లెల్లో సాక్షాత్కరిస్తోంది. రాజకీయాలకు అతీతంగా ఊళ్లన్నీ మారిపోతున్నాయి. ఇంత తక్కువ వ్యవధిలో ఇంత మార్పు ఎలా సాధ్యమైందో ఆయా ఊళ్లలోని ప్రజలే కథలు కథలుగా చెబుతున్నారు.

1850 కుటుంబాలకు రూ.22.62 కోట్ల లబ్ధి

ఇది కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామం. దాదాపు రెండున్నర దశాబ్దాల పాటు ఎమ్మెల్యేగా, స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా పని చేసిన నాయకుడు ప్రాతినిథ్యం వహించిన ఈ నియోజకవర్గంలోని ఈ గ్రామం పరిస్థితి నాలుగేళ్ల క్రితం వరకు దయనీయం. మూడు కి.మీ రోడ్డు కోసం పదేళ్లకు పైగా ఎదురుచూపు.. శిథిలమైన ప్రభుత్వ బడులను బాగుచేసే నాథుడే కరవు.. డ్రైనేజీ వ్యవస్థే లేదు.. పథకాల కోసం నేతల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు.. ఏ కొందరికో అరకొర ఇచ్చే పింఛన్లలోనూ కోతలు.. ఇలా సవాలక్ష సమస్యలు. 2019 ఎన్నికల తర్వాత 1850 కుటుంబాలు, 5,010 జనాభా ఉన్న ఈ ఊళ్లో ఎవరూ ఊహించని విధంగా మార్పు మొదలైంది. రూ.కోటి నిధులతో మండల కేంద్రాన్ని కలుపుతూ రోడ్డు వేశారు. శిథిలమైపోయిన ఉన్నత పాఠశాలను నాడు–నేడు రెండో విడతలో పునర్ నిర్మిస్తున్నారు. చక్కటి డ్రైనేజీ వ్యవస్థతో పాటు వీధుల్లో సీసీ రోడ్లు వచ్చాయి. విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లు ఇదే ఊళ్లోనే ఇస్తున్నారు. రెండు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ ఏర్పాటయ్యాయి. 17 మంది ఉద్యోగులు రోజూ స్థానికంగా ప్రజా సేవలో నిమగ్నమయ్యారు. 35 మంది వలంటీర్లు ప్రతి ఇంటికీ అందుబాటులో ఉన్నారు. ప్రతినెల ఒకటో తేదీ ఉదయాన్నే 777 మందికి పెన్షన్లు అందిస్తున్నారు. 373 మందికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరయ్యాయి. రూ.2 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు, అంతర్గత సీసీ రోడ్లు, ప్రభుత్వ పాఠశాల భవనాలు నిర్మిస్తున్నారు. రెండు ఎంపీపీ స్కూళ్లు, ఒక జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 312 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కింద ఏటా పుస్తకాలు, బ్యాగు వంటి సమస్త వస్తువులు అందుతున్నాయి. దాదాపు 400 మంది తల్లులు అమ్మ ఒడి అందుకుంటున్నారు. మరో 152 మంది జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పొందుతున్నారు. మొత్తంగా గ్రామ ప్రజలు వివిధ పథకాలకు సంబంధించి డీబీటీ ద్వారా ఇప్పటి వరకు రూ.22,62,25,944 లబ్ధి పొందారు. ఎప్పుడో ఎన్నికల సమయంలో తప్ప కనిపించని ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఏటా రెండు, మూడు పర్యాయాలు గ్రామానికి వచ్చి బాగోగులు కనుక్కుంటున్నారు. 'ప్రభుత్వం అంటే రేషన్ కార్డులు ఇవ్వడం, రోడ్లు వేయడం మాత్రమే చేస్తుందనుకున్నాం. ఇలా ఇన్ని మంచి పనులు చేయొచ్చని నాలుగేళ్లుగా సీఎం నిరూపించారు' అని గ్రామస్తులు కితాబిస్తున్నారు.

మరో ప్రపంచాన్ని చూస్తున్న బుడ్డోడుపాడు

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలోని పాత మల్లంపేట పంచాయతీ చుట్టూ 14 చిన్న చిన్న వాడలున్నాయి. ఇందులో బుడ్డోడుపాడు ఒకటి. 42 గిరిజన కుటుంబాలున్న ఈ వాడకు 70 ఏళ్లుగా రోడ్డు మార్గం లేదు. ప్రజలు మైదాన ప్రాంతానికి రావాలంటే దాదాపు 12 కి.మీ మేర వాగులు, వంకలు, డొంకలు దాటి రావాలి. జబ్బు చేస్తే డోలీలో తరలించాల్సిన పరిస్థితి. ఈ క్రమంలో ఎంతో మంది ప్రాణాలు సైతం కోల్పోయారు. సైకిల్ తప్ప ఇతర ద్విచక్ర వాహనాన్నే చూడని ప్రజలు, పండించిన పంటను సైతం మంచి ధరకు అమ్ముకోలేని దుస్థితి. కనీసం పిల్లలను చదివించుకుందామన్నా రోజూ ఇద్దరు మనుషులు పిల్లలకు రక్షణగా ఉండి వాగులు దాటించి తీసుకెళ్లి, తిరిగి తీసుకురావాల్సిన స్థితి. వర్షం వస్తే పొంగుతున్న వాగులు దాటలేక ఎక్కడో చోట తలదాచుకోవాల్సిన పరిస్థితులు. వాడంతా టీడీపీకి అనుకూలమే. కానీ ఏరోజూ ఏ నాయకుడూ ఇటు వైపు కన్నెత్తి చూసేవారు కాదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాకతో ఈ వాడకు మంచి రోజులు వచ్చాయి. 'టీడీపీ సానుభూతిపరులమన్న మాటేగాని గత టీడీపీ ప్రభుత్వంలో మేం పొందిన మేలు లేదు, మా కష్టాలు విన్న నాయకులూ లేరు. మమ్మల్ని మనుషులుగా గుర్తించింది మాత్రం జగన్ ప్రభుత్వమే' అని 60 ఏళ్ల సెగ్గే రాజబాబు ఆవేదన వెలిబుచ్చాడు. ఇప్పుడు స్థానికంగా ఉండే వలంటీర్ ప్రతినెలా 21 మందికి పెన్షన్లు ఇస్తున్నాడు. 18 పక్కా ఇళ్లు మంజూరయ్యాయి. గతంలో చదువు కోసం పిల్లలను 9 కి.మీ దూరంలోని వేరే ఊరికి పంపాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఇక్కడే ఐదవ తరగతి వరకు పాఠశాల ఏర్పాటైంది. 22 మంది పిల్లలు చదువుకుంటున్నారు. ఏడుగురు విద్యార్థులు పై చదువుల కోసం వేరే ఊళ్లకు వెళ్లి వస్తున్నారు. డీబీటీ ద్వారా ప్రజల ఖాతాల్లో 1,87,7000 జమ అయింది. ఇప్పటి దాకా ప్రభుత్వం రూ.1.52 కోట్ల మేర ఇక్కడ అభివృద్ధి పనులు చేసింది. ఇప్పుడు ఈ వాడకే నేరుగా వాహనాలు వస్తుండడంతో పండించిన జీడిమామిడి పంటను స్థానికంగా అమ్ముకున్నారు.



అల్లిపూడి నుంచి కోటనందూరు మండల కేంద్రాన్ని కలుపుతూ వేసిన బీటీ రోడ్డు

మూడుసార్లు ఎమ్మెల్యే వచ్చారు



ఈ ప్రభుత్వం వచ్చాక నర్సీపట్నం ఎమ్మెల్యే మూడుసార్లు గ్రామానికి వచ్చారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయో లేదో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గతంలో మా పెద్దలు ఎప్పుడూ ఎమ్మెల్యే ఎలా ఉంటారో చూడలేదు. సచివాలయాలు వచ్చాక అన్ని పథకాలు ఇంటికే వస్తున్నాయి. ఎన్నో దశాబ్దాల కల అయిన రోడ్డు కూడా జగనన్న ప్రభుత్వంలోనే వచ్చింది. ఇప్పుడు అంతా హ్యాపీ.

– తూబిరి రాజబాబు, మాజీ వైస్ సర్పంచ్, బుడ్డోడుపాడు

నాలుగేళ్లలో రూ.4 లక్షల సాయం



మా ఇంట్లో ఇద్దరికి వికలాంగుల పెన్షన్ వస్తోంది. వైఎస్సార్ ఆసరా, రైతు భరోసా, సున్నా వడ్డీ పథకం కూడా ఇచ్చారు. నా భర్తకు ఆరోగ్యం బాగా లేకపోతే విశాఖపట్నం ఆస్పత్రిలో చేర్పిస్తే.. ఉచితంగా వైద్యం చేయడంతో పాటు ఆరోగ్య ఆసరా కింద రూ.5 వేలు ఇచ్చారు. వలంటీర్లు ప్రతిరోజు ఇంటికి వచ్చి ఏమన్నా సమస్యలున్నాయా అని అడుగుతున్నారు. ఇప్పటి దాకా వివిధ పథకాల ద్వారా మాకు రూ.4,05,500 వచ్చింది.

– చింతకాయల మంగాయమ్మ, అల్లిపూడి గ్రామం

ఇంత మంచి పాలన చూడలేం



మా పెద్దబ్బాయికి మూడేళ్లు వసతి దీవెన వచ్చింది. చిన్నబ్బాయికి నాలుగేళ్లు జగనన్న అమ్మ ఒడి కూడా తీసుకున్నాం. ఏడు ప్రభుత్వ పథకాల ద్వారా నాకు రూ.2,51,250 నా బ్యాంకు ఖాతాలో జమ అయ్యింది. ఆర్థిక పరిస్థితి బాగోలేని మాలాంటి కుటుంబాలు బతికేదే కూలి పనుల పైన. భర్త చనిపోయిన నాకు వితంతు పింఛన్ ఇస్తున్నారు. ఇంటి వద్దే బడ్డీ కొట్టు పెట్టుకున్నా. జగనన్న వల్ల అందరం చక్కగా బతుకుతున్నాం

– వడ్డి సత్యవతి, అల్లిపూడి గ్రామం

నా బిడ్డ ఇంజనీర్ అవుతోంది..



మా బాబు చదువుకునేటప్పుడు ఇన్ని ప్రభుత్వ పథకాలు లేవు. ఎలాంటి సాయం కూడా అందలేదు. మా పాప మాత్రం ప్రభుత్వ పథకాలతోనే ఇంజినీరింగ్ చదువుతోంది. విద్యా దీవెన, వసతి దీవెనతో పాటు కొద్దిపాటి పొలానికి రైతు భరోసా వచ్చింది. మా ఆయనకు వాహన మిత్ర ఇచ్చారు. ఇప్పటి దాకా మా కుటుంబానికి రూ.3,75,089 సాయం అందింది.

– చింతకాయల నాగరత్నం, అల్లిపూడి

పిల్లల చదువు కష్టాలు తీరాయి



మా పెద్దబ్బాయి చదువుకునేటప్పుడు చాలా ఇబ్బందులు పడ్డాం. ఈ ప్రభుత్వం వచ్చాక మా చిన్నబ్బాయికి అమ్మ ఒడి వస్తోంది. మాకు రైతు భరోసా, చేయూతతో పాటు పెద్ద వారికి పెన్షన్ కూడా ఇస్తున్నారు. ఏడాదికి అన్ని పథకాల రూపేణా రూ.70 వేలకు పైనే సాయం అందింది. గతంలో ఊరు దాటి బయటకు వెళ్లాలంటే బతుకుపై ఆశ వదులుకునేవారం. ఇప్పుడు చక్కటి రోడ్డు వేయడంతో ఏ సమయంలోనైనా బయటి ప్రాంతానికి నిర్భయంగా వెళ్లగలుగుతున్నాం.

– బోయిన చినతల్లి, వెంకటేశ్వర్లు దంపతులు, బుడ్డోడుపాడు

క్లుప్తంగా...

అతివల తెగువకు తలవంచిన కిలిమంజారో!

- వారం రోజుల్లో పర్వతారోహణ
- ఆ ఐదుగురు మహిళలకు ప్రశంసల వెల్లువ



కిలిమంజారో పర్వతారోహణ చేసిన కాకినాడ మహిళలు

కాకినాడ: భారతీయ పర్వతారోహకుల్లో కాకినాడ మహిళలు మరో మైలురాయిని అధిగవించారు. 19,341 అడుగుల ఎత్తు గల కిలిమంజారో పర్వతాన్ని ఏడు రోజుల్లో అధిరోహించి.. పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని రెపరెపలాడించారు. పర్వతారోహణపై ఆసక్తి పెంచుకున్న కాకినాడకు చెందిన సత్తి లక్ష్మితో పాటు కోనేరు అనిత, వాడకట్టు పద్మజ, స్రవంతి చేకూరి, శ్రీశ్యామలలు.. ఏడు రోజుల్లో వీరు లక్ష్యాన్ని చేరుకోవడంతో వీరి తెగువకు, సంకల్పానికి, కఠోర దీక్షకు అందరూ ఫిదా అవుతున్నారు. వారం రోజులు శ్రమించి సరిగ్గా ఆగస్టు 15న కిలిమంజారో పర్వతంపై మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. వీరిని రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ ద్వారంపూడి భాస్కరరెడ్డి, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు ద్వారంపూడి వీరభద్రరెడ్డి అభినందించారు.

ఆస్ట్రేలియా పర్యటనలో ఐఎన్‌ఎస్ వగీర్



ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఐఎన్‌ఎస్ వగీర్ చిత్రం

సింధియా: భారతీయ నావికాదళ జలాంతర్గామి ఐఎన్‌ఎస్ వగీర్ ఆస్ట్రేలియా పర్యటనకు బయలుదేరింది. ఈ జలాంతర్గామి ఆదివారం ఆస్ట్రేలియాలోని ఫ్రీమాంటిల్‌కు చేరుకుంటుంది. భారత నౌకాదళానికి చెందిన 5వ కల్వరి తరగతి జలాంతర్గామి అయిన ఐఎన్‌ఎస్ వగీర్ 2023, జనవరిలో భారత నౌకాదళంలోని ముంబైలో తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న సమయంలో వెస్ట్ కోస్ట్‌లోని రాయల్ ఆస్ట్రేలియా నేవీ యూనిట్లతో వివిధ వ్యాయామాలలో పాల్గొంటుంది. అదే సమయంలో ఆస్ట్రేలియా తూర్పు తీరంలో భారత నౌకలు, విమానాలు పలు వ్యాయామాలలో పాల్గొంటాయి.

రాష్ట్రంలో సముద్ర తీరప్రాంతం అభివృద్ధి

మంత్రి గుడివాడ అమర్‌నాథ్



తిరుమల: రాష్ట్రంలో సముద్ర తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తు న్నామని రాష్ట్ర పరిశ్రమ లు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి మూల మూర్తిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అమరరాజ సంస్థ విస్తరణలో భాగంగానే పక్క రాష్ట్రానికి వెళ్లిందని, అయితే దీనిపై ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు. విశాఖలో ఇన్ఫోసిస్‌ను ఆ సంస్థ ఏర్పాటు చేస్తుందంటే.. బెంగళూరులో ఆ సంస్థను మూసివేసుకుని ఇక్కడికి రాలేదనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఇటీవల జరిగిన పెట్టుబడిదారుల సమావేశంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు కండాల్, అంబానీ, అదానీ, దాల్మియా ముందుకొచ్చిన విషయాన్ని గుర్తించాలని సూచించారు. రాష్ట్రం నుంచి పరిశ్రమలు వెళ్లిపోతున్నాయనే తప్పుడు ఆరోపణలను పట్టించుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఏనుగు దాడిలో రైతు మృతి

పెద్దపంజాణి(చిత్తూరు జిల్లా): ఏనుగు దాడిలో రైతు మృతి చెందిన ఘటన చిత్తూరు జిల్లా, పెద్దపంజాణి మండలంలోని పెద్దకాపల్లి పంచాయతీ బందార్లపల్లి గ్రామ సమీపంలోని పొలాల్లో శనివారం జరిగింది. పెద్దకాపల్లి పంచాయతీ ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మార్కొండయ్య(55), భార్య అరుణ, అన్న కుమారుడు సుబ్రహ్మణ్యంతో కలసి పొలం వద్దకు వెళ్లారు. పనులు ముగించుకుని గ్రామానికి తిరిగి వస్తుండగా పొదల చాటున ఉన్న ఒంటరి ఏనుగు వారిపై దాడి చేసింది. ఈ క్రమంలో మార్కొండయ్య(55) కింద పడిపోగా తొక్కి చంపేసింది. అరుణ స్వల్ప గాయాలతో బయటపడింది. అరుణ, సుబ్రహ్మణ్యం ఇచ్చిన సమాచారంతో అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.

ఫ్యాకల్టీ ఆఫ్ లా డీన్‌గా పొన్నవోలు

సాక్షి అమరావతి: రాష్ట్ర అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డికి మరో గౌరవం దక్కింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ ఆఫ్ లా డీన్‌గా నామినేట్ అయ్యారు. విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ అదనపు ఏజీ సుధాకర్‌రెడ్డిని డీన్ పదవికి నామినేట్ చేశారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంత వరకు ఆయన డీన్‌గా కొనసాగుతారు.

అవుకుపై అవాకులేల రామోజీ!

గాలేరు-నగరి అవుకు సొరంగాల్లోని ఫాల్ట్ జోన్‌లో పనులు చేయలేక చేతులెత్తేసిన చంద్రబాబు..

అత్యాధునిక టెక్నాలజీతో రెండో సొరంగం ఫాల్ట్‌జోన్‌లో లైనింగ్‌తో సహా పనులు పూర్తిచేసిన సీఎం జగన్

సాక్షి, అమరావతి: కళ్లార్పకుండా నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు ఎంత నేర్పరో.. సిగ్గూ ఎగ్గూ లేకుండా 'ఈనాడు'లో పచ్చి అబద్ధాలను అచ్చేసి సీఎం జగన్‌పై బురదజల్లడంలో రామోజీ రావూ అంతే ఘనాపాటి. గాలేరు-నగరి సుజల స్రవంతి వరద కాలువలో అంతర్భాగమైన అవుకు జంట సొరంగాలపై 'అవుకుపై.. చిలక పలుకులు మరిచారా జగన్?' అనే శీర్షికతో శనివారం ప్రచురించిన కథనమే అందుకు తార్కాణం. అస్మదీయుడు చంద్రబాబు చేయలేక, చేతులెత్తేసిన పనిని తస్మదీయుడు సీఎం వైఎస్ జగన్ పూర్తిచేయడంతో జీర్ణించుకోలేని రామోజీరావు.. యథేచ్ఛగా నీతిమాలిన రాతలతో ప్రభుత్వంపై విషం చిమ్మారు. ఆ కథనంలో రామోజీ ఆరోపణలు, వాస్తవాలు ఏమిటంటే..

ఈనాడు ఆరోపణ: సొరంగాల పనుల్లో జాప్యానికి చంద్రబాబే కారణమంటూ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి



అవుకుపై..
చిలక పలుకులు మరిచారా జగన్?

నాలుగేళ్లయినా ఇప్పటికీ పూర్తి చేయలేదు.

వాస్తవం: గాలేరు-నగరి వరద కాలువలో అంతర్భాగంగా అవుకు జలాశయానికి ముందు భాగంలో కొండలో 5.7 కి.మీల పొడవున, పది వేల క్యూసెక్కుల సామర్థ్యంతో, 11 మీటర్ల వ్యాసంతో రెండు సొరంగాలు తవ్వాలి. ఇందులో చాలావరకు పనులు 2009 నాటికే పూర్తయ్యా యి. మొదటి సొరంగంలో 265 మీటర్లు, రెండో సొరంగంలో 165 మీటర్ల మేర ఫాల్ట్ జోన్ (మట్టి పొరలు పెకుసుగా ఉన్న ప్రాంతం) లో మాత్రమే పనులు మిగిలాయి. 2014 లో చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఇక్కడ పనులు చేయలేక చేతులెత్తేశారు. మొదటి సొరంగంలో ఫాల్ట్ జోన్ ఉన్న 265 మీటర్లలో సొరంగానికి బదులుగా లూప్(కెనాల్) తవ్వి.. ఐదారు వేల క్యూసెక్కులను మాత్రమే తరలించారు. కానీ, వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక మొదటి సొరంగంలో లూప్ ను అభివృద్ధిచేసి పది వేల క్యూసెక్కులను తరలించారు. అలాగే, 2019 నుంచి గత నాలుగేళ్లుగా గాలేరు-నగరి వరద కాలువ ద్వారా గండికోట, వామికొండ, సర్వారాయసాగర్, పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను నింపి.. రైతులకు సమృద్ధిగా నీళ్లందిస్తున్నారు. రెండో సొరంగంలో 165 మీటర్ల పొడవున ఫాల్ట్‌జోన్‌లో పాలీయురిథేన్ ఫోమ్ గ్రౌటింగ్ విధానంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనులను లైనింగ్‌తో సహా పూర్తిచేయించారు. దాంతో ప్రస్తుత డిజైన్ మేరకు గాలేరు-నగరి వరద కాలువ ద్వారా 20 వేల క్యూసెక్కులను తరలించడానికి మార్గం సుగమం చేశారు. చంద్రబాబు చేయలేని పనిని జగన్ పూర్తిచేస్తే ఎందుకంత కడుపుమంట రామోజీ?

ఈనాడు ఆరోపణ: కడప జిల్లా సాగునీటి అవసరాలను తీర్చాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఈ సొరంగ మార్గాల పనులను ప్రతిపాదించారు..

వాస్తవం: ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి 1995లో అధికారంలోకి వచ్చాక 1996 లోక్‌సభ ఎన్నికలకు ముందు గాలేరు-నగరికి గండికోట వద్ద మొదటిసారి.. 1999 ఎన్నికలకు ముందు వామికొండ వద్ద రెండోసారి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. కానీ, 1996 నుంచి 2004 వరకూ తట్టెడు మట్టి ఎత్తలేదు. అలాంటప్పుడు అవుకు సొరంగ మార్గాలను చంద్రబాబు ఎలా ప్రతిపాదించగలరు అన్న ఇంగితజ్ఞానం లేకపోతే ఎలా రామోజీ? శ్రీశైలానికి వరద వచ్చే రోజుల్లో 30 రోజుల్లో 38 టీఎంసీలను తరలించి ఉమ్మడి కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో 2.60 లక్షల ఎకరాలకు సాగునీరు, 640 గ్రామాల్లోని 20 లక్షల మందికి తాగునీరు అందించే లక్ష్యంతో 2005లో నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి గాలేరు-నగరి సుజల స్రవంతి పథకాన్ని చేపట్టి.. 2009 నాటికే చాలావరకూ పనులు పూర్తిచేశారు.

ఈనాడు ఆరోపణ: అవుకు సొరంగాలకు లైనింగ్ చేయకుండానే నీటి విడుదలకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది..

వాస్తవం: ఓ వైపు జగన్ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా ఇప్పటికీ సొరంగాలను పూర్తి చేయలేదని రామోజీరావే ఓ పక్క ఆరోపిస్తారు.. మరోవైపు, లైనింగ్ చేయకుండానే నీటి విడుదలకు సన్నాహాలు చేస్తున్నారంటూ సన్నాయినొక్కులు నొక్కుతారు. అంటే.. తాను ప్రచురించిన కథనంలో వీసమెత్తు నిజం లేదన్నది రామోజీరావే అంగీకరిస్తున్నట్లు స్పష్టమవుతోంది. శ్రీశైలానికి వచ్చే వరద ఆధారంగా ఈ ఏడాదే ప్రస్తుత డిజైన్ మేరకు 20 వేల క్యూసెక్కులను గాలేరు-నగరి ద్వారా తరలించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కృష్ణానదికి వరద రోజులు తగ్గిన నేపథ్యంలో శ్రీశైలానికి వరద వచ్చే 30 రోజుల్లోనే గాలేరు-నగరి ప్రాజెక్టులను నింపేలా వరద కాలువ సామర్థ్యం 20 వేల క్యూసెక్కుల నుంచి 30 వేల క్యూసెక్కులకు పెంచుతూ సీఎం వైఎస్ జగన్ చేపట్టిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా అవుకు వద్ద చేపట్టిన మూడో సొరంగం పనులు దాదాపుగా పూర్తికావొస్తున్నాయి.

ఇదేమీ మాయరోగం!!

▶ మొదటి పేజీ తరువాయి

ఈనాడు పత్రికలో రోత రాతలు రాసేశారు. ఈ క్రమంలో వాస్తవాలను ఓ సారి పరిశీలిస్తే...

ఈనాడు ఆరోపణ: నెట్‌వర్క్ ఆస్పత్రులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరగడంలేదని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నివేదిక స్పష్టం చేసింది. ట్రస్ట్ నుంచి 60 రోజుల్లో చెల్లించాల్సి ఉండగా, ఏకంగా 400 రోజుల సమయం పడుతోందని ఆక్షేపించింది. దీంతో ఆస్పత్రుల్లో నిస్తేజం అలముకుంది.

వాస్తవం: నెట్‌వర్క్ ఆస్పత్రుల నుంచి వచ్చే క్లెయిమ్‌లను ప్యానెల్ డాక్టర్ల ద్వారా ఆరోగ్యశ్రీ ట్రస్టు పరిశీలించి చెల్లింపులు చేస్తుంది. కొన్ని ఆస్పత్రులు క్లెయిమ్‌ల నమోదు సమయంలో సంబంధిత ధ్రువపత్రాలను జత చేయకపోవడంతో వాటిని వెనక్కు పంపుతారు. ఆ పత్రాలు జత చేసి మళ్లీ పంపితే ఆమోదిస్తారు. అనంతరం బిల్లులు చెల్లిస్తారు. అంతే తప్ప బిల్లుల చెల్లింపుల్లో ఏ విధమైన జాప్యం లేదు.

ఆరోపణ: సత్తెనపల్లి, తాడిపత్రి ఏరియా ఆస్పత్రులకు 2019 మే నుంచి అక్టోబర్ 2021 మధ్య ట్రస్ట్ ఇచ్చిన రూ.43.19 లక్షలను వినియోగించకుండా బ్యాంకుల్లోనే భద్రపరిచారు.

వాస్తవం: రోగులకు వైద్యం చేసిన సిబ్బందికి ట్రస్ట్ అందించాల్సిన ప్రోత్సాహకాలను నేరుగా సంబంధిత సిబ్బంది ఖాతాల్లో జమ చేయటానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈలోగా డబ్బును బ్యాంక్‌లో భద్రంగా ఉంచితే ఈనాడుకు వచ్చిన ఇబ్బంది ఏమిటో అర్థం కావడంలేదు.

ఆరోపణ: ప్రైవేట్ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో రోగులకందించిన చికిత్సలపై క్లినికల్, మెడికల్ డెత్ ఆడిట్ లేదు.

వాస్తవం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పథకం అమలుపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో క్లినికల్, మెడికల్ డెత్ ఆడిట్ కోసం జేఈవో ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సక్రమంగా సేవలు అందించని 8 ప్రైవేటు నెట్‌వర్క్ ఆస్పత్రులను ప్రత్యేక బృందం పరిశీలించి పథకం నుంచి తొలగించింది. అంతేకాకుండా చిన్న చిన్న తప్పులు చేసిన 17 ఆస్పత్రుల నుంచి రూ.1.17 కోట్లు జరిమానాగా వసూలు చేశారు.

ఆరోపణ: 2019 జనవరి నుంచి 2021 మార్చి మధ్య ఆరోగ్యశ్రీ కింద 17,16,317 క్లెయిమ్‌లు వచ్చాయి. ఇందులో 9.24 లక్షల క్లెయిమ్‌లకు ఆలస్యంగా చెల్లింపులు చేశారు.

వాస్తవం: 2019 జనవరి నుంచి 2023 జూలై నెలాఖరుకి ఆరోగ్య శ్రీ ట్రస్ట్‌కు మొత్తం 44,21,025 క్లెయిమ్‌లు వచ్చాయి. వీటికి రూ.8,816.57 కోట్లు చెల్లించారు. ఇది వాస్తవం. ఈనాడులో 2021 వరకు డేటాను మాత్రమే పరిశీలించారు. దురుద్దేశపూర్వకంగా వైద్యం చేయించుకున్న వారి సంఖ్యను తక్కువగా చేసి చూపారు.

ఆరోపణ: పథకం కింద ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో 133, ప్రైవేట్ బోధనాస్పత్రుల్లో 123 చికిత్సలు ఉన్నాయి. వైద్య విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని నెలకు ఒక్కో ఆస్పత్రి నుంచి 40 కేసులే చూడాలన్న నిబంధన తెచ్చారు. కొన్ని ఆస్పత్రులు మాత్రం 133 రకాల చికిత్సలను రోగులకు అందించాయి. 2020 డిసెంబర్ నుంచి 81 ప్రైవేట్ ఆస్పత్రుల్లో 133 చికిత్సలను అందుబాటులోకి తెచ్చారు.

వాస్తవం: గత ప్రభుత్వంలో ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో 133, ప్రైవేట్ బోధనాస్పత్రుల్లో 123 చికిత్సలు అనుమతించారు. ఈ ప్రభుత్వంలో ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో 171, ప్రైవేట్‌లో 108 చికిత్సలకు అనుమతి ఇచ్చారు. గతంలో ఒక్కో ఆస్పత్రి నుంచి నెలకు 40 కేసులే అనే నిబంధన ఉండేది. ఈ ప్రభుత్వం ఆస్పత్రుల అభ్యర్థన మేరకు రోజుకు రెండు కేసుల వరకూ చూసేలా 40 నుంచి 60 కేసులకు అనుమతించింది.

మీ బాబు హయాంలోనే కష్టాల్లో ఆరోగ్యశ్రీ

ఆరోగ్య శ్రీ పథకం కష్టాల్లో పడి కొట్టుమిట్టాడింది రామోజీకి అత్యంత ఇష్టుడైన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే. టీడీపీ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని చంద్రబాబు పూర్తిగా నిర్వీర్యం చేశారు. కేవలం 1,059 ప్రొసీజర్లతో అరకొర ఆస్పత్రుల్లో తూతూ మంత్రంగా పథకాన్ని కొనసాగించారు. దీంతో అనారోగ్యం బారిన పడిన పేద కుటుంబాలు అప్పట్లో వైద్యం కోసం అనేక అగచాట్లు పడ్డాయి. అప్పట్లో సీఎం తమ వాడు కావడంతో రామోజీరావుకు పేదవాడి అరణ్య రోదన ఏమాత్రం పట్టలేదు. బాబు ఘనకార్యాలతో నిర్వీర్యమైపోయిన ఆరోగ్య శ్రీ పథకానికి సీఎం జగన్ ఊపిరిలూదారు. నిధులు, ప్రొసీజర్లు, నెట్‌వర్క్ ఆస్పత్రులు పెంచారు. పక్క రాష్ట్రాల్లోని ప్రముఖ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి కూడా ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేస్తున్నారు. 108, 104 వాహనాలను పెంచి, సత్వర వైద్యాన్ని ప్రజలకు చేరువ చేశారు. నీతి ఆయోగ్ సైతం ప్రశంసించేలా పథకాన్ని బలోపేతం చేశారు. ఏదైనా జబ్బు చేసినా ఆరోగ్యశ్రీ అండగా ఉందిలే అనే భరోసాను పేద, మధ్యతరగతి కుటుంబాలకు కల్పించారు. ఇది చూసి ఓర్వలేని రామోజీ నిత్యం పథకంపై నిస్సిగ్గుగా బురద రాతలు రాయడంపట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. 2019 జనవరి నుంచి మే నెలాఖరు మధ్య టీడీపీ హయాంలో క్లెయిమ్‌ల ఆలస్యానికి కారణమెవరన్నది ఈనాడు కథనంలో ఎందుకు ప్రస్తావించలేదు? చంద్రబాబు పెట్టిన బకాయిలు, అప్పట్లో పథకం నిర్వీర్యం చేసిన తీరును దాచిపెట్టి ప్రజలను మభ్యపెట్టేలా రామోజీ కథనం ఉంది.

బాబు, లోకేశ్, పవన్ నోరు అదుపులో పెట్టుకోవాలి

- రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధనే మా పార్టీ విధానం
- హోదాను తాకట్టు పెట్టి స్వీట్లు తిన్నది చంద్రబాబే
- బాబు హయాంలోనే ఆకలిచావులు, ఆత్మహత్యలు
- ఇప్పుడు రాష్ట్రంలో పేదలు అన్ని విధాలుగా వృద్ధి సాధించి సంతోషంగా ఉన్నారు
- రుషికొండపై నిర్మిస్తున్నది ప్రభుత్వ భవనాలే
- సైకిల్ మీద తిరిగిన బాబుకు లక్షల కోట్లు ఎక్కడ్నుంచి వచ్చాయి?
- నేను అప్పట్లోనే కాలేజీకి స్కూటర్ మీద వెళ్లా
- అడ్డగోలుగా మాకు భూముల్ని కేటాయిస్తే రామోజీ నిరూపించాలి



సాక్షి, విశాఖపట్నం: ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించబోమని, చంద్రబాబు, లోకేశ్, పవన్ నోరు అదుపులో పెట్టుకోవాలని మంత్రి బొత్స సత్యనారాయణ హెచ్చరించారు. ఆయన శనివారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రానికి ప్రత్యేక హోదాకు, జగన్‌మోహన్‌రెడ్డికి ఎందుకు ముడిపెడుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధనే తమ పార్టీ విధానమని చెప్పారు. అసలు ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టిందే చంద్రబాబని చెప్పారు. హోదా కాదు ప్యాకేజీ చాలు అంటూ కేంద్ర పెద్దలతో స్వీట్లు పంచుకుని శాలువాల్ని కప్పించుకుంది చంద్రబాబేనని తెలిపారు. ఆరోజు అదో గొప్ప వేడుకలా ఈ సిగ్గులేని పచ్చ మీడియా ఎందుకు రాసిందన్నారు. ఆయన దత్తపుత్రుడు, సెలబ్రిటీ పవన్ కూడా దీనిపై బాబును నిలదీయాలన్నారు. చంద్రబాబు హయాంలోనే పేదల ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలను అందరూ చూశారన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో పేదలు ఆర్థికంగా, సామాజికంగా వృద్ధిని సాధించి మెరుగైన జీవనశైలితో సంతోషంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో తిరుగుతున్న బాబు, లోకేశ్, పవన్ ఏ ఒక్కచోటైనా అప్పటి, ఇప్పటి ప్రభుత్వాల పాలనలో వ్యత్యాసాన్ని పోల్చి చూపారా అని ప్రశ్నించారు. తమని చెప్పమంటే 100 తేడాలు చెబుతామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు లక్షల కోట్లు దోచేస్తున్నారని అసత్య ఆరోపణలు చేసి సమాధానం చెప్పమంటే.. ఏ చెబుతామని అన్నారు. కాలేజీకి సైకిల్ మీద వెళ్లినోడు చంద్రబాబని, తాను అప్పట్లోనే స్కూటర్ మీద కాలేజీకి వెళ్లానని చెప్పారు. రెండెకరాలతో హైదరాబాద్ వచ్చిన చంద్రబాబుకు అన్ని లక్షల కోట్లు ఎక్కడ్నుంచి వచ్చాయో ఈ దత్తపుత్రుడు అడగొచ్చుకదా అని అన్నారు. హైదరాబాద్‌లో నివసించే పవన్ ఆంధ్ర గురించి, అందులో ఒక కొండ గురించి అంతగా ఎందుకు బాధ పడుతున్నాడని ప్రశ్నించారు. రామోజీ ఫిల్మ్‌సిటీ కొండ మీద కాకుండా నేలమీద ఉందా? వైజాగ్‌లోనే రామానాయుడు స్టూడియో కొండమీద లేదా? అనేక నిర్మాణాలు కొండలపై లేవా? అని నిలదీశారు. రుషికొండ మీద నిబంధనల ప్రకారమే టూరిజం ఆధ్వర్యంలో అన్ని అనుమతులతో ప్రభుత్వ భవనాల్నే కడుతున్నామని చెప్పారు. చంద్రబాబు మాదిరిగా అనుమతుల్లేకుండా కట్టిన ప్రజావేదిక కాదన్నారు.

జగన్‌ను చూసి నేర్చుకొంటే పవన్ పైకొస్తాడు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల హృదయాల్లో ఉన్నారని, ఈ సెలబ్రిటీ ఎక్కడున్నాడని ప్రశ్నించారు. ప్యాకేజీకి ఆశపడి పార్టీ పెట్టి అద్భుతాల్ని సృష్టిస్తానంటూ కలలు కంటే ఏమీ జరగదన్నారు. జగన్‌కు మంచి వ్యక్తిత్వం, లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ఉన్నాయని, లక్ష్య సాధనలో కష్టాల్ని ఎదుర్కొనే దమ్ముందని చెప్పారు.

పేదల రక్తాన్ని పీల్చే జలగ రామోజీ

తాను మంత్రిగా ఉండగా రామోజీరావు ఎన్నో అసత్య కథనాలు రాశారని, ఆ రకంగా ఈనాడు పత్రిక తమకు చాలా ప్రచారం చేస్తుందని చెప్పారు. అందుకు రామోజీకి ధన్యవాదాలు తెలిపారు. తమకు అడ్డగోలుగా ప్రభుత్వం భూముల్ని కేటాయించిందని ఆధారాలతో నిరూపిస్తే వాటిని రామోజీరావుకు రాసిస్తానన్నారు. దమ్ముంటే రామోజీ తన సవాల్‌ను స్వీకరించాలన్నారు. ఆయన 2006లో కూడా తన మీద పరువు నష్టం దావా వేశాడని, ఆ తర్వాత తప్పయిందని విత్‌డ్రా చేసుకున్నారన్నారు. పేదల రక్తాన్ని పీల్చే జలగలాంటి రామోజీలా అందరూ కొండలు, గుట్టల్ని దోచుకుంటున్నట్లు అనుకుని అసత్య కథనాలు రాస్తుంటాడన్నారు.

అధికారుల సాక్ష్యాలను నమోదు చేయకుండా...

అవినీతి కేసులు మూసివేయడం తగదు

- ఇలా చేయకుండా న్యాయాధికారులకు సర్క్యులర్ ఇవ్వండి
- రిజిస్ట్రార్ జనరల్‌కు హైకోర్టు ఆదేశం



సాక్షి, అమరావతి: సీబీఐ, ఏసీబీ నమోదు చేసే అవినీతి కేసుల్లో సాక్షులుగా ఉన్న అధికారుల సాక్ష్యాలను నమోదు చేయకుండా ఆ కేసులను సంబంధిత కోర్టులు మూసివేయడం తగదని హైకోర్టు స్పష్టంచేసింది. ఓ అధికారిని లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ, ఇన్‌స్పెక్టర్‌లకు సాక్ష్యం చెప్పే అవకాశాన్ని నిరాకరిస్తూ కర్నూలు ఏసీబీ కోర్టు 2014లో జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది. ఇద్దరు అధికారులకు సాక్ష్యం చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకటరమణ ఇటీవల తీర్పు వెలువరించారు. పట్టాదార్ పాస్ పుస్తకంలో తన పేరు ఎక్కించేందుకు చిత్తూరు జిల్లా ఏర్పేడు తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వో బాలకృష్ణారెడ్డి రూ.2,500 లంచం డిమాండ్ చేశారంటూ ఓ వ్యక్తి 2009లో ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాది నుంచి బాలకృష్ణారెడ్డి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ కేసును కర్నూలు కోర్టు విచారణ చేసింది. అయితే, లంచం తీసుకుంటున్న వీఆర్వోను పట్టుకుని ఈ కేసులో సాక్షులుగా ఉన్న డీఎస్పీ, ఇన్‌స్పెక్టర్ ఎన్నికల విధుల్లో ఉండటంతో సాక్ష్యం చెప్పలేకపోయారు. వారు సాక్ష్యం ఇచ్చేందుకు కేసును రీ ఓపెన్ చేయాలని కర్నూలు కోర్టును ఏసీబీ అధికారులు అభ్యర్థించారు. దీనిని ఆ కోర్టు తిరస్కరించింది. ఆ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఏసీబీ 2014లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై హైకోర్టు ఇటీవల తుది విచారణ జరిపింది. ఏసీబీ తరఫు న్యాయవాది ఎస్ఎం సుభానీ వాదనలు వినిపిస్తూ మరో అధికారిక విధుల్లో ఉండటంతో ఆ ఇద్దరు అధికారులు సాక్ష్యం చెప్పలేకపోయారని,ఎన్నికల విధులు ముగిశాక సాక్ష్యం చెప్పేందుకు సిద్ధమని చెప్పినా కర్నూలు కోర్టు పట్టించుకోలేదన్నారు. వీఆర్వో తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ సాక్ష్యం చెప్పేందుకు అధికారులకు ఏసీబీ కోర్టు పలు అవకాశాలు ఇచ్చినా ఉపయోగించుకోలేదని, దీంతో కోర్టు వారి సాక్ష్యాలను మూసివేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. కేసులను త్వరగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో చెప్పిందన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకటరమణ ఇటీవల తీర్పునిచ్చారు. కర్నూలు ఏసీబీ కోర్టు ఉత్తర్వులను రద్దు చేశారు. కేసులను త్వరగా పరిష్కరించడం అంటే సాక్షులకు సాక్ష్యం చెప్పే అవకాశం ఇవ్వకపోవడం కాదన్నారు. ఈ కేసులో వీఆర్వోను లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులకు సాక్ష్యం చెప్పే అవకాశం ఇవ్వకపోవడం సరికాదన్నారు. మూసివేసిన సాక్ష్యాలను తిరిగి తెరిచే అవకాశాన్ని కోర్టులకు చట్టం కల్పిస్తోందన్నారు. అవకాశం ఇచ్చినా అధికారులు సాక్ష్యం చెప్పేందుకు రాకపోతే ఆ విషయాన్ని లేఖ ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. సాక్షులుగా ఉన్న సంబంధిత అధికారుల సాక్ష్యాలను నమోదు చేయకుండా అవినీతి కేసులను మూసివేయకుండా న్యాయాధికారులకు ఆదేశాలు ఇస్తూ సర్క్యులర్ జారీ చేయాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను న్యాయమూర్తి ఆదేశించారు.



నీతిమంతుల మార్గము యెహోవాకు తెలియును.
దుష్టుల మార్గము నాశనమునకు నడుపును.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయణం, వర్ష ఋతువు, నిజ శ్రావణ మాసం, **తిథి:** శు.చవితి రా.8.52 వరకు, తదుపరి పంచమి, **నక్షత్రం:** హస్త రా.2.11 వరకు, తదుపరి చిత్త, **వర్జ్యం:** ఉ.9.21 నుండి 11.03 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.40 నుండి 5.30 వరకు, **అమృతఘడియలు:** రా.7.40 నుండి 9.02 వరకు.

సూర్యోదయం : 5.47
సూర్యాస్తమయం : 6.20
రాహుకాలం: సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం: ప.12.00 నుంచి 1.30 వరకు

చంద్రస్వామి తాయెత్తు విజన్!

జనతంత్రం



వర్ధెల్లి మురళి


తర్కంతో కొట్టలేనప్పుడు తాయెత్తుల మహిమను చూపాలి. పేదలు, బాధితులు, దగాపడిన తమ్ముళ్ల కంటిపాపల్లో కాంతి కిరణం మెరిసినప్పుడల్లా పెత్తందారీ హేతువులోంచి ఓ బేతాళుడు నిద్రలేస్తాడు. ఓం హ్రీం అంటూ ఆవులిస్తాడు. నయా పెత్తందారీవర్గపు ఉంపుడు సిద్ధాంతకర్త నారా చంద్రబాబు నాయుడులోంచి తాజా తేనెపూత విజన్‌తోపాటు ఓ బేతాళుడు కూడా బయటికొచ్చాడు. మహిళా లోకంపై మంత్ర ప్రయోగం మొదలుపెట్టాడు. ఆడబిడ్డలందరికీ ఆయన మంత్రించిన రాఖీలు ఇస్తాడట! వాటిని 45 రోజులు పూజగదిలో పెట్టుకొని దేవుణ్ణి ప్రార్థిస్తూ చంద్రబాబును తలుచుకోవాలట! అనంతరం చేతికి కట్టుకోవాలి. అప్పుడు వారికి అష్టసిరులు ఒనగూరుతాయట! మంత్రదండం సాయంతో నారా చంద్రస్వామి ఈ రకంగా మహిళా సాధికారత సాధిస్తారన్న మాట.. నిత్యానంద స్వామి కైలాసాన్ని సృష్టించినట్టు!

ఆగస్టు పదిహేనో తేదీనాడు చంద్రబాబు 'విజన్– 2047' పేరుతో విశాఖపట్టణంలో ఒక కాగితాల కట్టను విడుదల చేశారు. దాన్ని తన ఆలోచనగా చెప్పుకున్నారు. మామూలుగా పంద్రాగస్టు కార్యక్రమాలను కవర్ చేసేటప్పుడు తొలి ప్రాధాన్యాన్ని ప్రధానమంత్రికిస్తూ అదే స్థాయిలో రెండో ప్రాధాన్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికివ్వడం ప్రాంతీయ మీడియాలో ఒక సంప్రదాయం. ఆంధ్రప్రదేశ్ యెల్లో మీడియా మాత్రం ముఖ్యమంత్రిని పక్కకునెట్టి చంద్రబాబు విజన్ డాక్యుమెంట్‌కు అగ్రస్థానాన్ని ఇచ్చింది. ఇంతకూ ఇందులో ఏమంది? 2047 నాటికి భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు నిండుతాయి. అప్పటికి దేశం ఎలా ఉండాలి అనే ఆలోచనతో ఏడాది కింద కేంద్ర ప్రభుత్వం 'విజన్ – 2047'ను రూపొందించింది. ఆ ఏడాది కిందటి ఆలోచనలోంచి ఓ పిడికెడు మాదాకబళాన్ని తీసుకొచ్చి కొంచెం వెచ్చచేసి బాబు వడ్డించారు. పోనీ దాన్ని రాష్ట్రానికి వర్తింపజేస్తూ అనుసృజన చేసినా బాగుండేది. కానీ, 'దేశ్ కీ నేతా' హోదాకు ఇంచు కూడా తగ్గేందుకు బాబు సిద్ధపడలేదు. బహుశా 'రాజ్య (రాష్ట్ర) కీ నేతా' హోదా మరోసారి దక్కే అవకాశం లేదని గట్టిగా నమ్మారేమో!

ఇంకో పాతికేళ్లలో దేశాన్ని అగ్రరాజ్యంగా మార్చడం తన లక్ష్యమని చెప్పుకున్నారు. ఏ హోదాతోనో చెప్పలేదు. 'ఆప్ కౌన్ హై' అని అడిగే అవసరం ఎవరికీ లేదు. తనకు యాభై అయిదేళ్లు నిండకముందే నాలుగు శతాబ్దాల పైచిలుకు వయసుతో హైదరాబాద్‌ను సృష్టించిన వ్యక్తికి ఏదైనా సాధ్యమేనని సరిపెట్టుకోవాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోలార్ పవర్, రోబోటిక్స్ వగైరా తాజా పదజాలాన్ని ఆయన విజన్‌లో విరివిగా ఉపయోగించారు. అబ్బో మా బాబుగారికి చాలా విషయాలు తెలుసునని అనుయాయులు మురిసిపోవడానికి తప్ప సామాజిక చింతన ఏ కోశానా అందులో లేదు. ఇంటర్‌లో బైపీసీ చదివితే ఉత్తమ ఇంజనీర్లుగా ఎదగవచ్చనే ఒక గొప్ప ఉపదేశాన్ని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అనుగ్రహించారు.

ప్రధాని నరేంద్రమోదీ చెబుతున్న విజన్‌కు తాను కూడా ఇలా కోరస్ పాడితే ఆయన మెప్పు పొందవచ్చన్న తహతహ ఒక కారణం కావచ్చు. తనను గొప్ప విజనరీగా భజన చేస్తున్న యెల్లో మీడియాలో ఆత్మవిశ్వాసం నింపడం మరో కారణం కావచ్చు. ఈ రెండు అవసరాల కోసం చంద్రబాబు పంద్రాగస్టు సందర్భాన్ని ఉపయోగించుకున్నారు. అంతే తప్ప దాని మీద ఆయనకు పెద్దగా విశ్వాసం లేదు. ఎందుకంటే తన మొదటి విజన్ (2020) ఆర్థికంగా తనకు లబ్ధి చేకూర్చినా, రాజకీయంగా చేదు అనుభవాన్నే మిగిల్చింది. ఇక తెలుగు సమాజానికైతే ఆ విజన్ సృష్టించిన విధ్వంసం మరిచిపోలేని ఒక మహా విషాదం.

చంద్రబాబు తన 'విజన్–2020' సారాంశంతో ఒక సిద్ధాంత గ్రంథాన్ని ఇంగ్లిష్, తెలుగు భాషల్లో ప్రచురించారు. తెలుగులో దాని పేరు 'మనసులో మాట'. దాని పేరును బట్టే ఆ పుస్తకంలోని అభిప్రాయాలు చంద్రబాబుకు స్వాభావికమైనవిగా, ఆయన నమ్మకాలుగా భావించాలి. ఉచిత పథకాలను ఈ పుస్తకంలో ఈసడించుకున్నారు. ఉచిత విద్యుత్‌ను నిర్ద్వంద్వంగా వ్యతిరేకించారు. ప్రతిపక్షాలు బుద్ధిగా మసలుకోవాలని (అప్పుడాయన అధికారంలో ఉన్నారు), ప్రభుత్వాన్ని గుడ్డిగా వ్యతిరేకించకూడదని సుద్దులు చెప్పారు. ఉద్యోగాలు పర్మనెంటయితే వారికి బాధ్యత ఉండదని, అందువల్ల కాంట్రాక్టు పద్ధతిలోనే ఉద్యోగాలు భర్తీ చేయాలని అభిప్రాయపడ్డారు. ఆ



ఆగస్టు పదిహేనో తేదీనాడు చంద్రబాబు 'విజన్–2047' పేరుతో విశాఖపట్టణంలో ఒక కాగితాల కట్టను విడుదల చేశారు. దాన్ని తన ఆలోచనగా చెప్పుకున్నారు... ప్రధాని నరేంద్రమోదీ చెబుతున్న విజన్‌కు తాను కూడా ఇలా కోరస్ పాడితే ఆయన మెప్పు పొందవచ్చన్న తహ తహ ఒక కారణం కావచ్చు, తనను గొప్ప విజనరీగా భజన చేస్తున్న యెల్లో మీడియాలో ఆత్మ విశ్వాసం నింపడం మరో కారణం కావచ్చు. ఈ రెండు అవసరాల కోసం చంద్రబాబు పంద్రాగస్టు సందర్భాన్ని ఉపయోగించుకున్నారు. అంతే తప్ప దాని మీద ఆయనకు పెద్దగా విశ్వాసం లేదు. ఎందుకంటే తన మొదటి విజన్ (2020) ఆర్థికంగా తనకు లబ్ధి చేకూర్చినా, రాజకీయంగా చేదు అనుభవాన్నే మిగిల్చింది. ఇక తెలుగు సమాజానికైతే ఆ విజన్ సృష్టించిన విధ్వంసం మరిచి పోలేని ఒక మహా విషాదం.

చంద్రబాబు తన 'విజన్–2020' సారాంశంతో ఒక సిద్ధాంత గ్రంథాన్ని ఇంగ్లిష్, తెలుగు భాషల్లో ప్రచురించారు. తెలుగులో దాని పేరు 'మనసులో మాట'. దాని పేరును బట్టే ఆ పుస్తకంలోని అభిప్రాయాలు చంద్రబాబుకు స్వాభావికమైనవిగా, ఆయన నమ్మకాలుగా భావించాలి. ఉచిత పథకాలను ఈ పుస్తకంలో ఈసడించుకున్నారు. ఉచిత విద్యుత్‌ను నిర్ద్వంద్వంగా వ్యతిరేకించారు. ప్రతిపక్షాలు బుద్ధిగా మసలుకోవాలని (అప్పుడాయన అధికారంలో ఉన్నారు), ప్రభుత్వాన్ని గుడ్డిగా వ్యతిరేకించకూడదని సుద్దులు చెప్పారు.

పద్ధతికి శ్రీకారం కూడా చుట్టారు. విద్య, వైద్యం ఏదీ ఉచితంగా అందుబాటులో ఉంచకూడదని గట్టిగా వాదించారు. ఆస్పత్రుల్లో సర్వీసు ఛార్జీల వసూలు ప్రారంభించారు. పేదవాడికి జ్వరం వచ్చినా డబ్బులు చెల్లించనిదే మందుబిళ్ల కూడా దొరకని దుర్మార్గ పరిస్థితి ఏర్పడింది. సర్కారు బడులను పాడుబెట్టి చదువు'కొనలేని' ఒక తరాన్ని మొత్తం విద్యకు దూరం చేశారు.

మధ్యతరగతి ప్రజలు సైతం చదువుల ఖర్చులు భరించలేక అప్పుల ఊబిలోకి దిగబడిపోయారు. వ్యవసాయం దండగ అనే సిద్ధాంతాన్ని వంటబట్టించుకొని రైతాంగంలో అదే అభిప్రాయం వ్యాప్తి చెందేలా చేశారు. రైతు కూలీలు భూబంధం నుంచి బయటపడితేనే సంపన్నుల పనులకు చౌకగా శ్రమశక్తి లభిస్తుందన్న ఉద్దేశంతో ఈ కుట్రకు పాల్పడ్డారు. ఆయన కోరుకున్నట్టుగానే లక్షలాది రైతు కూలీలు పొలం బంధాన్ని తెంచుకున్నారు. పొట్టకూటి కోసం వలస బాటలు పట్టారు. రెక్కాడితే గానీ డొక్కాడని స్థితిలో కూలీ తల్లులు చంటిబిడ్డల నోటికి పాలపీకలు పెట్టిన కల్లు సీసాలను అందించారు. కల్లు మత్తులో ఆ బిడ్డ నిద్రపోయి తల్లి కోసం ఏడ్వదని వారు అలా తల పోసేవారు. మాటలకందని ఆ మహాదైన్యం అప్పుడు ఎక్కడ చూసినా కనిపించేది. వలసబాట పట్టకుండా మొండికేసి వ్యవసాయం చేసిన వారు బాబు విధానాల ఫలితంగా అప్పుల పాలై ఆత్మహత్యలను ఆశ్రయించడం మొదలుపెట్టారు. బిడ్డలు వలసపోగా మిగిలిన అవ్వాతాతలు అంబలి కేంద్రాల దగ్గర బారులు తీరి నిలబడిన దృశ్యాలు ఇప్పటికీ గుర్తే!

ఈ దుస్థితికే ప్రజా వాగ్గేయకారుడు గోరెటి వెంకన్న 'పల్లె కన్నీరు పెడుతుందో' అనే పాటలో అద్దంపట్టిన సంగతి తెలిసిందే. ఈ కన్నీటికి కారణం చంద్రబాబు విజన్. ఆ కన్నీటిపై ఐటీ పన్నీరు చల్లి 'ఇదీ చంద్రబాబు విజన్' అని ఆయన అనుకూలవర్గం ఇప్పటికీ ప్రచారం చేస్తున్నది. తాను ప్రైవేట్ రంగంలో ఇంజనీరింగ్ కళాశాలలను ప్రారంభించడం వల్లనే ఐటీ నిపుణులు పెరిగారని ఆయన ఇప్పటికీ చెప్పుకుంటారు. కానీ అంతకంటే ఐదేళ్లు ముందుగానే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలను ప్రకటిస్తే వాటికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులతో కలిసి ఉద్యమాలు నడిపిన వ్యక్తి చంద్రబాబు. హైటెక్ సిటీ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే ప్రణాళిక సిద్ధమైందని చంద్రబాబే స్వయంగా 'మనసులో మాట' పుస్తకంలో రాసుకున్నారు. రెడీగా ఉన్న ప్రణాళికను అమలు చేయడంలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ కోసం ఆయన ఆలస్యం చేశారు. ఇదీ జరిగిన వాస్తవం. ఈ వాస్తవాలను యెల్లో మీడియా మసిపూసి మారేడుకాయలు చేసింది. ఒక సామాజిక విధ్వంస కుడికి విజనరీ ముసుగువేసి చరిత్రలో నిలబెట్టింది. ఇది చరిత్రలో జరిగిన ఒక ద్రోహం.

బాబు విజన్‌తో కన్నీరు పెట్టిన పల్లెసీమలు వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మళ్లీ చిగురించడం మొదలైంది. రైతు మళ్లీ నాగలి పట్టాడు. వైద్యం పేదలకు చేరువైంది. జన సంక్షేమ విజన్‌కు ప్రాధాన్యం లభించింది. పదేళ్లు అధికారానికి దూరమైన చంద్రబాబు రాష్ట్ర విభజన తర్వాత బీజేపీ – పవన్ పొత్తులతో వెంట్రుకవాసి విజయాన్ని సాధించగలిగాడు. ఈ గెలుపు కోసం తన మనసులోని మాటను దాచిపెట్టాడు. సంక్షేమ ఎజెండాను ఎత్తుకోవడమే కాదు అలవిగాని హామీలతో తన ఎన్నికల మేనిఫెస్టోను నింపేశారు. గెలిచిన తర్వాత రాజధాని పేరుతో భూదోపిడీకి, పోలవరాన్ని ఏటీఎమ్‌గా వాడేందుకు పరిమితమయ్యారు. అదిగో అల్లదిగో అంటూ రాజధాని గ్రాఫిక్స్‌ను ప్రచారంలో పెడితే, 'ఇది కదా విజన్' అంటూ యెల్లో మీడియా పరవశించిపోయింది. కానీ ప్రజలు స్పష్టమైన తీర్పును ఇచ్చారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎటువంటి తడబాటూ, శషభిషలూ లేని స్పష్టమైన పేదల అనుకూల ఎజెండాను తలకెత్తుకున్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పురోగతి కోసం, అన్ని వర్గాల్లోని మహిళల సాధికారత కోసం, పరిపాలనలో పారదర్శకత కోసం, అధికార వికేంద్రీకరణ కోసం ఒక ఉద్యమాన్నే ఈ ప్రభుత్వం ప్రారంభించింది. ఇందుకోసం అడ్డువస్తున్న పెత్తందారీ వ్యవస్థపై జగన్ ప్రభుత్వం యుద్ధాన్ని ప్రకటించింది. వ్యవస్థలోని అన్ని పార్శ్వాల్లో ఈ పెత్తందారీ వ్యవస్థ ఊడలు దించి బలోపేతమై ఉన్నది. ఇంతవరకూ దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఆ వ్యవస్థపై బహిరంగ యుద్ధాన్ని ప్రకటించడానికి సాహసించలేదు. పెత్తందారీ వ్యవస్థతో తలపడటం, ఓడించడం ద్వారానే పేదల విముక్తి సాధ్యమని నమ్మిన జగన్ ప్రభుత్వం అందుకు బరిగీసి నిలబడి ఉన్నది.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎటువంటి తడబాటూ, శషభిషలూ లేని స్పష్టమైన పేదల అనుకూల ఎజెండాను తలకెత్తుకున్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పురోగతి కోసం, అన్ని వర్గాల్లోని మహిళల సాధికారత కోసం, పరిపా లనలో పారదర్శకత కోసం, అధికార వికేంద్రీకరణ కోసం ఒక ఉద్యమాన్నే ఈ ప్రభుత్వం ప్రారంభించింది. ఇందుకోసం అడ్డువస్తున్న పెత్తందారీ వ్యవస్థపై జగన్ ప్రభుత్వం యుద్ధాన్ని ప్రకటించింది. వ్యవస్థలోని అన్ని పార్శ్వాల్లో ఈ పెత్తందారీ వ్యవస్థ ఊడలు దించి బలోపేతమై ఉన్నది. ఇంతవరకూ దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వమూ ఆ వ్యవస్థపై బహిరంగ యుద్ధాన్ని ప్రకటించడానికి సాహసించలేదు. పెత్తందారీ వ్యవస్థతో తలపడటం, ఓడించడం ద్వారానే పేదల విముక్తి సాధ్యమని నమ్మిన జగన్ ప్రభుత్వం అందుకు బరిగీసి నిలబడి ఉన్నది.

పెత్తందారీ వ్యవస్థ తన సహస్ర బాహువులతో జగన్ ప్రభుత్వంపై విషం చల్లుతున్నది. దశకంఠాలతో ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నది. తమ ఎన్నికల మేనిఫెస్టోను గడప గడపకూ పంపిణీ చేస్తూ తాము ఎన్ని హామీలను నెరవేర్చామో పరిశీలించి పరిపాలనకు మార్కులు వేయాలని ప్రజలను కోరుతున్న ఏకైక ప్రభుత్వం జగన్ సర్కార్. ఎన్నికల మేనిఫెస్టోను కనబడకుండా మాయం చేసి, వెబ్‌సైట్‌లోంచి కూడా తొలగించిన తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కడ? మేనిఫెస్టోకు పటంకట్టి ఊరేగిస్తూ 'మేం చేయని పనేమిటో చెప్పండ'ని పిలుపునిస్తున్న జగన్ ప్రభుత్వం ఎక్కడ?

పెత్తందారీ వ్యవస్థ తన సహస్ర బాహువులతో జగన్ ప్రభుత్వంపై విషం చల్లుతున్నది. దశకంఠాలతో ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నది. తమ ఎన్నికల మేనిఫెస్టోను గడప గడపకూ పంపిణీ చేస్తూ తాము ఎన్ని హామీలను నెరవేర్చామో పరిశీలించి పరిపాలనకు మార్కులు వేయాలని ప్రజలను కోరుతున్న ఏకైక ప్రభుత్వం జగన్ సర్కార్. ఎన్నికల మేనిఫెస్టోను కనబడకుండా మాయం చేసి, వెబ్‌సైట్‌లోంచి కూడా తొలగించిన తెలుగుదేశం ప్రభుత్వం ఎక్కడ? మేనిఫెస్టోకు పటంకట్టి ఊరేగిస్తూ 'మేం చేయని పనేమిటో చెప్పండ'ని పిలుపునిస్తున్న జగన్ ప్రభుత్వం ఎక్కడ? ప్రజాక్షేత్రంలో ద్వంద్వ యుద్ధానికి తలపడటం సాధ్యమయ్యే పనేనా? కాదు కనుకనే మాయోపాయాలు, దుష్ప్రచారాలు, కుతంత్రాలు వేయి పడగలెత్తి బుసకొడుతున్నాయి. బాబుకు వేసిన విజనరీ ముసుగు జారిపోకుండా మొన్న ప్రకటించిన ఎంగిలి విజన్ ఒక పడగ. తాయెత్తు మహిమలు ప్రచారం చేయడం, మూఢనమ్మకాలను వ్యాపింపజేయడం ఇంకో పడగ. భారత రాజ్యాంగం 51వ అధికరణం ప్రకారం ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందింపజేయడం పౌరుల ప్రాథమిక విధి. అందుకు విరుద్ధంగా ఒక బాధ్యత గల రాజకీయ నాయకుడే మూఢ నమ్మకాలను రెచ్చగొట్టడం రాజ్యాంగ ద్రోహమవుతుంది. పైగా వాటికి ఆయన రాఖీలని పేరు పెట్టారు. మంత్రించి ఇచ్చేవి తాయెత్తులవుతాయి గానీ రాఖీలెట్లా అవుతాయి? అయినా తమ సాధికారతకు కట్టుబడిన వాళ్లకు, తమకు రక్షణగా నిలబడిన వాళ్లకు మహిళలే స్వయంగా రక్షాబంధనాలు కడతారు తప్ప మంత్రగాళ్లకు కాదు గదా!

vardhelli1959@gmail.com

వివేక్ దేవ్‌రాయ్ (పీఎం అడ్వైజర్)
రాయని డైరీ

మాధవ్ శింగరాజు

భారత రాజ్యాంగాన్ని మార్చవలసిన అవసరం ఎంతైనా ఉందని మింట్‌లో నా వ్యాసం వచ్చిన వారానికి మోదీజీ నుంచి నాకు పిలుపు వచ్చింది! ఎకనమిక్ అడ్వైజరీ కౌన్సిల్ చైర్మన్‌గా నేను ఆయనకు అడ్వైజర్‌ని.

ఆగస్టు 14న స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజు ఆ వ్యాసం వచ్చింది. 'ఆ వ్యాసానికీ కౌన్సిల్‌కూ, ఆ వ్యాసానికీ భారత ప్రభుత్వానికీ ఎలాంటి సంబంధమూ లేదు' అని ఆగస్టు 17న ఎకనమిక్ అడ్వైజరీ కౌన్సిల్ ట్వీట్ చేసిన రెండు రోజులకు మోదీజీ నుంచి నాకు పిలుపు వచ్చింది.

"భలే ఉంది వివేక్‌జీ.." అని నవ్వారు మోదీజీ.

"దేని గురించి అంటున్నారు మోదీజీ?" అని అడిగాను. ఆయన మళ్లీ నవ్వారు.

"మీరు రాసిన వ్యాసం గురించే 'భలే ఉంది' అన్నాను వివేక్‌జీ. అయితే 'భలే ఉంది' అని పూర్తిగా మీ వ్యాసం గురించి మాత్రమే నేను అనలేదు.." అన్నారు మోదీజీ.

ఆయన మాటలు ఆయన శక్తి మేరకు పొయెటిక్‌గా ఉంటాయి. ఎదురుగా ఉన్నది



ఎకనమిక్ అడ్వైజరీ కౌన్సిల్ చైర్మనా, నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరా అని చూసుకోరు.

"వివేక్‌జీ! రాజ్యాంగాన్ని మార్చాలని వ్యాసం రాసిందీ మీరే! ఆ వ్యాసానికీ అడ్వైజరీ కౌన్సిల్‌కీ, ఆ వ్యాసానికీ భారత ప్రభుత్వానికీ సంబంధం లేదని ట్వీట్ పెట్టించిందీ మీరే! అందుకే అంటున్నాను.. 'భలే ఉంది కదాని..'" అన్నారు మోదీజీ నవ్వుతూ.

"మోదీజీ! అవి నా వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే. అందుకే కౌన్సిల్ పేరిట అలా ట్వీట్ పెట్టించాను" అన్నాను.

"నేను వ్యాసం చదవలేదు వివేక్‌జీ! వ్యాసంపై వచ్చిన ట్వీట్ మాత్రం చూశాను. అయినా వ్యాసం వ్యక్తిగతమైనది అని ట్వీట్‌తో చెప్పించడం ఎందుకు?! దేశభక్తితో రాసిన వ్యాసం దేశ ప్రజలది అవుతుంది తప్ప వ్యక్తిగతం అవుతుందా? మరీ అంత వివరణ ఇవ్వక్కర్లేదు. ఇంతకీ ఏం రాశారు ఆ వ్యాసంలో?" అని అడిగారు మోదీజీ.

"దేశంలో ఎవరేం మాట్లాడుకున్నా రాజ్యాంగమే వారి ప్రారంభం, రాజ్యాంగమే వారి ముగింపు అని రాశాను మోదీజీ.."

"కరెక్టే కదా! ఇంకా ఏం రాశారు?"

"రాజ్యాంగానికి ఏవో ఒకటీ రెండు సవరణలు సరిపోవు అని రాశాను మోదీజీ."

"ఉన్నమాటే కదా! ఇంకా?"

"మళ్లీ వెనక్కెళ్లి రాజ్యాంగం మొత్తాన్ని కొత్తగా తిరగ రాయాలి అన్నాను మోదీజీ."

"అదీ నిజమే కదా!"

"భారత రాజ్యాంగ పీఠికలోకి ప్రవేశించి.. అందులోని సోషలిస్టు, సెక్యులర్, డెమొక్రాటిక్, జస్టిస్, లిబర్టీ, ఈక్వాలిటీ అనే మాటలకు ఈనాటి అర్థం ఏంటని ప్రశ్నించాను మోదీజీ!"

"వండర్‌ఫుల్.."

"భారత ప్రజలమైన మనం.. మనకై మనమే ఒక కొత్త రాజ్యాంగాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చాను మోదీజీ.."

"మార్వెలస్.. సెక్యులర్.. స్పెక్టాక్యులర్.." అన్నారు మోదీజీ.

అక్కడితో నేను ఆగిపోయాను.

"వివేక్‌జీ! మీరిలాంటివే మంచి మంచివి రాస్తుండండి. రాజ్యాంగంపై ఏదైనా రాయడం రాజ్యాంగ విరుద్ధం కదా అని ఎవరైనా అంటే ఒకటే చెప్పండి..." అని ఆగారు మోదీజీ.

ఆయనేం చెబుతారా అని నేనూ ఆగాను.

"వివేక్‌జీ! దేశభక్తిని వ్యాసంగానో, ప్రసంగంగానో ప్రదర్శించే అవకాశం రాజ్యాంగ పరిధిలో ఉండవలసిన వాళ్లకు లభించదు..." అని, అక్కడితో ఆగిపోయారు.

ఆయన చెప్పదలచుకున్నదేమిటో నేను గ్రహించగలిగాను.

ఎకనమిక్ అడ్వైజరీ కౌన్సిల్ అన్నది నాన్–కాన్‌స్టిట్యూషనల్, నాన్ పర్మినెంట్. ఈరోజు ఉంటుంది. రేపు పోతుంది. ఈలోపు అభిప్రాయాలు ప్రజలకు ఎక్కేస్తాయి.

"అర్థమైంది మోదీజీ" అన్నాను.

ఆయన నవ్వారు.

అడ్వైజర్‌లకే అడ్వైజర్ మోదీజీ!

వేడికొద్దీ వానలు

విశ్లేషణ



డా॥ కె.బి. గోపాలం

ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో వర్షపాతం మామూలు కన్నా తక్కువగా ఉంటుందని సూచనలు వచ్చాయి. ఈ సూచనలు మొత్తం దేశానికి వర్తిస్తాయని చెప్పుకోవాలి. మన దేశంలో కేంద్ర ప్రభుత్వం వారి వాతావరణ శాఖ మాత్రమే కాక స్కైమెట్ అనే ఒక ప్రైవేట్ సంస్థ కూడా వాతావరణం గురించి పరిశోధనలు చేసి సూచనలు అందిస్తూ ఉంటుంది. ఈ సంస్థవారు నిజానికి ఈ సంవత్సరం వర్షపాతం దేశం మొత్తం మీద మామూలుగా 94 శాతం మాత్రమే ఉంటుందని ప్రకటించారు. మళ్లీ ఈ అవకాశం 40 శాతం ఉంటుందని కూడా అన్నారు.

వాన రాకడ, ప్రాణం పోకడ చెప్పలేము అన్న మాట ఇక్కడ బహుశా గుర్తు చేసుకోవాలేమో? ఉత్తర భారత దేశం, దేశంలోని మధ్య ప్రాంతాలలో ఈ ప్రభావం మరింత ఎక్కువగా కనిపిస్తుందని చెప్పారు. మామూలుగానే ప్రపంచమంతటా వాతావరణం వేడెక్కుతోంది. హిందూ మహాసముద్రంలో డైపోల్ అనే పరిస్థితి ఒక పక్కన, అనుకున్న దానికన్నా ముందే వచ్చిన ఎల్ నినోలు మరోపక్కన ఇందుకు కారణం అని చెబుతున్నారు.

తూర్పు ఉష్ణమండల ప్రాంతంలో ఉన్న శాంతి మహాసముద్రం అనే పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రత సగటు కన్నా అర డిగ్రీ ఎక్కువయినందుకు ఎల్ నినో వస్తుంది. అన్నట్టు ఈ మాటలోనే చివరి అక్షరానికి 'య' ఒత్తు ఇచ్చినట్టు పలకాలట. మాటకు చిన్న బాబు అని అర్థం. ఈ పరిస్థితి ముందు అనుకున్న దానికన్నా రెండు నెలలు ముందే వచ్చేసింది. అంతకుముందు మూడు సంవత్సరాల పాటు లా మీనా అనే పరిస్థితి. అంటే ఇందుకు వ్యతిరేకమైన పరిస్థితి ఉండేది. సముద్రం పైభాగంలో నీళ్లు వేడెక్కడం, చల్లబడడం అనే ఈ రెండు పరిస్థితులు మూడు నుంచి ఏడేళ్లకు ఒకసారి మారుతుంటాయి.

ఒక పక్కన మానవ కార్యక్రమాల వల్ల వాతావరణం వేడెక్కుతున్నది. దానికి తోడుగా ఈ పరిస్థితులు కూడా వచ్చేసరికి మొత్తం ప్రభావం చాలా గట్టిగా ఉంటుందని



చెబుతున్నారు నిపుణులు. పగడపు కొండలన్నీ పాడైపోతాయి. అనుకోని పద్ధతిలో వరదలు వస్తాయి. లక్షల కోట్ల డాలర్ల నష్టం కలిగే పరిస్థితులు వస్తాయి. ఎల్ నినో లేకుండానే వాతావరణ పరిస్థితి దారుణంగా ఉంది, ఇక ఇది కూడా తోడైతే ఏమవుతుందో అంటున్నారు పరిశోధకులు పెడ్రో డి నేజియో.

2015 – 16 ప్రాంతంలో ఇటువంటి పరిస్థితి బలంగా వచ్చింది. పసిఫిక్ సముద్రంలో పెద్ద ఎత్తున వేడి చేరుకున్నది. ఇందులో గ్లోబల్ వార్మింగ్ ప్రభావం కూడా కొంత ఉంది. ఇప్పుడిక సముద్రం మీద మూత తీసివేసినట్లే అంటారు యూఎస్ సంస్థ 'ఎన్ఓఏఏ' పరిశోధకులు మైఖేల్. సముద్రోపరితలంలో చేరిన వేడి ప్రభావం ఇప్పటికే ప్రపంచం మీద ప్రభావం చూపుతున్నది. 2024 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా ప్రపంచ సగటు ఉష్ణోగ్రత ఒకటిన్నర డిగ్రీలు ఎక్కువయ్యే అవకాశం నిండుగా ఉంటుంది అంటున్నారు ఈయన.

సాధారణంగా ఈ వేడి కారణంగా తూర్పు వ్యాపార పవనాల మీద ప్రభావం ఉంటుంది. కనుక వేడి మరింత పెరుగుతుంది. ఇప్పటివరకు ఆ గాలుల వేగంలో అంతగా మార్పు కనిపించలేదు అని పరిశీలకులు గమనించారు. ప్రస్తుతం వచ్చిన పరిస్థితి వచ్చే ఫిబ్రవరి దాకా బలంగా కొనసాగుతుంది. కనుక సముద్రం మీద నుంచి వచ్చే వ్యాపార పవనాలను అక్కడి వేడి ప్రభావితం చేస్తుంది. సెప్టెంబర్ కల్లా ఈ పరిస్థితి గురించి మరింత మంచి అవగాహన అందుతుందని పరిశోధకులు భావిస్తున్నారు. ఎల్ నినో బలంగా ఉన్నా లేకున్నా వరదలు, ఉత్పాతాలు మాత్రం తప్పవు.

ఎల్ నినో వల్ల మంచి కూడా జరిగే అవకాశం ఉందంటున్నారు. ఈ పరిస్థితి కారణంగా ఆఫ్రికా లోని కరవు ప్రాంతాలలో వర్షాలు వస్తాయి. అక్కడి ఆకలిగా ఉన్న జనాలకు తిండి దొరుకుతుంది. మొత్తం మీద మాత్రం ప్రభావాలు వ్యతి రేకంగా మాత్రమే ఉంటాయనీ, ఆర్థిక వ్యవస్థ మీద దాని ప్రభావం ఉండక తప్పదనీ పరిశోధకులు అంటున్నారు. ప్రపంచం మొత్తం మీద ఉత్పత్తులలో ఐదు శాతం తగ్గింపు కనిపించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అందరూ తెలివి తెచ్చుకుని, వాతావరణం వేడెక్కకుండా ఉండే ఏర్పాట్ల మీద దృష్టి పెట్టాలి.

వ్యాసకర్త సైన్స్ విషయాల రచయిత, అనువాదకుడు
మొబైల్: 98490 62055

చేతిలో ఉన్నది... శూన్యం!

1. అంతిమ సందేశం

పూర్వం జపాన్‌లో వెదురుబద్దలతో, కాగితంతో చేసిన, లోపల కొవ్వొత్తి వెలిగించి పెట్టిన లాంతర్లను వాడేవారు. ఓ గుడ్డివాడు రాత్రిపూట స్నేహితుణ్ణి కలిసి తిరిగి ఇంటికి వెళ్తున్నప్పుడు, ఆ స్నేహితుడు అతడికి లాంతరు పట్టుకెళ్ళమని ఇచ్చాడు.

''లాంతరు అవసరం నాకు లేదు. పగలు, రాత్రి రెండూ ఒకటే నాకు'' అన్నాడు గుడ్డివాడు.

''దారి తెలుసుకోవటానికి నీకు లాంతరు అవసరం లేదని నాకు తెలుసు. అయినా, నీ దగ్గర లాంతరు లేకపోతే, ఎవరో ఒకరు నీ మీద పడవచ్చు. అందువల్ల నీవు తప్పకుండా దాన్ని తీసుకువెళ్ళాలి'' అన్నాడు స్నేహితుడు.



జ్యోతిర్మయం

గుడ్డివాడు లాంతరుతో బయలు దేరాడు. ఎక్కువ దూరం పోకముందే ఒకతను సూటిగా వచ్చి ఇతన్ని ఢీకొట్టాడు. ''ఎటు నడుస్తున్నావో చూసుకొని నడువు. ఈ లాంతరు కనపడటం లేదా?'' అని ఢీకొట్టిన అతనితో పెద్దగా అరచి చెప్పాడు.

''నీ కొవ్వొత్తి ఆరిపోయింది సోదరా!'' అన్నాడు ఆగంతకుడు.

2. నీళ్ళు లేవు, చంద్రుడు లేడు

బుక్కో అనే గురువు దగ్గర చియొనొ అనే బౌద్ధ సన్యాసిని చాలాకాలం జెన్ అధ్యయనం చేసింది గానీ ఫలితం పొందలేకపోయింది.

అంతిమంగా, ఓ వెన్నెల రాత్రి ఆమె పాత మట్టి కుండలో నీళ్ళు పట్టుకొని తెస్తోంది. దారిన నడుస్తూ వస్తున్న ఆమె మట్టికుండలో ప్రతిఫలించిన చంద్రుణ్ణి చూస్తోంది. హఠాత్తుగా, మట్టి కుండ జారి కిందపడి ముక్కలైంది. నీళ్ళు నేలపాలైనవి. చంద్ర బింబం కనుమరుగైంది. ఆ క్షణమే చియొనొ విముక్తి పొందింది.

ఈ పవిత్ర సంఘటన జ్ఞాపకార్థం ఆమె ఈ కవిత అల్లింది.

'పాత మట్టికుండను కాపాడ్డానికి
పలు విధాలుగా ప్రయత్నించాను
హఠాత్తుగా జారిపడి
మట్టికుండ ముక్కలైంది
కుండలో నీళ్ళు లేవు
నీళ్ళలో చంద్రుడు లేడు
చేతిలో ఉన్నది
శూన్యం!'

– దీవి సుబ్బారావు

కామన్ సర్వీస్ సెంటర్లుగా పీఏసీఎస్‌లు

అందుబాటులో 300కు పైగా డిజిటల్ సేవలు

ముందుకొచ్చిన 1,646 పీఏసీఎస్‌లు

సాక్షి, అమరావతి: ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల(పీఏసీఎస్)ను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా లాభాల బాట పట్టించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే రాష్ట్రంలోని 1,995 పీఏసీఎస్‌లలో కంప్యూటరైజేషన్ చేసే ప్రక్రియ వేగంగా జరుగుతోంది. మరోవైపు కామన్ సర్వీస్ సెంటర్(సీఎస్‌సీ)లుగా తీర్చిదిద్దడం ద్వారా వాటికి ఆర్థిక పరిపుష్టి కల్పించాలని సంకల్పించింది. ఇందుకోసం ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ నాబార్డు సీఎస్‌సీ ఈ గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ (సీఎస్‌సీ-ఎస్‌పీవీ)తో అవగాహన ఒప్పందం కూడా కుదుర్చుకుంది. సీఎస్‌సీ ప్రాజెక్టు అమలు కోసం రాష్ట్ర స్థాయిలో నోడల్ ఆఫీసర్‌ను కూడా నియమించారు. యూనివర్సల్ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ ద్వారా అన్ని రకాల ఈ-సేవలను గ్రామ స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ప్రభుత్వం నుంచి పౌరులకు అందే సేవల నుంచి వ్యాపార, ఆర్థిక, విద్య, వ్యవసాయ, ఆరోగ్య తదితర సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని సాధారణ పౌరులకు, ముఖ్యంగా రైతులకు సీఎస్‌సీ డిజిటల్ సేవా పోర్టల్‌లో పేర్కొన్న 300 కంటే ఎక్కువ ఈ-సేవలను అందించేందుకు పీఏసీఎస్‌లకు అనుమతిస్తారు. వినియోగదారులకు అందించే సేవల ప్రాతిపదికన పీఏసీఎస్‌లకు కమిషన్ చెల్లిస్తారు. ఇది వారి సంప్రదాయ వ్యాపార కార్యకలాపాలకు అదనంగా ఆర్థిక ప్రయోజనం పొందేందుకు దోహదపడుతుంది. రాష్ట్రంలో 1,995 పీఏసీఎస్‌లు ఉండగా, వాటిలో 1,646 పీఏసీఎస్‌లు కామన్ సర్వీస్ సెంటర్ల కింద సేవలు అందించేందుకు ముందుకొచ్చాయి. వీటిలో ఇప్పటివరకు 1,497 పీఏసీఎస్‌లకు సీఎస్‌సీ ఐడీలను జారీ చేయగా.. 471 పీఏసీఎస్‌లలో సీఎస్‌సీ సేవలకు శ్రీకారం చుట్టారు. మిగిలిన వాటిలో దశలవారీగా ఈ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



విజయనగరం జిల్లా గజపతినగరం పీఏసీఎస్‌లో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్

అందించే సేవలివే

పాస్ పోర్ట్ సేవలు, పాన్ కార్డ్, ఈ-జిల్లా, వివిధ రకాల సర్టిఫికెట్‌లు, లైసెన్సులు, రేషన్ కార్డుల జారీ, పెన్షన్‌లు, ఆర్‌టీఐ ఫైలింగ్, ఎలక్ట్రానిక్ కమిషన్ సేవలు, ఐటీఆర్ ఫిల్లింగ్, పెన్షనర్ల కోసం జీవన్ ప్రమాణ్, విద్యుత్ బిల్లు సేకరణ, ఈ-స్టాంప్‌ల జారీ, డీటీహెచ్ రీచార్జ్, మొబైల్ రీచార్జ్, ఈ-వాలెట్ రీచార్జ్, బ్యాంకింగ్, బీమా, పెన్షన్ సేవలు, అన్నిరకాల డిజిటల్ పేమెంట్స్, పీఎంజీడీఐఎస్‌హెచ్‌ఏ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర విద్యాకోర్సులు (ఎన్‌ఐఈఎల్‌ఐటీ/సీఎస్‌సీ, బీసీసీ, ఎన్‌ఐఓఎస్,ఇంగ్లిష్/ట్యాలీ/జీఎస్‌టీ,/సర్కారి పరీక్ష), టెలీ హెల్త్ కన్సల్టేషన్స్, ఔషధాల విక్రయాలు, ఆయుష్మాన్ భారత్, పతంజలి, స్వదేశీ సమృద్ధి కార్డ్‌ల జారీ, రైలు బుకింగ్, విమాన ప్రయాణం, హోటల్ బుకింగ్‌తో పాటు కోవిడ్ వంటి విపత్తుల వేళల్లో సీఎస్‌సీ గ్రామీణ్ ఈ-స్టోర్ ద్వారా రోజువారీ నిత్యావసర వస్తువులను ఇంటింటికి డెలివరీ చేయడం వంటి సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు.

పీఏసీఎస్‌ల బలోపేతమే లక్ష్యం

పీఏసీఎస్‌లను ఆర్థికంగా బలోపేతం చేయడంతోపాటు గ్రామస్థాయిలో పౌరులకు నాణ్యమైన సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కామన్ సర్వీస్ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నాం. గ్రామ స్థాయిలోనే దాదాపు 300కు పైగా సేవలు అందుబాటులోకి రానున్నాయి. సీఎస్‌సీల ద్వారా అందించే సేవలను బట్టి ఆయా పీఏసీఎస్‌లకు కమిషన్ రూపంలో ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది.

– అహ్మద్‌బాబు, కమిషనర్, సహకార శాఖ

వెబ్ ఆప్షన్ల నమోదుకు సోమవారం వరకు గడువు

సాక్షి, అమరావతి: పీజీ వైద్య విద్య అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా కన్వీనర్ కోటా సీట్లలో ప్రవేశాలకు వెబ్ ఆప్షన్స్ నమోదుకు వైఎస్సార్ హెల్త్ వర్సిటీ నోటిఫికేషన్ ఇచ్చింది. శనివారం రాత్రి నుంచి ఆప్షన్స్ నమోదుకు అవకాశం కల్పించింది. సోమవారం రాత్రి 9 గంటలు తుది గడువుగా నిర్ణయించింది.

బాంబు బెదిరింపునకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

తిరుమల: అలిపిరి తనిఖీ కేంద్రంలో బాంబ్ పేలుతుందని ఫోన్ చేసి బెదిరించిన వ్యక్తిని తిరుమల టూటౌన్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. తమిళనాడు రాష్ట్రం, సేలం జిల్లా, పల్లపట్టికి చెందిన బి.బాలాజీ (39) ఈ నెల 15న ల్యాండ్ లైన్‌కు ఫోన్ చేసి అలిపిరి చెక్ పాయింట్లో మధ్యాహ్నం 3.00 గంటలకు బాంబ్ పేలుతుందని బెదిరించాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది తనిఖీ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించినా వారికి ఏం లభించలేదు. దీనిపై అధికారులు ఈ నెల 16న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అతనిపై కేసు నమోదైంది.

బాబు, లోకేశ్, పవన్‌లకు ప్రజా మద్దతు శూన్యం

1,056వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



రిలే నిరాహార దీక్షలో కూర్చున్న బహుజన నేతలు

తాడికొండ: యాత్రల పేరుతో పచ్చి అబద్ధాలు వల్లెవేస్తున్న చంద్రబాబు, లోకేశ్, పవన్‌లకు ప్రజా మద్దతు శూన్యమని బహుజన పరిరక్షణ సమితి నాయకులు స్పష్టం చేశారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 1,056వ రోజుకు చేరాయి. పలువురు మాట్లాడుతూ.. అధికారంలోకి వస్తే మంగళగిరి నియోజకవర్గంలో 22 వేల ఇళ్లు నిర్మిస్తానని శిలాఫలకం వేసిన లోకేశ్‌కు పిచ్చి ముదిరి పాకాన పడిందన్నారు. బహుజనుల రాజ్యాంగబద్ధ హక్కులు, సమస్యలపై స్పందించని చంద్రబాబు, లోకేశ్, పవన్‌కళ్యాణ్ ఈనాడు, ఆంధ్రజ్యోతి స్క్రిప్టను చదువుతూ యాత్రలు చేస్తున్నారని మండిపడ్డారు. 52 వేల ఇళ్ల పట్టాలు, పక్కా ఇళ్ల నిర్మాణం కోసం రాజధానిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకుంటే తప్పుడు కేసులు వేయించిన బాబు అండ్ కో.. రామోజీకి కొమ్ము కాయడం వెనక ఆంతర్యం ఏమిటో అందరికీ తెలుసునన్నారు. పవన్‌కళ్యాణ్ పిచ్చి పరాకాష్టకు పోయిందని, కాసేపు తానే సీఎం అని, ఆ తర్వాత కాదని గంటకో మాట, పూటకో స్క్రిప్ట్ చదువుతూ బాబు ప్యాకేజీల కోసం పార్టీని తాకట్టు పెట్టాడని ఎద్దేవా చేశారు. బహుజన రాజ్యాధికారం, సంక్షేమం జగన్‌తోనే సాధ్యమన్నారు. పేదలంతా 2024 ఎన్నికల్లో కులవాద పార్టీలను రాష్ట్రం నుంచి తరిమి కొట్టడం ఖాయమని హెచ్చరించారు. నాయకులు పులి దాసు, బొలిమేర శ్యామ్యూల్, మాదిగాని గురునాథం, ఈపూరి ఆదాం, బేతపూడి సాంబయ్య, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ నెల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల



తిరుమల: టీటీడీ షెడ్యూల్ ప్రకారం నవంబర్ నెల తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల కోటాను విడుదల చేసింది. సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్‌లైన్ లక్కీడిప్ కోసం శనివారం ఉదయం 10 గంటల నుంచి 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన భక్తులు సొమ్ము చెల్లించి వాటిని ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవా టికెట్లను ఈ నెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు, వర్చువల్ సేవా టికెట్లను మధ్యాహ్నం 3.00 గంటలకు విడుదల చేస్తారు. అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం టికెట్లను ఉదయం 11 గంటలకు, వృద్ధులు, దివ్యాంగులకు దర్శన టోకెన్ల కోటాను మధ్యాహ్నం 3.00 గంటలకు విడుదల చేయనున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 టికెట్లు ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. తిరుమల, తిరుపతిలలో వసతి గదుల బుకింగ్ ఈ నెల 25వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.

ఏపీపీఎస్సీ గ్రూప్-1 ఫలితాల్లో శ్రీచైతన్య జయభేరి

సాక్షి, హైదరాబాద్: ఇటీవల ప్రకటించిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 ఫలితాల్లో శ్రీచైతన్య ఐఏఎస్ అకాడమీ విద్యార్థులు జయభేరి మోగించారు. స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తో పాటు మంచి సెలక్షన్స్ సాధించారని శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో శ్రీచైతన్య ఐఏఎస్ అకాడమీలో ఇంటర్/డిగ్రీల్లో ఇంటిగ్రేటెడ్ కోర్సు చదివిన భానుశ్రీ లక్ష్మీ గ్రూప్-1 మొదటి ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారని వెల్లడించారు. బోడెల సుజిత అసిస్టెంట్ కమిషనర్ స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్‌గా, గోపిశెట్టి మనోహర్ ఆర్టీవోగా, వెల్లపనేని జ్యోతి ఎంపీడీవోగా, శ్రీసాయి హర్ష ఎంపీడీవోగా, బి.రమ్య కీర్తన మున్సిపల్ కమిషనర్‌గా సెలక్షన్స్ సాధించారని తెలిపారు. తమ విద్యార్థులు టాపర్స్‌గా నిలవడం చాలా గర్వంగా ఉందని విజేతలు, వారి తల్లిదండ్రులకు ఆమె అభినందనలు తెలిపారు.

క్లుప్తంగా...

అది నేరమా? కాదా?

కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ: టీనేజర్లు పరస్పర అంగీకారంతో లైంగిక చర్యలో పాల్గొనడం నేరంగా పరిగణించరాదన్న అంశంపై అభిప్రాయం తెలపాల్సిందిగా కేంద్రాన్ని సుప్రీంకోర్టు కోరింది. పరస్పర సమ్మతితో 16–18 మధ్య వయస్కులు లైంగిక చర్యలో పాల్గొంటే అత్యాచార నేరంగా పరిగణిస్తున్నారని, దీనిని రద్దు చేయాలంటూ న్యాయవాది హర్ష్ విభోరె సింఘాల్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) వేశారు. దీనిని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం విచారించింది. అభిప్రాయం తెలపాలంటూ కేంద్ర న్యాయ, హోం శాఖలతోపాటు జాతీయ మహిళా కమిషన్ వంటి సంస్థలకు నోటీసులు పంపింది.

ఛత్తీస్‌గఢ్‌లో ఆప్ 'గ్యారంటీ కార్డు'

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ కోటలో పాగా వేయడానికి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రయత్నాలు ప్రారంభించింది. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ శనివారం రాయ్‌పూర్‌లో పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల కోసం 10 ఉచిత హామీ పథకాలను ప్రకటించారు. గృహాలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పాటు నిరుద్యోగులకు రూ.3,000 భృతి, స్కూలు విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య, నిరుపేద మహిళలకు నెలకి రూ.1,000, తదితర 10 హామీలతో గ్యారంటీ కార్డును విడుదల చేశారు. త్వరలో రైతులకు హామీ ప్రకటిస్తామని చెప్పారు. ఆప్ మొదటి సారిగా 2018 ఎన్నికల్లో మొత్తం 90 స్థానాలకుగాను 85 స్థానాల్లో పోటీకి దిగి అన్ని చోట్లా డిపాజిట్లు కోల్పోయింది.

చైనీయుడనుకుని సిక్కిం వాసిపై దాడి

బనశంకరి: సిక్కిం రాష్ట్రానికి చెందిన వ్యక్తిని చైనా పౌరునిగా భావించిన కొందరు దుండగులు అతన్ని తీవ్రంగా కొట్టారు. ఈ సంఘటన ఆగస్టు 16న బెంగళూరులోని ఎలక్ట్రానిక్‌సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరగ్గా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పశ్చిమ సిక్కింలోని రించే స్పాంగ్‌కు చెందిన దినేశ్ సుబ్బా (31) ఏడు నెలలుగా బెంగళూరులోని ఒక రెస్టారెంటులో పనిచేస్తున్నాడు. 15వ తేదీ రాత్రి స్నేహితుల రూంలో పార్టీ చేసుకుని తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఇంటికి వెళ్తుండగా ముగ్గురు దుండగులు అడ్డుకున్నారు. చైనా వాడికి ఇక్కడేం పని అని దూషిస్తూ ఇనుప రాడ్‌తో కొట్టారు. తీవ్రంగా గాయపడిన దినేశ్ సుబ్బా రోడ్డుపై పడి ఉండగా స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దుండగుల కోసం గాలింపు చేపట్టారు.

అమెరికా, జపాన్, చైనాలు నష్టాల బాటలో
భారత్‌తో పాటు బ్రెజిల్, రష్యాలు పురోగమనంలో
తలసరిలో స్విట్జర్లాండ్ సొగసరి

సంపద కరిగిపోతోంది



➤ అగ్రరాజ్యం అమెరికా సహా ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నాయి. అధిక ధరలు, డాలర్‌తో పోల్చి చూస్తే వివిధ దేశాల కరెన్సీలు పడిపోవడం, భౌగోళిక రాజకీయాలు, వాతావరణ మార్పులు వంటివెన్నో దేశాల ఆర్థిక వ్యవస్థని కుంగదీస్తున్నాయి. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా సంపద క్షీణించడం ప్రారంభమైంది. 2008 ఆర్థిక మాంద్యం తర్వాత మళ్లీ 2022లో ఆర్థిక సంక్షోభాన్ని ప్రపంచ దేశాలు ఎదుర్కొన్నట్టుగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్ (యూబీఎస్) రూపొందించిన గ్లోబల్ వెల్త్ రిపోర్ట్ 2023లో వెల్లడైంది. ప్రపంచ దేశాల్లో అమెరికా అత్యధికంగా సంపదని కోల్పోతే ఆ తర్వాత స్థానంలో జపాన్ ఉంది. 2021లో ప్రపంచ దేశాల సంపద 466.2 ట్రిలియన్ డాలర్లు ఉండగా 2022 నాటికి 2.4% తగ్గి 454.5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇక సంపద తగ్గిపోవడంలో అమెరికా ముందుంది. ఏడాదిలో 5.9 ట్రిలియన్ డాలర్ల సంపదను అగ్రరాజ్యం కోల్పోయింది. ఆ తర్వాత స్థానంలో జపాన్ నిలిచింది. 2021తో పోల్చి చూస్తే ఆ దేశం 2.5 ట్రిలియన్ డాలర్ల సంపదను కోల్పోయింది.

- నేషనల్ డెస్క్, సాక్షి

ప్రాంతాల వారీగా ఇలా..

➤ అత్యంత సంపన్న దేశాలున్న ఉత్తర అమెరికా, యూరప్‌లు భారీగా నష్టపోయాయి. 2022లో ఈ దేశాల్లో 10.9 ట్రిలియన్ డాలర్ల నష్టం జరిగింది.

➤ ఆసియా పసిఫిక్ దేశాల్లో 2.1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం జరిగింది.

➤ లాటిన్ అమెరికాలో 2.4 ట్రిలియన్ డాలర్ల సంపద పెరిగింది.

➤ 2022లో భారీగా సంపద హరించుకుపోయిన దేశాల్లో అమెరికా మొదటి స్థానంలో ఉంటే ఆ తర్వాత జపాన్, చైనా, కెనడా, ఆస్ట్రేలియా ఉన్నాయి.

➤ సంపద భారీగా పెరిగిన దేశాల్లో భారత్, బ్రెజిల్, మెక్సికో, రష్యా నిలిచాయి.

➤ తలసరి ఆదాయంలో స్విట్జర్లాండ్ మొదటి స్థానంలో ఉంటే, అమెరికా, ఆస్ట్రేలియా, డెన్మార్క్ తర్వాత స్థానాల్లో ఉన్నాయి.


భారత్‌లో పెరుగుతున్న సంపద


➤ ప్రపంచ దేశాల్లో సంపద హరించుకుపోతూ ఉంటే భారత్‌లో మాత్రం సంపద పెరుగుతోంది. 2021తో పోల్చి చూస్తే మన దేశ సంపద 675 బిలియన్ డాలర్లు అంటే 4.6% పెరిగింది. 2022 నాటికి 15.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. చైనా వంటి దేశాల్లో కూడా సంపద హరించుకుపోతూ ఉంటే భారత్‌లో మాత్రం పెరగడం విశేషం. దేశంలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు అపర కుబేరులుగా మారారు. 2000 నుంచి 2022 వరకు ఏడాదికి 15% మిలియనీర్లు పెరుగుతూ వస్తున్నారు. ఉక్రెయిన్‌తో ఏడాదిన్నరగా యుద్ధం చేస్తున్నప్పటికీ రష్యా సంపద కూడా పెరగడం గమనార్హం.

స్థిరంగా సంపద పెరుగుదల..

➤ భారత్‌లో సంపద పెరుగుదల 20 ఏళ్లుగా స్థిరంగా కొనసాగుతోంది. మధ్య తరగతికి చెందిన వ్యక్తుల సంపద ఏడాదికి 5.9% చొప్పున పెరుగుతోంది. ఒకప్పుడు చైనాలో మధ్యతరగతి సంపద అధికంగా పెరుగుతూ ఉండేది. ఇప్పుడు భారత్ చైనా స్థానాన్ని ఆక్రమించింది. మిలియనీర్లు మన దేశంలో ఏకంగా 15% పెరుగుతూ వస్తున్నారు. మొత్తమ్మీద మిలియనీర్లు అమెరికాలోనే ఎక్కువ. ప్రపంచవ్యాప్తంగా కోట్లకు పడగలెత్తిన వారు 5.9 కోట్ల మంది ఉంటే వారిలో 2.3 కోట్ల మంది అంటే 40% అమెరికాలోనే ఉన్నారు. 2027 నాటికి భారత్, చైనా, బ్రెజిల్, యూకే, దక్షిణ కొరియాలో కూడా కోటీశ్వరుల సంఖ్య పెరుగుతుందని గ్లోబల్ వెల్త్ రిపోర్ట్ అంచనా. 2022–27 మధ్య చైనాలో కోటీశ్వరులు 26%, భారత్‌లో 11% పెరుగుతారు.

2022లో భారత్‌లో పెరిగిన సంపద 675 బిలియన్ డాలర్లు





మైనారిటీ స్కాలర్‌షిప్..

భారీ కుంభకోణం

- 53 శాతం విద్యా సంస్థలు బోగస్‌వే
- అయిదేళ్లలో రూ.144.83 కోట్లు పక్కదారి
- సీబీఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశం



న్యూఢిల్లీ: మైనారిటీల్లోని పేద కుటుంబాల పిల్లలకు అందాల్సిన ఉపకార వేతనాలు భారీగా పక్కదారి పట్టాయి. అనర్హులు వాటిని కాజేశారు. ఏళ్లుగా అనేక రాష్ట్రాల్లో జరుగుతున్న ఈ దందాకు వివిధ స్థాయిల్లో నోడల్ అధికారులు కొమ్ముకాశారు. స్కాలర్‌షిప్ పథకానికి ఆమోదం పొందిన విద్యా సంస్థల్లో 53 శాతం నకిలీవని తాజాగా తేలింది. అయిదేళ్లలో రూ.144.83 కోట్లు అనర్హులు జేబుల్లో వేసినట్లు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అంతర్గత విచారణలో వెల్లడైంది. దీంతో, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఈ కేసును సీబీఐకి అప్పగించారు. ఈ అక్రమాలపై కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ జూలై 10వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ శాఖ అంతర్గత విచారణ జరిపిన 1,572 విద్యా సంస్థల్లో 830 వరకు బోగస్‌వేనని గుర్తించారు. ప్రస్తుతానికి 830 విద్యాసంస్థల బ్యాంకు అకౌంట్లను సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నకిలీ ఆధార్ కార్డులు, కేవైసీ పత్రాలతో లబ్ధిదారులకు బోగస్ అకౌంట్లను బ్యాంకులు ఎలా ఇచ్చాయనే దానిపైనా దృష్టి సారించనుంది.

రాష్ట్రాల వారీగా అక్రమాలు..

ఛత్తీస్‌గఢ్: రాష్ట్రంలోని పరిశీలన జరిపిన మొత్తం 62 విద్యాసంస్థలూ బోగస్‌వే.

రాజస్తాన్: పరిశీలన జరిపిన 128 విద్యాసంస్థల్లో 99 నకిలీవి.

అస్సాం: రాష్ట్రంలోని స్కాలర్‌షిప్ అందుకుంటున్న మొత్తం విద్యా సంస్థల్లో 68శాతం ఉత్తుత్తివే.

కర్ణాటక: కర్ణాటకలోని 64 శాతం విద్యాసంస్థలు బోగస్‌వి.

ఉత్తరప్రదేశ్: 44 శాతం విద్యాసంస్థలు నకిలీవి.

పశ్చిమబెంగాల్: 39 శాతం సంస్థలు నకిలీవి.

పక్కదారి పలు విధాలు

- కేరళలోని మలప్పురంలో ఒక బ్యాంకు శాఖలో 66 వేల స్కాలర్‌షిప్పులు పంపిణీ అయ్యాయి. ఇక్కడ రిజిస్టరయిన మైనారిటీ విద్యార్థుల కంటే ఉపకారవేతనాలు తీసుకున్న వారి సంఖ్యే ఎక్కువ.
- జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్‌కు చెందిన ఒక కాలేజీలో 5 వేల మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 7 వేల మంది స్కాలర్‌షిప్పులు అందుకున్నారు. తొమ్మిదో తరగతి చదువుకుంటున్న 22 మంది విద్యార్థులకు ఒకే మొబైల్ నంబర్ ఒక్క తండ్రి పేరుతోనే రిజిస్టరయి ఉంది. మరో విద్యాసంస్థకు అనుబంధంగా హాస్టల్ లేకున్నా విద్యార్థులందరూ స్కాలర్‌షిప్ పొందారు.
- అస్సాంలో.. ఒక బ్యాంక్ బ్రాంచిలో 66 వేల మంది స్కాలర్‌షిప్ లబ్ధిదారులున్నారు. సంబంధిత మదర్సాకు వెళ్లి పరిశీలనకు యత్నించగా నిర్వాహకులు అధికారులను బెదిరింపులకు గురిచేశారు.
- పంజాబ్‌లో.. స్కూల్‌లో పేరు నమోదు చేయించుకోని మైనారిటీ విద్యార్థులు సైతం ఉపకారవేతనాలు అందుకున్నారు.

తైవాన్ చుట్టూ చైనా సైనిక విన్యాసాలు

బీజింగ్: చైనా, తైవాన్‌ల మధ్య మళ్లీ ఉద్రిక్తతలు నెలకొన్నాయి. తైవాన్ ఉపాధ్యక్షుడు విలియం లాయ్ చెంగ్–తె ఇటీవల పరాగ్వే పర్యటకు వెళ్లి తిరిగి వస్తూ శాన్‌ఫ్రాన్సిస్కో, న్యూయార్క్ నగరాల్లో ఆగారు. దీంతో డ్రాగన్ దేశం తైవాన్‌కు తీవ్ర హెచ్చరికలు పంపింది. ద్వీపం చుట్టూ శనివారం సైనిక విన్యాసాలకు దిగింది. వేర్పాటువాదులు, విదేశీ శక్తుల కవ్వింపు చర్యలకు ప్రతిగానే తాము ఈ మిలటరీ డ్రిల్స్ చేపట్టినట్టుగా చైనా రక్షణ శాఖ వెల్లడించింది. యుద్ధ విమానాలు, నౌకల్ని కూడా మోహరించింది. దీనికి సంబంధించిన వీడియో కూడా విడుదల చేసింది. తైవాన్‌ను శాశ్వతంగా స్వతంత్ర దేశంగా ప్రకటించుకునే ప్రయత్నాల్లో భాగంగానే ఉపాధ్యక్షుడు విలియం అమెరికాలోని న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కోల్లో పర్యటించారు. తైవాన్ తమ దేశంలో భాగమని అంటున్న చైనా విలియం లాయ్ పర్యటనకి హెచ్చరికగా ఇదంతా చేస్తోంది. మరోవైపు చైనా యుద్ధ విమానాలు తమ గగనతలంలోకి రావడంపై తైవాన్ మండిపడింది. శనివారం ఉదయం నుంచి పదుల సంఖ్యలో యుద్ధ విమానాలు రావడం కవ్వింపు చర్యలకి దిగడమేనని తైవాన్ రక్షణ శాఖ పేర్కొంది. తమ దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి ఎంతకైనా తెగిస్తామని స్పష్టం చేసింది.

భారత్ ఒక ఆదర్శ ప్రయోగశాల

- ఇక్కడ విజయవంతమైన పరిష్కారాలను ఎక్కడైనా అన్వయించడం సులువు
- జీ20 భేటీలో ప్రధానమంత్రి మోదీ వర్చువల్ ప్రసంగం



న్యూఢిల్లీ/బెంగళూరు: భారతదేశం విభిన్న సమస్యల పరిష్కారాల కోసం ఆదర్శవంతమైన ఒక ప్రయోగశాల అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడ విజయవంతమైన పరిష్కారాలను ప్రపంచంలో ఎక్కడైనా సులభంగా అన్వయించవచ్చని నొక్కి చెప్పారు. బెంగళూరులో శనివారం జరిగిన జీ20 డిజిటల్ ఎకానమీ వర్కింగ్ గ్రూప్ మంత్రుల సమావేశంలో ఆయన వర్చువల్‌గా మాట్లాడారు. భారత్‌లోని డిజిటల్ మౌలిక వసతులతో ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు సురక్షితమైన పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. ప్రపంచంతో తన అనుభవాన్ని పంచుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. 'భారత్ ఎంతో వైవిధ్యం కలిగిన దేశం. మాకు డజన్ల కొద్దీ భాషలు, వందలాదిగా మాండలికాలు ఉన్నాయి. ప్రపంచంలోని ప్రతి మతానికి, అసంఖ్యాక సాంస్కృతిక వారసత్వాలకు భారత్ నిలయం. ప్రాచీన సంప్రదాయాల నుంచి లేటెస్ట్ టెక్నాలజీ వరకు, ప్రతి ఒక్కరికీ అవసరమైనవి భారత్‌లో ఉన్నాయి. అనేక సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనేందుకు భారత్ ఒక ఆదర్శ ప్రయోగశాల. ఇక్కడ విజయవంతమైన పరిష్కారాన్ని ప్రపంచంలో ఎక్కడైనా సులువుగా అన్వయించుకోవచ్చు' అని ప్రధాని చెప్పారు. డిజిటల్ సాంకేతికతలో అన్ని దేశాలను భాగస్వాములను చేసేలా వర్చువల్ ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన రోడ్ మ్యాప్ రూపొందించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాలని పిలుపునిచ్చారు. డిజిటల్ ఎకానమీ విస్తరించే కొద్దీ భద్రతా పరమైన సవాళ్లు కూడా ఎదురవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో జీ20 దేశాల మధ్య ఏకాభిప్రాయంతో విశ్వసనీయమైన, సురక్షితమైన విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. సురక్షిత, సమ్మిళిత, శ్రేయస్కరమైన గ్లోబల్ డిజిటల్ భవిష్యత్తు కోసం జీ20 దేశాలకు ఇప్పుడు ఒక మంచి అవకాశం వచ్చిందని చెప్పారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆర్థికంగా, సాంకేతికతపరంగా భారత్ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. భాషల అనువాదం కోసం 'భాషిణి'అనే కృత్రిమ మేధను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.

జన్‌ధన్ ఖాతాలు 50 కోట్లు

జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు 50 కోట్లు దాటిపోవడం కీలక మైలురాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందులో సగానికి పైగా ఖాతాలు మహిళలవేనని చెప్పారు. జన్‌ధన్ బ్యాంకు ఖాతాల సంఖ్య 50 కోట్ల మార్కు దాటిందని, ఇందులో 56 శాతం మహిళలకు చెందినవేనని శుక్రవారం ఆర్థిక శాఖ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం 2014లో జన్‌ధన్ ఖాతాల కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ప్రచారం కోసం జీ20ని వాడుకుంటోంది: కాంగ్రెస్

న్యూఢిల్లీ: దేశంలో త్వరలో జరిగే జీ20 సమావేశాన్ని కేంద్రప్రభుత్వం ఎన్నికల ప్రచారం కోసం వాడుకుంటోందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. వాస్తవ అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలా చేస్తోందని విమర్శించింది. 1999లో అవతరించిన జీ20లో 19 దేశాలు, ఈయూ సభ్యులుగా ఉన్నాయి. ఇప్పటి వరకు 17 దేశాల్లో సమావేశాలు జరిగాయి. ఈసారి భారత్ వంతు వచ్చింది. కానీ, ఇప్పటి వరకు ఏదేశంలోనూ లేని విధంగా కేంద్రం దీనిని ప్రచారాస్త్రంగా ఉపయోగించుకుంటోంది' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ శనివారం ఎక్స్‌లో పేర్కొన్నారు. జీ20 శిఖరాగ్ర సమావేశాలు సెప్టెంబర్ 9, 10 తేదీల్లో ఢిల్లీలో జరగనున్నాయి.

లద్దాఖ్‌లో బైక్‌పై రాహుల్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మొదటిసారిగా సరిహద్దులకు సమీపంలోని కేంద్రపాలిత ప్రాంతం లద్దాఖ్‌కు వెళ్లారు. అక్కడి నుంచి ఆయన మోటార్ బైక్‌పై పాంగోంగ్ సరస్సు వద్దకు చేరుకున్నారు. ఇందుకు సంబంధించిన కొన్ని ఫొటోలను ఆయన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ..'పాంగోంగ్ లేక్‌కు వెళ్తున్నాం. ప్రపంచంలోనే అత్యంత అందమైన ప్రదేశాల్లో ఒకటని మా నాన్న రాజీవ్ గాంధీ తరచూ చెప్పేవారు'అని పేర్కొన్నారు. తమ నేత రాహుల్ గాంధీ శనివారం పాంగోంగ్ లేక్‌కు వెళ్లినట్లు కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. రాహుల్ బైక్ నడుపుతున్న కొన్ని ఫొటోలను అధికారిక ఎక్స్(పూర్వపు ట్విట్టర్)లో షేర్ చేసింది. లద్దాఖ్‌లో యువజన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో రాహుల్ ముచ్చటించారనీ, అక్కడి వారితో కలిసి ఫుట్‌బాల్ ఆడారని పేర్కొంది. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని పాంగోంగ్ సరస్సు వద్ద ఈ నెల 20న ఆయన పూజలు చేయనున్నారని తెలిపింది.

వాషింగ్టన్‌లో కార్చిచ్చు బీభత్సం

వాషింగ్టన్: అమెరికా, కెనడాలను కార్చిచ్చులు ఇంకా వెంటాడుతున్నాయి. రోజుకో ప్రాంతంలో కార్చిచ్చులు రేగుతూ ఆందోళన పెంచుతున్నాయి. తాజాగా వాషింగ్టన్‌లోని స్పోకాన్ ప్రాంతంలో మొదలైన కార్చిచ్చు త్వరితగతిన వ్యాపిస్తోంది. కొద్ది గంటల్లో 3 వేల ఎకరాలను భస్మం చేసింది. దీంతో భారీగా ఆస్తి నష్టం ఏర్పడింది. చాలా ఇళ్లు బూడిదగా మారాయి. చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. శనివారం వాషింగ్టన్‌ను మంటలు కమ్మేయడంతో రెడ్ ఫ్లాగ్ వార్నింగ్ జారీ చేశారు. అత్యంత తీవ్ర పరిస్థితులు ఉన్నప్పుడు ఈ వార్నింగ్ జారీ చేస్తుంటారు.

కెనడాలో 200 కార్చిచ్చులు

కెనడా దేశంలోనూ కార్చిచ్చులు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. వాయవ్య కెనడా ప్రాంతంలో 200కుపైగా కార్చిచ్చు ఘటనలు సంభవించాయి. ఈ ఘటనల్లో అగ్ని దావానలంగా వేగంగా పరిసరాలకు వ్యాపించంతో వేలాది మందిని విమానాల్లో సురక్షిత ప్రాంతాలను తరలిస్తున్నారు.

మస్కిటో రిపెల్లెంట్‌తో మంటలు.. ఊపిరాడక నలుగురు మృతి

చెన్నై: మస్కిటో రిపెల్లెంట్‌తో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి పొగతో ఊపిరాడక ఒక వృద్ధురాలు, ఆమె ముగ్గురు మనవరాళ్లు మృతి చెందారు. తమిళనాడు రాష్ట్రం మనాలీలో ఈ విషాదం చోటుచేసుకుంది. మత్తూర్‌కు చెందిన సంతానలక్ష్మి(65), 8 నుంచి 10 వయస్సున్న తన మనవరాళ్లు సంధ్య, ప్రియ రక్షిత, పవిత్రతో కలిసి శుక్రవారం రాత్రి తన ఇంట్లో నిద్రించారు. మస్కిటో రిపెల్లెంట్‌ను వెలిగించి, తాము పడుకున్న నైలాన్ చాపకు సమీపంలో ఉంచారు. అయితే, రిపెల్లెంట్ ప్రమాదవశాత్తు చాపకు అంటుకుని, మంటలు వ్యాపించాయి. శనివారం ఉదయం చుట్టుపక్కల వారు పొగను గమనించి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి, ఇంట్లో పరిశీలించగా నలుగురూ విగతజీవులై కనిపించారు. మస్కిటో రిపెల్లెంట్ పొగ కారణంగా ఊపిరాడక వారు మృతి చెంది ఉంటారని పోలీసులు తెలిపారు. కాగా, చిన్నారుల తండ్రి అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేరడంతో తల్లి కూడా అక్కడే ఉండిపోయింది. దీంతో, వారు ముగ్గురూ బామ్మ వద్దకు నిద్రించేందుకు వచ్చినట్లు తెలిసిందన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


అద్దె రహిత వసతి విలువకు సవరణ

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: కంపెనీలు తమ ఉద్యోగులకు కల్పిస్తున్న అద్దె రహిత వసతి విలువను ఆదాయపు పన్ను శాఖ సవరించింది. సెప్టెంబర్ 1 నుంచి ఇది అమలులోకి రానుంది. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కాకుండా ఇతరులకు ఇవి వర్తిస్తాయి. 40 లక్షలకుపైగా జనాభా కలిగిన నగరాల్లో అన్‌ఫర్నిష్డ్ వసతి కల్పిస్తే మరియు ఆ వసతి కంపెనీ యాజమాన్యంలో ఉంటే.. ఇక నుంచి వసతి విలువను ఉద్యోగి జీతంలో 10 శాతంగా మూల్యాంకనం చేస్తారు. గతంలో ఇది 15 శాతం ఉంది. 15–40 లక్షల మధ్య జనాభా కలిగిన నగరాలైతే 10 శాతంగా ఉన్న విలువను 7.5 శాతానికి చేర్చారు. అద్దె రహిత వసతిని పొందుతున్న ఉద్యోగులకు పన్ను తగ్గుతుందని ఆంబర్ కార్పొరేట్ సర్వీసెస్ కన్సల్టెంట్ అరుణ్ లాల్ తెలిపారు. ఉదాహరణకు ఒక ఉద్యోగి నెలకు బేసిక్+డీఏ రూ.1,00,000 అందుకుంటే.. అతని వేతనాన్ని పాత పద్ధతిలో రూ.1,15,000లుగా లెక్కించేవారు. తాజా సవరణ ప్రకారం ఇది రూ.1,10,000 అవుతుంది.

9 మంది సైనికులు వీరమరణం

లేహ్: లద్దాఖ్‌లో జరిగిన ప్రమాదంలో 9 మంది సైనికులు వీరమరణం పొందారు. లేహ్ నుంచి నియోమా వెళ్తున్న ఆర్మీ వాహనం సాయంత్రం 4.45 గంటల సమయంలో కియారి సమీపంలో లోయలో పడిపోయింది. ప్రమాద సమయంలో ఆ వాహనంలో 10 మంది జవాన్లున్నారని లేహ్ సీనియర్ ఎస్పీ పీడీ నిత్య తెలిపారు. వాహనంపై డ్రైవర్ అదుపు కోల్పోవడంతో ఘటన జరిగిందని చెప్పారు. పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని తీవ్రంగా గాయపడిన 10 మంది సైనికులను ఆర్మీ ఆస్పత్రికి తరలించారన్నారు. 9 మంది జవాన్లు చనిపోగా ఒకరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారని చెప్పారు.

'హెవీ డ్రాప్ సిస్టమ్' ప్రయోగం విజయవంతం



న్యూఢిల్లీ: యుద్ధ క్షేత్రంలో రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా భారత వాయుసేన కీలక విజయం సాధించింది. తాజాగా హెవీ డ్రాప్ సిస్టమ్ ట్రయల్స్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఐఏఎఫ్ అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా సరుకు రవాణా యుద్ధ విమానం ద్వారా పారాచ్యూట్లతో రక్షణ సామగ్రిని కిందికి జార విడిచామన్నారు. హెవీ డ్రాప్ వ్యవస్థ ద్వారా సైనిక వాహనాలు, పరికరాలు, భారీ బరువుండే వాటిని సరిహద్దులకు అత్యంత సమీపంలోని యుద్ధక్షేత్రాలకు చేరవేయవచ్చని వివరించారు. ఆగ్రాలోని ఏరియల్ డెలివరీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ దీనిని రూపొందించిందని చెప్పారు.

ఉసురు తీసింది ఆమే!

- ఏడుగురు పసికందుల్ని చంపిన నర్సుని దోషిగా తేల్చిన కోర్టు
- ఇంగ్లండ్ ఆస్పత్రిలో 2016లో దారుణ ఘటన
- నర్సుని పట్టించిన భారత సంతతి వైద్యుడు



2018లో లూసీ అరెస్టయినప్పటి ఫొటో

లండన్: ఇంకా కళ్లు తెరవని ఏడుగురి పసిపాపలను నర్సు లూసీ లెట్బీ అత్యంత కిరాతకంగా ఉసురు తీసిన ఘటన అందరినీ కలిచివేస్తోంది. బ్రిటన్ చరిత్రలో మెడికల్ సీరియల్ కిల్లర్‌గా మిగిలిన నర్సుని మాంచెస్టర్ క్రౌన్ కోర్టు దోషిగా తేల్చడంతో ఆ నర్సు చేసిన దుర్మార్గాలపై చర్చ జరుగుతోంది. 2016లో నర్సు లూసీ తాను పని చేసే కౌంటెస్ ఆఫ్ చెస్టర్ ఆస్పత్రిలో ఈ దారుణాలకు దిగింది. ఆమె చంపిన పసిపిల్లల్లో ఒక రోజు వయసున్న పసికందు సైతం ఉంది. మరో ఆరుగురు శిశువుల్ని చంపడానికి ప్రయత్నించింది. ఇంకా లోకం చూడని పసిపిల్లల్ని ఎందుకు చంపిందన్న దానిపై సరైన కారణాలు వెల్లడి కాకపోయినప్పటికీ ఆమె థ్రిల్ కోసమే చంపిందని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. దాదాపుగా 10 నెలల పాటు ఈ కేసు విచారణ జరిగింది. పసివాళ్లని చంపి, వారి ఆరోగ్యం విషమిస్తోందంటూ లూసీయే తోటి నర్సుల్ని అప్రమత్తం చేసేదని ప్రాసిక్యూటర్స్ కోర్టుకు తెలిపారు. "పసికందులకి హాని చేసి ఆ తర్వాత జరిగే విషయాలన్నీ ఆమె గమనించేది. ఏం జరుగుతోందో చూస్తూ ఎంజాయ్ చేసేది. పసిపిల్లల ప్రాణాలు పోతాయని తెలిసి కూడా ఆమె ఆనందంలో ఉండేది" అని కోర్టుకు చెప్పారు. లూసీ ఇల్లును పోలీసులు తనిఖీ చేసినప్పుడు ఆమె రాసుకున్న కొన్ని కాగితాలు దొరికాయి. అందులో "నేను చెడ్డదాన్ని. ఇదంతా నేనే చేశాను" అని అందులో రాసి ఉంది. పిల్లలకి ఇన్సులిన్ ఇవ్వడం, శిశువుల రక్తనాళాల్లో గాలిని నింపడం, నాసోగ్యాస్ట్రిక్ గొట్టాల ద్వారా అధికంగా కడుపులోకి పాలు, నీళ్లు నింపడం వంటివి చేసి దారుణంగా ప్రాణాలు తీసేది.

పెళ్లయిన డాక్టర్‌తో వివాహేతర సంబంధం

లూసీకి తాను పని చేసే ఆస్పత్రిలో ఒక పెళ్లయిన డాక్టర్‌తో వివాహేతర సంబంధం ఉండేది. వారిద్దరూ ఫోన్లలో తరచూ ప్రేమ సంభాషణలు చేసేవారని, బయట కూడా తరచూ కలుసుకునేవారని పోలీసులు విచారణలో వెల్లడైంది. లూసీయే పసిపిల్లల్ని చంపుతోందన్న అనుమానంతో ఆమెను 2016 జూలైలో విధుల నుంచి తొలగించిన తర్వాత కూడా వారిద్దరూ కలిసి ప్రయాణాలు చేశారు. ఆ వైద్యుడిని ఆకర్షించడం కోసమే ఆమె పిల్లలకు హాని చేసిందన్న అనుమానాలు కూడా అప్పట్లో వచ్చాయి.

పిల్లలు పుట్టరన్న నైరాశ్యం

లూసీ తనకు పెళ్లయి పిల్లలు పుట్టరన్న నిరాశలో ఉండేదని ఆమె ఇంట్లో దొరికిన కాగితాల ద్వారా తెలిసింది. "నేను చాలా చెడ్డదాన్ని. వాళ్లని నేనే చంపేశాను. ఎందుకంటే వాళ్లని చూసుకునేటంత మంచితనం నాకు లేదు". "నాకు ఎప్పటికీ పెళ్లి కాదు. పిల్లలు పుట్టరు. ఒక కుటుంబం అంటే ఏంటో ఎప్పటికీ నాకు తెలీదు."ఇలా ఆమె రాతలు సాగాయి. మానసికంగా ఎంతో వేదన అనుభవిస్తూ నిరాశలో ఆమె ఈ దారుణాలకు పాల్పడినట్టు దర్యాప్తులో తేలింది.

భారత సంతతి వైద్యుడి ఘనత

కౌంటెస్ ఆఫ్ చెస్టర్‌లో పనిచేసే భారతీయ సంతతికి చెందిన డాక్టర్ రవి జయరాం ఫిర్యాదు చేయడంతో నర్సు లూసీ చేసిన దారుణాలు వెలుగులోకి వచ్చాయి. పసికందుల ఉసురు తీసింది ఆమేనని తేలడంతో డాక్టర్ రవిని అందరూ ప్రశంసిస్తున్నారు. కోర్టు తీర్పు అనంతరం డాక్టర్ రవి మీడియాతో మాట్లాడారు. "2015లో ఒక రోజు నేను నవజాత శిశువుల వార్డు ముందు నుంచి వెళుతూ ఉంటే పిల్లల్ని ఉంచే ఇంక్యుబేటర్ పక్కన లూసీ అనుమానాస్పదంగా తచ్చాడుతూ కనిపించింది. అప్పుడే లూసీపై అనుమానం వచ్చి ఆస్పత్రి యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. అయితే వారు ప్రాణాలు రక్షించే నర్సుపై ఇలాంటి ఆరోపణలు తగవంటూ ఆమెకు క్షమాపణ చెప్పించారు. ఆ తర్వాత మిగిలిన వైద్యులకి కూడా అనుమానం రావడంతో అందరం కలిసి పోలీసులకు వెళ్లి ఫిర్యాదు చేశాము. పోలీసులు పసికందుల మరణాలను విచారించి లూసీని అదుపులోనికి తీసుకున్నారు''అని డాక్టర్ జయరాం చెప్పారు.

న్యాయ శాస్త్రంపై అవగాహన పెంచుకోవాలి

- హైకోర్టు జడ్జి జస్టిస్ అకుల వెంకట శేషసాయి
- ఒంగోలులో సెమినార్ నిర్వహణ



మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి జస్టిస్ అకుల వెంకట శేషసాయి

ఒంగోలు: న్యాయశాస్త్రంపై నిరంతరం అవగాహన పెంచుకోవాలని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అకుల వెంకట శేషసాయి న్యాయ విద్యార్థులకు సూచించారు. స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో ఏపీ బార్ కౌన్సిల్, ఒంగోలు బార్ అసోసియేషన్, ఒంగోలు ఇందిరా ప్రియదర్శిని లా కాలేజీ ఆధ్వర్యంలో సెమినార్ శనివారం నిర్వహించారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ డాక్టర్ కె.మన్మథరావు, జస్టిస్ బీఎస్ భానుమతితో కలిసి జస్టిస్ వెంకట శేషసాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు పంచుతుంటే తరిగిపోతుందని, కానీ విజ్ఞానం పంచుతూ ఉంటే పెరుగుతుందనే విషయాన్ని గమనించాలన్నారు. న్యాయ శాస్త్రంపై పట్టు పెంచుకుంటూ సమాజంలో అవసరమైన వారికి మంచి సేవలు అందించాలని కోరారు. న్యాయ విద్యార్థులకు తాజాగా వస్తున్న మార్పులపై అవగాహన ఉండాలన్నారు. నిస్వార్థ సంఘ సేవకులు ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి టంగుటూరు ప్రకాశం పంతులు ఒక అడ్వకేట్‌గా ఎంత సంపాదించినా సంఘం కోసం మొత్తం ధారపోశారని గుర్తు చేశారు. ఆ మహనీయుల స్ఫూర్తితో సమాజానికి ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు మాట్లాడుతూ సెమినార్లతో వృత్తి నైపుణ్యం పెరుగుతుందని చెప్పారు. ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ సభ్యుడు ఎ.రామిరెడ్డి మాట్లాడుతూ గోవాలో సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో లా అకాడమీ ప్రారంభం కాబోతుందని తెలిపారు. ఏపీలో మూడు రీజియన్లలో మూడు లా అకాడమీలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం సివిల్ ప్రొసీజర్ కోడ్‌లోని ఇంటర్‌లోక్యుటరీ అప్లికేషన్స్ ఫైల్ చేయడంలో తీసుకోవాల్సిన అంశాలపై జస్టిస్ అకుల వెంకట శేషసాయి, లిమిటేషన్ యాక్టుపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావు, ఎవిడెన్స్ యాక్టుకు సంబంధించిన అంశాలపై ప్రకాశం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఎస్ భానుమతి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కె.రామజోగేశ్వరరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి, హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.నాగిరెడ్డి, ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లూరి సత్యశ్రీనివాస్ పాల్గొన్నారు.

వీరులపాడు మండల కేంద్రంగా జుజ్జూరు

తుది నోటిఫికేషన్ విడుదల

సాక్షి, అమరావతి: ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండల కేంద్రం వీరులపాడు నుంచి జుజ్జూరుకు మారింది. ఈ మేరకు ప్రభుత్వం తుది నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇప్పటివరకు మండల కేంద్రంగా వీరులపాడు కొనసాగింది. పరిపాలనా సౌలభ్యం, మండల ప్రజలందరికీ సౌలభ్యంగా ఉండడం కోసం దాన్ని జుజ్జూరుకు మార్చాలని చాలాకాలం నుంచి డిమాండ్ ఉంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఆ ప్రతిపాదనను ఆచరణ రూపంలోకి తీసుకొచ్చింది. మండల కేంద్రాన్ని మార్చుతూ కొద్ది రోజుల క్రితం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేశారు. దీనిపై సూచనలు, అభ్యంతరాలకు 30 రోజులు గడువు ఇచ్చారు. వాటిని కూడా పరిశీలించి తుది నోటిఫికేషన్ ఇచ్చారు.

పశువుల వైద్య సేవలకు టెలీమెడిసిన్

- మార్గదర్శకాలను విడుదల చేసిన నీతి ఆయోగ్
- దేశ వ్యాప్తంగా 41 వేలకు పైగా వెటర్నరీ డాక్టర్ల కొరత
- టెలీమెడిసిన్‌తో మారుమూల ప్రాంతాలకు వైద్య సేవలు

సాక్షి, అమరావతి: ఆరోగ్యవంతమైన పశుసంపద కోసం టెలీమెడిసిన్ సేవలను విస్తృతంగా అమల్లోకి తీసుకురావాలని నీతి ఆయోగ్ పేర్కొంది. పశువులకు టెలీమెడిసిన్ సేవలపై నిపుణుల కమిటీ రూపొందించిన మార్గదర్శకాలతో పాటు పశువులకు టెలీమెడిసిన్ సేవల ఆవశ్యకతపై నివేదికను నీతి ఆయోగ్ విడుదల చేసింది. వ్యాధులకు సకాలంలో చికిత్సలందక పశు సంపద భారీగా నష్టపోతున్నట్లు ఆ నివేదిక పేర్కొంది. 2021లో దేశంలో ఫుట్ అండ్ మౌత్ వ్యాధి కారణంగా రూ. 25,271 కోట్ల విలువైన పశు సంపద కోల్పోయినట్లు తెలిపింది. జాతీయ వ్యవసాయ కమిషన్ నిబంధన ప్రకారం ప్రతీ 5,000 పశువులకు ఓ వెటర్నరీ డాక్టర్, ఇన్‌స్టిట్యూట్ ఉండాలని పేర్కొంది. దేశంలో 20వ పశుగణన ప్రకారం 53.58 కోట్ల పశువులు ఉన్నాయని పేర్కొంది. దీని ప్రకారం చూస్తే దేశంలో 1.07 లక్షల వెటర్నరీ డాక్టర్లు, ఇన్‌స్టిట్యూషన్లు ఉండాల్సి ఉందని, అయితే 65,894 వెటర్నరీ డాక్టర్లు, ఇన్‌స్టిట్యూషన్లే ఉన్నాయని, అంటే 41 వేలకు పైగా కొరత ఉందని నివేదిక తెలిపింది. పశు వైద్యశాలలు గ్రామాలకు దూరంగా ఉండటంతో సంరక్షకులు వారి పశువులను వైద్యానికి తీసుకువెళ్లేందుకు కాలయాపన చేస్తున్నారు. దీంతో పశువులకు సకాలంలో చికిత్స అందించడం సాధ్యం కావడం లేదని, అందువల్ల పశువులకు టెలీమెడిసిన్ ద్వారా వైద్య సేవలు అందించాల్సి ఉందని వెల్లడించింది.

రిజిస్టర్ ప్రాక్టీషనర్ ద్వారా వైద్య సేవలు

రిజిస్టర్ వెటర్నరీ ప్రాక్టీషనర్ మాత్రమే టెలీమెడిసిన్ చికిత్సలు, సేవలు అందించాలని మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. టెలీమెడిసిన్ ద్వారా సంప్రదింపులకు పశువుల సంరక్షకుని సమ్మతిని లిఖిత పూర్వకంగా తీసుకోవాలని పేర్కొంది. ఫొటోలను విశ్లేషించే కృత్రిమ మేధస్సు ఆధారిత డయాగ్నొస్టిక్స్ సేవలు అందించవచ్చునని పేర్కొంది. టెలీమెడిసిన్ ప్లాట్‌ఫామ్‌లో జంతువుల గుర్తింపు నంబర్‌ను ట్యాగ్ చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

ఆస్తి పత్రాలపై సంతకాలు చేయాలని దాడి

- తెనాలి పట్టణం గంగానమ్మపేటలో ఘటన
- నిందితులు దర్శి, నంద్యాలకు చెందిన వారిగా గుర్తింపు



బాధితురాలు వెంకటరమణ, కుమారులు



పట్టుబడిన అశోక్

తెనాలి రూరల్: కోర్టు వివాదంలో ఉన్న ఆస్తుల పత్రాలపై సంతకాలు చేయాలని బలవంతం చేస్తూ.. ఓ కుటుంబంపై కొంతమంది దుండగులు శనివారం తెల్లవారుజామున దాడి చేసిన ఘటన గుంటూరు జిల్లాలో చోటు చేసుకుంది. స్థానికులు ఎదురు తిరగడంతో పలాయనం చిత్తగించిన అపరిచిత వ్యక్తుల్లో ఒకరిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తెనాలి పట్టణ గంగానమ్మపేటలోని నీలిశెట్టి వారి వీధికి చెందిన కొక్కెర చినతిరుపాలు ఇంటికి శనివారం తెల్లవారుజామున పదిమంది అపరిచిత వ్యక్తులు వచ్చారు. తలుపులు తీయగానే లోనికి జొరబడి చినతిరుపాలు, భార్య వెంకటరమణ, ఇద్దరు కొడుకులపై తీవ్రంగా దాడి చేశారు. తమ వెంట తెచ్చిన ఆస్తిపత్రాలపై సంతకాలు చేయాలని, వేలిముద్రలు వేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో వెంకటరమణ పరుగున ఇంట్లో నుంచి బయటకు వెళ్లి పెద్దగా కేకలు వేయడంతో ఇరుగు పొరుగు వారు వచ్చారు. వీరిని చూసి అపరిచిత వ్యక్తులు పరారయ్యారు. వెంట పడిన స్థానికులకు ఓ యువకుడు దొరికాడు. అతడిని స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పట్టణానికి చెందిన కొక్కెర కొండయ్య, ఆవులమ్మకు చెందిన ఆస్తి వివాదం ఇందుకు కారణమని బాధితులు చెబుతున్నారు. వారు చనిపోయే ముందు దాదాపు రూ.10 కోట్ల ఆస్తికి వారసురాలిని చేస్తూ చినతిరుపాలు భార్య వెంకటరమణ పేరు మీద వీలునామా రాశారు. ఆస్తిలో తమకూ హక్కు ఉందని బంధువుల్లో దర్శికి చెందిన రెండు వర్గాలు పేచీ పెట్టుకోవడంతో చినతిరుపాలు కోర్టులో కేసు వేశారు. ఈ నేపథ్యంలో మూడు వారాల క్రితం కొంతమంది వచ్చి బలవంతంగా ఆస్తి రాయాలని గొడవ చేశారు. ఈ క్రమంలోనే శనివారం తెల్లవారుజామున దాడి జరిగింది. కాగా, దాడి అనంతరం స్థానికులకు చిక్కిన ఓ యువకుడిని నంద్యాలకు చెందిన అశోక్‌గా గుర్తించామని, మిగిలిన వారు దర్శికి చెందిన వారై ఉంటారని భావిస్తున్నామని తెనాలి టూ టౌన్ సీఐ ఎస్. వెంకట్రావు తెలిపారు.

గన్నవరం ఎమ్మెల్యే వంశీకి తప్పిన ప్రమాదం

విజయవాడ హైవేపై ప్రమాదానికి గురైన కాన్వాయ్

చివ్వెంల (సూర్యాపేట): గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. శనివారం కాన్వాయ్‌తో విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలోని ఖాసీంపేట గ్రామం క్రాస్ వద్ద అకస్మాత్తుగా బైక్ అడ్డువచ్చింది. దీంతో ఎమ్మెల్యే కాన్వాయ్‌లోని ముందు వాహనం సడన్ బ్రేక్ వేయడంతో వెనుక ఉన్న కారు వచ్చి ముందు కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రెండు కార్లు ధ్వంసమయ్యాయి. అయితే ఎమ్మెల్యే వంశీ ఉన్న కారు అప్పటికే ముందుకు వెళ్లిపోవడంతో ఆయన కారుకు ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై తమకు ఫిర్యాదు ఏమీ అందలేదని స్థానిక పోలీసులు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టర్ (భూ సేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. C1/199/2023 Dt : 18-08-2023

ఫారమ్ నెం.VI (ఎ)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన పశ్చిమగోదావరి జిల్లా వేలేరుపాడు మండలం, బోళ్లపల్లి గ్రామము నందలి ప్రజా ప్రయోజనముకై బహుళా కాంటూర్ + 41.5 అడ్ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం భూమి కావలయునని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించి నందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలననుసరించి ఈ విషయము గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియుటకు నిమిత్తం ఇందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కు సంబంధించిన పర్యావరణ ప్రభావ మదింపు క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖ వారి లేఖ నెం.జె 12011/74/2005-ఎ1, తేది.25.10.2005 ప్రకారం జారీచేయబడినది.

చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రాజెక్ట్ ఆఫీసర్, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, K.R.పురం పశ్చిమగోదావరిజిల్లా వారిని బాధిత కుటుంబాలకు పునరావాస పునరుపాధి కల్పన కల్పించు నిమిత్తం కార్యనిర్వాహకుని నియమించుచూ ప్రభుత్వ(భూసేకరణ), డిపార్టుమెంటు తేది.18.06.2016 నందు ప్రకటించబడును. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించెదరు. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు / స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, యూనిట్-2, ఏలూరు వారికి, వారి సిబ్బందికి, పనివారికి ఇందుమూలముగా అధికారం ఇవ్వబడినది. పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన, కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉప కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోవచ్చును.

షెడ్యూల్

మండలం: వేలేరుపాడు | గ్రామం: బోళ్లపల్లి

వరుస సంఖ్య	ఆర్.ఎస్.నెం.	విస్తీర్ణం (Sq ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడములు	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	3/46	పొడియం బాబు తండ్రి ముత్యాలు	పుంజ	బస్ స్టాండ్	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	తాటాకుఇల్లు వెదురు గోడలు తాటాకువంటపాక మరుగు దొడ్డి, పశువులపాక	నిమ్మ-2, మామిడి-1, టేకు-2
2	గ్రామ కంఠం	---	---	బస్ స్టాండ్	పుంజ	పేక్ పెంటమ్మా	పొడియం బాబు రావు	ఖాళీ స్థలం	పేక్ పెంటమ్మా	ఆర్‌సిసి బిల్డింగ్, గోడలు	------
3	గ్రామ కంఠం	---	---	గుడి	పుంజ	మెయిన్ రోడ్డు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	దారి	తాటాకు ఇల్లు	------
4	గ్రామ కంఠం	---	1/19	పేక్ పెంటమ్మా భర్త గణేష్	పుంజ	మెయిన్ రోడ్డు	బస్ స్టాండ్	ఖాళీ స్థలం	దారి	ఏసిషీట్ షెడ్, సిమెంట్‌గోడలు, సిసి ఫ్లోరింగ్, ఏసి షీట్ వంట షెడ్, మరుగుదొడ్డి ఏసిషీట్ కిరాణా షాప్, ఏసి షీట్ టైలరింగ్ షాపు	------
5	గ్రామ కంఠం	---	---	అంగన్‌వాడీ కేంద్రం	పుంజ	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	దారి	ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్, గోడలు	------
6	గ్రామ కంఠం	---	3/47	ముచ్చిక చిన్నమల్లయ్య తండ్రి ముత్యాలు	పుంజ	ముచ్చిక మల్లయ్య	దారి	ముచ్చిక నాగేశ్వర్రావు	దారి	తాటాకు ఇల్లు వెదురు గోడలు	మామిడి -1
7	గ్రామ కంఠం	---	3/49	ముచ్చిక మల్లయ్య తండ్రి భీముడు	పుంజ	దారి	ఖాళీ స్థలం	ముచ్చిక మల్లయ్య	దారి	తాటాకు ఇల్లు మట్టిగోడలు, మరుగుదొడ్డి	-----
8	గ్రామ కంఠం	---	3/50	ముచ్చిక రామారావు తండ్రి సీతయ్య	పుంజ	ముచ్చిక నాగేశ్వరావు	దారి	ఖాళీ స్థలం	ముచ్చిక మల్లయ్య	తాటాకు ఇల్లు, వెదురు గోడలు	చింత -1 కుంకుడు-1
9	గ్రామ కంఠం	---	3/50	ముచ్చిక నాగేశ్వరరావు తండ్రి సీతయ్య	పుంజ	ఖాళీ స్థలం	ముచ్చిక సీతయ్య	ఖాళీ స్థలం	ముచ్చిక మల్లయ్య	తాటాకు ఇల్లు, వెదురు గోడలు, పశువులపాక	----
10	గ్రామ కంఠం	---	3/58	ముచ్చిక బుల్లెమ్మ తండ్రి గాంగులు	పుంజ	ముచ్చిక దుర్గమ్మ	ముచ్చిక గంగరాజు	ఖాళీ స్థలం	గొర్లె చిన్నయ్య	తాటాకు ఇల్లు, వెదురు,మట్టిగోడలు సిసి ఫ్లోరింగ్,వంట పాక, మరుగుదొడ్డి పశువుల పాక	కొబ్బరి -1 వేప -1
11	గ్రామ కంఠం	---	1/16	ముచ్చిక గంగరాజు తండ్రి మల్లయ్య	పుంజ	గ్రావెల్ రోడ్డు	గొర్లె చిన్నయ్య	ముచ్చిక దుర్గయ్య	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు, వెదురు గోడలు	వేప -1, టేకు-2, నిమ్మ-1
12	గ్రామ కంఠం	---	3/59	పొడియం రమేష్ తండ్రి మల్లయ్య	పుంజ	గ్రావెల్ రోడ్డు	పొడియం చిన్నబాబు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వెదురు మట్టిగోడలు, సిసి ఫ్లోరింగ్,వంట గది, పశువుల పాక	టేకు -2, చింత-2, కొబ్బరి -1
13	గ్రామ కంఠం	---	3/60	పొడియం చిన్నబాబు తండ్రి ముత్యాలు	పుంజ	దారి	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	దారి	తాటాకు పైకప్పుఇల్లు, వెదురు మట్టిగోడలు, మరుగుదొడ్డి	టేకు -1, అరటి -6
14	గ్రామ కంఠం	---	1/1	పొడియం రాముడు తండ్రి ముత్యాలు	పుంజ	కొవ్వాసి మంగరాజు	ముచ్చిక కిరణ్	దారి	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు, వెదురు మట్టిగోడలు, మరుగుదొడ్డి, పశువులపాక	జామ -1, జన్నే -1
15	గ్రామ కంఠం	---	3/62	కొవ్వాసి మంగరాజు తండ్రి కన్నయ్య	పుంజ	దారి	పొడియం రాముడు	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు, వెదురు మట్టిగోడలు, మేకలపాక	-----
16	గ్రామ కంఠం	---	3/57	వెట్టి మారమ్మ భర్త మల్లయ్య	పుంజ	గొర్లె పాపారావు	గ్రావెల్ రోడ్డు	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు, వెదురు మట్టిగోడలు	-----
17	గ్రామ కంఠం	---	3/56	గొర్లె పాపారావు తండ్రి ముత్యాలు	పుంజ	దారి	వెట్టి మారమ్మ	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	పెంకుటిల్లు వెదురు మట్టిగోడలు, పశువులపాక,మరుగుదొడ్డి	జామ-1, అరటి-6, టేకు-1, సీతాఫలం-1
18	గ్రామ కంఠం	---	3/55	గొర్లె చిన్నయ్య తండ్రి జగయ్య	పుంజ	ముచ్చిక దుర్గమ్మ	దారి	ముచ్చిక బుల్లెమ్మ	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు, వెదురు మట్టిగోడలు, పశువులపాక	మామిడి -1,
19	గ్రామ కంఠం	---	---	ఎం.పి.యు.పి స్కూల్	పుంజ	మెయిన్ రోడ్డు	దారి	గ్రావెల్ రోడ్డు	దారి	ఆర్‌సిసి స్లాబ్ హౌస్, సిమెంట్ గోడలు	---
20	గ్రామ కంఠం	---	3/106	కొలారి ముత్యాలు తండ్రి కన్నయ్య	పుంజ	దారి	కొలారి కన్నమ్మ కొలారి వీరయ్య	ఖాళీ స్థలం	దారి	తాటాకు పైకప్పు ఇల్లు వెదురు మట్టిగోడలు, పశువుల పాక, మరుగుదొడ్డి	టేకు-3, కుంకుడు-1, జామ-1 జీరిగా-1
21	గ్రామ కంఠం	---	3/104	కొలారి వీరయ్య తండ్రి కన్నయ్య	పుంజ	కొలారి ముత్యాలు	కుంజ వెంకటేష్	కొలారి కన్నమ్మ	దారి	తాటాకు పైకప్పు ఇల్లు వెదురు మట్టిగోడలు, పశువుల పాక, మరుగుదొడ్డి	మామిడి-1, జామ-1,
22	గ్రామ కంఠం	---	3/104	కొలారి కన్నమ్మ భర్త కన్నయ్య	పుంజ	కొలారి ముత్యాలు	కుంజ వెంకటేష్	కుంజచిన్న వెంకటేష్	కొలారి వీరయ్య	తాటాకు పైకప్పు ఇల్లు వెదురు గోడలు.	---
23	గ్రామ కంఠం	---	3/103	కుంజ చిన వెంకటేష్ తండ్రి రాజులు	పుంజ	ఖాళీ స్థలం	మామిడి ముత్తమ్మ	గ్రావెల్ రోడ్డు	కొలారి కన్నమ్మ	తాటాకు పైకప్పు ఇల్లు వెదురు మట్టిగోడలు, సిసి ఫ్లోరింగ్,వంటపాక కోళ్ళపాక	జామ-1, మామిడి-1, టేకు-1, అరటి -3
24	గ్రామ కంఠం	---	3/101	కుంజ వెంకటేష్ తండ్రి మరయ్య	పుంజ	మామిడి వెంకటేష్	ముచ్చిక చిన్నమ్మ	గ్రావెల్ రోడ్డు	కొలారి మల్లయ్య	తాటాకు ఇల్లు, మరుగుదొడ్డి	---
25	గ్రామ కంఠం	---	3/88	మాడివి సారయ్య తండ్రి ముత్యాలు	పుంజ	గ్రావెల్ రోడ్డు	మాడివి తిరుపతయ్య	గ్రావెల్ రోడ్డు	కొలారి తరుణ్	ఏసిషీట్ ఇల్లు,మరుగుదొడ్డి ఏసిషీట్ వంటషెడ్, మరుగుదొడ్డి	మామిడి-3, జామ-2
26	గ్రామ కంఠం	---	3/87	మాడివి తిరుపతయ్య తండ్రి గురవయ్య	పుంజ	మాడివి సారయ్య	మాడివి రాముడు	గ్రావెల్ రోడ్డు	కొలారి మంగయ్య	ఏసిషీట్ ఇల్లు,సిమెంట్ గోడలు పశువులపాక,మరుగుదొడ్డి	మామిడి-2, కొబ్బరి-1,జామ-1
27	గ్రామ కంఠం	---	3/85	మాడివి ముత్తమ్మ తండ్రి రాముడు	పుంజ	మడకి తిరుపతయ్య	గ్రావెల్ రోడ్డు	---	కొలారి నాగమ్మ	తాటాకు పైకప్పు ఇల్లు వెదురు మట్టిగోడలు, పశువులపాక,మరుగుదొడ్డి	మామిడి-4, జామ-2,టేకు-1, ఉసిరి-1, కొబ్బరి-1
28	గ్రామ కంఠం	---	3/86	మడకం రాముడు తండ్రి పండయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు వెదురు మట్టిగోడలు.	---
29	గ్రామ కంఠం	---	3/87	మాడివి వెంకటేష్ తండ్రి లక్ష్మడు	పుంజ	గ్రావెల్ రోడ్డు	కుంజ దులమ్మ	గ్రావెల్ రోడ్డు	కొలారి శాంత	పెంకుటి ఇల్లు	---
30	గ్రామ కంఠం	---	3/75	కొలారి మల్లమ్మ తండ్రి రాముడు	పుంజ	కొలారి శాంత	కొలారి మల్లమ్మ	కుంజ దులమ్మ	దారి	ఆర్‌సిసి స్లాబ్ హౌస్, సిమెంట్ గోడలు, పశువులపాక,మరుగుదొడ్డి	అరటి-3,జామ-3, కొబ్బరి-1,మామిడి-2,చింత-1, సీతాఫలం-14,వేప-1 [illegible]
31	గ్రామ కంఠం	---	3/78	కొలారి శాంత భర్త రాముడు	పుంజ	గ్రావెల్ రోడ్డు	కొలారి మల్లమ్మ	మాడివి వెంకటేష్	కొలారి మల్లమ్మ	పెంకుటిల్లు, సిమెంట్ గోడలు	---,
32	గ్రామ కంఠం	---	3/8	ముచ్చిక చిన్నమ్మ భర్త మల్లయ్య	పుంజ	కుంజ మల్లయ్య	దారి	గ్రావెల్ రోడ్డు	కొలారి కృష్ణారావు	తాటాకు పైకప్పుఇల్లు వెదురుమట్టి గోడలు మరుగుదొడ్డి	టేకు-2, మామిడి-1
33	గ్రామ కంఠం	---	3/73	కొలారి పండయ్య తండ్రి బజారు	పుంజ	కొలారి మల్లయ్య	దారి	కొలారి కృష్ణారావు	దారి	తాటాకు పైకప్పుఇల్లు వెదురుమట్టి గోడలు పశువులపాక,మరుగుదొడ్డి	గానుగ-1, సీతాఫలం-1
33	గ్రామ కంఠం	---	3/73	కొలారి పండయ్య తండ్రి బజారు	పుంజ	కొలారి మల్లయ్య	దారి	కొలారి కృష్ణారావు	దారి	తాటాకు పైకప్పుఇల్లు వెదురుమట్టి గోడలు పశువులపాక,మరుగుదొడ్డి	గానుగ-1, సీతాఫలం-1
34	గ్రామ కంఠం	---	3/74	కొలారి బజారు తండ్రి పండయ్య	పుంజ	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	దారి	తాటాకు పైకప్పుఇల్లు వెదురుమట్టి గోడలు	అరటి-1,
35	గ్రామ కంఠం	---	1/42	సోడే మరయ్య తండ్రి రాజులు	పుంజ	దారి	ఖాళీ స్థలం	దారి	కుంజ మల్లయ్య	తాటాకు ఇల్లు, ఫుడ్‌గ్రైన్‌స్టోరేజ్ రూమ్, పశువులపాక,మరుగుదొడ్డి	టేకు-1,వేప-2, కొబ్బరి-1,తుమ్మ-1
36	గ్రామ కంఠం	---	3/66	సోడెం రాజులు తండ్రి కిరమయ్య	పుంజ	కుంజ మల్లయ్య	ఖాళీ స్థలం	సోడెం మరయ్య	రోడ్డు	తాటాకు ఇల్లు, పశువులపాక	నేరేడు-1, తాడి-1
37	గ్రామ కంఠం	---	3/65	కుంజ మల్లయ్య తండ్రి వీరయ్య	పుంజ	దారి	సోడెం రాజులు	సోడెం మరయ్య	రోడ్డు	తాటాకు ఇల్లు, మరుగుదొడ్డి	మామిడి-1
38	గ్రామ కంఠం	---	3/70	సోడే దుర్గరావు తండ్రి పుల్లయ్య	పుంజ	సోడే పుల్లయ్య	దారి	దారి	కుంజ రాముడు	పెంకుటిల్లు ఫుడ్‌గ్రైన్‌స్టోరేజ్ రూమ్,పశువులపాక	చింత-1
39	గ్రామ కంఠం	---	3/70	సోడే పుల్లయ్య తండ్రి పండు	పుంజ	కొల్లారి ముత్యాలు	సోడే దుర్గరావు	దారి	కుంజ రాజు	తాటాకు ఇల్లు	జామ-1, టేకు-1
40	గ్రామ కంఠం	---	3/67	కుంజ రాముడు తండ్రి వీరయ్య	పుంజ	కుంజ పండయ్య	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	పెంకుటిల్లు,వంటపాక మరుగుదొడ్డి, పశువులపాక, ఫుడ్‌గ్రైన్ స్టోరేజ్	చింత-1, మామిడి-2 వేప-1, నిమ్మ-1, జామ-1, సీతాఫలం-1, తాడి-5
41	గ్రామ కంఠం	---	3/67	కుంజ బంగారుబాబు తండ్రి రాముడు	పుంజ	పొడియం గంగరాజు	సుడిపాక ఏడుకొండలు	కొలారి జోగారావు	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు	నేరేడు-1, జామ-1,మామిడి-1
42	గ్రామ కంఠం	---	1/49	కుంజ మహేష్ తండ్రి ముత్యాలు	పుంజ	కుంజ ముత్యాలు	ఖాళీ స్థలం	రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వంటపాక, ఫుడ్‌గ్రైన్ స్టోరేజ్‌రూమ్, పశువులపాక	వేప-1, జామ-1
43	గ్రామ కంఠం	---	1/49	కుంజ రాజు తండ్రి లక్ష్మయ్య	పుంజ	కుంజ స్వామి	కుంజ రామయ్య	సోడే పుల్లయ్య	రోడ్డు	తాటాకు ఇల్లు, ఫుడ్‌గ్రైన్ స్టోరేజ్‌రూమ్-2, పశువులపాక ఏసిషీట్‌షెడ్	టేకు-1, సీతాఫలం-1 అరటి-4
44	గ్రామ కంఠం	---	3/80	కొలారి ముత్యాలు తండ్రి లక్ష్మయ్య	పుంజ	రోడ్డు	సోడే పుల్లయ్య	దారి	కుంజ స్వామి	తాటాకు ఇల్లు, వంటపాక మేకలపాక మరుగుదొడ్డి	---
45	గ్రామ కంఠం	---	1/15/1	కొలారి మంగయ్య తండ్రి లక్ష్మణుడు	పుంజ	కొలారి తరుణ్	కొలారి లక్ష్మణుడు	మాడివి తిరుపతయ్య	దారి	తాటాకు రూఫ్‌హౌస్, వెదురుమట్టిగోడలు, మరుగుదొడ్డి	---
46	గ్రామ కంఠం	---	1/15/2	కొలారి వెంకయ్య తండ్రి వెంకయ్య	పుంజ	స్కూల్	కుంజచిన్న వెంకటేష్	రోడ్డు	కొలారి ముత్యాలు	తాటాకు ఇల్లు,	---
47	గ్రామ కంఠం	---	1/87	కొలారి ముత్తమ్మ భర్త రాజులు	పుంజ	గ్రావెల్ రోడ్డు	కొలారి మంగమ్మ	మాడివి సారయ్య	కొలారి తరుణ్	తాటాకు ఇల్లు, వెదురుగోడలు	---
48	గ్రామ కంఠం	---	5/81	కొలారి తరుణ్ తండ్రి రాజులు	పుంజ	గ్రావెల్ రోడ్డు	కొలారి మంగమ్మ	కొలారి ముత్తమ్మ	దారి	తాటాకు పైకప్పుఇల్లు, వెదురుమట్టిగోడలు పశువులపాక, మరుగుదొడ్డి	కొబ్బరి-1, వేప-1
49	గ్రామ కంఠం	---	3/95	కంగాల మరయ్య తండ్రి వెంకయ్య	పుంజ	రోడ్డు	సోయం బజారమ్మ	కంగాల బుచ్చమ్మ	కుంజ రాజమ్మ	పెంకుటిల్లు, మరుగుదొడ్డి, పశువులపాక	చింత-1, మామిడి-1
50	గ్రామ కంఠం	---	3/94	సోయం బజారమ్మ భర్త జోగయ్య	పుంజ	కంగాల మరయ్య	జంగ వెంకట సీతారామయ్య	దారి	కుంజ గంగమ్మ	పెంకుటిల్లు, మరుగుదొడ్డి, పశువులపాక, ఫుడ్‌గ్రైన్ స్టోరేజ్‌రూమ్	జామ-2, మామిడి-2
51	గ్రామ కంఠం	---	3/79	జంగ వెంకట సీతా సీతారామారావు తండ్రి నాగేశ్వరరావు	పుంజ	సోయం బజారమ్మ	రోడ్డు	దారి	కుంజ వెంకయ్య	పెంకుటిల్లు వంటపాక	తాడి-3,వేప-2,టేకు-1 పారిజాతం-1, సీతాఫలం-4,జామ-2 నిమ్మ-1, అరటి-1
52	గ్రామ కంఠం	---	3/96	కంగాల బుచ్చమ్మ భర్త వెంకయ్య	పుంజ	రోడ్డు	దారి	సోయం బజారమ్మ	కంగాల మరయ్య	తాటాకు ఇల్లు	---
53	గ్రామ కంఠం	---	5/47	కుంజ రాజులు తండ్రి ముత్యాలు	పుంజ	కుంజ దుర్గమ్మ	రోడ్డు	దారి	కుంజ నాగేశ్వరరావు	ఏసి షీట్ హౌస్	---
54	గ్రామ కంఠం	---	1/38	కుంజ దుర్గమ్మ భర్త సరప్ప	పుంజ	కొలారి జోగరావు	కుంజ రాజులు	దారి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వంటపాక, ఫుడ్‌గ్రైన్ స్టోరేజ్‌రూమ్, మేకలపాక	తాడి-4 సీతాఫలం-3, జామ-1, దానిమ్మ-1 నారింజ-1
55	గ్రామ కంఠం	---	3/108	కొలారి జోగరావు తండ్రి కన్నయ్య	పుంజ	ఖాళీ స్థలం	కుంజ దుర్గమ్మ	దారి	సుడిపాక ఏడుకొండలు	ఆర్‌సిసి బిల్డింగ్, వంటపాక, ఫుడ్‌గ్రైన్ స్టోరేజ్‌రూమ్, మరుగుదొడ్డి, పశువులపాక	జామ-2 నిమ్మ-1, జీలుగా-1
56	గ్రామ కంఠం	---	3/109	పొడియం గంగరాజు తండ్రి మల్లయ్య	పుంజ	కొలారి జోగరావు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	సిసిరోడ్డు	తాటాకు ఇల్లు, పశువులపాక	మామిడి-4 గంధం-1, నిమ్మ-1 కొబ్బరి-1
57	గ్రామ కంఠం	---	3/110	కొవ్వాసి కన్నమ్మ భర్త రామారావు	పుంజ	తెల్లం రాంబాబు	పొడియం గంగరాజు	స్కూల్	ఖాళీ స్థలం	ఏసి షీట్ హౌస్, పశువులపాక	తాడి-4
58	గ్రామ కంఠం	---	3/110	వెట్టి ముత్యాలు తండ్రి రాముడు	పుంజ	ముచ్చిక చిన్నమ్మ	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు,	చింత-1
59	గ్రామ కంఠం	---	1/28/1	తెల్లం రాంబాబు తండ్రి పుల్లయ్య	పుంజ	ఆర్‌అండ్‌బి రోడ్డు	కొవ్వాసి కన్నమ్మ	తెల్లం గాంగులు	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు,	అరటి-1
60	గ్రామ కంఠం	---	3/112	తెల్లం గంగులు తండ్రి పుల్లయ్య	పుంజ	ఆర్‌అండ్‌బి రోడ్డు	ఖాళీ స్థలం	స్కూల్	తెల్లం రాంబాబు	తాటాకు ఇల్లు,	---
61	గ్రామ కంఠం	---	3/134	సుడిపాక ఏడుకొండలు తండ్రి లక్ష్మయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కొలారి జోగరావు	సిసిరోడ్డు	ఏసిషీట్ హౌస్	తాడి-1
62	గ్రామ కంఠం	---	3/134	చర్చి (సుడిపాక విజయ భర్త ఏడుకొండలు)	పుంజ	పొలం	ఆర్‌అండ్‌బి రోడ్డు	పొలం	పొలం	ఏసిషీట్ హౌస్	---
63	గ్రామ కంఠం	---	1/36	మిరియాల కన్నమ్మ భర్త ముత్యాలు	పుంజ	ఆర్‌సిసి రోడ్డు	ఖాళీ స్థలం	సిసిరోడ్డు	పొలం	తాటాకు ఇల్లు, షాపు	నేరేడు -1, మామిడి-1, జామ-2, మునగ-1
64	గ్రామ కంఠం	---	3/114	సున్నం ముత్యాలు తండ్రి లక్ష్మణుడు	పుంజ	సున్నం లక్ష్మణరావు	దారి	సున్నం బేబీ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మరుగుదొడ్డి, పశువులపాక	తాడి -6, మామిడి-1,
65	గ్రామ కంఠం	---	3/115	తెల్లం ముత్తమ్మ భర్త పుల్లయ్య	పుంజ	ఖాళీ స్థలం	సున్నం కృష్ణ	సిసిరోడ్డు	దారి	తాటాకు ఇల్లు,	మామిడి -2, తాడి-3, నేరేడు-1, జామ -1, జీలుగ-1
66	గ్రామ కంఠం	---	1/41	కుంజ నాగేశ్వరరావు తండ్రి సారప్ప	పుంజ	ఖాళీ స్థలం	రోడ్డు	కుంజ రాజులు	సిసిరోడ్డు	పెంకుటిల్లు మరుగుదొడ్డి, పశువులపాక	చింత -1,మామిడి-1, తాడి-2, జామ -1, కొబ్బరి-1, సీతాఫలం-1
67	గ్రామ కంఠం	---	3/97	కుంజ రాజమ్మ భర్త మల్లయ్య	పుంజ	రోడ్డు	కుంజ గంగమ్మ	కంగాల మరయ్య	రోడ్డు	పెంకుటిల్లు, ఫుడ్ గ్రైన్‌స్టోరేజ్ రూమ్,	మామిడి-2, సీతాఫలం-2
68	గ్రామ కంఠం	---	1/86	సున్నం కృష్ణ తండ్రి లక్ష్మణుడు	పుంజ	తెల్లం ముత్తమ్మ	దారి	సిసిరోడ్డు	సున్నం రాముడు	పెంకుటిల్లు, పశువులపాక, మరుగుదొడ్డి, ఫుడ్ గ్రైన్‌స్టోరేజ్ రూమ్	సీతాఫలం-4, వేప-2, తాడి-2
69	గ్రామ కంఠం	---	1/31	సున్నం రాముడు తండ్రి ముత్యాలు	పుంజ	దారి	సున్నం కన్నయ్య	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు,	మామిడి-1, తాడి-18
70	గ్రామ కంఠం	---	1/54	సున్నం కన్నయ్య తండ్రి గాంగులు	పుంజ	సున్నం రాముడు	ఖాళీ స్థలం	సున్నం రాముడు	ఖాళీ స్థలం	పెంకుటి ఇల్లు, వంటపాక, మరుగుదొడ్డి	మామిడి-3,
71	గ్రామ కంఠం	---	1/54	సున్నం రాముడు తండ్రి కన్నయ్య	పుంజ	ఖాళీ స్థలం	దారి	సున్నం కృష్ణ	సున్నం కన్నయ్య	తాటాకు ఇల్లు,	---
72	గ్రామ కంఠం	---	3/127	సున్నం సింగయ్య తండ్రి గాంగరాజు	పుంజ	సున్నం లక్ష్మయ్య	సున్నం లక్ష్మణరావు	ముచ్చిక రాజులు	చెరువు	తాటాకు ఇల్లు,	---
73	గ్రామ కంఠం	---	3/127	సున్నం లక్ష్మణరావు తండ్రి సింగయ్య	పుంజ	సున్నం సింగయ్య	సున్నం ముత్యాలు	ముచ్చిక రాజులు	చెరువు	తాటాకు ఇల్లు,	జామ-1, మామిడి-1, సీతాఫలం-1
74	గ్రామ కంఠం	---	3/117	సున్నం బోజీ తండ్రి లక్ష్మయ్య	పుంజ	దారి	ముచ్చిక రాజులు	సిసిరోడ్డు	సున్నం లక్ష్మణుడు	తాటాకు ఇల్లు, వంటపాక, మరుగుదొడ్డి, ఫుడ్ గ్రైన్‌స్టోరేజ్ రూమ్	---
75	గ్రామ కంఠం	---	3/84	కుంజ భీముడు తండ్రి మల్లయ్య	పుంజ	కుంజ రాజమ్మ	కుంజ గంగమ్మ	సోయం బజారమ్మ	రోడ్డు	పెంకుటి ఇల్లు,	మామిడి-1, జామ-1,నిమ్మ-1, టేకు-1
76	గ్రామ కంఠం	---	3/83	కుంజ గంగమ్మ భర్త భీముడు	పుంజ	కుంజ భీముడు	కుంజ వెంకయ్య	సోయం బజారమ్మ	రోడ్డు	పెంకుటి ఇల్లు, మరుగుదొడ్డి, ఫుడ్ గ్రైన్‌స్టోరేజ్ రూమ్	---
77	గ్రామ కంఠం	---	3/82	కుంజ వెంకయ్య తండ్రి భీముడు	పుంజ	కుంజ గంగరాజు	రోడ్డు	వెంకటసీతా రామరాజు	రోడ్డు	తాటాకు ఇల్లు, వంటపాక, మరుగుదొడ్డి, మేకలపాక, పశువులపాక	సీతాఫలం-4
78	గ్రామ కంఠం	---	3/118	ముచ్చిక రాజులు తండ్రి కృష్ణ	పుంజ	సున్నం బోజీ	సున్నం బేబి	సిసిరోడ్డు	సున్నం లక్ష్మణరావు	పెంకుటిల్లు, మరుగుదొడ్డి.	వేప-1, సీతాఫలం-1
79	గ్రామ కంఠం	---	3/120	సున్నం బేబి తండ్రి ముత్యాలు	పుంజ	ముచ్చిక బాబి	దారి	సిసిరోడ్డు	సున్నం ముత్యాలు	ఏసిషీట్ హౌస్, మరుగుదొడ్డి.	మామిడి-1, గానుగ-1, సీతాఫలం-4 అరటి-3
80	గ్రామ కంఠం	---	1/51	కుంజ స్వామి తండ్రి కన్నయ్య	పుంజ	రోడ్డు	కుంజ రాజు	కొలారి ముత్యాలు	రోడ్డు	ఆర్‌సిసి బిల్డింగు, వంటపాక, మరుగుదొడ్డి, పశువులపాక	టేకు-1
81	గ్రామ కంఠం	---	1/65	కుంజ పండయ్య తండ్రి లక్ష్మయ్య	పుంజ	దారి	కుంజచిన్న రాముడు	దారి	ఖాళీ స్థలం	పెంకుటిల్లు వంటపాక, పశువులపాక, కోళ్ళపాక	చింత-2, వేప-1, జామ-1
82	గ్రామ కంఠం	---	3/122	కుంజ ముత్యాలు తండ్రి వీరయ్య	పుంజ	పూనెం కన్నరావు	కుంజ మహేష్	రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	మామిడి-1, జీలుగ-1
83	గ్రామ కంఠం	---	3/119	సోయం ఉదయ్ తండ్రి మరయ్య	పుంజ	దారి	కుంజ రత్నకుమారి	సిసిరోడ్డు	కుంజ పండయ్య	తాటాకు ఇల్లు, పశువులపాక	---
84	గ్రామ కంఠం	---	3/68	కొలారి నాగమ్మ భర్త రాజులు	పుంజ	కొలారి నాగమ్మ	గ్రావెల్ రోడ్డు	మాడివి రాముడు	దారి	తాటాకు ఇల్లు,	---
85	గ్రామ కంఠం	---	3/72	కొలారి కృష్ణరావు తండ్రి పండయ్య	పుంజ	కొలారి మల్లమ్మ	దారి	ముచ్చిక చిన్నమ్మ	కొలారి పండయ్య	తాటాకు పైకప్పుఇల్లు వెదురుమట్టిగోడలు	సీతాఫలం-1
86	గ్రామ కంఠం	---	1/15	కొలారి లక్ష్మణుడు తండ్రి వెంకయ్య	పుంజ	కొలారి మంగయ్య	కొలారి నాగమ్మ	మాడివి ముత్తమ్మ మాడివి రాముడు	దారి	తాటాకు పైకప్పుఇల్లు, వెదురుమట్టిగోడలు, సిసిఫ్లోరింగ్, పశువులపాక	మామిడి-1 సీతాఫలం-1
87	గ్రామ కంఠం	---	3/124	కుంజ రత్నకుమారి తండ్రి రత్నయ్య	పుంజ	సోయం ఉదయ్	పున్నెం కన్నారావు	సిసిరోడ్డు	దారి	ఏసి షీట్ హౌస్,	---
88	గ్రామ కంఠం	---	1/53	పున్నెం కన్నారావు తండ్రి చంద్రయ్య	పుంజ	కుంజ రత్నకుమారి	కుంజ రాజు	సిసిరోడ్డు	దారి	తాటాకు ఇల్లు	బత్తాయి, చింత-1 మామిడి-3,నేరేడు-1

సం/- **ఎస్.సరళ వందనం** స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టర్ (భూ సేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. C1/198/2023 Dt : 18-08-2023

ఫారమ్ నెం.VI (ఎ)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

[illegible]

[illegible]

[illegible]

[illegible]

షెడ్యూల్

గ్రామము: [illegible] మండలము: వేలేరుపాడు

వరుస సంఖ్య	రి.సర్వే నెం.	విస్తీర్ణం (ఎక.సెం)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి వర్గము	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	[illegible]	కలదుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	1-2	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-----
2	గ్రామ కంఠం	---	1-9	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
3	గ్రామ కంఠం	---	2-65	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
4	గ్రామ కంఠం	---	6-41	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
5	గ్రామ కంఠం	---	1-24	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
6	గ్రామ కంఠం	---	2-45	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
7	గ్రామ కంఠం	---	1-8	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-----
8	గ్రామ కంఠం	---	6-40	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
9	గ్రామ కంఠం	---	6-12	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
10	గ్రామ కంఠం	---	6-60	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
11	గ్రామ కంఠం	---	6-78	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
12	గ్రామ కంఠం	---	6-14	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
13	గ్రామ కంఠం	---	6-76	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
14	గ్రామ కంఠం	---	6-1	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
15	గ్రామ కంఠం	---	5-82	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
16	గ్రామ కంఠం	---	6-83	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
17	గ్రామ కంఠం	---	6-80	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
18	గ్రామ కంఠం	---	6-20	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
19	గ్రామ కంఠం	---	6-80	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-----
20	గ్రామ కంఠం	---	6-86	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
21	గ్రామ కంఠం	---	6-84	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
22	గ్రామ కంఠం	---	6-81	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
23	గ్రామ కంఠం	---	5-73	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-----
24	గ్రామ కంఠం	---	5-78	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
25	గ్రామ కంఠం	---		అంగన్‌వాడీ కేంద్రం	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-----
26	గ్రామ కంఠం	---		[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-----
27	గ్రామ కంఠం	---	6-96	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
28	గ్రామ కంఠం	---	1-13	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-----
29	గ్రామ కంఠం	---	6-94	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
30	గ్రామ కంఠం	---	6-93	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
31	గ్రామ కంఠం	---	5-77	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
32	గ్రామ కంఠం	---	6-96	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
33	గ్రామ కంఠం	---	6-7	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
34	గ్రామ కంఠం	---	5-103	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
35	గ్రామ కంఠం	---	5-104	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
36	గ్రామ కంఠం	---	2-118	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
37	గ్రామ కంఠం	---	9-19	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
38	గ్రామ కంఠం	---	6-30	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
39	గ్రామ కంఠం	---	5-106	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
40	గ్రామ కంఠం	---	5-107	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
41	గ్రామ కంఠం	---	1-1	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
42	గ్రామ కంఠం	---	5-131	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
43	గ్రామ కంఠం	---	5-108	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
44	గ్రామ కంఠం	---	5-124	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
45	గ్రామ కంఠం	---	5-109	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
46	గ్రామ కంఠం	---	5-110	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
47	గ్రామ కంఠం	---	5-14	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
48	గ్రామ కంఠం	---	5-91	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
49	గ్రామ కంఠం	---	5-136	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
50	గ్రామ కంఠం	---	1-127	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
51	గ్రామ కంఠం	---	5-114	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
52	గ్రామ కంఠం	---	5-114	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
53	గ్రామ కంఠం	---	5-116	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-----
54	గ్రామ కంఠం	---	1-36	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
55	గ్రామ కంఠం	---	5-121	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
56	గ్రామ కంఠం	---	9-20	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
57	గ్రామ కంఠం	---	2-94	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
58	గ్రామ కంఠం	---	9-27	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
59	గ్రామ కంఠం	---	5-125	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	-----
60	గ్రామ కంఠం	---	9-28	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
61	గ్రామ కంఠం	---	3-103	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
62	గ్రామ కంఠం	---	5-126	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
63	గ్రామ కంఠం	---	9-24	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
64	గ్రామ కంఠం	---	5-133	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
65	గ్రామ కంఠం	---	5-199	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
66	గ్రామ కంఠం	---	5-199	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

సం/- ఎస్.సరళ వందనం,
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

యువతలో పెరుగుతున్న హైపర్ టెన్షన్



రక్తపోటు బాధితులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సర్వే

ఆరోగ్య సలహాలతో పాటు ఉచితంగా మందులు

లబ్బీపేట (విజయవాడ తూర్పు): హైపర్ టెన్షన్ (బ్లడ్ ప్రెజర్).. యువత గుండెలను సైలెంట్‌గా పట్టేస్తోంది. మూత్రపిండాల పనితీరును దెబ్బతీస్తోంది. పక్షవాతంతో పాటు జ్ఞాపకశక్తి సన్నగిల్లేలా చేస్తోంది. క్యాన్సర్‌లకూ కారణం అవుతోంది. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లతో చిన్న వయసులోనే హైపర్‌టెన్షన్ బారిన పడుతున్న వారి సంఖ్య అధికమవుతోంది. ఈ నేపథ్యంలో రక్తపోటుతో బాధపడుతున్న వారిని గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. దానికి తోడు కుటుంబ డాక్టర్ కార్యక్రమంలో సైతం దీనికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

ప్రత్యేక కార్యక్రమం ఇలా...

ఇండియా హైపర్ టెన్షన్ కంట్రోల్ ఇనిషియేటివ్ కార్యక్రమంలో భాగంగా రక్తపోటు బాధితులను గుర్తించేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ మూడేళ్ల క్రితం ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. తొలుత ఉమ్మడి కృష్ణాను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టగా.. అనంతరం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రక్తపోటుపై విస్తృతంగా అవగాహన కలిగిస్తున్నారు. రక్తపోటు ఉన్న వారిని గుర్తించి వారికి సరైన చికిత్స అందేలా చూడటం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. పట్టణ ప్రజలు ఎక్కువగా రక్తపోటుకు గురవుతున్నట్టు గుర్తించిన ప్రభుత్వం తొలుత పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో అమలు చేసింది. ప్రస్తుతం జిల్లాలోని అన్ని పీహెచ్‌సీలు సీహెచ్‌సీల్లో అమలు చేస్తున్నారు.

రక్తపోటుకు కారణాలివే..

- జీవన శైలిలో మార్పులు, మాంసాహారం, కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉండే జంక్ ఫుడ్స్ తీసుకోవడం.
- శారీరక శ్రమ లేక పోవడం, ఆహారంలో ఉప్పు అధికంగా తీసుకోవడం రక్తపోటు పెరగడానికి కారణంగా చెబుతున్నారు.
- ఇటీవల 30 ఏళ్ల వయసు వారు కూడా తీవ్రమైన రక్తపోటుతో బ్రెయిన్ స్ట్రోక్, గుండెపోటుకు గురైన సందర్భాలు ఉన్నట్టు వైద్యులు చెపుతున్నారు.

అదుపులో ఉండాలంటే...

- రక్తపోటు అదుపులో ఉండాలంటే ప్రతిరోజూ 45 నిమిషాల చొప్పున వారంలో ఐదు రోజులు వ్యాయామం, వాకింగ్ లాంటివి తప్పక చేయాలి.
- ఒత్తిళ్లను అధిగమించేందుకు యోగా చేయడం మంచిది.
- ఆహారంలో కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉండేలా చూసుకోవాలి.
- ప్రతి మనిషి నెలలో 500 గ్రాములకు మించి వంట నూనెలు వాడరాదు. అధికంగా నూనెలు వినియోగించడం చాలా ప్రమాదకరం
- ఒకే నూనె కాకుండా మార్చి మార్చి వాడటం మంచిది.

వరంలా మారిన వెల్నెస్ సెంటర్లు..

ఒకప్పుడు రక్తపోటును పరీక్షించుకోవాలంటే గ్రామీణులు దూర ప్రాంతంలో ఉన్న ఆస్పత్రులకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు వారి ఇంటి సమీపంలోనే వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు (వెల్నెస్ సెంటర్స్) అందుబాటులోకి వచ్చాయి. దీంతో బీపీ చెక్ చేయించుకునేందుకు ఎప్పుడైనా వెళ్లవచ్చు. అంతేకాదు రక్తపోటు ఉందని నిర్ధారణ అయితే కుటుంబ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా నెలలో రెండుసార్లు వారి గ్రామానికే వస్తున్న వైద్యులతో పరీక్షలు చేయించుకుని మందులు వాడుతున్నారు. దీంతో గ్రామీణులు రక్తపోటును అదుపులో ఉంచుకునే అవకాశం లభించింది. పట్టణ వాసులు సమీపంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎప్పుడైనా వెళ్లి పరీక్ష చేయించుకుని మందులు వాడుకోవచ్చు.

సద్వినియోగం చేసుకోండి



ఇప్పుడు వైద్యం గ్రామాలకే వెళ్లి అందిస్తున్నందుకు ప్రతి ఒక్కరూ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. కుటుంబ డాక్టర్ కార్యక్రమంలో రక్తపోటును పరీక్షించి మందులు అందచేస్తున్నాం. విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో ఉంటే ఎంఎల్‌హెచ్‌పీల వద్ద బీపీ పరీక్షించుకోవచ్చు.రక్తపోటును అదుపులో ఉంచుకోకుంటే ఇతర అవయవాలపై ప్రభావం చూపుతుంది. రక్తపోటుపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కలిగిస్తున్నాం.

– డాక్టర్ మాచర్ల సుహాసిని, డీఎంహెచ్‌వో, ఎన్టీఆర్ జిల్లా



సత్తా చాటిన సాక్షి ఫొటో జర్నలిస్టులు

ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన జాతీయస్థాయి ఫొటో కాంటెస్ట్–2023లో సాక్షి ఫొటోగ్రాఫర్లు.. జనరల్ కేటగిరీలో రెండో స్థానం సాధించిన ఎండీ నవాజ్ (విశాఖ), కన్సొలేషన్ అవార్డు సాధించిన జయశంకర్ (శ్రీకాకుళం), వి.శ్రీనివాసులు (కర్నూలు), కె.మోహనకృష్ణ(తిరుపతి), కె.చక్రపాణి(విజయవాడ), పి.మనూవిశాల్ (విజయవాడ), ఎస్.లక్ష్మీపవన్(విజయవాడ), కె.శివకుమార్ (తెలంగాణ)లకు బహుమతులు అందజేస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు. చిత్రంలో ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్‌వీ విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి వి.రూబెన్ బెసాలియల్.

అమెరికా వర్సిటీల్లో అడ్మిషన్లు ఎలా?

- వీసా ఎలా దరఖాస్తు చేసుకోవాలి.. ఇంటర్వ్యూకు ఎలా సన్నద్ధం కావాలి?
- సాక్షి టీవీ, సాక్షి ఎడ్యుకేషన్.కామ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం
- పాల్గొన్న అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా చీఫ్ ఎమ్మి, యూఎస్ ఇండియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రాంతీయ అధికారి సుజనా మైరెడ్డి



సాక్షి, హైదరాబాద్: అమెరికాలో విద్యాభ్యాసంకోసం వెళ్లాలనుకునే విద్యార్థుల కోసం యూఎస్ కాన్సులేట్ పలు సూచనలు చేసింది. అమెరికాలో చదువు, ఆపై ఉద్యోగం కోసం తెలుగు రాష్ట్రాల నుంచి ప్రతీ సంవత్సరం వేలాది మంది విద్యార్థులు వెళ్తున్న విషయం విదితమే. అమెరికా వెళ్లే విద్యార్థులు ఆయా యూనివర్సిటీల్లో అడ్మిషన్లు ఎలా పొందాలి? యూనివర్సిటీల ఎంపిక ఎలా? వీసా దరఖాస్తు ఎలా చేసుకోవాలి? వీసా ఇంటర్వ్యూలకు ఎలా సన్నద్ధం కావాలన్న అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి 'సాక్షి టీవీ, సాక్షి ఎడ్యుకేషన్.కామ్' శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా చీఫ్ ఎమ్మి, యూఎస్ ఇండియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ప్రాంతీయ అధికారి సుజనా మైరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లార్సెన్ మాట్లాడుతూ, అమెరికాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వారిలో తెలుగువారు కూడా ఉన్నారని, అమెరికాలో చదువుకుని స్థిరపడే వారి సంఖ్య ప్రతీయేటా పెరుగుతోందని ఆమె వివరించారు.

వీసాల మంజూరులో...

యూఎస్ వెళ్లే వారికి వీసా మంజూరులో ఆలస్యమవుతోందన్న ప్రశ్నకు నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా చీఫ్ ఎమ్మి సమాధానమిస్తూ వీసాల జారీని సులభతరం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా వారికి అనుకున్న సమయంలోనే వీసా ప్రక్రియను పూర్తి చేస్తున్నామని చెప్పారు. స్లాట్లు విడుదలకాగానే బుక్ చేసుకోవాలని, వీసాకు అవసరమైన అన్ని ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ధ్రువపత్రాలు చెక్ చేసిన తర్వాత, ఫింగర్‌ప్రింట్స్‌ను నమోదు చేసి, అన్ని సక్రమంగా ఉన్నాయని చెక్ చేసిన వెంటనే వీసాను మంజూరు చేస్తున్నామని వివరించారు. వీసా స్లాట్ల బుకింగ్ కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతుండటంపై స్పందిస్తూ.. దేశవ్యాప్తంగా నాలుగు యూఎస్ కాన్సులేట్స్‌లో అందుబాటులో ఉన్న స్లాట్ల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని చెప్పారు.

ఉచితంగా ఎడ్యుకేషన్ ఫెయిర్..

అమెరికాలో చదవాలనే విద్యార్థులకు ఉచితంగా 'స్టడీ ఇన్ ద యూఎస్ యూనివర్సిటీ ఫెయిర్' నిర్వహిస్తున్నట్లు యూఎస్ ఇండియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ రీజనల్ ఆఫీసర్ సుజనా మైరెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని నొవాటెల్ కన్వెన్షన్‌లో ఆగస్టు 26 ఉదయం 10 నుంచి 1 గంట వరకు ఫెయిర్ నిర్వహిస్తామని, విద్యార్థుల అనుమానాలన్నింటినీ ఉచితంగా నివృత్తి చేసుకోవచ్చని వివరించారు. మరిన్ని వివరాలకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.యూఎస్ఐఈఎఫ్.ఓఆర్‌జీ.ఐ వెబ్‌సైట్ సందర్శించాలని సూచించారు. అమెరికాలో 4,700 యూనివర్సిటీలు ఉన్నాయని, ఈనెల 26న నిర్వహించే ఫెయిర్‌కు 40 ప్రముఖ యూనివర్సిటీల ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రశ్నలకు యూనివర్సిటీ ప్రతినిధులు సమాధానమిస్తారన్నారు.

ఫేక్ యూనివర్సిటీల వివరాలు ఎలా కనుక్కోవాలి?

ఫేక్ యూనివర్సిటీల వివరాలు ఎలా తెలుసుకోవాలి అన్న ప్రశ్నకు సుజనా సమాధానమిస్తూ... అమెరికా ప్రభుత్వం ఆ దేశంలోని యూనివర్సిటీల వివరాలను అధికారికంగా వెబ్‌సైట్‌లలో ఉంచుతుందని చెప్పారు. జాయిన్ కావాలనుకున్న యూనివర్సిటీ వివరాలు వెబ్‌సైట్‌లో ఉన్నాయో లేదో విద్యార్థులు చెక్ చేసుకోవాలన్నారు. విద్యకు సంబంధించి అమెరికాకు చెందిన 8 కేంద్రాలు ఇండియాలో ఉన్నాయని.. వీటిలో సంప్రదించినా గుర్తింపు పొందిన యూనివర్సిటీల వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

జెడ్పీ చైర్మన్, ఎంపీపీ పదవులకు ప్రత్యక్ష ఎన్నిక!

రాజ్యాంగ సవరణ యోచనలో కేంద్రం ● రాష్ట్రాలతో చర్చకు వచ్చే నెల 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో వర్క్‌షాప్

- అన్ని రాష్ట్రాల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిపి 261 మందికి ఆహ్వానం
- ప్రతి రాష్ట్రం నుంచి ఒక్కో జెడ్పీ చైర్మన్, ఎంపీపీ, సర్పంచికి అవకాశం
- ప్రస్తుతం పరోక్ష పద్ధతిలో జెడ్పీ చైర్మన్, ఎంపీపీల ఎన్నిక

సాక్షి, అమరావతి : జెడ్పీ చైర్‌పర్సన్, మండలాధ్యక్ష పదవులకు ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికల నిర్వహణపై కేంద్రం కసరత్తు మొదలుపెట్టింది. అవసరమైతే రాజ్యాంగంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలకు ఉద్దేశించిన ఆర్టికల్ 243 (సీ) క్లాజ్ 5 (బీ)కి సవరణలు చేయాలని ఆలోచన చేస్తోంది. ఇందుకోసం అన్ని రాష్ట్రాల్లో పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం ఉండే అన్ని వర్గాల ప్రతినిధులతో చర్చించేందుకు వచ్చే నెల 4, 5 తేదీల్లో హైదరాబాద్‌లో జాతీయ స్థాయి వర్క్‌షాప్ నిర్వహిస్తోంది. హైదరాబాద్‌లోని జాతీయ పంచాయతీరాజ్ శిక్షణ సంస్థలో ఈ ప్రత్యేక వర్క్‌షాప్ జరుగుతుంది. ఈ మేరకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ అడిషనల్ సెక్రటరీ చంద్రశేఖర్‌కుమార్ అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు (సీఎస్‌లు), పంచాయతీరాజ్ శాఖ విభాగాధిపతులకు ఇటీవల లేఖలు కూడా రాశారు.

కేంద్రం సవరణ చేసినా,
సగం రాష్ట్రాలు ఆమోదం తర్వాతే అమల్లోకి

ఒకవేళ.. కేంద్రం ఇప్పుడు దేశమంతటా జెడ్పీ చైర్‌పర్సన్, ఎంపీపీ పదవులకు ప్రత్యక్ష విధానంలో ఎన్నుకొనేలా రాజ్యాంగ సవరణ చేసినా.., అది అమలులోకి రావాలంటే సగానికి పైగా రాష్ట్రాలు ఆమోదం తెలపాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులు చెప్పారు. అన్ని దశల ప్రక్రియ పూర్తవడానికి చాలా కాలం పడుతుందని తెలిపారు.



రాష్ట్రం నుంచి 9 మంది..
అన్ని రాష్ట్రాల నుంచి 261 మంది..

ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని సూచనలు చేసేందుకు అన్ని రాష్ట్రాల నుంచి జెడ్పీ చైర్‌పర్సన్, ఎంపీపీ, గ్రామ పంచాయతీ సర్పంచుల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఎంపిక చేయాలని కేంద్రం లేఖలో పేర్కొంది. వీరితో పాటు రాష్ట్రాల పంచాయతీరాజ్ శాఖ అధికారులు, జెడ్పీ సీఈవోలు, ఎంపీడీవోలు (చాలా రాష్ట్రాల్లో బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ - బీడీవోలు అంటారు), రాష్ట్రాల్లోని పంచాయతీరాజ్ శాఖ శిక్షణ సంస్థ ప్రతినిధులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనాలని సూచించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మొత్తం 9 మంది హాజరవనున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి మొత్తం 261 మంది పాల్గొనాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

1995కి ముందు ఆ పదవులకు
రాష్ట్రంలోనూ ప్రత్యక్ష ఎన్నికలే..

రాష్ట్రంలో ప్రస్తుతం జెడ్పీ చైర్మన్, మండలాధ్యక్షులను పరోక్ష పద్ధతిలో జెడ్పీటీసీ, ఎంపీటీసీలు ఎన్నుకొంటున్నారు. 1995కి ముందు కొంతకాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ పదవులకు ప్రత్యక్ష పద్ధతిలోనే నేరుగా ప్రజలే ఎన్నుకొనేవారు. స్థానిక సంస్థలకు ప్రత్యేకాధికారాలు కల్పిస్తూ 1994లో కేంద్రం తీసుకొచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా ఈ ఎన్నికల విధివిధానాల్లో మార్పులు చేశారు. దాని ప్రకారం పరోక్ష పద్ధతిలో ఎన్నుకోవాలని నిర్దేశించారు. గ్రామ పంచాయతీలలో సర్పంచి పదవులకు మాత్రం రాష్ట్రాల ఇష్టానుసారం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నుకోవచ్చని కేంద్రం ఆ సవరణల్లో పేర్కొంది. ఈ సవరణల మేరకు అన్ని రాష్ట్రాలు రాష్ట్రస్థాయిలో కొత్త పంచాయతీరాజ్ చట్టాలను తీసుకొచ్చాయి. ఆ మేరకు మన రాష్ట్రంలో గ్రామ పంచాయతీ సర్పంచిని ప్రత్యక్ష విధానంలో, జెడ్పీ చైర్‌పర్సన్, మండలాధ్యక్షులను పరోక్ష పద్ధతిలో జెడ్పీటీసీలు, ఎంపీటీసీల ద్వారా ఎన్నుకొనేలా 1995లో కొత్త పంచాయతీరాజ్ చట్టం అమల్లోకి వచ్చింది.

'పంచాయతీ' ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయ భేరి

▶ మొదటి పేజీ తరువాయి

వైఎస్సార్‌సీపీ మద్దతుదారులకే దక్కాయి. మిగిలిన 34 సర్పంచ్ పదవుల ఎన్నికల్లో 23 చోట్ల వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు విజయ కేతనం ఎగురవేశారు. 10 స్థానాల్లో టీడీపీ మద్దతుదారులు, ఒక స్థానం జనసేన మద్దతుదారుకు దక్కింది. మొత్తం 1,062 వార్డుల్లో 63 స్థానాల్లో ఎన్నికలు జరగలేదు. ఎన్నికలు జరిగిన 243 వార్డుల్లో 149 వైఎస్సార్‌సీపీ, 90 టీడీపీ, 4 జనసేన మద్దతుదారులు దక్కించుకున్నారు. మొత్తంగా ఏకగ్రీవాలతో కలిపి 810 చోట్ల వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు, 182 వార్డుల్లో టీడీపీ మద్దతుదారులు, 7 వార్డుల్లో జనసేన మద్దతుదారులు గెలుపొందారు. తాజా గెలుపుపై వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గంలోని చలివెందుల పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు విజయం సాధించారు. తాడిపత్రి నియోజకవర్గంలోని జేసీ బ్రదర్స్ సొంత మండలం పెద్దపప్పూరులో వైఎస్సార్‌సీపీ మద్దతు దారులు గెలుపొందారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కార్యాలయ అధికారులు వెల్లడించారు. ఆయా గ్రామాల్లో ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా, మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ కొనసాగింది. రెండు గంటల అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి రాత్రి ఏడు గంటలలోపే విజేతలను ప్రకటించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఇలాఖా కుప్పంలో మరోసారి ఆ పార్టీకి తీవ్ర భంగపాటు ఎదురైంది.



కుప్పంలో చంద్రబాబుకు పరాభవం

చిత్తూరు జిల్లాలోని కుప్పం నియోజకవర్గంలో ఆరు వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అందులో ఐదుగురు వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు విజయదుందుభి మోగించారు. చంద్రబాబు ఇల్లు కట్టుకుంటున్న వార్డులో కూడా వైఎస్సార్‌సీపీ మద్దతుదారు గెలుపొందడం విశేషం. ఒక్క స్థానంలో మాత్రమే టీడీపీ మద్దతుదారు విజయం సాధించారు.

జిల్లాల వారీగా ఎన్నికలు జరిగిన స్థానాల్లో ఫలితాలు ఇలా..

- శ్రీకాకుళం జిల్లాలో నాలుగు సర్పంచ్ స్థానాలకుగాను వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు మూడు చోట్ల, టీడీపీ మద్దతుదారు ఒక చోట గెలుపొందారు. ఎన్నికలు జరిగిన 10 వార్డు సభ్యులకుగాను వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు ఆరుచోట్ల, టీడీపీ సానుభూతిపరులు నాలుగు చోట్ల విజయం సాధించారు.
- పార్వతీపురం మన్యం జిల్లాలో ఒక సర్పంచ్ స్థానాన్ని వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థి కైవసం చేసుకున్నారు. రెండు వార్డు సభ్యులకుగాను వైఎస్సార్‌సీపీ, టీడీపీ బలపర్చిన అభ్యర్థులు చెరో స్థానాన్ని దక్కించుకున్నారు.
- విజయనగరం జిల్లాలో మూడు సర్పంచ్ స్థానాలను వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థులు కైవసం చేసుకోగా.. వైఎస్సార్‌సీపీ, టీడీపీ మద్దతుదారు చెరో స్థానంలో గెలుపొందారు. ఎనిమిది వార్డు సభ్యులకు గాను వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు ఆరుచోట్ల, టీడీపీ మద్దతుదారులు రెండుచోట్ల విజయం సాధించారు.
- అల్లూరి సీతారామరాజు జిల్లాలో మూడు స్థానాలకుగాను వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థులు రెండు చోట్ల, టీడీపీ మద్దతుదారు ఒకచోట విజయం సాధించారు. ఇక్కడ 14 వార్డు సభ్యులకుగాను 11 మంది వైఎస్సార్‌సీపీ, ఇద్దరు టీడీపీ మద్దతుదారులు, ఇతరులు ఒకరు గెలుపొందారు.
- అనకాపల్లి జిల్లాలో ఎన్నిక జరిగిన ఒక సర్పంచ్ స్థానంలో టీడీపీ మద్దతుదారుడు గెలుపొందారు. ఈ జిల్లాలో ఏడు వార్డు సభ్యులకుగాను ఐదుచోట్ల వైఎస్సార్‌సీపీ, రెండుచోట్ల టీడీపీ మద్దతుదారులు విజయం సాధించారు.
- విశాఖ జిల్లాలో ఎన్నిక జరిగిన రెండు వార్డులనూ వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు.
- కాకినాడ జిల్లాలో ఒక సర్పంచ్ స్థానంలో టీడీపీ బలపర్చిన అభ్యర్థి గెలుపొందారు. ఇక్కడ ఆరు వార్డు సభ్యుల స్థానాల్లో వైఎస్సార్‌సీపీ ఒకటి, టీడీపీ–3, జనసేన మద్దతుదారు ఒకచోట, ఇతరులు ఒక చోట విజయం సాధించారు.
- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఎన్నిక జరిగిన ఒక సర్పంచ్ స్థానాన్ని వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడు విజయం సాధించారు. ఆరు వార్డు సభ్యులకు గాను ఐదుచోట్ల వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు.. ఇతరులు ఒకచోట గెలుపొందారు.
- తూర్పుగోదావరి జిల్లాలో ఎనిమిది వార్డు సభ్యుల స్థానాలకుగాను నాలుగింటిని వైఎస్సార్‌సీపీ, మూడింటిని టీడీపీ, ఒక చోట జనసేన మద్దతుదారులు గెలుపొందారు.
- పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక సర్పంచ్ స్థానంలో టీడీపీ బలపర్చిన అభ్యర్థి గెలుపొందారు. 10 వార్డు సభ్యులకుగాను ఆరుచోట్ల వైఎస్సార్‌సీపీ, నాలుగింటిలో టీడీపీ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు.
- ఏలూరు జిల్లాలో మూడు సర్పంచ్ స్థానాలనూ వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థులే గెలుపొందారు. ఈ జిల్లాలో 21 వార్డు సభ్యుల స్థానాలకు జరిగిన ఎన్నికల్లో చెరో పది స్థానాల్లో వైఎస్సార్‌సీపీ, టీడీపీ మద్దతుదారులు, ఒకచోట జనసేన సానుభూతిపరుడు విజయం సాధించారు.
- కృష్ణా జిల్లాలో ఒక సర్పంచ్ స్థానంలో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుడు విజయం సాధించారు. ఇక్కడ మొత్తం ఎనిమిది వార్డు సభ్యుల స్థానాల్లో చెరో నాలుగింటిలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ మద్దతుదారులు గెలుపొందారు.
- ఎన్టీఆర్ జిల్లాలో రెండు సర్పంచ్ స్థానాలనూ వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థులే కైవసం చేసుకున్నారు. ఈ జిల్లాలో మూడు వార్డు సభ్యులకు జరిగిన ఉప ఎన్నికల్లో రెండింటిని వైఎస్సార్‌సీపీ, ఒకటి టీడీపీ సానుభూతిపరుడు దక్కించుకున్నారు.
- గుంటూరు జిల్లాలో ఒక్క సర్పంచ్ స్థానంలో టీడీపీ సానుభూతిపరుడు గెలుపొందారు. ఇక్కడ ఏడు వార్డు సభ్యులకుగాను రెండుచోట్ల వైఎస్సార్‌సీపీ, నాలుగుచోట్ల టీడీపీ, ఒకచోట జనసేన బలపర్చిన అభ్యర్థులు గెలుపొందారు.
- పల్నాడులో ఎన్నికలు జరిగిన 14 వార్డుల్లో 8 చోట్ల వైఎస్సార్‌సీపీ, ఆరుచోట్ల టీడీపీ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు.
- బాపట్ల జిల్లాలో రెండుచోట్ల సర్పంచ్ ఎన్నికలు జరగ్గా.. వైఎస్సార్‌సీపీ, జనసేన బలపర్చిన అభ్యర్థులు చెరో స్థానాన్ని చేజిక్కించుకున్నారు. జిల్లాలో మొత్తం 11 వార్డు స్థానాల్లో ఆరింటిని వైఎస్సార్‌సీపీ, ఐదింటిని టీడీపీ బలపర్చిన అభ్యర్థులు దక్కించుకున్నారు.
- ప్రకాశం జిల్లాలో ఒక సర్పంచ్ స్థానంలో టీడీపీ బలపర్చిన అభ్యర్థి విజయం సాధించారు. ఇక్కడ 15 వార్డు సభ్యుల స్థానాల్లో ఎనిమిదింటిని వైఎస్సార్‌సీపీ, ఏడుచోట్ల టీడీపీ బలపర్చిన అభ్యర్థులు గెలుపొందారు.
- నెల్లూరు జిల్లాలో ఒక సర్పంచ్ స్థానంలో టీడీపీ మద్దతుదారుడు గెలుపొందారు. 11 వార్డు సభ్యులకుగాను 6 చోట్ల వైఎస్సార్‌సీపీ, ఐదుచోట్ల టీడీపీ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు.
- తిరుపతిలో ఒక సర్పంచ్ స్థానాన్ని వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థి కైవసం చేసుకున్నారు. ఈ జిల్లాలో ఏడు వార్డు సభ్యులకుగాను ఆరుచోట్ల వైఎస్సార్‌సీపీ, ఒకచోట టీడీపీ మద్దతుదారు గెలుపొందారు.
- చిత్తూరు జిల్లాలో ఏడు వార్డు సభ్యులకుగాను ఆరింట వైఎస్సార్‌సీపీ, ఒకచోట టీడీపీ బలపర్చిన అభ్యర్థి గెలుపొందారు.
- కర్నూలులో ఒక సర్పంచ్ స్థానాన్ని వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడు కైవసం చేసుకున్నారు. ఈ జిల్లాలో మొత్తం 15 వార్డు సభ్యులకుగాను తొమ్మిది చోట్ల వైఎస్సార్‌సీపీ, ఆరుచోట్ల టీడీపీ మద్దతుదారులు విజయం సాధించారు.
- అనంతపురంలో టీడీపీ సానుభూతిపరుడు ఒక సర్పంచ్ స్థానంలో గెలుపొందారు. ఇక్కడ 11 వార్డు సభ్యుల స్థానాలకుగాను ఆరింట వైఎస్సార్‌సీపీ, ఐదుచోట్ల టీడీపీ మద్దతిచ్చిన అభ్యర్థులు విజయం సాధించారు.
- నంద్యాల జిల్లాలో వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థి ఒక సర్పంచ్ స్థానంలో విజయం సాధించారు. ఇక్కడ మొత్తం 19 వార్డు సభ్యుల స్థానాలకుగాను 16 చోట్ల వైఎస్సార్‌సీపీ, మూడుచోట్ల టీడీపీ మద్దతుదారులు గెలుపొందారు.
- శ్రీసత్యసాయి జిల్లాలో ఎన్నిక జరిగిన సర్పంచ్ స్థానాన్ని వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థి కైవసం చేసుకున్నారు. మొత్తం 13 వార్డు సభ్యుల స్థానాలకుగాను ఆరుచోట్ల వైఎస్సార్‌సీపీ బలపర్చిన అభ్యర్థులు, ఏడుచోట్ల టీడీపీ మద్దతుదారులు గెలుపొందారు.
- వైఎస్సార్ జిల్లాలో ఒక సర్పంచ్ స్థానంలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడు గెలుపొందారు. ఈ జిల్లాలో మూడు వార్డు స్థానాల్లో రెండు చోట్ల వైఎస్సార్‌సీపీ, ఒకచోట టీడీపీ బలపర్చిన అభ్యర్థి గెలుపొందారు.
- అన్నమయ్య జిల్లాలో మూడు వార్డుల్లో రెండింటిని వైఎస్సార్‌సీపీ, ఒకటి టీడీపీ బలపర్చిన అభ్యర్థి కైవసం చేసుకున్నారు.

ఈ–సైకిళ్ల జోరు.. ప్రయాణంలో హుషారు

- దేశంలో పెరుగుతున్న సైక్లింగ్
- తక్కువ దూర ప్రయాణాలకు సైకిళ్ల వైపే మొగ్గు
- టెక్ ఫీచర్లతో మార్కెట్‌లో సందడి చేస్తున్న ఈ–సైకిళ్లు
- చిన్నారులు, యువత, మౌంట్ బైక్ విభాగాల్లో ఎక్కువ కొనుగోళ్లు



సాక్షి, అమరావతి: భారతదేశంలో సైక్లింగ్‌పై మక్కువ పెరుగుతోంది. కరోనా తర్వాత ఆరోగ్య పరిరక్షణతో పాటు పర్యావరణ స్పృహతో చాలా మంది సైకిళ్లను ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలో దేశీయ మార్కెట్‌లో ఈ–సైకిళ్ల వాడకం జోరందుకుంది. సంప్రదాయ శిలాజ ఇంధనాలను విడుదల చేసే వాహనాలు తక్కువ దూరం ప్రయాణించడంలో పర్యావరణాన్ని దెబ్బతీయడంతోపాటు రవాణాకు ఎక్కువ ఖర్చు పెట్టాల్సి వస్తోంది. దీనికి ప్రత్యామ్నాయంగా ఈ–సైకిళ్లే భవిష్యత్‌గా గుర్తించిన కంపెనీలు బహుళార్థ సాధక ప్రయోజనాన్ని కలిగేలా డిజైన్లు చేస్తున్నాయి. కొన్ని మెట్రో సిటీలు, నగరాల్లో సైక్లింగ్‌ను ప్రోత్సహించేందుకు రోడ్లపై ప్రత్యేక పాత్‌వేలు నిర్మిస్తుండటం విశేషం.

యాప్ సాయంతో కంట్రోల్

టెక్ ఫీచర్లతో వినియోగదారులను ఆకర్షించడానికి కంపెనీలు ఈ–సైకిళ్లలో కొత్త ఆవిష్కరణలు తీసుకొస్తున్నాయి. యాప్ సాయంతో నియంత్రించే ఈ–సైకిల్, ఈ–బైక్‌లు మార్కెట్‌లోకి వచ్చేశాయి. మొబైల్ ఆధారిత యాప్‌ల ద్వారా వినియోగదారులకు వారి వేగం, దూరం, కేలరీలు కరిగిపోవడం, హృదయ స్పందన రేటుపై రియల్ టైమ్ అప్‌డేట్‌లను అందిస్తున్నాయి. వాస్తవానికి దేశంలో ఈ–సైకిళ్ల ప్రారంభ దశలో ఉన్నప్పటికీ వాటి కొనుగోళ్లు ఏటా రెట్టింపు అవుతున్నాయి. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్ఐసీసీఐ), క్లిన్‌వెల్డ్ పీట్ మార్విక్ గోర్డెలర్ (కేపీఎంజీ) నివేదిక ప్రకారం త్వరలోనే భారతదేశ ఈ–సైకిల్ మార్కెట్ మిలియన్ యూనిట్లకు పైగా ఉంటుందని అంచనా. గ్లోబల్ ఎలక్ట్రిక్ సైకిల్ మార్కెట్ పరిమాణం 2021లో 18.58 బిలియన్ల డాలర్ల నుంచి 2028లో 52.36 బిలియన్ల డాలర్లకు వృద్ధి చెందడంతోపాటు భారతదేశంలో ఈ–సైకిల్ మార్కెట్ విలువ 2021లో 1.02 మిలియన్ డాలర్ల నుంచి 2026 నాటికి 2.08 మిలియన్ డాలర్లకు చేరుకుంటుందని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ తర్వాత సైక్లింగ్ గణనీయంగా పెరుగుతుందనడానికి ఉదాహరణ.. యూరప్ మొత్తం పరిశ్రమల్లో 50 శాతం కంటే ఎక్కువ ఈ–సైకిళ్ల ఉత్పత్తి కావడమే.

సైక్లిస్ట్ ఫ్రెండ్లీ వాతావరణం

ప్రస్తుతం దేశంలో చిన్నారులు, యువతతో పాటు మౌంటైన్ బైక్స్ విభాగంలో ఈ–సైకిళ్లలో ఎక్కువ వృద్ధి నమోదవుతోంది. ప్రతిరోజూ దాదాపు 20 కోట్ల మంది ప్రజలు తక్కువ దూరం (20 కిలోమీటర్ల లోపు) ప్రయాణిస్తున్నట్టు సెన్సస్ డేటా చెబుతోంది. ఈ ప్రయాణ విధానానికి ఈ–సైకిల్స్ సరైన పరిష్కారమని పర్యావరణ వేత్తలు భావిస్తున్నారు. చురుకైన జీవనశైలి, సాహసం, ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యమిచ్చే పట్టణ వాసులే ఎక్కువగా వీటిని కొనుగోలు చేస్తున్నారు. పాశ్చాత్య నగరాల్లో మాదిరిగానే ఇక్కడ కూడా సైక్లిస్ట్ ఫ్రెండ్లీ మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెరుగుతున్నాయి. ప్రధానంగా ఈ–సైకిళ్లలో థొరెటల్ అసిస్ట్, పెడల్ అసిస్ట్ అనే రెండు రకాలు ఉన్నాయి. థొరెటల్ అసిస్ట్ అంటే మోటార్‌ను ఆన్ చేస్తే బైక్ పెడల్ చేయకుండా ముందుకు కదులుతుంది. పెడల్ అసిస్ట్ అంటే సైక్లిస్ట్ పెడల్ చేస్తున్నప్పుడు మాత్రమే మోటార్ రన్నింగ్‌లో ఉంటుంది. పెడల్ సహాయక ఎలక్ట్రిక్ బైక్‌లను మనం సంప్రదాయ సైకిల్‌ను తొక్కడంతో పోల్చినప్పుడు మానవ ప్రయత్నాన్ని 70–80 శాతం వరకు తగ్గిస్తాయి. అయితే ప్రామాణిక మోటార్ బైక్‌లతో పోలిస్తే ఈ–సైకిళ్లు వైరింగ్, డిజైన్, మోటార్/మినీ ఇంజిన్, బ్యాటరీ శక్తి కారణంగా ఖరీదైనవిగా మారుతున్నాయి. ఈ–సైకిల్ ధర ఎక్కువగా దాని గ్రేడ్, నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. సుమారు రూ.20 వేల నుంచి రూ.1.50 లక్షలకు పైగా పలుకుతోంది.

యూజీ స్థాయిలో జీవన నైపుణ్యాలు

- నాలుగు విభాగాలతో ప్రత్యేక కరిక్యులమ్‌ను ప్రకటించిన యూజీసీ
- నూతన జాతీయ విద్యావిధానాన్ని అనుసరించి పాఠ్యాంశాలు
- డిజిటల్ ఎథిక్స్, మానవ హక్కులు, తదితరాలకు చోటు
- విద్యార్థుల్లో సామర్థ్యాలను వెలికితీయడం..
- సామాజిక చైతన్యాన్ని పెంపొందించడమే లక్ష్యం



సాక్షి, అమరావతి: జాతీయ విద్యా విధానాన్ని అనుసరించి విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన జీవన నైపుణ్యాల (లైఫ్ స్కిల్స్)ను అందించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చర్యలు చేపట్టింది. తద్వారా అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ) విద్యార్థుల్లో సామర్థ్యాలను వెలికితీయనుంది. వారిని మరింత ముందుకు తీసుకురావడానికి, సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు 2019లోనే జీవన నైపుణ్యాల కోసం పాఠ్యాంశాలను అభివృద్ధి చేసింది. వీటిలో భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, నాయకత్వ–నిర్వహణ నైపుణ్యాలు, ప్రపంచ మానవ విలువలు వంటి నాలుగు విభాగాలున్నాయి. వీటిని యూజీసీ తన వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచింది. డిజిటల్ లిటరసీ, సోషల్ మీడియా, డిజిటల్ ఎథిక్స్, సైబర్ సెక్యూరిటీ, వెర్బల్, నాన్–వెర్బల్ కమ్యూనికేషన్ నైపుణ్యాలు, మానవ హక్కులు వంటి కొత్త విభాగాలను కూడా పాఠ్యాంశాల్లో చేర్చింది. ప్రతి ఉన్నత విద్యా సంస్థ తమకు సరిపోయే విధంగా ఈ కరిక్యులమ్‌ను ఉపయోగించుకోవచ్చని సూచించింది. రోల్ ప్లేయింగ్, ఆడియో–వీడియో ఫిల్మ్, వ్యక్తిగత, సమూహ కార్యకలాపాలు, కేస్ స్టడీస్, ప్రదర్శన, పరిశీలన, ఈ–లెర్నింగ్ వంటి వాటిని కూడా యూజీసీ పొందుపరిచింది. ఉన్నత విద్యనభ్యసించేవారికి భావవ్యక్తీకరణ, నిర్వహణ, నాయకత్వ అంశాల్లో వృత్తిపరమైన, వ్యక్తిగత పురోభివృద్ధికి ఇవి దోహదపడనున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం.. విద్యార్థి దశ నుంచే లైఫ్‌స్కిల్స్‌ను బోధిస్తే రోజువారీ జీవితంలోని సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించుకోగలుగుతారు. అంతేకాకుండా సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి అవసరమైన సామర్థ్యాలను కూడా విద్యార్థులు అందుకోగలుగుతారని యూజీసీ భావిస్తోంది.

మార్గదర్శకాలు విడుదల..

డిగ్రీ స్థాయి విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి వీలుగా పాఠ్యాంశాలు, మార్గదర్శకాలను యూజీసీ విడుదల చేసింది. అలాగే అధ్యాపకులు సమర్థవంతమైన బోధనను అందించడానికి వీలుగా నాలుగు విభాగాలు (కోర్సులు)గా కంటెంట్‌ను రూపొందించింది. ఈ నాలుగు కోర్సులకూ క్రెడిట్లను కూడా యూజీసీ నిర్ణయించింది. ప్రతి కోర్సులో 2 క్రెడిట్‌లు విద్యార్థులకు అందిస్తారు. మొత్తం కోర్సులు 8 క్రెడిట్‌లను కలిగి ఉంటాయి. విద్యార్థులు సెమిస్టర్‌లలో 2 క్రెడిట్ కోర్సులు ఒకేసారి తీసుకున్నా కోర్సు వారీగా క్రెడిట్ సాధించాల్సి ఉంటుంది. ఈ కోర్సుల క్రెడిట్ పరిమితి ఒకే సెమిస్టర్‌లో నాలుగుకి మించకూడదు. అంటే ఒకేసారి రెండు కోర్సులు మాత్రమే చేయడానికి వీలవుతుంది. ఈ కోర్సులు బోధించడానికి అవసరమైన అధ్యాపకులను కాలేజీలు నియమించుకోవాలి. కోర్సులను ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో కూడా అందించవచ్చు.

క్రెడిట్ విధానం ఇలా..

యూజీసీ కరిక్యులమ్‌లోని యూజీ ప్రోగ్రామ్‌ల క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ ప్రకారం.. ఒక్కో క్రెడిట్ కోర్సులో అభ్యసన పని వారానికి నిర్దేశిత కాలం ప్రకారం తప్పనిసరిగా ఉండాలి. సెమిస్టర్ కాలవ్యవధి 15 వారాలుగా ఉంటుంది. ఒక సెమిస్టర్‌లో ప్రాక్టికల్ లేదా ల్యాబ్ వర్క్, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ సర్వీసెస్ ఫీల్డ్ వర్క్‌లతో మరో క్రెడిట్ కోర్సు ఉంటుంది. దీనిలో వారానికి రెండు గంటల అభ్యసనం ఉండాలి. కోర్సుకు ప్రతిపాదిత క్రెడిట్‌ల సంఖ్యను ఉన్నత విద్యాసంస్థలు నిర్ణయించవచ్చు. ఉన్నత విద్యా సంస్థల్లో ఆయా కోర్సుల విభాగాల్లో పనిగంటల సంఖ్యను నిర్ణయించుకునే స్వేచ్ఛ విద్యార్థులకు ఉంటుంది. సాధ్యమైన చోట కమ్యూనిటీ సర్వీసు, లేదా అప్రెంటీస్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొనవచ్చు.

చంద్రబాబు దిగజారి మాట్లాడుతున్నారు

- మంత్రి పినిపే విశ్వరూప్



అమలాపురం రూరల్: టీడీపీ అధినేత చంద్రబాబు దిగజారి మాట్లాడుతున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ధ్వజమెత్తారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రంగాపురంలో ప్రభుత్వ వైద్య కళాశాల, నియోజకవర్గం పరిధిలో జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలకు భూసేకరణలో అవినీతి జరిగిందని చంద్రబాబు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. ఒక్క రైతు నుంచి అయినా ఒక్క రూపాయి తీసుకున్నట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని అన్నారు. మంత్రి శనివారం అమలాపురం మండలం భట్నవిల్లిలో విలేకరులతో మాట్లాడారు. తన రాజకీయ జీవితంలో ఎక్కడా అవినీతికి తావు లేదని, అందుకే తనను ఎవరూ విమర్శించరని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ మంత్రివర్గంలో నలుగురు దళిత మంత్రులం నాలుగున్నరేళ్లుగా పదవుల్లో ఉన్నామని వివరించారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో ఒక్క దళిత మంత్రినీ ఐదేళ్లు పని చేయనిచ్చారా అని ప్రశ్నించారు. సీఎం జగన్ సభలో మహిళలు ఆయనతో ఫొటో తీసుకుంటుండగా, తాను అడ్డం ఉన్నాననే ఉద్దేశంతోనే కూర్చున్నానని పునరుద్ఘాటించారు.

ఎన్టీఆర్ జిల్లాలోకి లోకేశ్ పాదయాత్ర



విజయవాడ గాంధీనగర్‌లో లోకేశ్ పాదయాత్ర కోసం మహిళలను సిద్ధంగా ఉంచిన టీడీపీ నేతలు

వన్‌టౌన్(విజయవాడ పశ్చిమ)/గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): టీడీపీ నేత నారా లోకేశ్ యువగళం పాదయాత్ర శనివారం సాయంత్రం ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశించింది. గుంటూరు జిల్లా తాడేపల్లి నుంచి బయలుదేరిన పాదయాత్ర సాయంత్రం ఐదు గంటల సమయంలో ప్రకాశం బ్యారేజీ మీదుగా విజయవాడ నగరంలోకి చేరింది. బ్యారేజీ వద్ద మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తదితర నాయకులు లోకేశ్‌కు స్వాగతం పలికారు. వినాయకుడి గుడి, కాళేశ్వర రావు మార్కెట్, లోబ్రిడ్జి, పోలీసు కంట్రోల్ రూమ్ మీదుగా టూ టౌన్‌లోకి లోకేశ్ చేరుకున్నారు. కాగా, విజయవాడ నగరంలో నారా లోకేశ్ పాదయాత్రకు జనం తరలింపు కోసం టీడీపీ నాయకులు నానా యాతన పడుతున్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి

లోకేశ్‌కు తెలుగు తమ్ముళ్ల షాక్.. వంద మంది వైఎస్సార్‌సీపీలో చేరిక

పాదయాత్రగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చేరిన లోకేశ్‌కు తెలుగు తమ్ముళ్లు షాక్ ఇచ్చారు. విజయవాడ భవానీపురంలోని వైఎస్సార్‌సీపీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో శనివారం నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆధ్వర్యాన టీడీపీ, జనసేన పార్టీ కార్యకర్తలు సుమారు 100 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గోదావరి బాబు, వెన్నం రజనీ, కూరాకుల నాగ, మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్ పాకుడుయాత్ర చేసినా ఎమ్మెల్యేగా గెలవలేరు

- దమ్ముంటే విజయవాడ వెస్ట్‌లో నాపై పోటీ చేసి గెలవాలి
- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ సవాల్
- లోకేశ్‌కు విజయవాడలో అడుగుపెట్టే అర్హత లేదు : ఎమ్మెల్యే విష్ణు
- నన్ను బలిపశువును చేసింది టీడీపీనే : దేవినేని అవినాశ్



మల్లాది విష్ణు



దేవినేని అవినాశ్

సాక్షి, అమరావతి: పాదయాత్ర చేసినా.. పాకుడు యాత్ర చేసినా నారా లోకేశ్ ఎమ్మెల్యేగా గెలవలేడని, ఆయనకు దమ్ముంటే విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో తనపై పోటీ చేసి గెలవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు సవాల్ విసిరారు. లోకేశ్ గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైఎస్సార్‌సీపీ విజయవాడ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాశ్‌తో కలిసి ఆయన శనివారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడారు. లోకేశ్ పాదయాత్రను తాము అడ్డుకోవాలనుకుంటే ఇన్ని రోజులు నడవగలుగుతారా అని ప్రశ్నించారు. లోకేశ్‌కు విజయవాడలో అడుగుపెట్టే అర్హత లేదన్నారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు, మూడు శాఖలకు మంత్రిగా లోకేశ్ విజయవాడకు ఏం చేశారో చెప్పాలన్నారు. తాము నాలుగేళ్లుగా విజయవాడ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విజయవాడ మూడో ర్యాంకులో ఉందని, ఆ ర్యాంకు రావడం టీడీపీకి ఇష్టంలేదని అన్నారు.

లోకేశ్ పాదయాత్రకు ఆదరణే లేదు: విష్ణు

లోకేశ్ విజయవాడలో అడుగుపెట్టే ముందు చేసిన తప్పులకు చెంపలేసుకుని క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు చెప్పారు. కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో క్షుద్రపూజలు చేయించిన లోకేశ్ అమ్మవారి ముందు గుంజీలు తీసి క్షమాపణ అడగాలన్నారు. టీడీపీ హయాంలో విజయవాడ పేరు నిర్వీర్యం చేసి, అమరావతిని హైలైట్ చేశారని చెప్పారు. లోకేశ్ పాదయాత్రకు ఆదరణ లేదని, అందుకే జిల్లా మొత్తం నుంచి బస్సుల్లో జనాన్ని తరలిస్తున్నారని చెప్పారు. టీడీపీ అమరావతి పేరుతో దోచుకుంటే, తాము పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. టీడీపీ హయాంలో విజయవాడలో పేదలకు ఒక్క ఇంటి పట్టా ఇచ్చారా అని నిలదీశారు. సీఎం వైఎస్ జగన్ 30 లక్షల మందికి పట్టాలిచ్చి ఇళ్లు కూడా కట్టిస్తున్నారని చెప్పారు. తాము అభివృద్ధి చేస్తుంటే కోర్టులకు వెళ్లి అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు.

లోకేశ్‌ది ఈవెనింగ్ వాక్ : అవినాశ్

లోకేశ్ చేస్తున్నది ఈవెనింగ్ వాక్ అని, దాని గురించి ప్రజలు పట్టించుకోవడంలేదని దేవినేని అవినాశ్ చెప్పారు. విజయవాడలో ఆయన పాదయాత్ర అట్టర్ ఫ్లాప్ అవుతుందన్నారు. కాల్ మనీ కేసుల్లో ఉన్న బఫూన్‌గాళ్లు, రూపాయి బిళ్లకు పనికి రాని చిల్లరగాళ్లు తమని విమర్శిస్తున్నారని, వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. తనను బలిపశువును చేసింది టీడీపీనే అని చెప్పారు. తనను సీఎం జగన్ అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. పార్టీలో కార్యకర్తనైన తన ఇంటికి సీఎం వైఎస్ జగన్ వస్తే కూడా టీడీపీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారని అన్నారు. విజయవాడలో తాము చేసిన అభివృద్ధిని లోకేశ్ చూడాలని అన్నారు. టీడీపీ పాలనలో గ్రాఫిక్స్ చూపిస్తే తాము నిర్మాణాలు చేసి చూపెట్టామన్నారు. కృష్ణానది ఒడ్డున రిటైనింగ్ వాల్ నిర్మించి, వరద ముంపు నుంచి నగరవాసులను కాపాడామన్నారు.



స్వర్ణంతో పారిస్ ఒలింపిక్స్‌కు మేహులి

భారత యువ షూటర్ మేహులి ఘోష్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పసిడి పతకంతో మెరిసింది. అజర్‌బైజాన్‌లోని బాకూలో జరుగుతున్న ఈ టోర్నీ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో ఆమె స్వర్ణం సాధించింది. 1895.9 స్కోరుతో మొదటి స్థానంలో నిలిచిన మేహులి తాజా ప్రదర్శనతో వచ్చే ఏడాది పారిస్‌లో జరిగే ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. మరో వైపు మేహులి, రమిత, తిలోత్తమ సేన్‌లతో కూడిన భారత జట్టు 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం సాధించింది. అయితే ఈ టోర్నీ ద్వారా ఒలింపిక్ కోటా వ్యక్తిగత ఈవెంట్లకు మాత్రమే పరిమితం. మరో వైపు స్కీట్ టీమ్ 14వ స్థానంలో నిలవగా, ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో టాప్-25లో భారత్‌నుంచి ఒక్క షూటర్ కూడా నిలవలేకపోయాడు.

ఆర్చరీలో 'డబుల్' ధమాకా




ప్రథమేశ్ ఓజస్ ప్రవీణ్ అభిషేక్

- మహిళల, పురుషుల కాంపౌండ్ జట్లకు స్వర్ణాలు
- వ్యక్తిగత ఈవెంట్‌లో జ్యోతికి కాంస్యం
- ప్రపంచకప్ ఆర్చరీ

పారిస్: భారత ఆర్చర్లు ప్రపంచకప్ స్టేజ్-4 ఈవెంట్‌లో పసిడి పంట పండించారు. కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌లో భారత పురుషుల, మహిళల జట్లు స్వర్ణ పతకాలతో 'డబుల్' ధమాకా సాధించాయి. రికర్వ్ జట్లు కాంస్య పతకాలు గెలిచాయి. పురుషుల కాంపౌండ్ ఈవెంట్‌లో అభిషేక్ వర్మ, ఓజస్ ప్రవీణ్, ప్రథమేశ్ జౌకర్‌లతో కూడిన భారత జట్టు శనివారం జరిగిన ఫైనల్లో 236-232 స్కోరుతో క్రిస్ షాఫ్, జేమ్స్ లుజ్, సాయెర్ సలైవాన్‌లతో కూడిన అమెరికా జట్టుపై ఘన విజయం సాధించింది. మూడు రౌండ్లు ముగిసేసరికి ఇరు జట్లు సమంగా నిలవగా, కీలకమైన చివరి రౌండ్‌లో భారత్ పైచేయి సాధించింది. పురుషుల రికర్వ్ టీమ్ విభాగంలో సెమీస్‌లో ఓడిన భారత జట్టు కాంస్య పతక పోరులో స్పెయిన్ టీమ్‌పై గెలిచింది. ధీరజ్ బొమ్మదేవర, అతాను దాస్, తుషార్‌లతో కూడిన భారత్ 6-2తో స్పానిష్ టీమ్‌ను ఓడించి కాంస్యం గెలుచుకుంది. మహిళల రికర్వ్ టీమ్ విభాగంలో భజన్ కౌర్, అంకిత భకత్, సిమ్రాన్‌జీత్ కౌర్‌లు ఉన్న భారత త్రయం కాంస్య పతక పోరులో 5-4తో మెక్సికో జట్టుపై గెలిచింది.

అమ్మాయిల జట్టు పైచేయి

మహిళల కాంపౌండ్‌లో జ్యోతి సురేఖ, అదితి గోపీచంద్, పర్నీత్ కౌర్‌లతో కూడిన భారత బృందం 234-233తో మెక్సికో జట్టుపై గెలిచి పసిడి పతకం చేజిక్కించుకుంది. తొలి రౌండ్లో 59-59తో అండ్రియా బెకెరా, అనా సోఫియా, డాఫ్నే క్వింటెరోలతో కూడిన మెక్సికో జట్టుతో భారత్ స్కోరు సమంచేసింది. రెండో రౌండ్లో 59-58తో స్వల్ప ఆధిక్యం కనబరిచింది. 118-117 తో మూడో రౌండ్లోకి దిగిన భారత ఆర్చర్లు 57-59తో వెనుకబడ్డారు. 175-176తో ఆధిక్యం మెక్సికోవైపు మళ్లింది. ఈ దశలో నాలుగో రౌండ్‌పై దృష్టిపెట్టిన ఆర్చర్లు 59 స్కోరు చేస్తే... మెక్సికన్ అమ్మాయిలు 57 స్కోరే చేయడంతో పాయింట్ తేడాతో భారత్ (234-233) స్వర్ణ పతకం గెలుపొందింది.

జ్యోతి సురేఖ @ 50

ఆంధ్రప్రదేశ్ స్టార్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ అంతర్జాతీయ పోటీల్లో పతకాల ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. ఈ టోర్నీకి ముందు 48 పతకాలు సాధించిన ఆమె శనివారం కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌లో స్వర్ణం సాధించింది. అనంతరం వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం గెలుచుకోవడంతో 50వ పతకం ఆమె ఖాతాలో చేరింది. సెమీస్‌లో ఓడిన ఆమె మూడో స్థానం కోసం కొలంబియాకు చెందిన సారా లోపెజ్‌తో తలపడింది. స్కోరు 146-146తో సమం కాగా, షూటాఫ్‌లోనూ 10-10తో సమంగా నిలిచారు. అయితే లక్ష్యబిందువుకు అతి సమీపంగా కచ్చితత్వంతో కూడిన బాణాలు సంధించిన జ్యోతినే విజేతగా ప్రకటించడంతో కాంస్యం లభించింది. జ్యోతి సురేఖ వివిధ అంతర్జాతీయ టోర్నీల్లో కలిపి గెలిచిన మొత్తం 50 పతకాల్లో 17 స్వర్ణాలు, 18 రజతాలు, 15 కాంస్యాలున్నాయి.

నిరాశపరిచిన అవినాశ్ సబ్లే

ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్



బుడాపెస్ట్ (హంగేరి): ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారత ఆటగాడు అవినాశ్ సబ్లే నిరాశాజనక ప్రదర్శన నమోదు చేశాడు. పురుషుల 3000 మీటర్ల స్టీపుల్‌ఛేజ్‌లో అతను కనీసం ఫైనల్‌కు కూడా అర్హత సాధించలేకపోయాడు. 8 నిమిషాల 22.24 సెకన్ల పేలవమైన టైమింగ్ నమోదు చేసిన అతను హీట్స్‌లోనే ఏడో స్థానంలో నిలిచి పోటీనుంచి తప్పుకున్నాడు. గత రెండు వరల్డ్ చాంపియన్‌షిప్‌లలోనూ ఫైనల్ చేరిన అవినాశ్‌నుంచి ఈ సారి అంతకంటే మెరుగైన ప్రదర్శన ఆశించగా, అతను పూర్తిగా విఫలమయ్యాడు. మహిళల లాంగ్‌జంప్‌లో తొలిసారి వరల్డ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్న శైలీ సింగ్ కూడా ఎటువంటి ప్రభావం చూపలేకపోయింది. గ్రూప్ 'బి' క్వాలిఫయింగ్‌లో 14వ స్థానంలో నిలిచింది. అత్యుత్తమంగా 6.40 మీటర్లు జంప్ చేసిన శైలి ఓవరాల్‌గా 24వ స్థానంతో ముగించి ఫైనల్ చేరడంలో విఫలమైంది. పురుషుల 20 కిలోమీటర్ల నడకలో కూడా ముగ్గురు భారత అథ్లెట్లు నిరాశాజనక ప్రదర్శన నమోదు చేశారు. 50 మంది పాల్గొన్న ఈ పోటీలో వికాశ్ సింగ్ 27వ, పరంజీత్ సింగ్ 35వ, ఆకాశ్‌దీప్ సింగ్ 47వ స్థానాల్లో నిలిచారు.

ఇవే ప్రపంచకప్ మస్కట్‌లు!



దుబాయ్: వన్డే వరల్డ్ కప్ ప్రచార కార్యక్రమాలను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఉధృతం చేసింది. ఇందులో భాగంగా టోర్నీ 'మస్కట్'లను ప్రకటించింది. శనివారం న్యూఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో అండర్-19 ప్రపంచకప్ గెలిచిన భారత కెప్టెన్లు షఫాలీ వర్మ, యశ్ ధుల్ పాల్గొన్నారు. పురుష క్యారెక్టర్‌ను బ్యాటర్‌గా, మహిళా క్యారెక్టర్‌ను బౌలర్‌గా చూపిస్తూ ఐసీసీ ఒక వీడియో విడుదల చేసింది. అయితే వీటికి అధికారికంగా ఐసీసీ పేర్లు పెట్టలేదు. ఇందుకు అభిమానులు ఆగస్టు 27లోగా ఓటింగ్ చేయాలని కోరుతూ ఒక్కో క్యారెక్టర్‌కు 3 ఆప్షన్‌లను ఇచ్చింది. బ్యాటర్ మస్కట్ కోసం టాంక్, బాష్, బ్లిట్జ్‌లలో ఒకదానిని, బౌలర్ మస్కట్ కోసం బ్లేజ్, విక్స్, ఫైరా అనే పేర్లలో ఒకదానిని ఎంచుకోవాల్సి ఉంటుంది. అక్టోబర్ 5నుంచి భారత్‌లో వరల్డ్ కప్ జరుగుతుంది.

ప్రజ్ఞానంద తొలి గేమ్ 'డ్రా'

ప్రపంచ కప్ చెస్ సెమీస్



బాకూ (అజర్‌బైజాన్): ప్రపంచకప్ చెస్ టోర్నీ సెమీఫైనల్‌ను భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్.ప్రజ్ఞానంద ఆత్మవిశ్వాసంతో ప్రారంభించాడు. ఫాబియనో కరువానా (అమెరికా)తో జరిగిన సెమీస్ తొలి గేమ్‌ను ప్రజ్ఞానంద 78 ఎత్తుల్లో 'డ్రా' చేసుకున్నాడు. ప్రత్యర్థికి పలు మార్లు మెరుగైన అవకాశాలు వచ్చినా... చివరి వరకు పోరాడిన అతను ఓటమినుంచి తప్పించుకోగలిగాడు. శనివారం నల్లపావులతో ఆడి కరువానాను నిరోధించగలిగిన భారత కుర్రాడు ఆదివారం తెల్ల పావులతో ఆధిక్యం ప్రదర్శించగలిగితే ఫైనల్ చేరే అవకాశాలు మెండుగా ఉంటాయి. మరో సెమీస్‌లో వరల్డ్ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్ తన స్థాయిని ప్రదర్శించాడు. స్థానిక ఆటగాడు నిజాత్ అబసోవ్ (అజర్‌బైజాన్)తో జరుగుతున్న ఈ పోరులో తొలి గేమ్‌ను అతను 43 ఎత్తుల్లో గెలుచుకున్నాడు. శనివారం తన రెండో గేమ్‌ను కార్ల్‌సన్ 'డ్రా' చేసుకోగలిగినా ఫైనల్లోకి అడుగు పెడతాడు.

సిరీస్‌పై భారత్ కన్ను

- ఒత్తిడిలో ఐర్లాండ్
- నేడు రెండో టి20
- రా.గం.7.30 నుంచి 'స్పోర్ట్స్ 18'లో ప్రత్యక్ష ప్రసారం



డబ్లిన్: ఐర్లాండ్ పర్యటనలో శుభారంభం చేసిన భారత జట్టు మరో విజయంతో సిరీస్‌ను కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. నేడు జరిగే రెండో టి20లో ఐర్లాండ్‌పై గెలుపే లక్ష్యంగా బుమ్రా సేన బరిలోకి దిగుతోంది. వాన అడ్డుకున్న గత మ్యాచ్‌లో మన బౌలర్లు తమను తాము నిరూపించుకున్నారు. ముఖ్యంగా చాన్నాళ్ల తర్వాత మైదానంలోకి దిగిన సీనియర్ సీమర్ బుమ్రా మునుపటి వాడితో అదరగొట్టాడు. ప్రసిధ్ కృష్ణ, స్పిన్నర్ రవి బిష్ణోయ్ కూడా సత్తా చాటారు. ఇప్పుడు బ్యాటర్ల వంతు వచ్చింది. ఈ మ్యాచ్‌లో కుర్రాళ్లకు చక్కని బ్యాటింగ్ అవకాశమివ్వాలనుకుంటే మాత్రం భారత్ టాస్ గెలిస్తే బ్యాటింగ్ ఎంచుకోవచ్చు. ఓపెనింగ్‌లో యశస్వి జైస్వాల్ ఉన్నంత సేపు బాగానే ఆడాడు. రుతురాజ్ మెరుగనిపించాడు. కానీ కరీబియన్ పర్యటనలో అందరికంటే బాగా ఆడిన తెలుగుతేజం తిలక్‌వర్మ డకౌట్ కావడం కాస్త నిరాశపరిచింది. ఈ మ్యాచ్‌లో హైదరాబాదీ బ్యాటర్ చెలరేగితే స్కోరు బోర్డు ఉరకలెత్తడం ఖాయం. అనుభవజ్ఞుల్లేకపోయినా... భారత జట్టులోని ఆటగాళ్లందరికి ఐపీఎల్‌లో మెరిపించిన అనుభవం ఎంతో ఉంది. కాబట్టి వరుస విజయం, సిరీస్ కైవసం ఏమంత కష్టం కాకపోవచ్చు.

గెలిపించేదెవరు..?

మరోవైపు ఒత్తిడిలో ఉన్న ఆతిథ్య జట్టు సిరీస్‌లో నిలవాలంటే ఈ మ్యాచ్‌లో గెలవక తప్పదు. టాపార్డర్‌లో బల్బిర్నీ, కెప్టెన్ స్టిర్లింగ్, టకర్ బాధ్యత కనబరిస్తేనే ప్రత్యర్థికి దీటైన స్కోరు చేయొచ్చు. లేదంటే తొలి టి20లాగే ఓ మోస్తరు స్కోరుకే పరిమితమయ్యే ప్రమాదముంది. బౌలింగ్‌లో యంగ్ వైవిధ్యమైన బంతులతో భారత్‌ను కంగారు పెట్టించాడు. జోష్ లిటిల్, మార్క్ అడైర్‌లు కూడా నిలకడగా బౌలింగ్ చేస్తే భారత కుర్రాళ్ల జట్టును ఇబ్బంది పెట్టవచ్చు. ఆదివారం వాన ముప్పు లేదు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం.

జట్లు (అంచనా)

భారత్.. బుమ్రా (కెప్టెన్), యశస్వి, రుతురాజ్, తిలక్ వర్మ, సామ్సన్, రింకూసింగ్, దూబే, సుందర్, అర్ష్‌దీప్, బిష్ణోయ్, ప్రసిధ్ కృష్ణ.

ఐర్లాండ్.. స్టిర్లింగ్ (కెప్టెన్), బల్బిర్నీ, టక్కర్, టెక్టర్, క్యాంపర్, డాక్‌రెల్, మార్క్ అడైర్, మెకార్థీ, యంగ్, జోష్ లిటిల్, బెన్‌వైట్.

కింగ్స్, లయన్స్ విజయాలు

ఆంధ్ర ప్రీమియర్ లీగ్

విశాఖ స్పోర్ట్స్: ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్)లో రాయలసీమ కింగ్స్ మరో విజయాన్ని అందుకుంది. శనివారం జరిగిన మ్యాచ్‌లో కింగ్స్ 5 వికెట్ల తేడాతో బెజవాడ టైగర్స్‌ను ఓడించింది. ముందుగా టైగర్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. మహీప్ కుమార్ (44 బంతుల్లో 59; 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధసెంచరీ చేయగా, అభినవ్ (35 బంతుల్లో 44; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. అనంతరం కింగ్స్ 19 ఓవర్లలో 7 వికెట్లకు 153 పరుగులు సాధించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కోగటం రెడ్డి (39 బంతుల్లో 61; 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మరో మ్యాచ్‌లో ఉత్తరాంధ్ర లయన్స్ 3 వికెట్లతో కోస్టల్ రైడర్స్‌పై విజయం సాధించింది. రైడర్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 160 పరుగులు చేసింది. మద్దిల వర్ధన్ (37 బంతుల్లో 44; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), జి. చిరంజీవి (23 బంతుల్లో 38 నాటౌట్; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. ఆ తర్వాత లయన్స్ 17.3 ఓవర్లలో 7 వికెట్లకు 166 పరుగులు సాధించింది. కెప్టెన్ శ్రీకర్ భరత్ (22 బంతుల్లో 54; 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో జట్టును గెలిపించాడు.

సినిమా

క్షణ క్షణం భయం.. భయం

హారర్ చిత్రాలంటే వెన్నులోంచి టెర్రర్ పుట్టాల్సిందే. అలా క్షణ క్షణం భయపడుతూ హారర్ చిత్రాలు చూడటంలో చాలా మందికి ఓ కిక్ దొరుకుతుంది. ఆ భయమే వసూళ్ల వర్షం కురిపిస్తుంది. ఇప్పుడలా థియేటర్లలో ప్రేక్షకులను భయపెట్టి, వసూళ్లు రాబట్టడానికి కొందరు హారర్ చిత్రాలు చేస్తున్నారు. ఆ చిత్రాలేంటో తెలుసుకుందాం.

భ్రమ యుగంలో...

సుదీర్ఘమైన కెరీర్‌లో ఎన్నో రకాల సినిమాల్లో నటించారు మమ్ముట్టి. ఈ ప్రయాణంలో పొలిటికల్, థ్రిల్లర్, హారర్, సస్పెన్స్.. ఇలా ఎన్నో జానర్స్‌ను టచ్ చేశారాయన. తాజాగా 'భ్రమ యుగం' అనే హారర్ ఫిల్మ్‌లో మమ్ముట్టి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. కేరళలోని చీకటి యుగాల నేపథ్యంలో సాగే కథతో రాహుల్ సదా శివన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషల్లో ఏక కాలంలో వచ్చే ఏడాది ఈ సినిమా విడుదల కానుంది.


మమ్ముట్టి

హారర్ రాజా

లవ్, కామెడీ, ఫ్యామిలీ డ్రామాలతో సాగే చిత్రాలు చేస్తున్నప్పటికీ ఎక్కువగా యాక్షన్ చిత్రాల్లోనే నటిస్తారు ప్రభాస్. అయితే తొలిసారి ప్రభాస్ హ్యూమర్‌తో కూడిన హారర్ అంశాలు ఉండే ఓ సినిమాలో నటిస్తున్నారు. మారుతి ఈ సినిమాకు దర్శకుడు. ఈ చిత్రానికి 'రాజా డీలక్స్', 'వింటేజ్ కింగ్', 'అంబాసిడర్' అనే టైటిల్స్ తెర పైకి వచ్చాయి. ఈ చిత్రం షూటింగ్ సగానికి పైగా పూర్తయిందని సమాచారం. మాళవికా మోహనన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఓ కీ రోల్‌లో సంజయ్ దత్ నటిస్తున్నారని తెలిసింది. ఈ సినిమా టైటిల్, రిలీజ్‌లపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది.


సందీప్ కిషన్


రవిబాబు

చంద్రముఖి తిరిగొస్తే..

హారర్ జానర్‌ను ఇష్టపడే ప్రేక్షకులు 'చంద్రముఖి'ని అంత సులభంగా మర్చిపోలేరు. వెంకటపతి రాజుగా రజనీకాంత్, చంద్రముఖిగా జ్యోతిక వెండితెరపై ప్రదర్శించిన నటన అలాంటిది. ఇప్పుడు 'చంద్రముఖి' మళ్లీ వస్తోంది. కానీ రజనీ, జ్యోతికలు రావడం లేదు. 'చంద్రముఖి' సినిమాకు సీక్వెల్‌గా రూపొందిన 'చంద్రముఖి 2'లో రజనీ, జ్యోతికల స్థానాల్లో రాఘవా లారెన్స్, కంగనా రనౌత్ నటించారు. 'చంద్రముఖి'ని డైరెక్ట్ చేసిన పి. వాసుయే 'చంద్రముఖి 2'ని తెరకెక్కించారు. ఈ చిత్రం సెప్టెంబరు 15న రిలీజ్ కానుంది.


'తంతిరం' పోస్టర్


ప్రభాస్


కంగనా రనౌత్

భైరవకోనలో ఏం జరిగింది?

'ఎక్కడికి పోతావు చిన్నవాడా'తో ప్రేక్షకులను భయపెడుతూ, కథలో వీలైనప్పుడు నవ్వించారు దర్శకుడు వీఐ ఆనంద్. తాజాగా ఈ దర్శకుడు తెరకెక్కిస్తున్న సినిమా 'ఊరు పేరు భైరవకోన'. ఇందులో సందీప్‌కిషన్ హీరోగా నటిస్తున్నారు. వర్ష బొల్లమ్మ హీరోయిన్. ఈ సినిమా మేజర్ షూటింగ్ పూర్తయింది. ఈ చిత్రంలో హారర్ అండ్ సస్పెన్స్ అంశాలు పుష్కలంగా ఉన్నట్లు ఇటీవల విడుదలైన టీజర్ స్పష్టం చేస్తోంది. భైరవకోన అనే ఊర్లో జరిగే కొన్ని కల్పిత ఘటనల సమాహారంగా ఈ సినిమా కథనం సాగనున్నట్లుగా తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమాను విడుదల చేయనున్నారు.

మంత్రం.. తంత్రం..

ప్రస్తుతం తెలుగులో ఫుల్ బిజీగా ఉన్న తెలుగు కథానాయికల్లో అనన్య నాగళ్ల ఒకరు. అరడజనుకు పైగా సినిమాలు చేస్తున్న ఈ బిజీ అమ్మాయి లిస్ట్‌లో 'తంత్ర' అనే ఓ హారర్ ఫిల్మ్ కూడా ఉంది. తాంత్రిక శాస్త్రం, పురాణ గాథల నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగుతుందని ఈ చిత్ర దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి పేర్కొన్నారు. ధనుష్ (దివంగత నటుడు శ్రీహరి తమ్ముడు కొడుకు) నటుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో సలోని ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు.

ఓ మంచి దెయ్యం

'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'ప్రేమకథా చిత్రమ్ 2'.. ఇలా హీరోయిన్ నందితా శ్వేతకు హారర్ జానర్‌లో నటించిన అనుభవం ఉంది. ఈ క్రమంలో నందితా శ్వేత చేసిన మరో హారర్ ఫిల్మ్ 'ఓఎమ్‌జీ'. 'ఓ మంచి ఘోస్ట్' ఉపశీర్షిక. 'వెన్నెల' కిశోర్, 'షకలక' శంకర్, నవమి గాయక్ ఈ సినిమాలో ఇతర లీడ్ రోల్స్‌లో నటించారు. మార్తాండ్ కె. శంకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ ఏడాదిలోనే విడుదల కానుంది. మరి.. మంచి దెయ్యంగా నందితా శ్వేత ఏ రేంజ్‌లో భయపెడతారో చూడాలి.


'ఓఎమ్‌జీ' పోస్టర్


అనన్య నాగళ్ల

కేరాఫ్ దెయ్యం

గ్రామాల్లో ఒకప్పుడు మాతంగులుగా జీవించిన వారి జీవితాల ఆధారంగా రూపొందుతున్న హారర్ ఫిల్మ్ 'భయం కేరాఫ్ దెయ్యం'. ఈ చిత్రంలో ఓ మాతంగిగా రమ్య, మాంత్రికుడిగా రవిబాబు, తాంత్రికుడిగా సత్యప్రకాష్ నటిస్తున్నారు. సీవీఎమ్ వెంకట రవీంద్రనాథ్ దర్శకత్వంలో తెలుగు, కన్నడ భాషల్లో రూపొందుతున్న ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది.

తంతిరం

హారర్ అంశాలతో కూడిన కుటుంబ కథాచిత్రం 'తంతిరం'. భార్యాభర్తల మధ్య ఒక ఆత్మ ప్రవేశిస్తే వారి దాంపత్య జీవితం ఎలా ప్రభావితం అవుతుందనేది ఈ సినిమా కథాంశం. మెహర్ దీపక్ దర్శకుడు. ఈ సినిమా మేజర్ షూటింగ్ కేరళలో జరిగింది. శ్రీకాంత్, ప్రియాంక లీడ్ రోల్స్ చేశారు. త్వరలో ఈ చిత్రం రిలీజ్ కానుంది.

ఈ చిత్రాలే కాదు.. హారర్ జానర్‌లో ప్రేక్షకులను భయపెట్టే మరికొన్ని చిత్రాలు కూడా ఉన్నాయి.

ప్రతి ఒక్కరూ జెంటిల్‌మేన్ అవ్వాలి

- కుంజుమోన్


కీరవాణి, కుంజుమోన్

ముప్పైఏళ్ల క్రితం అర్జున్ హీరోగా శంకర్ దర్శకత్వంలో కేటీ కుంజుమోన్ నిర్మించిన 'జెంటిల్‌మేన్' సంచలన విజయం సాధించింది. ఆ తర్వాత నిర్మించిన 'ప్రేమ దేశం', 'రక్షకుడు' వంటివి కూడా భారీ బడ్జెట్ చిత్రాలే. చాలా గ్యాప్ తర్వాత కుంజుమోన్ 'జెంటిల్ మేన్ 2'కి శ్రీకారం చుట్టారు. చేతన్ శ్రీను హీరోగా గోకుల్‌కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రారంభోత్సవం చెన్నైలో జరిగింది. ఈ వేడుకలో తమిళనాడు సమాచార, ప్రసార, మత్స్య, పశుసంవర్థక, పాడి పరిశ్రమ శాఖా మంత్రి ఎల్. మురుగన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి సంగీతదర్శకుడు. ఈ వేదికపై కీరవాణిని సన్మానించారు కుంజుమోన్. ''ప్రతి ఒక్కరూ జెంటిల్‌మేన్ అవ్వాలి అనేది ఈ చిత్రం ప్రధానాంశం'' అన్నారు కుంజుమోన్.

ఫన్ అండ్ ఎనర్జిటిక్

- సుప్రియ


అనురాగ్, రష్మి, శరత్, నితిన్ కృష్ణమూర్తి, సుప్రియ

ప్రజ్వల్ బీపీ, మంజునాథ్ నాయక, రాకేష్ రాజ్‌కుమార్, శ్రీవత్స, తేజస్ జయన్న ఉర్స్ ప్రధాన పాత్రల్లో నటించిన కన్నడ చిత్రం 'హాస్టల్ హుడుగారు బేకగిద్దరే'. నితిన్ కృష్ణమూర్తి దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూలై 21న రిలీజై, సూపర్‌హిట్‌గా నిలిచింది. ఈ సినిమాను 'బాయ్స్ హాస్టల్' పేరుతో అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ తెలుగులో ఈ నెల 26న రిలీజ్ చేస్తున్నాయి. ఈ సందర్భంగా 'బాయ్స్ హాస్టల్' ట్రైలర్‌ను 'బేబీ' చిత్ర యూనిట్ విడుదల చేసింది. దర్శకుడు కృష్ణమూర్తి మాట్లాడుతూ– ''కన్నడంలో విజయం సాధించిన ఈ సినిమాను తెలుగులోనూ ఆదరించాలని కోరుకుంటున్నాను'' అన్నారు. ''ట్రైలర్ ఫన్ అండ్ ఎనర్జిటిక్‌గా అనిపించి, తెలుగులో విడుదల చేయాలని భావించాం'' అన్నారు సుప్రియ. ''బాయ్స్ హాస్టల్' క్రేజీ ఫిల్మ్'' అన్నారు నిర్మాతలు శరత్, అనురాగ్.

నేనే నా... థ్రిల్


రెజీనా

పురాతన వస్తువులను వెలికి తీసే పని మీద ఉంటుంది ఆమె. ఎందుకంటే ఆమె పురావస్తు శాస్త్రవేత్త. వృత్తిలో భాగంగా పరిశోధనలు చేస్తున్నప్పుడు అనుకోని విధంగా కొన్ని ఘటనలు ఎదురవుతాయి. ఆ తర్వాత ఏం జరిగింది? అనే సస్పెన్స్‌కి సమాధానం 'శూర్పణగై' సినిమా. 'జాంబిరెడ్డి' సినిమాతో హిట్ అందుకున్న ఆపిల్ ట్రీ స్టూడియోస్ ప్రొడక్షన్స్ పై తెరకెక్కిన ఈ చిత్రం తెలుగులో 'నేనే నా' పేరుతో విడుదల కానుంది. అక్షర గౌడ, అలీ ఖాన్, జై ప్రకాష్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం ఈ నెల 25న విడుదల కానుంది. ''1920, ప్రస్తుతం.. ఇలా రెండు విభిన్న కాలాల నేపథ్యంలో ఫ్యాంటసీ అడ్వంచరస్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని రూపొందించాం'' అని యూనిట్ పేర్కొంది.

ఆయన నా బ్రెయిన్‌ని మార్చేశారు

- దర్శకుడు క్లాక్స్



కార్తికేయ గుమ్మకొండ, నేహా శెట్టి జంటగా నటించిన చిత్రం 'బెదురులంక 2012'. క్లాక్స్‌ని దర్శకుడిగా పరిచయం చేస్తూ, రవీంద్ర బెనర్జీ ముప్పానేని (బెన్నీ) నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో క్లాక్స్ మాట్లాడుతూ– ''భీమవరం దగ్గర భీమడోలు నా స్వస్థలం. నా అసలు పేరు ఉద్దరాజు వెంకట కృష్ణ పాండురంగ రాజు. వివిధ రంగాల్లో ఉద్యోగాలు చేసి, ఆ తర్వాత సినిమాలపై ఆసక్తితో ఇండస్ట్రీలోకి వచ్చాను. రామ్‌గోపాల్ వర్మ, సుధీర్ వర్మ, దేవ కట్టా గార్ల దగ్గర దర్శకత్వ శాఖలో పని చేశాను. రామ్‌గోపాల్ వర్మగారు నా బ్రెయిన్‌ను మార్చేశారు. అప్పటివరకూ సినిమా అంటే సైన్స్ అని భావించిన నేను మూవీ అంటే ఓ ఆర్ట్ ఫార్మ్ అని అర్థం చేసుకున్నాను. రేపనేది లేదని తెలిస్తే మన గురించి సమాజం ఏమనుకుంటుందో అని మనం పట్టించుకోం. ఇలా చెప్పేలా హాలీవుడ్ ఫిల్మ్ 'సెవెన్ సమురాయ్'లో ఓ డైలాగ్ ఉంది. అదే సమయంలో 'యుగాంతం 2012' సినిమా వచ్చింది. ఈ రెండు అంశాల ప్రేరణతో 'బెదురులంక 2012' కథ రాశాను. కార్తికేయకి కథ చెప్పగా ఓకే అన్నారు. అలాగే కథను సరిగ్గా అర్థం చేసుకున్న బెన్నీగారు కూడా సపోర్ట్ చేశారు. ఈ కథలో డ్రామా, హాస్యం, అంతర్లీనంగా సందేశం ఉన్నాయి. మణిశర్మగారితో వర్క్ చేయడం ఓ మంచి అనుభూతి'' అన్నారు.

కౌలు రైతులకూ భరోసా

రికార్డు స్థాయిలో 7.77 లక్షల కౌలు కార్డుల జారీ

- నాలుగేళ్లలో 9 లక్షల మంది కౌలుదారులకు రూ.6,668.64 కోట్ల పంట రుణాలు
- 3.92 లక్షల మందికి రైతు భరోసా కింద రూ.529.07 కోట్ల పెట్టుబడి సాయం
- పంటలు దెబ్బతిన్న 2.34 లక్షల మందికి రూ.246.22 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ
- 1.73 లక్షల మందికి రూ.487.14 కోట్ల బీమా పరిహారం
- ఏటా సగటున 6.35 లక్షల మందికి కార్డులు జారీ
- వచ్చే సెప్టెంబర్‌లో తొలి విడత రైతు భరోసా సాయం



సాక్షి, అమరావతి: కౌలు రైతులకు వెన్నుదన్నుగా నిలవాలని ప్రభుత్వం సంకల్పించింది. గడచిన నాలుగేళ్ల కంటే మిన్నగా ఈ ఏడాది కౌలు కార్డులు (పంట హక్కు సాగు పత్రాలు–సీసీఆర్సీ) జారీ చేసింది. అర్హులైన ప్రతి కౌలు రైతుకూ పంట రుణాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకే) ద్వారా నిర్వహించిన ప్రత్యేక మేళాల్లో రికార్డు స్థాయిలో కౌలుదారులకు సీసీఆర్సీలు జారీ చేసింది. గతంలో కౌలు రైతులకు సంక్షేమ ఫలాలు అందేవి కాదు. ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.1.60 లక్షల వరకు పంట రుణం అందించే అవకాశం ఉన్నప్పటికీ ఆంక్షల పేరిట బ్యాంకులు మొండిచేయి చూపడంతో ప్రైవేటు వ్యక్తుల నుంచి రూ.3, రూ.5 వడ్డీలకు అప్పులు తెచ్చి సాగు చేసేవారు. కౌలు, వడ్డీలు కట్టలేక అప్పుల ఊబిలో కూరుకుపోయేవారు. ఈ పరిస్థితికి చెక్ పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2019లో తీసుకొచ్చిన పంట సాగుదారుల హక్కుపత్రాల (సీసీఆర్సీ) చట్టం కింద 11 నెలల కాల పరిమితితో కౌలు కార్డులు జారీ చేస్తున్నారు.

సీసీఆర్సీల ద్వారా సంక్షేమ ఫలాలు

సీసీఆర్సీల ద్వారా నాలుగేళ్లుగా పంట రుణాలతో పాటు అన్ని రకాల సంక్షేమ ఫలాలను కౌలు రైతులకు ప్రభుత్వం అందిస్తోంది. 2019–20 సీజన్‌లో 2,72,720 మందికి, 2020–21లో 4,14,770 మందికి, 2021–22 సీజన్‌లో 5,24,203 మందికి, 2022–23లో 5,49,513 మందికి సీసీఆర్సీ కార్డులు జారీ చేసింది. నాలుగేళ్లలో 9 లక్షల మంది కౌలుదారులకు రూ.6,668.64 కోట్ల పంట రుణాలు మంజూరు చేసింది. 3.92 లక్షల మంది కౌలుదారులకు వైఎస్సార్ రైతు భరోసా కింద రూ.529.07 కోట్ల పెట్టుబడి సాయం అందించింది. పంటలు దెబ్బతిన్న 2.34 లక్షల మంది కౌలుదారులకు రూ.246.22 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు 1.73 లక్షల మందికి రూ.487.14 కోట్ల ఉచిత పంటల బీమా పరిహారాన్ని అందించింది.

రికార్డు స్థాయిలో సీసీఆర్సీలు జారీ

2023–24లో కనీసం 8.81 లక్షల మందికి సీసీఆర్సీల జారీ చేయాలనే లక్ష్యంతో ఆర్బీకేల ద్వారా సీసీఆర్సీ మేళాలు నిర్వహించారు. ఈ మేళాల ద్వారా రికార్డు స్థాయిలో 7,77,417 మందికి సీసీఆర్సీలు జారీ చేశామని వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ చేవూరు హరికిరణ్ తెలిపారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారు 4,51,545 మంది ఉండగా.. ఇతర వర్గాలకు చెందిన 3,25,872 మంది ఉన్నారు. ఈ ఏడాది కూడా రైతు భరోసా సాయం అందించేందుకు సీసీఆర్సీలు పొందిన వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారి వివరాలను రైతు భరోసా పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. సెప్టెంబర్‌లో వీరికి వైఎస్సార్ రైతు భరోసా కింద తొలి విడత సాయం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది కనీసం రూ.4 వేల కోట్ల పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు.

ఏటా కౌలు కార్డు ఇస్తున్నారు



రెండున్నర ఎకరాలు కౌలుకు తీసుకుని పంటలు వేస్తున్నా. ఈ ఏడాది మినుము, వరి వేశా. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఏటా కౌలు కార్డు ఇస్తున్నారు. గతేడాది రైతు భరోసా కింద రూ.13,500 జమయ్యాయి. ఈ ఏడాది కూడా కౌలుకార్డు తీసుకున్నా. రైతు భరోసా పోర్టల్‌లో అప్‌లోడ్ చేశామని చెప్పారు. చాలా ఆనందంగా ఉంది.

– కంపమళ్ల రమీజ, రుద్రవరం, కర్నూలు జిల్లా

కౌలు కార్డు ద్వారా రూ.లక్ష రుణం తీసుకున్నా



నేను రెండెకరాలు కౌలుకు చేస్తున్నా. ఈ ఏడాది వరి, మొక్కజొన్న వేశాను. కౌలు కార్డు కోసందరఖాస్తు చేశా. ఎలాంటి సిఫార్సులు లేకుండా సీసీఆర్సీ కార్డు ఇచ్చారు. ఈ కార్డు ద్వారా రూ.లక్ష పంట రుణం తీసుకున్నా. రైతు భరోసా సాయం కోసం అప్‌లోడ్ చేశారు. చాలా సంతోషంగా ఉంది.

– వీరంకి గోపీకృష్ణ, మోరంపూడి, దుగ్గిరాల మండలం, గుంటూరు జిల్లా

వరుసగా రెండో ఏడాదీ
ఉచితంగా ట్యాబ్‌లు

8వ తరగతి విద్యార్థులకు అందించేందుకు చర్యలు

- 8వ తరగతి విద్యార్థులకు అందించేందుకు చర్యలు
- రూ.750 కోట్లతో ఐదు లక్షల ట్యాబ్‌ల కొనుగోలుకు ఈ–టెండర్
- జ్యుడిషియల్ ప్రివ్యూకు పంపిన ప్రభుత్వం
- 8.7 అంగుళాల టచ్ స్క్రీన్, కనీసం 3జీబీ ర్యామ్, 32 జీబీ రోమ్ ఉండాలి
- సరఫరా చేసిన 30 రోజుల్లోగా ట్యాబ్‌లో లోపాలు వస్తే కొత్త ట్యాబ్
- రిపేర్లు వస్తే ఏడు రోజుల్లోగా సరి చేసి ఇవ్వాలి



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రపంచ పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం వారికి ఉచితంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను సమకూరుస్తున్న సంగతి తెలిసిందే. వీటి ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో అత్యున్నత ప్రమాణాలు సాధించేలా చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా వరుసగా రెండో ఏడాదీ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు నాణ్యమైన ట్యాబ్‌లను ఉచితంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.750 కోట్ల వ్యయంతో ఐదు లక్షల ట్యాబ్‌లను కొనుగోలు చేసేందుకు ఈ–టెండర్‌ను ఆహ్వానించింది. టెండర్ డాక్యుమెంట్‌ను జ్యుడిషియల్ ప్రివ్యూకు పంపించింది. ప్రివ్యూ అనంతరం పారదర్శకంగా తక్కువ కోట్ చేసిన వారిని ఎంపిక చేసి మళ్లీ రివర్స్ టెండరింగ్‌ను నిర్వహించనుంది. ఇందులో తక్కువ కోట్ చేసిన వారికి ట్యాబ్‌ల సరఫరాను అప్పగించనుంది. గతేడాది ట్యాబ్‌లను బైజూస్ కంటెంట్‌తో ప్రీలోడ్ చేయించి 8వ తరగతి విద్యార్థులకు అందించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా 8వ తరగతి విద్యార్థులకు ఐదు లక్షల ట్యాబ్‌లను ఉచితంగా అందించనుంది.

ఆఫ్‌లైన్‌లోనూ వీడియో పాఠ్యాంశాలు

8వ తరగతి విద్యార్థులు ఈ ట్యాబ్‌ల ద్వారా నిర్వహించే అభ్యసనాన్ని పర్యవేక్షించేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడం విశేషం. ట్యాబ్‌కు ఒకసారి చార్జింగ్ పెడితే 10 గంటలపాటు బ్యాటరీ బ్యాకప్ ఉంటుంది. ఇంటర్‌నెట్‌తో సంబంధం లేకుండా ఆఫ్‌లైన్‌లో వీడియో పాఠ్యాంశాలను అభ్యసించేలా ప్రీలోడెడ్ కంటెంట్‌తో ఈ ట్యాబ్‌లను అందిస్తారు. 3 ఏళ్ల పాటు వీటికి వారెంటీ ఉంటుంది. పదో తరగతి వరకు విద్యార్థులు ఈ ట్యాబ్‌ల ద్వారా పాఠాలు అందుకుంటారు. మధ్యలో ట్యాబ్‌ల్లో ఏదైనా సమస్య వచ్చినా సరఫరా చేసిన సంస్థ తిరిగి సరిచేసి ఇస్తుంది. పిల్లలను పక్కదారి పట్టించే ప్రమాదకర వెబ్‌సైట్‌లు ఓపెన్ కాకుండా ప్రత్యేకమైన లాకింగ్ వ్యవస్థను కూడా ట్యాబ్‌ల్లో ఏర్పాటు చేశారు. సిమ్ స్లాట్‌ను లాక్ చేయడంతో ఓపెన్ కాదు. ఆఫ్‌లైన్‌లో మాత్రమే బైజూస్ యాప్ ఓపెన్ అయ్యే విధంగా ఏర్పాటు చేశారు. గూగుల్ వంటివి ఓపెన్ అయినా వాటిలో కేవలం విద్యార్థులు అదనపు సబ్జెక్టు అంశాలను నేర్చుకోవడానికే అవకాశం ఉంటుంది.

గ్రామ, వార్డు సచివాలయాల్లో ఫిర్యాదులకు అవకాశం..

విద్యార్థులకు అందించే ఒక్కో ట్యాబ్ 8.7 అంగుళాల టచ్ స్క్రీన్, కనీసం 3 జీబీ ర్యామ్, 32 జీబీ రోమ్ కలిగి ఉండాలని ప్రభుత్వం టెండర్ డాక్యుమెంట్‌లో స్పష్టం చేసింది. సరఫరా చేసిన 30 రోజుల్లోగా ట్యాబ్‌లో లోపాలుంటే దాని స్థానంలో కొత్త ట్యాబ్‌ను ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంది. ట్యాబ్‌లో రిపేరు వస్తే ఏడు రోజుల్లోగా సరిచేసి ఇవ్వాలనే నిబంధన విధించింది. ట్యాబ్‌ల్లో లోపాలుంటే గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఫిర్యాదు చేయొచ్చు. ఈ ఫిర్యాదుల ఆధారంగా ఏడు రోజుల్లోగా లోపాలను సరిచేసి ట్యాబ్‌లను అందించాలని టెండర్ డాక్యుమెంట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. ట్యాబ్‌లన్నీ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల మేరకు ఉండాలని.. ఇందులో ఎక్కడా రాజీపడేది లేదని పేర్కొంది. నిర్ధారించిన ప్రమాణాల మేరకు సరఫరా చేయకపోతే బ్లాక్‌లిస్ట్‌లో కూడా ఉంచనున్నట్లు తెలిపింది.

గోధుమలు, బియ్యం ధరల స్థిరీకరణ

- 23న అమరావతి ఎఫ్‌సీఐ వద్ద ఈ వేలం
- 5 వేల టన్నుల గోధుమలు, 13,200 టన్నుల బియ్యం విక్రయం
- ఆసక్తి గల బిడ్డర్లు, వ్యాపారులు పాల్గొనాలని ఎఫ్‌సీఐ వినతి



సాక్షి, అమరావతి: గోధుమలు, గోధుమ పిండి, బియ్యం రిటైల్ ధరలను స్థిరీకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ (ఓఎంఎస్ఎస్ – డొమెస్టిక్) ద్వారా బహిరంగ మార్కెట్‌లో గోధుమలు, బియ్యాన్ని విడుదల చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ పథకం కింద 25 లక్షల టన్నుల బియ్యం, 50 లక్షల టన్నుల గోధుమలను మార్కెట్‌లోకి తెస్తోంది. ప్రస్తుతం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) వద్ద ఆంధ్రప్రదేశ్‌లో 7.61 లక్షల టన్నుల బియ్యం, 10,703 టన్నుల గోధుమలు ఉన్నాయి. వీటికి అదనంగా సెంట్రల్ పూల్ కింద రాష్ట్ర ప్రభుత్వం వద్ద మరో 8.40 లక్షల టన్నుల బియ్యం ఉన్నాయి. ఓఎంఎస్ఎస్ (డీ) పథకం కింద ఎఫ్‌సీఐ ప్రతివారం నిర్వహించే ఈ–వేలంలో భాగంగా అమరావతిలోని ఎఫ్‌సీఐ ప్రాంతీయ కార్యాలయంలో ఈ నెల 23న 5 వేల టన్నుల గోధుమలు, 13,200 టన్నుల బియ్యాన్ని మార్కెట్‌లోకి తెస్తున్నారు. ఈ–వేలంలో పాల్గొనదల్చిన వారు ఈఎండీ మొత్తాన్ని ఎలక్ట్రానిక్ మోడ్ ద్వారా జనరల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, అమరావతి పేరిట ఈ నెల 21వ తేదీ సాయంత్రం 6 గంటలలోపు జమ చేయాలి. ఆసక్తి కలిగిన పిండి మిల్లులు, గోధుమ పిండి ప్రాసెసర్లు, గోధుమ ఉత్పత్తుల తయారీదారులు ఈ–వేలంలో పాల్గొనేందుకు www.valuejunction.in/ fci లో ఎం.జంక్షన్‌ని సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు. వేలంలో గోధుమలు కొన్న వారు 30 రోజులలోపు ప్రాసెస్ చేసి రిటైల్ మార్కెట్‌లోకి విడుదల చేయాలి. బియ్యం వేలంలో వ్యాపారులు కూడా పాల్గొనవచ్చు. ఎఫ్ఆర్‌కే బియ్యం రిజర్వ్ ధర క్వింటాల్‌కు రూ.2,973, ఎఫ్ఆర్‌కే కాని బియ్యం రిజర్వ్ ధర క్వింటాల్‌కు రూ.2,900గా నిర్ణయించారు. ఆసక్తి గల బిడ్డర్లు, వ్యాపారులు వెబ్‌సైట్ ద్వారా వారి వివరాలను సమర్పించి ఈ వేలంలో పాల్గొనవచ్చని ఎఫ్‌సీఐ ఏపీ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ జోషి శనివారం ఓ ప్రకటనలో కోరారు.

ప్రమాదకర పరిశ్రమల్లో థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్ తప్పనిసరి..

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కేఎస్ జవహర్‌రెడ్డి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రమాదకర పరిశ్రమలన్నింటిలో థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్ జరగాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కేఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. కెమికల్ యాక్సిడెంట్ల నివారణపై శనివారం సీఎస్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర క్రైసెస్ గ్రూపు సమావేశం సీఎస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌రెడ్డి మాట్లాడుతూ రసాయన సంబంధిత పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి పరిశ్రమలన్నింటిలో పాటిస్తున్న సేఫ్టీ ప్రొటోకాల్, భద్రతా చర్యలపై థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్ జరగాలని చెప్పారు. వివిధ సాల్వెంట్లు(రసాయన ద్రావకాలు) వినియోగించే పరిశ్రమల్లో ఆయా ద్రావకాల గాఢత, వాటి స్వభావాన్ని ముందే పరీక్షించి తెలుసుకునేలా ల్యాబ్‌లను ఏర్పాటు చేసేలా చూడాలని పరిశ్రమలు, ఫ్యాక్టరీల శాఖల అధికారులను సీఎస్ ఆదేశించారు. ఏటా ప్రమాదాల నివారణపై ప్రత్యేక మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు. గత రెండేళ్లలో రసాయన సంబంధిత పరిశ్రమల్లో 11 ప్రమాదాలు జరిగిన నేపథ్యంలో మళ్లీ అలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు.

క్లుప్తంగా...

నౌకాదళ అమ్ముల పొదిలో మరో బార్జ్



మిస్సైల్ కమ్ ఎమ్యునేషన్ బార్జ్

సాక్షి, విశాఖపట్నం: భారత నౌకాదళ అమ్ముల పొదిలో క్షిపణులు, మందుగుండు సామగ్రి, ఆయుధాలు భద్రపరిచే బార్జ్(ఎంసీఏ) యార్డ్–76 చేరింది. ఎనిమిది బార్జ్‌లను తయారు చేయాలని 2001లో భారత నౌకాదళం విశాఖపట్నానికి చెందిన సీకాన్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా సిద్ధం చేసిన రెండో బార్జ్‌ని సీకాన్ ప్రయోగ కేంద్రమైన తూర్పు గోదావరి జిల్లా గుత్తెనదీవిలో ఉన్న సీకాన్ ప్రాజెక్టు లాంచ్ సైట్ వద్ద వార్‌షిప్ ప్రొడక్షన్ సూపరింటెండెంట్ కమాండర్ రవి శనివారం ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా దాదాపు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో బార్జ్‌ని తయారు చేశారు. 30 సంవత్సరాల పాటు నౌకాదళంలో సేవలందించేలా యుద్ధ నౌకలకు అవసరమైన మిస్సైల్స్, మందుగుండు సామగ్రిని బార్జ్‌ల ద్వారా సరఫరా చేయనున్నారు. అదేవిధంగా యుద్ధ నౌకలకు సహాయకారిగా కూడా బార్జ్‌లను వినియోగించనున్నారు.

కొనసాగుతున్న అల్పపీడనం

- కోస్తా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు

సాక్షి, అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతున్నది. దక్షిణ జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాలపై విస్తరించి ఉంది. దీనికి అనుబంధంగా మరో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో మన రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. వచ్చే రెండు రోజులు పలుచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. మరోవైపు ఈ నెల 27, 28 తేదీల్లో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కోస్తా జిల్లాల్లో వర్షాలు బాగా పడే సూచనలు కనిపిస్తున్నాయి.

నేడు ఎంబీబీఎస్ యాజమాన్య కోటా సీట్ల కేటాయింపు

సాక్షి, అమరావతి: ఎంబీబీఎస్ కోర్సులో 2023–24 విద్యా సంవత్సరానికి యాజమాన్య కోటా సీట్ల భర్తీలో భాగంగా ఆదివారం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం విద్యార్థులకు సీట్లను కేటాయించనుంది. శుక్రవారం రాత్రి తొమ్మిది గంటల నుంచి శనివారం రాత్రి తొమ్మిది గంటల వరకూ వెబ్ ఆప్షన్‌ల నమోదుకు అవకాశం కల్పించింది. ఆప్షన్ లాకింగ్ ప్రక్రియ పూర్తవ్వడంతో విద్యార్థుల ర్యాంకులు, వారు ఎంచుకున్న కళాశాలల ఆధారంగా సీట్ల కేటాయింపు చేపట్టనుంది. ప్రైవేట్ వైద్య కళాశాలల్లోని బీ కేటగిరి సీట్లలో 85 శాతం ఏపీ విద్యార్థులకే కేటాయించేలా గత ఏడాది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ప్రైవేట్ వైద్య కళాశాలల్లో వెయ్యికి పైగా బీ కేటగిరి సీట్లు ఉండగా, వీటిలో 85 శాతం సీట్లు అచ్చంగా మన విద్యార్థులకు కేటాయిస్తారు. మిగిలిన 15 శాతంలోనూ మెరిట్ ఆధారంగా మన వాళ్లు సీట్లు పొందడానికి వీలుంటుంది. మరోవైపు ఈ ఏడాది కొత్తగా ప్రారంభిస్తున్న ఐదు ప్రభుత్వ కళాశాలల్లోని 225 సెల్ఫ్ ఫైనాన్స్ సీట్లను వంద శాతం మన విద్యార్థులకే కేటాయిస్తారు.

దేశవ్యాప్తంగా 12 లక్షల ఎకరాల్లో పంట నష్టం

సాక్షి, న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా ఈ ఏడాది వర్షాకాలంలో సుమారు 12 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని విపత్తు నిర్వహణ విభాగం వెల్లడించింది. వరదలు, పిడుగుపాట్లు వంటి కారణాలతో 2,044 మంది మరణించినట్లు శుక్రవారం విడుదల చేసిన నివేదికలో తెలిపింది. వరదలతో అత్యధికంగా హరియాణలో 5,40,975 ఎకరాల్లో, హిమాచల్ ప్రదేశ్‌లో 1,89,400 ఎకరాల్లో పంటల నష్టం జరిగినట్లు నివేదించింది. ఇక తెలంగాణలో 1,51,970 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. ఏపీలోని 5 జిల్లాల పరిధిలో భారీ వర్షాలు, వరదల ప్రభావం ఉందని, వాటి కారణంగా మొత్తంగా 39 మంది మృతి చెందినట్లు నివేదించింది. మొత్తంగా 22,537 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు తెలిపింది. విపత్తు నిర్వహణ కోసం రెండు బృందాలను ఏపీలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది.

ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు




సాక్షి బెంగళూరు: ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు వచ్చిన ఘటన బెంగళూరులోని మెజిస్టిక్ క్రాంతివీర సంగొళ్లి రాయణ్ణ రైల్వే స్టేషన్‌లో శనివారం జరిగింది. వివరాల్లోకి వెళితే... ముంబై నుంచి ఉదయం ఆరు గంటలకు మూడో ప్లాట్‌ఫామ్‌పైకి ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చింది. ప్రయాణికులు రైలు నుంచి దిగి వెళ్లిన కొద్ది నిమిషాలకే బోగీల్లో మంటలు రేగాయి. దీంతో అధికారులు వెంటనే స్పందించి మిగిలిన బోగీలను వేరు చేశారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. బీ1 కోచ్‌లో మంటలు చెలరేగి బీ2, బీ3, ఏసీ కోచ్‌లకు వ్యాపించినట్లు రైల్వే విభాగం ఎస్పీ సౌమ్యలత చెప్పారు. ఘటనపై విచారణ కోసం రెండు బృందాలను ఏర్పాటు చేస్తామన్నారు.

ఉన్నత విద్యపై ఉన్మాదపు రాతలెందుకు?

విద్యా క్యాలెండర్ గాడి తప్పిందెక్కడ?

- ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే సెట్స్ కౌన్సెలింగ్
- సెంట్రల్ వర్సిటీల ప్రవేశాలూ అప్పుడే అని మరిచిపోయారా?
- జేఆర్ఎఫ్ చేరికలు పూర్తయ్యాకే ఆర్‌సెట్ కౌన్సెలింగ్ చేపట్టాలని కూడా తెలియదా?
- సజావుగా జరుగుతున్న ప్రక్రియపై ఈ విష ప్రచారం ఎందుకు?
- విద్యా రంగంలో సంస్కరణలు కనిపించడం లేదా?



సాక్షి, అమరావతి: ప్రభుత్వం ఏ మంచి పని చేసినా కోడిగుడ్డు మీద ఈకలు పీకడమే పని అన్నట్టు ఈనాడు రామోజీరావు తప్పుడు రాతలు మానడం లేదు. ప్రభుత్వం చేసే ప్రతి పనిలోనూ భూతద్దం పెట్టి వెతకడం.. అందులో ఏమీ దొరక్కపోయినా తన విష పుత్రిక 'ఈనాడు'లో విషం జిమ్మడం రామోజీకి నిత్యకృత్యంగా మారింది. ఈ కోవలోనే వాస్తవాలను వక్రీకరించి 'ఉన్నత విద్యలో గాడి తప్పిన క్యాలెండర్' అంటూ శనివారం 'ఈనాడు'లో దుష్ప్రచారానికి దిగారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యా రంగాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దేశంలోనే కనీవినీ ఎరుగని రీతిలో విప్లవాత్మక సంస్కరణలు, పథకాలు ప్రవేశపెట్టింది. అయితే చంద్రబాబు అనే గుడ్డి గుర్రానికి పళ్లు తోమడమే పనిగా పెట్టుకున్న రామోజీకి ప్రభుత్వం చేసిన మంచి పనులు కనిపించడం లేదు. పచ్చ కామెర్లు ఉన్నవాడికి లోకమంతా పచ్చగానే ఉంటుంది అన్నట్టు ప్రభుత్వం ఏం చేసినా తప్పే.. ఏం చేయకపోయినా తప్పే అనే రీతిలో అడ్డగోలు రాతలకు దిగజారుతున్నారు. ఈ నేపథ్యంలో ఈనాడు కథనానికి సంబంధించి వాస్తవాలు ఇవిగో..

కరోనాతో దెబ్బతిన్న షెడ్యూల్ సాధారణ స్థితికి..

కరోనా కాలంలో దాదాపు పదినెలల విద్యా సంవత్సరాన్ని కోల్పోయినా గత రెండేళ్లలో ఆ కాలాన్ని క్రమబద్ధీకరించి రాష్ట్రంలో విద్యా సంవత్సరాన్ని ప్రభుత్వం సాధారణ స్థితికి తెచ్చింది. ప్రస్తుతం ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే ప్రవేశాల ప్రక్రియ నడుస్తోంది. తెలంగాణలోనూ ఇప్పుడే పలు కోర్సులకు ప్రవేశాల ప్రక్రియ చేపట్టారు. వాస్తవం ఇలా ఉండగా కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నత విద్యలో క్యాలెండర్ గాడి తప్పిందని రామోజీ దుష్ప్రచారానికి దిగారు. వాస్తవానికి విద్యార్థులు రాష్ట్రంలో పలు సెట్స్ రాసినా వారి మొదటి ప్రాధాన్యత సెంట్రల్ యూనివర్సిటీలకే ఉంటుంది. దీంతో విద్యార్థులు మంచి అవకాశాలు కోల్పోరాదన్న భావనతో ఏపీ పీజీఈ సెట్ కౌన్సెలింగ్‌ను ఆగస్టు 11న చేపట్టారు, సెప్టెంబర్ 6న ఐసెట్, 11న పీజీసెట్, 26న లాసెట్, 30న ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ నిర్వహించాలని గతంలోనే షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో కూడా టీఎస్ ఐసెట్ కౌన్సెలింగ్‌ను వచ్చే నెల 6న, టీఎస్ పీజీసెట్‌ను మూడో వారంలో నిర్వహించనున్నారు. పలు సెంట్రల్ యూనివర్సిటీలు కూడా సెప్టెంబర్‌లోనే ప్రవేశ ప్రక్రియ చేపట్టబోతున్నాయి. అందుకు అనుగుణంగా ఏపీ సెట్స్ కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్ణయించారు. కానీ రాష్ట్రంలోనే అనర్థం జరిగిపోతోందంటూ రామోజీ తనకలవాటైన రీతిలో ఏడుపు లంకించుకున్నారు.

యూజీసీ నిబంధనలు పట్టవా రామోజీ?

మొదటి నుంచి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యపై బురద చల్లడమే 'ఈనాడు' పనిగా పెట్టుకుంది. సజావుగా జరుగుతున్న కార్యక్రమాలను కూడా తీవ్ర అపరాధంగా చిత్రీకరించేందుకు నానా అగచాట్లు పడుతోంది. ఇలాగే ఆర్–సెట్ విషయంలోనూ వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం చేసింది. యూజీసీ.. పీహెచ్‌డీ ప్రవేశాల నిబంధనలను మార్చడంతో మన ఆర్–సెట్ జీవో కూడా మార్చుకోవాల్సి వచ్చింది. ఈ నిబంధనల ప్రకారం.. ముందుగా జేఆర్ఎఫ్ అభ్యర్థుల అడ్మిషన్స్ పూర్తి చేశాకే రాష్ట్ర సెట్ ద్వారా మిగిలిన సీట్లను భర్తీ చేయాల్సి ఉంటుంది. దీన్ని కూడా ఒక జాప్యంగా 'ఈనాడు' చూపడం ప్రభుత్వంపై బురద చల్లడంలో భాగమే.

ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పైనా వ్యంగ్యమేనా?

అడ్మిషన్స్ ప్రక్రియకు ముఖ్యమంత్రిని బాధ్యుడిని చేస్తూ 'ఈనాడు' తన కుత్సిత బుద్ధిని చాటుకుంది. ముఖ్యమంత్రి దూరదృష్టితో ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై దిశానిర్దేశం చేస్తే దాన్ని కూడా వ్యంగ్యానికి వాడుకోవడం రామోజీకే చెల్లింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దార్శనికతతో విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారు. గత నాలుగేళ్లలో విద్యారంగంలో తీసుకొచ్చిన సంస్కరణలపై గతంలో ఏ ప్రభుత్వం కనీసం ఆలోచన కూడా చేయలేదు. మొన్ననే రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా ప్రముఖ అంతర్జాతీయ విద్యా సంస్థ.. 'ఎడెక్స్'తో ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా వస్తున్న మంచి పేరును దెబ్బతీసే ప్రక్రియలో భాగంగానే 'ఈనాడు' ఇలాంటి విష ప్రచారానికి దిగింది. మునుపెన్నడూ లేని విధంగా ఉన్నత విద్యామండలి, విశ్వవిద్యాలయాలు కలిసి పనిచేస్తున్నాయి. అయితే ఈ రెండింటి మధ్య సమన్వయం లేదని రామోజీ తీర్మానించేశారు. రెండేళ్లుగా విద్యార్థులు సాధించిన సర్టిఫికేషన్ ఇంటర్న్‌షిప్స్, కమ్యూనిటీ ప్రాజెక్టులు ప్లేస్‌మెంట్స్ సమన్వయానికి నిదర్శనాలుగా నిలుస్తున్నా ఆయన పచ్చ కళ్లకు కనిపించడం లేదు. దేశమంతా ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా వ్యవస్థని మెచ్చుకుంటున్నాయి. ఇతర రాష్ట్రాలు మన పథకాలను అమలు చేయడానికి ముందుకు వస్తున్నాయి. కానీ రామోజీ మాత్రం విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారు.

తిరుమల నడక దారిలో ఇరువైపులా కంచె

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- తిరుపతిలో పొల్యూషన్ బోర్డు నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి



మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

తిరుపతి అర్బన్: తిరుమల నడకదారిలో పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్టు రాష్ట్ర విద్యుత్, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. తిరుపతి నగరంలోని మంచినీళ్ల గుంట సమీపంలో వైఎస్సార్ పర్యావరణ భవనం పేరుతో ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రాంతీయ కార్యాలయ నూతన భవనాన్ని శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి పొల్యూషన్ బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని జోనల్ కార్యాలయంగా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. సీఎం వైఎస్ జగన్.. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశాలిచ్చారని, తిరుమలలో ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా 120 మైక్రాన్లకు తక్కువగా ఉన్న వాటిని వినియోగించడం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు పెద్దఎత్తున వస్తున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జూన్‌లో పరిశ్రమలకు 263.13 మిలియన్ మెగావాట్ల విద్యుత్‌ను అందించినట్టు చెప్పారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చిరుత దాడిలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియో అందించినట్టు తెలిపారు. కాలినడక దారిలో ఇరువైపులా కంచె ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నట్టు వివరించారు. ఇప్పటి వరకు రెండు చిరుతలు పట్టుబడ్డాయని వాటిని తిరుపతి జూపార్క్‌లో ఉంచినట్టు చెప్పారు. తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దెల గురుమూర్తి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగానే ప్రభుత్వం మొట్ట మొదటిగా తిరుమలకు విద్యుత్ బస్సులను కేటాయించిందన్నారు. పొల్యూషన్ బోర్డు మెంబర్ సెక్రటరీ శ్రీధర్, బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగ కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్
- గుంటూరులోని ప్రభుత్వ మహిళా కళాశాలలో మహా జాబ్ మేళా



మాట్లాడుతున్న రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్

గుంటూరు ఎడ్యుకేషన్: డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాతో పాటు ఉద్యోగ నియామక పత్రం అందించే ధ్యేయంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ చెప్పారు. గుంటూరు సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో శనివారం రాష్ట్ర కళాశాల విద్యా శాఖ, సొసైటీ ఫర్ జవహర్ నాలెడ్జ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో మహా జాబ్ మేళా నిర్వహించారు. 2022–23 విద్యా సంవత్సరంలో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలోని 21 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగాలిచ్చేందుకు ఏర్పాటు చేసిన మహా జాబ్ మేళాను డాక్టర్ పోలా భాస్కర్ ప్రారంభించారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చాలన్న ఆశయంతో ఉన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆలోచనలకనుగుణంగా ఉన్నత విద్యలో అనేక సంస్కరణలు తెచ్చినట్లు చెప్పారు. సాధారణ డిగ్రీ కోర్సుల స్థానంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టిన మేజర్ కోర్సుల విధానం ద్వారా విద్యార్థులకు బహుళ ప్రయోజనాలు చేకూరుతుందన్నారు. చదువు, నైపుణ్యం, ఉద్యోగం కలబోతగా డిగ్రీ విద్యను సమూలంగా మార్చివేశామని, నిరుద్యోగం లేని విధంగా డిగ్రీ విద్యను తీర్చిదిద్దినట్టు చెప్పారు. డిగ్రీలో చేరిన ప్రతి విద్యార్థి చదువు ముగిసేలోపు ఉద్యోగ సాధనకు కావాల్సిన అన్ని రకాల శిక్షణ తీసుకుని ప్రభుత్వం నిర్వహించే జాబ్ మేళాల ద్వారా ఉద్యోగాలు సాధించాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో 50 ప్రముఖ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని, ఏటా 20 వేల నుంచి 25 వేల వరకు ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని, భవిష్యత్తులో మూడు లక్షల మంది పట్టభద్ర విద్యార్థులకు ఉద్యోగాలివ్వాలన్న లక్ష్యంతో ఉన్నట్టు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగం కోసం సీసీఈ పోర్టల్‌లో విధిగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఇప్పటికే 24 వేల మంది నమోదు చేసుకున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అనువుగా ఉండే విధంగా ఏడు ప్రధాన నగరాల్లో జాబ్ మేళాలను నిర్వహిస్తుండగా, ప్రస్తుతం గుంటూరులో నాలుగోది అని చెప్పారు. త్వరలో తిరుపతి, కడప, అనంతపురంలో జాబ్‌మేళాలు నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీఆర్ జ్యోత్స్నకుమారి, కళాశాల విద్య ఏజీవో డాక్టర్ తులసీమస్తానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకకు వెళ్లొస్తూ..

- లారీ ఢీకొని ముగ్గురు యువకుల దుర్మరణం
- ప్రకాశం జిల్లా కలుజువ్వలపాడులో ఘటన



సంఘటన స్థలంలో మృతదేహాలను పరిశీలిస్తున్న పోలీస్ అధికారులు

తర్లుపాడు: అప్పటి వరకు బంధువుల నిశ్చితార్థ వేడుకలో సందడిగా గడిపారు. అందరితో కలిసి భోజనం చేశారు. ఇక ఇళ్లకు వెళ్తున్నామని చెప్పి బయలుదేరారు. అంతలోనే లారీ రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. ముగ్గురు యువకుల ప్రాణాలను బలితీసుకుంది. తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగిల్చింది. ఈ హృదయవిదారక ఘటన ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. పొదిలి సీఐ కేవీ రాఘవేంద్ర, మృతుల కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం... కొనకనమిట్ల మండలం వాగుమడుగు పంచాయతీ అంబాపురం ఎస్సీ కాలనీకి చెందిన జమ్మలమూడి శ్యాంసన్ (20), పెరిక వినోద్‌కుమార్ (20), పొదిలి మండలం సలకనూతలకు చెందిన ఇండ్ల నాని (17) మార్కాపురం మండలం రాజుపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి బంధువుల ఇంట జరిగిన నిశ్చితార్థ వేడుకకు హాజరయ్యారు. ఉన్నంతసేపు సందడిగా అందరితో గడిపారు. భోజనాలు ముగించుకుని అర్ధరాత్రి దాటిన తర్వాత టూ వీలర్‌పై ఇళ్లకు బయలుదేరారు. పలకల గనులు దాటి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సమీపంలోకి రాగానే నెల్లూరు జిల్లా సంఘం నుంచి యర్రగొండపాలేనికి ఇసుక లోడుతో వస్తున్న లారీ టూవీలర్‌ను ఢీకొంది. దీంతో ఘటనా స్థలంలోనే ముగ్గురు దుర్మరణం చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న వారు విగతజీవులుగా పడిఉన్న తమ బిడ్డలను చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురంలోని జిల్లా వైద్యశాలకు తరలించారు.

అభ్యంతరాల్ని పరిశీలించాకే విద్యుత్ ప్రణాళికపై తుది నిర్ణయం

- వారంలోగా అభ్యంతరాలకు సంబంధించిన సమాచారం అందించాలి
- విద్యుత్ నియంత్రణ మండలి దృష్టికి వచ్చే ప్రతి అభ్యర్థన పరిగణనలోకి..
- డిస్కమ్‌లకు ఏపీ ఈఆర్‌సీ చైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి ఆదేశాలు



బహిరంగ విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ నాగార్జునరెడ్డి, సభ్యులు

సాక్షి, విశాఖపట్నం: భవిష్యత్ అవసరాలు, డిమాండ్‌లను అంచనా వేస్తూ మూడు డిస్కమ్‌లు అందించిన రాష్ట్ర విద్యుత్ ప్రణాళికపై వచ్చిన అభ్యంతరాల్ని పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం వెలువరిస్తామని ఏపీ ఈఆర్‌సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. రానున్న పదేళ్లలో విద్యుత్ రంగంలో అమలు చేస్తున్న మార్పులు, ప్రణాళికల 5, 6వ కంట్రోల్ పీరియడ్‌లకు సంబంధించిన స్టేట్ ఎలక్ట్రిసిటీ ప్లాన్‌పై ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విశాఖలోని ఈఆర్‌సీ క్యాంపు కార్యాలయంలో శనివారం బహిరంగ విచారణ నిర్వహించారు. చైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ విచారణలో సభ్యులు ఠాకూర్ రామ్‌సింగ్, పీవీఆర్ రెడ్డి పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 18 మంది విచారణలో మాట్లాడేందుకు రిజిస్టర్ చేసుకోగా.. ఆరుగురు తమ అభిప్రాయాల్ని ఈఆర్‌సీ ముందుంచారు. విచారణ అనంతరం జస్టిస్ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ.. 4వ కంట్రోల్ పీరియడ్ ఫలితాల్ని ప్రతి విద్యుత్ పంపిణీ సంస్థలకు, ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విచారణలో ఫిర్యాదులను అనుసరించి డిస్కమ్‌ల పరిధిలో జరిగే పనులకు సంబంధించిన అంచనా వ్యయాల్ని, ఖర్చుల వివరాల్ని ఎందుకు వెల్లడించడం లేదని ప్రశ్నించారు. డిమాండ్, లోటుని అధిగమించేలా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని ఏపీ పీసీసీకి సూచించారు. వారం రోజుల్లోగా అభ్యంతరాలకు సంబంధించిన సమాచారాన్ని అన్ని డిస్కమ్‌లు అందజేయాలని ఆదేశించారు. రెండు వారాల తర్వాత మరోసారి అభ్యంతరాలు స్వీకరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రైవేటీకరణ విధానాన్ని వ్యతిరేకించాలి

విజయవాడ నుంచి సీపీఎం నాయకులు బాబూరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో తీసుకొస్తున్న విద్యుత్ రంగ ప్రైవేటీకరణ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ వినియోగదారులు పెరుగుతున్నా.. సిబ్బంది మాత్రం పెరగడం లేదన్నారు. సరఫరా నిర్వహణ పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని కంపెనీలకు మాత్రమే ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోళ్లని కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రయాస్ సంస్థ ప్రతినిధి శ్రీకుమార్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన శివకుమార్, వేణుగోపాల్ తదితరులు మాట్లాడుతూ.. కొత్త రిసోర్స్ ప్లాన్ వ్యయ నియంత్రణకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పునరుత్పాదక విద్యుత్ వినియోగం పెంపొందించే విషయంలో కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు.

కమిషన్ సూచనల మేరకే ట్రూఅప్ చార్జీలు

సీపీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్) మాట్లాడుతూ.. కమిషన్ సూచనల మేరకు ట్రూఅప్ చార్జీలు వసూలు చేస్తున్నామన్నారు. ఎస్పీడీసీఎల్ ఈఈ రాజశేఖర్ మాట్లాడుతూ.. సోలార్ ఉత్పత్తి ఇప్పటికిప్పుడు విద్యుత్ ధర తగ్గే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఏపీ పీసీసీ చీఫ్ జనరల్ మేనేజర్ ఓఎస్డీ జగన్నాథశర్మ మాట్లాడుతూ.. 5వ కంట్రోల్ పీరియడ్‌కు పర్‌స్పెక్టివ్ ప్లాన్, 6వ కంట్రోల్ పీరియడ్‌కు సంబంధించి ఇండికేటివ్ ప్లాన్ సిద్ధమైందన్నారు. 2019–20 నుంచి 2021–23 వరకూ ట్రూఅప్ చార్జీల ఫైలింగ్స్‌కు కమిషన్ ఆమోద ముద్ర వేసిందని తెలిపారు.

'థర్మల్' ధగధగలు..

జెన్‌కో ప్లాంట్లలో రికార్డు స్థాయిలో విద్యుదుత్పత్తి	రాష్ట్రంలో 5,810 మెగావాట్ల సామర్థ్యం	నాలుగు నెలల్లో 12,994.987 మిలియన్ యూనిట్లు	66.61%తో భారీగా పెరిగిన ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్



రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పాదక సంస్థ (ఏపీజెన్‌కో) విద్యుత్ ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తోంది. గత నెలలో సీలేరు బేసిన్ జలవిద్యుత్ కేంద్రాలు గరిష్ట విద్యుత్ ఉత్పత్తి నమోదు చేయగా ఈ ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగున్నర నెలల్లో థర్మల్ యూనిట్లు తమ సత్తా చాటాయి. 2022–23 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 18 అర్ధరాత్రి వరకూ ఏపీ జెన్‌కో థర్మల్ యూనిట్లు 10,108.196 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేయగా ఈ ఆర్థిక సంవత్సరం అదే కాలంలో 12,994.987 మిలియన్ యూనిట్లు సరఫరా చేయడం విశేషం. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది కేవలం నాలుగున్నర నెలల స్వల్ప వ్యవధిలోనే 2,886.791 మిలియన్ యూనిట్ల అధిక ఉత్పత్తి జరిగింది. గత ఏడాది ఆగస్టు 18న ఏపీ జెన్‌కో థర్మల్ విద్యుదుత్పత్తి 60.616 మిలియన్ యూనిట్లు కాగా.. ఈ ఏడాది ఇదేరోజు ఉత్పత్తి 84.537 మిలియన్ యూనిట్లుగా నమోదైంది.

పెరిగిన పీఎల్ఎఫ్..

ఏపీ జెన్‌కో తన అనుబంధ సంస్థ ఏపీపీడీసీఎల్‌తో కలిపి మొత్తం మూడు ప్లాంట్లలో 5,810 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంగల థర్మల్ విద్యుత్ కేంద్రాలు నిర్వహిస్తోంది. కృష్ణపట్నంలోని శ్రీదామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఈ ఏడాది మార్చి 10న 800 మెగావాట్ల యూనిట్ వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమైంది. గతేడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు 18 వరకూ ఈ కేంద్రాలు మొత్తం సగటున 51.84 పీఎల్ఎఫ్ సాధించగా ఈ సంవత్సరం ఇదే కాలంలో 66.61 శాతానికి పెరిగింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది ఇదే కాలంలో రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంటు (ఆర్టీపీపీ) పీఎల్ఎఫ్ 64.10 నుంచి 72.43 శాతానికి పెరిగింది. అలాగే, డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (డాక్టర్ ఎన్టీటీపీఎస్) పీఎల్ఎఫ్ 73.59 నుంచి 78.38 శాతానికి చేరింది. దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం పీఎల్ఎఫ్ 27.46 శాతం నుంచి 53.98 శాతానికి పెరిగింది.

సామర్థ్యాన్ని మించి ఉత్పత్తి..

నిజానికి.. వర్షాకాలంలో తగ్గాల్సిన విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగింది. మరోవైపు.. బొగ్గు తడిసి పరిస్థితులు ప్రతికూలంగా మారాయి. అయినప్పటికీ రాష్ట్ర గ్రిడ్ అవసరాలను సాధ్యమైనంత ఎక్కువగా తీర్చాలనే లక్ష్యంతో ఏపీ జెన్‌కో ఉత్పత్తి పెంచుతూ వస్తోంది. ఆర్టీపీపీ మూడో యూనిట్ ఉత్పత్తి సామర్థ్యం 210 మెగావాట్లు కాగా.. గత మే 8న ఏకంగా 224 మెగావాట్ల గరిష్ట ఉత్పత్తి నమోదు చేసింది. ఆర్టీపీపీ ఒకటో యూనిట్ ఉత్పత్తి సామర్థ్యం 210 మెగావాట్లు కాగా.. అదే మే 25న 219 మెగావాట్లు ఉత్పత్తి నమోదైంది. డాక్టర్ ఎన్టీటీపీఎస్ 6వ యూనిట్ ఉత్పత్తి సామర్థ్యం 210 మెగావాట్లు కాగా.. మే 15న 219 మెగావాట్ల గరిష్ట ఉత్పత్తి జరిగింది. ఇక్కడే ఐదో యూనిట్ ఉత్పత్తి సామర్థ్యం 210 మెగావాట్లు కాగా.. మే 24న 217 మెగావాట్లు ఉత్పత్తి సాధించింది.

ఏప్రిల్ నుంచి ఆగస్టు 18 వరకూ ప్లాంట్ల వారీగా పనితీరు (ఉత్పత్తి మిలియన్ యూనిట్లలో/ పీఎల్ఎఫ్ శాతంలో)

సంవత్సరం	2022-23	2023-24
ఆర్టీపీపీ		
ఉత్పత్తి	3,547.906	4,014.467
పీఎల్ఎఫ్	64.10	72.43
ఎస్‌డీఎస్‌టీపీఎస్		
ఉత్పత్తి	2,218.80	4,346.30
పీఎల్ఎఫ్	27.46	53.98
డాక్టర్ ఎన్‌టీటీపీఎస్		
ఉత్పత్తి	4,341.50	4,634.20
పీఎల్ఎఫ్	73.59	78.38

ఏపీ జెన్‌కోను దేశంలోనే అగ్రగామిగా నిలపాలని..



థర్మల్ యూనిట్లలో విద్యుదుత్పత్తి పెంచడం ద్వారా ఏపీ జెన్‌కోను దేశంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో మా అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారు. ఇందుకోసం అంతర్జాతీయ స్థాయిలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకుంటున్నాం. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సహాయ సహకారాలవల్లే ఏపీ జెన్‌కో ప్రగతిబాటలో పయనిస్తోంది. రాష్ట్ర అవసరాలను 45–50 శాతం వరకూ సమకూరుస్తోంది. రాష్ట్రానికి ఎక్కువ పరిమాణంలో బొగ్గు కేటాయించేలా సీఎం, ఇంధనశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించారు. అందువల్లే అంతరాయం లేకుండా విద్యుదుత్పత్తి చేస్తూ రికార్డులు సాధిస్తున్నాం. – కేవీఎన్ చక్రధర్‌బాబు, ఎండీ, ఏపీ జెన్‌కో

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 20 । ఆగస్టు । 2023



నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదానానికి హైదరాబాద్‌కు చెందిన భక్తుడు గుబ్బల ఉదయ్‌కుమార్ శనివారం రూ. లక్ష విరాళాన్ని అందజేశారు.



సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో...

మోపిదేవి: వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.అరుణసారిక దర్శించుకున్నారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 520.70 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 450 క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో పూజలు



అవనిగడ్డ: చారిత్రక ప్రసిద్ధి చెందిన లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక శనివారం ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ సివిల్ జడ్జి కె.వి జయకళ్యాణి న్యాయమూర్తి సారికకు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం స్థానిక గీతా మందిరాన్ని అరుణా సారిక దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జూనియర్ సివిల్ జడ్జి లంకా గోపీనాథ్ పాల్గొన్నారు. ఆలయ ఈవో పి.సీతారామయ్య, గీతా మందిరం ఆలయ కమిటీ చైర్మన్ యర్రంశెట్టి హరిబాబు పర్యవేక్షించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘురామప్రసాద్ ఉన్నారు.

కూచిపూడి నాట్య ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం



కూచిపూడి(మొవ్వ): పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరిధిలోని శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్యకళాపీఠంలో మాస్టర్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. 11 మంది విద్యార్థులకు గానూ ఒకరు గైర్హాజరు అయినట్లు పరీక్షల పర్యవేక్షణాధికారి ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి తెలిపారు. పరీక్షాధికారిగా డాక్టర్ కాజ వెంకట సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. నట్టువాంగంపై ఏలేశ్వరపు శ్రీనివాసులు, గాత్రంపై దుర్గ భవాని, మృదంగంపై హరినాథశాస్త్రి సహకరించారు.

గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటన



రెడ్డిగూడెం: జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6)లో భాగంగా మండలంలోని అన్నేరావుపేట, సీతారామపురం గ్రామాల్లో కేంద్రం బృందం సభ్యులు శనివారం పర్యటించారు. ఆరోగ్య సేవల గురించి ప్రజల వద్ద సమాచారం సేకరించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సందేష్ తెలిపారు. ఈ సర్వేను ప్రభుత్వం సిగ్మా అనే స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సర్వేకు సంబంధించి ప్రజలను జాగృతం చేయడం కోసం జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.సుహాసిని గ్రామంలో పర్యటించారన్నారు. జిల్లా గణాంక శాఖ అధికారి లక్ష్మణ్, నోడల్ అధికారులు, పీహెచ్‌సీ సిబ్బంది, ఎంపీటీసీ సభ్యురాలు మాధవిలత, రాంబాబు పాల్గొన్నారు.

పెనమలూరు సీఐ సస్పెన్షన్

పెనమలూరు: సీఐ ఎం.కిషోర్‌బాబు సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ మేరకు ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో విఫలమయ్యారని ఆయనను సస్పెన్షన్ చేసినట్లు సమాచారం. మూడు రోజుల క్రితం యనమలకుదురులో జరిగిన షేక్ రఫీ హత్య కేసులో పోలీసులు సకాలంలో స్పందించలేదని మృతుడి కుటుంబ సభ్యులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసిన విషయం తెలిసిందే. పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల వరుస సంఘటనలు జరిగాయి. ఈ నేపథ్యంలో సీఐని సస్పెండ్ చేశారు.

టాప్ ర్యాంకింగ్‌కు సై!

- స్వచ్ఛత సర్వేక్షణలో మరోమారు జాతీయ స్థాయిలో వీఎంసీ పోటీ
- కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక బృందం
- నగరవాసుల నుంచి అభిప్రాయ సేకరణ
- ప్లాస్టిక్ నియంత్రణ, ఇంటింటి చెత్త సేకరణ, గ్రీనరీ, మౌలిక వసతుల కల్పనపై సర్వే



ఇంటింటి నుంచి తడి పొడి చెత్త విడిగా సేకరిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరం మరోమారు జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌కు పోటీపడుతోంది. కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి, గృహకల్ప వ్యవహారాల శాఖ నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో విజయవాడ నగర పాలక సంస్థ ఈ సారి తమదైన ముద్ర వేస్తుంది. ఇంటింటి చెత్త సేకరణ, ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగం నియంత్రణ, బ్యూటిఫికేషన్, రీ సైకిల్, రీ యూస్‌తోపాటు వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం నేరుగా నగరవాసుల నుంచి అభిప్రాయాలు తీసుకుంటుంది. ఈ నెల 15 నుంచి ప్రారంభమైన ఈ సర్వే 25వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇప్పటికే గార్బేజ్ ఫ్రీ సిటీలో 5 స్టార్ రేటింగ్, క్లైమేట్ స్మార్ట్ సిటీల విభాగంలో 7 స్టార్ రేటింగ్‌కు నగరం పోటీ పడుతుంది. దేశంలోని ప్రధాన నగరాలకు దీటుగా టాప్ 5లో ఇప్పటికే స్థానం పొందిందని, దీన్ని టాప్ 3లో నిలబెట్టేందుకు వీఎంసీ కృషి చేస్తుంది. ప్రత్యక్ష పరిశీలనలో భాగంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే కేంద్ర బృంద పరిశీలనలో నగరవాసులు తమ అభిప్రాయాన్ని ఆన్‌లైన్ ద్వారా తెలపాలని వీఎంసీ అధికారులు కోరుతున్నారు.

మూడు లక్షలకు పైగా అభిప్రాయాలు....

ఇప్పటి వరకు స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో ఇండోర్ అన్ని విభాగాల్లో మొదటి స్థానం పొందగా ఈ సారి కూడా ఇండోరే ముందుంది. ద్వితీయస్థానంలో ఉన్న సూరత్, తృతీయ స్థానంకు ముంబాయి-విజయవాడ పోటీ పడుతున్నాయి. ముంబాయికి నాలుగు లక్షల మంది ప్రజాభిప్రాయం రాగా విజయవాడ నగరం మూడు లక్షల పైచిలుకు ప్రజాభిప్రాయం పొందింది. నగరవాసులు సహకరిస్తే మూడో స్థానాన్ని కైవసం చేసుకుంటామని వీఎంసీ అధికారులు చెబుతున్నారు.

ఫీడ్ బ్యాక్‌లో పాల్గొనాలంటే.....

హెచ్‌టీటీపీఎస్://వీఎఫ్‌సిటీ-పీఆర్‌వోడీడాట్‌ఎస్



నగరంలో రోడ్లు శుభ్రం చేస్తున్న దృశ్యం

బీఎంఅర్బన్ఓఆర్జీ లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూడాట్‌మైజీవోవీడాట్‌ఇన్/మైజీవోవీ-సర్వే-స్వచ్ఛ సర్వేక్షణ్-2023/ లింక్ ద్వారా తమ అభిప్రాయాన్ని పేర్కొనవచ్చు. లేదా గూగుల్ ప్లే స్టోర్/ఆప్ స్టోర్ నుంచి స్వచ్ఛత యాప్ 2023లో ఓట్ ఫర్ మై సిటీ ఆప్షన్‌లోకి వెళ్లాలి. అందులో 4 విధాలుగా స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 ఫీడ్ బ్యాక్ అందించవచ్చు. ఈ లింక్లు/ఆప్‌లోకి వెళ్లాక ప్రతి ఒక్కరూ మొబైల్ నెంబర్ నమోదు చేయాలి. నమోదైన మొబైల్ నంబరుకు ఓటీపీ (ఒన్‌టైం పాస్‌వర్డ్) వస్తుంది. ఆ పాస్‌వర్డ్‌ని నమోదు చేస్తే భాష ఎంపిక చేసిన తర్వాత ఫీడ్‌బ్యాక్ ఇచ్చే వారి వివరాలు, రాష్ట్రం, జిల్లా, నగరం, ప్రదేశం పేరు, లింగము, వయస్సు నమోదు చేయాల్సి ఉంది. 9 ప్రశ్నలకు నగరవాసులు తమ అభిప్రాయాన్ని నమోదు చేయవచ్చు. వ్యర్థాల సేకరణ, విభజన, నగర శుభ్రత, ఆర్ఆర్ఆర్ (రీ సైకిల్, రీ యూస్, రెడ్యూస్) కేంద్రాలు, కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్లు వంటి అంశాలు, నగర పరిశుభ్రతను పరిగణలోకి తీసుకుంటుంది.

అభిప్రాయ సేకరణలో పాల్గొనాలి



ర్యాంకు సాధించాలంటే నగరవాసులు ఈ సర్వే అభిప్రాయ సేకరణలో పాల్గొనాలి. ఇప్పటికే వీటిపై నగర వ్యాప్తంగా విస్తృతంగా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. నగరాన్ని గార్బేజ్ ఫ్రీ సిటీగా మార్చటంతోపాటు కాల్వల శుభ్రతపై కూడా దృష్టి సారించాం. నాలుగు నెలల కాలంలో 5 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించాం. నిరంతరం కాల్వల శుభ్రత, పచ్చదనంపై ప్రత్యేక దృష్టి సారించాం.

– రాయన భాగ్యలక్ష్మి, మేయర్

ప్రత్యేక విభాగాలపై దృష్టి



స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ కోసం విజయవాడ నగర పాలక సంస్థ ప్రత్యేక విభాగాలపై దృష్టి సారించింది. పింక్ టాయిలెట్లు, దుమ్ము-ధూళి నిర్మూలనకు ఎండ్ టూ ఎండ్ రోడ్లు నిర్మిస్తున్నాం. పేవర్ బ్లాక్‌లు, మురుగునీరు, ఎస్‌టీపీల ఆధునీకీకరణ తదితర అంశాలతోపాటు తడి, పొడి వ్యర్థాలు, ప్లాస్టిక్, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాం.

– స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కమిషనర్

చరిత్రను సజీవంగా నిలిపేది చిత్రమే

కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు



మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు, వేదికపై ఎమ్మెల్యేలు విష్ణు, వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది చిత్రం మాత్రమేనని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీపీజేఏ) ఆధ్వర్యంలో శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. దశాబ్దాల తర్వాత కూడా ఒక ఫొటో మన జ్ఞాపకాలను కళ్ల ముందు కదలాడే విధంగా చేస్తుందని తెలిపారు. ఫొటోగ్రఫీ బాల్యపు తీపి జ్ఞాపకాలను గుర్తుకు తెస్తుందని చెప్పారు. ఫొటో జర్నలిస్టుల కోసం రూ.లక్ష, విజయవాడ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి రూ. 15 లక్షల నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ విజయవాడ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని, జర్నలిస్టులు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన చిత్రాలు ఫొటోగ్రాఫర్ల సృజనకు అద్దం పడుతున్నాయన్నారు. ఫొటో కాంపిటీషన్‌లో విజేతలకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జి దేవినేని అవినాష్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు షేక్ బాబు, అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్‌వీఎస్ విజయభాస్కరరావు, జనరల్ సెక్రటరీ వి.రూబెన్ బెసాలియల్, గౌరవ అధ్యక్షుడు జి.నారాయణ, కోశాధికారి మహేష్, ఉపాధ్యక్షుడు ఎన్. సాంబశివరావు, వి.పెద్దిరాజు, జాయింట్ సెక్రటరీ సీహెచ్‌వీ మస్తాన్, ఈసీ మెంబర్లు, విజయ్ బాబు, వెంకట్, ఎ. శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన పూర్తి చేయాలి

కలెక్టర్ ఢిల్లీరావు



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఈ నెల 21వ తేదీలోగా ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల జాబితా డోర్ టు డోర్ వెరిఫికేషన్ పై శనివారం ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలతో క్యాంప్ కార్యాలయం నుంచి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన ఇప్పటికే 86 శాతం విజయవంతంగా నిర్వహించారని చెప్పారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో 6 లక్షల 47 వేల 715 గృహాలు ఉండగా వీటిలో 5 లక్షల 55 వేల 646 గృహలు, 16 లక్షల 497 ఓటర్లకుగాను, 13లక్షల 31వేల 760 ఓటర్లను పరిశీలించామని వెల్లడించారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. తిరువూరు నియోజవర్గంలో అత్యధికంగా డోర్ టు డోర్ వెరిఫికేషన్ 96.10గా నమోదై ఉందన్నారు. మైలవరం నియోజకవర్గంలో 94.06, జగ్గయ్యపేట 93.84, నందిగామ 92.63 శాతంగా నమోదై తరువాత స్థానాల్లో ఉన్నాయని వివరించారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలో 66.95, విజయవాడ సెంట్రల్ 70.50, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 75.79 శాతంగా ఇంటింటి సర్వే నమోదైందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లను గుర్తించి నమోదు చేయాలని కోరారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, డీఆర్వో కె.మోహన్‌కుమార్ కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

బాల నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

చిలకలపూడి(మచిలీపట్నం): బాలలు నేరాలకు పాల్పడుతున్నారని వీటిని నియంత్రించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులోని న్యాయసేవాసదన్‌లో జువైనల్ జస్టిస్ కమిటీకి సంబంధించి డిస్ట్రిక్ లెవల్ కన్సల్టేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. న్యాయమూర్తి అరుణసారిక మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో బాలనేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని కోరారు. ఏ ప్రాంతంలో బాలలు నేరస్తులుగా ఉంటున్నారో ఆ ప్రాంతాల్లో వారి కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేవీ రామకృష్ణయ్య మాట్లాడుతూ బాలలు నేరాలకు పాల్పడుతున్నారంటే వాటికి ముఖ్యంగా మూడు కారణాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు, చుట్టుపక్కల పరిస్థితులు, బాలల ఆలోచన విధానం వల్ల మార్పులు జరుగుతున్నాయన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలవ్వటం, చెడు అలవాట్లకు లోనుకావటం వంటి వాటిపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జువైనల్ జస్టిస్ బోర్డు ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ ఎస్.రాజశేఖర్ మాట్లాడుతూ బాలలు మొబైల్ వాడకం వల్ల చెడు అలవాట్లకు దారి తీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిలో వచ్చే అశ్లీల చిత్రాలు చూసి అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. మొబైల్ వాడకాన్ని విద్యార్థి వయసులోనే నియంత్రిస్తే నేరాల నివారణకు అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. అడిషనల్ డీసీపీ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మద్దతుదారులదే విజయం

- ఎన్టీఆర్ జిల్లాలో మూడు సర్పంచ్, 12 వార్డు స్థానాలకు ఉప ఎన్నికలు
- ఒక సర్పంచ్ , 9 వార్డు స్థానాలు ఏకగ్రీవం
- ఎన్నికలు జరిగిన రెండు సర్పంచ్ స్థానాలు, రెండు వార్డుల్లోనూ వైఎస్సార్ సీపీ మద్దతుదారుల హవా

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో శనివారం జరిగిన గ్రామ పంచాయతీ ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారుల హవా కొనసాగింది. మొత్తం మూడు సర్పంచ్ స్థానాలకు, 12 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిలో జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని మల్కాపురం గ్రామ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. సర్పంచ్‌గా అంబోజి పుల్లారావు ఎన్నికయ్యారు. అనుమంచిపల్లి గ్రామ 4వ వార్డు సభ్యురాలిగా కందిబండ వసంత , పెనుగంచిప్రోలు 6వ వార్డు సభ్యురాలిగా పిడమర్తి తులశమ్మ , 2వ వార్డు సభ్యురాలిగా కొదమాల పిచ్చమ్మ, వత్సవాయి మండలం సింగవరం 6వ వార్డు సభ్యురాలిగా చిందు వరలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నందిగామ నియోజకవర్గ పరిధిలోని చందర్లపాడు మండలం పొక్కునూరు గ్రామ పంచాయతీ 5 వ వార్డు సభ్యురాలిగా జెట్టి నాగలక్ష్మి, కంచికచర్ల మండలం కొత్తపేట గ్రామంలో 7వ వార్డు సభ్యురాలిగా ముప్పాళ్ళ గోపిక, తొర్రగుడిపాడు 8వ వార్డు సభ్యురాలిగా మోర్ల కల్పన, వీరులపాడు మండలం దొడ్డ దేవర పాడు 6వ వార్డు సభ్యురాలిగా అద్దంకి బేబీ ఎన్నికయ్యారు. తిరువూరు నియోజకవర్గం తిరువూరు మండలంలోని వామకుంట గ్రామ పంచాయతీ 8వ వార్డు సభ్యుడిగా పున్నం గోపీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లాలో 9 వార్డు సభ్యుల స్థానాలు, 1 సర్పంచ్ స్థానానికి ఎన్నిక ఏకగ్రీవం కాగా శనివారం మూడు వార్డు సభ్యులు, రెండు సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. వత్సవాయి మండలం పెద మోదుగపల్లి సర్పంచ్ పదవికి జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారు గెలిచింది. వీరులపాడు మండలం దాచవరం గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతు దారు గద్దె వెంకటేశ్వర్లు 29 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. వార్డు సభ్యుల స్థానాలకు జరిగిన ఎన్నికల్లో తిరువూరు మండలం ఎర్రమాడు గ్రామంలో 7వ వార్డు, వీరులపాడు మండలం జమ్మవరం గ్రామ పంచాయతీ 8 వ వార్డు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతు దారులు విజయం సాధించారు. నున్న గ్రామ పంచాయతీ 9 వ వార్డులో టీడీపీ మద్దతుదారు గెలుపొందారు.

ఈ-క్రాప్‌లో వరి పంట నమోదు తప్పనిసరి

- రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, వేదికపై జేసీ సంపత్‌కుమార్, డీఆర్వో తదితరులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులు సాగు చేస్తున్న వరి పంటను ఈ-క్రాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు స్పష్టం చేశారు. ఈ క్రాప్ నమోదు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు అంశాలపై క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఢిల్లీరావు, జేసీ డాక్టర్ పి.సంపత్ కుమార్ వివిధ శాఖల అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులు లక్షా 13 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేసే అవకాశం ఉందని చెప్పారు. లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రావొచ్చని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. తిరుపూరు, విజయవాడ రూరల్, జగ్గయ్యపేట మండలాల్లో రైతులు వరి పంట సాగు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో 223 రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రతి రైతు తన పంటను ఈ-క్రాప్‌లో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలులో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు 3 లక్షల గోనె సంచులు అవసరమవుతాయని, ప్రస్తుతం 1.39 లక్షలు రైస్ మిల్లర్ల వద్ద సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని గోడౌన్లకు తరలించేందుకు ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లను ఖరారు చేసేలా పౌరసరఫరాల ఉన్నతాధికారులను సంప్రదించాలని తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, హెల్పర్ పోస్టులను సెప్టెంబర్ 10వ తేదీ లోగా భర్తీ చేయాలని పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జీపీఎస్ ట్యాగింగ్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం ద్వారా ధాన్యం సేకరించి గిట్టుబాటు ధర కల్పించాలని వివరించారు. డీఆర్వో కె. మోహన్‌కుమార్, ఆర్డీవోలు ఆర్.రవీంద్రరావు, వైవీ ప్రసన్నలక్ష్మి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎన్.నాగమణెమ్మ, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, డీఎస్‌వో మోహన్‌బాబు, జిల్లా సహకార శాఖ అధికారి సీహెచ్ శైలజ, రైస్ మిల్లర్ల జిల్లా అధ్యక్షుడు వీరయ్య, మార్క్ ఫెడ్ డీఎం నాగమల్లిక తదితరులు పాల్గొన్నారు.

'నాణ్యమైన విద్యను అందించాలన్నదే లక్ష్యం'

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య ఫీజుల నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ పూర్వ కార్యదర్శి డాక్టర్ ఎన్.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. సీ రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆన్‌లైన్ డిప్లొమో ఇన్ జర్నలిజం కోర్సులో భాగంగా మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం వర్చువల్ విధానంలో ప్రత్యేక ప్రసంగ కార్యక్రమం జరిగింది. రాజశేఖర్‌రెడ్డి ఆన్‌లైన్‌లో హాజరై ఉన్నత విద్య–ఫీజుల నియంత్రణ–రీయింబర్స్‌మెంట్ అనే అంశంపై మాట్లాడారు. గడిచిన నాలుగు సంవత్సరాల్లో విద్యా రంగంపై ప్రభుత్వం రూ.65 వేల కోట్లను ఖర్చు చేసిందన్నారు. పాఠశాల, ఉన్నత విద్యకు వేర్వేరుగా ఫీజు నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్లను ప్రభుత్వం నియమించిందని చెప్పారు. డిప్లొమో కోర్సు చేస్తున్న వారితో పాటు రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులు హాజరై ఈ ఆన్‌లైన్ ప్రసంగాలను విన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత పెంపు

మధురానగర్(విజయవాడసెంట్రల్): వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించవచ్చని ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పి.పార్వతి తెలిపారు. సత్యనారాయణపురం శ్రీ విజ్ఞాన విహార్ స్కూల్‌లో శనివారం ఏపీ విద్యాభారతి ఆధ్వర్యాన రాష్ట్రస్థాయి గణిత విజ్ఞాన మేళా, సంస్కృతి మహోత్సవ్–23 ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఆమె విద్యాభారతి జాయింట్ సెక్రటరీ డాక్టర్ కె.వెంకట ఆనందంతో కలిసి మేళాను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందటానికి క్షేత్రస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు గణిత విజ్ఞాన మేళాతో పాటు సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించేందుకు సంస్కృతి మహోత్సవ్‌ను ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. మనం చేసే ప్రతి పనిలో గణితం, సైన్స్ ఇమిడి ఉంటాయన్నారు. డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ మైనం హుస్సేన్, ఏసీపీ సీహెచ్ రవికాంత్ మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రోత్సహించేందుకు విజ్ఞాన మేళాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. విద్యాభారతి జాయింట్ సెక్రటరీ



మాట్లాడుతున్న ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పార్వతి

డాక్టర్ కె.వెంకట ఆనందం మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 166 పాఠశాలలకు చెందిన 353 మంది విద్యార్థులు మేళాలో తమ మోడల్స్ ప్రదర్శిస్తున్నారన్నారు. 35 మంది న్యాయనిర్ణేతలు విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యారుల పోస్టర్ ప్రజంటేషన్, విజ్ఞాన ప్రదర్శనలు, సంస్కృతి సంప్రదాయం ప్రతిబింబించేలా నాట్య ప్రదర్శనలు జరిగాయి. కార్యక్రమంలో విద్యాభారతి సైన్స్ కోఆర్డినేటర్ వి.కృష్ణమోహన్, పాఠశాల ప్రిన్సిపాల్ షణత్ కృష్ణ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు

భర్త వేధింపులతో నవవధువు ఆత్మహత్య

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ప్రేమించి పెళ్లి చేసుకుని, కాపురానికి తీసుకు వెళ్లకుండా నవ వధువును వేధింపులకు గురి చేయడంతో ఆమె శనివారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వైజాగ్‌కు చెందిన పోలవరపు పార్వతి, పెంటారావులు రెండేళ్ల కిందట విజయవాడకు వలస వచ్చారు. కొత్తపేట పడాల వారి వీధిలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. పార్వతి, పెంటారావులకు ఇద్దరు సంతానం కాగా కుమార్తె వరలక్ష్మి(20) పదో తరగతి వరకు చదివి ఇంటి వద్దే ఉంటుంది. ఏడు నెలల కిందట శేఖర్ అనే యువకుడిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. అయితే శేఖర్‌కు తల్లిదండ్రులు లేకపోవడంతో పెద్దమ్మ, పెద్దనాన్నల వద్దే పెరిగాడు. శేఖర్‌కు అన్న ఉండటంతో అతనికి వివాహం అయిన తర్వాత వరలక్ష్మికి కాపురానికి తీసుకువెళ్లతామని పెద్దల మధ్య ఒప్పుకున్నారు. ఈ క్రమంలో కొంతకాలంగా వరలక్ష్మి, శేఖర్ ఫోన్‌కు స్పందించడం లేదని, అనుమానం వ్యక్తం చేస్తూ మానసికంగా, శారీరకంగా హింసించసాగాడు. శనివారం ఉదయం వరలక్ష్మి తల్లిదండ్రులిద్దరూ పనికి వెళ్లారు. ఉదయం 11 గంటల సమయంలో పార్వతి తమ్ముడు రాజు తన అక్కకు ఫోన్ చేసి వరలక్ష్మి ఇంట్లో ఉరి వేసుకుందని, హాస్పిటల్‌కు తీసుకువెళ్లుతున్నానని చెప్పాడు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఘటనపై మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

స్మార్ట్‌ఫోన్ వద్దంటే.. కలుపు మందు తాగాడు

పెడన: మండల పరిధిలోని ఉప్పలకలవగుంట గ్రామానికి చెందిన యువకుడిని తండ్రి స్మార్ట్‌ఫోన్ వినియోగించవద్దని మందలించడంతో కలుపు మందు తాగి, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఎస్‌ఐ వి.రవిచంద్ర కుమార్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన భూపతి వెంకటేశ్వరరావుకు ముగ్గురు కుమారులు. వీరిలో మూడో కుమారుడు నవీన్(24) ఖాళీగా ఇంటి వద్దనే ఉంటూ స్మార్ట్‌ఫోన్‌కు బానిసయ్యాడు. దీంతో తండ్రి మందలించడంతో నవీన్ ఈ నెల


నవీన్ మృతదేహం

18న కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు నవీన్‌ను మచిలీపట్నం ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ నవీన్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శనివారం మరణించాడు. నవీన్ తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో 14 మంది నిందితుల అరెస్ట్

- పరారీలో మరో నిందితుడు
- స్వల్ప వివాదమే హత్యకు కారణం
- డీఎస్పీ జయసూర్య

పెనమలూరు: యనమలకుదురులో జరిగిన హత్య కేసులో 14 మంది నిందితులను శనివారం అరెస్ట్ చేశామని గన్నవరం సర్కిల్ డీఎస్పీ ఆర్.జి.జయసూర్య తెలిపారు. పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. ఈ నెల 16వ తేదీ రాత్రి 7 గంటల సమయంలో యనమలకుదురు గ్రామానికి చెందిన షేక్.రఫీ(33) హ్యాపీబార్ సమీపంలో మోడ్రన్ చికెన్ షాపు వద్ద మిత్రులను కలవటానికి వచ్చాడు. యనమలకుదురుకు చెందిన యల్లారెడ్డి, లంకపల్లి అనిల్, డాన్‌బాషా అదే ప్రాంతానికి చెందిన నడకుదుటి నాగరాజుతో మద్యం ఇప్పించమని గొడవకు దిగారు. ఆ సమయంలో రఫీ చికెన్ షాపు వద్ద నుంచి మసీదుకు బయలుదేరి వెళ్తుండగా నాగరాజు రఫీని చూసి అన్నా వీరు ఎవరో తనకు తెలియదని, మద్యం ఇప్పించమని బెదిరిస్తున్నారని రఫీకి తెలిపాడు. దీంతో రఫీ గొడవపడుతున్న వారిని గొడవ ఎందుకు.. అక్కడి నుంచి వెళ్లిపోమన్నాడు. దీంతో ఆ ముగ్గురు రఫీని బెదిరించి వెళ్లిపోయారు. అనంతరం వారు గ్రామంలో చిన్న వంతెన వద్ద స్నేహితులతో సమావేశమై రఫీని హత్య చేయాలని పథకం


కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ జయసూర్య, సీఐ కిషోర్‌బాబు, ముసుగుల్లో ఉన్న నిందితులు

పన్నారు. అయితే రఫీ మసీదులో ప్రార్థనలు ముగించుకుని అదే రోజు రాత్రి 11 గంటల సమయంలో మరలా చికెన్ షాపు వద్దకు వచ్చాడు. రఫీ అతని మిత్రులైన ఇమ్రాన్, షాబు, సోహెల్, ఆలిషాల వద్దకు వచ్చి మాట్లాడుతున్న క్రమంలో యల్లారెడ్డి, అనిల్, డాన్‌బాషాతో పాటు మరో 12 మంది బైక్‌లు, ఆటోల్లో వచ్చి రఫీపై విచక్షణా రహితంగా దాడి చేశారు. రఫీతో ఉన్న మిత్రులను బెదిరించి రఫీని కదలకుండా పట్టుకుని యల్లారెడ్డి కత్తితో రఫీని పొడిచాడు. గాయపడిన రఫీ మృతి చెందాడు. 15 మంది అక్కడ నుంచి పారిపోయారు.

రెండు రోజుల్లోనే నిందితుల అరెస్ట్

రఫీని దారుణంగా హత్య చేసిన నిందితులను రెండు రోజుల్లోనే అరెస్ట్ చేశామని డీఎస్పీ జయసూర్య తెలిపారు. ఎస్పీ పి.జాషువా ఆదేశాలతో పోలీసుల బృందాలు రంగంలోకి దిగి 15 మంది నిందితుల్లో 14 మందిని అరెస్టు చేశామన్నారు. పటమటకు చెందిన శ్రీకాంత్ పరారీలో ఉన్నాడని, అతనిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు. ఈ హత్య గ్యాంగ్‌వార్ కాదన్నారు. నిందితుల్లో ఎవ్వరూ గంజాయి కేసుల్లో లేరన్నారు. కేవలం మద్యం కోసం జరిగిన గొడవ కారణంగానే హత్య జరిగిందన్నారు. వీరిపై రౌడీషీట్లు తెరుస్తామని చెప్పారు. ఎస్పీ స్థాయి అధికారితో రాత్రి పెట్రోలింగ్ ఏర్పాటు చేశామన్నారు. అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సమావేశంలో సీఐ కిషోర్ బాబు, ఎస్‌ఐ అర్జున్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులు వీరే..

హత్య కేసులో నిందితుల వివరాలను డీఎస్పీ వెల్లడించారు. యనమలకుదురుకు చెందిన టంటం యల్లారెడ్డి, లంకపల్లి అనిల్, డాన్ బాషా, చింతా సాంబశివరావు, వల్లూరి నవీన్ బాబు, లంకపల్లి సునీల్, ఎస్.రేణుకారావు, గాడి అశోక్‌కుమార్, చింత ఈశ్వర్‌కుమార్, కె.భవానీ శంకర్, పటమటకు చెందిన బంగారు లక్ష్మిసాయిప్రసాద్, మాలోతు రాజేష్, పెద్దింటి వెంకటేష్, పి.వెంకటేష్‌లను అరెస్ట్ చేశామన్నారు.

గద్దర్ గళం, స్వరం ప్రజల కోసమే పనిచేశాయి

విజయవాడకల్చరల్: గద్దర్ స్వరం, గళం ప్రజల కోసమే పని చేశాయని గాయకుడు రంగం రాజేష్ అన్నారు. కామ్రేడ్ జీఆర్‌కే పోలవరపు సాంస్కృతిక సమితి, జన చైతన్యవేదిక, కృష్ణా డెల్టా పరిరక్షణ సమితి, సమతా సేవా సమితి, దళిత మహాసభ, ఎంఎం చారిటబుల్ ట్రస్ట్, రంగం ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు గద్దర్ సంస్మరణ సభ, పాటల నీరాజనం కార్యక్రమాన్ని గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం నిర్వహించారు. గాయకుడు రాజేష్ మాట్లాడుతూ.. గద్దర్ తన పాటల ద్వారా ఎందరో యువతను చైతన్యవంతులు చేశారని తెలిపారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన రచించిన, పాడిన గీతాలతో నివాళులర్పించారు. గాయకుడు గద్దర్ వేషధారణను అనుకరించగా శరత్, డప్పు శీను, రమణ, రంగం రాజేష్, లెనినా, జయరావు, సూదన్, దామోదర గణపతిరావు, విజయరావు తదితరులు గద్దర్ రచించి గానం చేసిన పాటలను గానం చేశారు. వివిధ సంఘాల ప్రతినిధులు కొలనుకొండ శివాజీ, కొప్పుల ఆనంద్, గోళ్ల నారాయణరావు, రవి, కొండలరావు పాల్గొన్నారు


గానం చేస్తున్న గాయకులు

క్లుప్తంగా

700 మందికి శ్రీవారి అన్నప్రసాదం



విజయవాడ కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యాన పున్నమ్మతోటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో శనివారం 700 మంది శ్రీవారి అన్నప్రసాదం స్వీకరించారు. దాత శ్రీకాకుళపు శ్రీనివాసరావు, వీరరాఘవమ్మ సహకారంతో స్వామి వారికి మహానివేదన సమర్పించి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. శ్రీ వేంకటేశ్వర స్వామికి శనివారంతో కూడిన శ్రావణమాసం కావడంతో శ్రీ వారికి ప్రత్యేక పూజలు సహస్రనామార్చాన చేశారు.

లబ్బీపేట శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో..

కంచికామకోటి పీఠపాలితక శారదా చంద్రమౌళీశ్వర స్వామి, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృత స్నానం, నవగ్రహ అర్చన, నమక, చమక సహిత పూజలు నిర్వహించారు.

రౌడీషీటర్లలో మార్పు రాకపోతే చర్యలు



పటమట(విజయవాడతూర్పు): రౌడీషీటర్లు ప్రవర్తన మార్చుకోపోతే పీడీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని సెంట్రల్ ఏసీపీ భాస్కరరావు, పటమట సీఐ కాశీవిశ్వనాథ్ పలువురు నేరస్తులను హెచ్చరించారు. శనివారం వీరిద్దరూ పటమట పీఎస్‌లో స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు, పెనమలూరు పరిధిలోని, సనత్‌నగర్ రౌడీషీటర్ కేటీఎం పండు ఇంటి వద్ద పండు కుటుంబ సభ్యులను కలిసి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసీపీ భాస్కరరావు మాట్లాడుతూ నగరంలో అసాంఘిక పనులకు పాల్పడితే నగర బహిష్కరణ తప్పదని హెచ్చరించారు.

మత్తుతో అనర్థాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రోగ్రాం మేనేజర్ శేఖర్‌బాబు

కృష్ణలంక(విజయవాడ తూర్పు): మత్తు పదార్థాలు సేవిస్తే కలిగే అనర్థాలపై అవగాహన ఉండాలని నవజీవన్ బాలభవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు విద్యార్థులకు సూచించారు. కృష్ణలంకలోని పొట్టి శ్రీరాములు జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యాన శనివారం మత్తు పదార్థాల దుర్వినియోగంపై స్క్రీన్ ప్రాజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. శేఖర్‌బాబు మాట్లాడుతూ జీవితంలో రన్ ఔట్ కావద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థి దశలో ధూమపానం, మద్యం, హెరాయిన్, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కుంగిపోతారన్నారు. విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని సన్మార్గంలో నడిపించాలన్నారు. మత్తుకు బానిసలైన వారిని డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకురావచ్చన్నారు.

వ్యసనానికి బానిసలైన విద్యార్థులు, యువతకు విముక్తి కలిగించేందుకు డాన్‌బాస్కో నవ జీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో పెజ్జోనిపేటలో ఏర్పాటు చేసిన నీతోడు మానసిక వికాస కేంద్రాన్ని ఉచితంగా సంప్రదించవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు 94904 92020 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హెచ్.శ్రీనివాసరావు, నవజీవన్ బాలభవన్ జోనల్ కో ఆర్డినేటర్స్ షేక్ నజ్మా, ఎస్.జాకబ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత నేత్ర వైద్యశిబిరం

భవానీపురం(విజయవాడపశ్చిమ): స్థానిక మహాత్మాగాంధీ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు విజయవాడ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ మెంబర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు పరుచూరి నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కాంప్లెక్స్‌లోని సొసైటీ కార్యాలయంలో డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పటల్ నిర్వాహకులు ఉచిత నేత్ర పరీక్షలు, రెటీనాకు సంబంధించిన పరీక్షలతో పాటు కేటరాక్ట్ పరీక్షలు చేస్తారని వివరించారు.





వేగంగా మల్లేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులు

ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థాన అభివృద్ధి పనులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేసిన రూ. 70 కోట్ల నిధుల నుంచి స్వామి వారి ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటికే ఆలయ శ్లాబ్ పనులు పూర్తి చేసుకోగా, ఆలయ శిఖర నిర్మాణ పనులు తుది దశ చేరుకుంటున్నాయి. ఆలయ అభివృద్ధి పనులను చైర్మన్ రాంబాబు, ఈవో భ్రమరాంబ ప్రతి వారం పరిశీలిస్తున్నారు. ఆలయం చుట్టూ ఏర్పాటు చేసే రాతి విగ్రహాలను తిరుపతి సమీపంలో సిద్ధం చేస్తున్నారు. నిర్మాణ పనులతో పాటు ఆలయం చుట్టూ రాతి ప్రాకారం నిర్మించేందుకు పనులు జరుగుతున్నాయి. ఈ ఏడాది చివరికి పనులు పూర్తయ్యే అవకాశాలున్నాయని ఆలయ అధికారులు పేర్కొంటున్నారు.

–ఇంద్రకీలాద్రి, విజయవాడ పశ్చిమ

రోడ్డు భద్రతతో ప్రమాదాలకు చెక్



మాట్లాడుతున్న మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు

పన్‌టౌన్(విజయవాడపశ్చిమ): విద్యార్థులు రోడ్డు భద్రతపై చైతన్యవంతులైతే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చని ఎన్టీఆర్ జిల్లా మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు చెప్పారు. కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యాన శనివారం కళాశాల ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహనలేమితో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఏడాదికి రోడ్డు ప్రమాదాల కారణంగా దేశంలో 1.50ల లక్షల మంది మృత్యువాత పడుతున్నారన్నారు. రోజుకు సుమారు నాలుగు వందల మంది ప్రమాదాలతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత అధికంగా ప్రమాదాల బారిన పడుతున్నారని వివరించారు. 18 సంవత్సరాలు దాటిన యువత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు. దీనికోసం తేలికగా ఆన్‌లైన్ ద్వారా ఎల్ఎల్ఆర్‌ను పొందవచ్చని వివరించారు. యువత అధికంగా ప్రభావితమవుతుండటంతో వారికి అవగాహన కలిగించడానికి సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. ఆర్టీఏ విభాగ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎంత సేపటిలో ఆసుపత్రికి తరలించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హెల్మెట్‌ను ధరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీఏ ఎస్ఐ ఎస్కే త్రిమూర్తులు, హోండా కంపెనీ సెఫ్టీ ట్రైనర్ దుర్గాప్రసాద్, జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి.భాగ్యకుమార్, హ్యూమన్ రైట్స్ సంస్థ విజయవాడ అధ్యక్షుడు అక్బర్‌పాషా, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

కొండ ప్రాంతంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

భవానీపురం(విజయవాడపశ్చిమ): విద్యాధరపురం 44వ డివిజన్ పరిధిలోని కొండ ప్రాంతంలో అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి శనివారం కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. రత్నకుమారి మాట్లాడుతూ డివిజన్‌లోని నాలుగు స్తంభాల సెంటర్ నాగేంద్రస్వామి గుడి ఎగువన కొండ ప్రాంతంలో రూ.7లక్షల వ్యయ అంచనాతో మెట్లు, డ్రెయిన్లు, రిటైనింగ్‌వాల్ నిర్మాణాలను చేపట్టినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో సరైన మెట్లు లేక కొండ ప్రాంతవాసులు నానా ఇబ్బందులు పడినా పట్టించుకునే నాథుడే లేడన్నారు. ఎమ్మెల్యేతో కలిసి ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు స్థానికులు వారి అవస్థలను తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. వెంటనే స్పందించిన ఆయన అంచనాలు వేయించి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఆ మొత్తంతో నిర్మాణ పనులను ప్రారంభించామని చెప్పారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ డివిజన్ ప్రజల అవసరాలను ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వీరంకి సత్యనారాయణ, టి.రమణ, వల్లపు పాపారావు, గుంజా ఏడుకొండలరావు, కాంట్రాక్టర్ నరెడ్ల రామారావు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారణతో పర్యావరణ పరిరక్షణ



గోసాలలో కళాజాత నిర్వహిస్తున్న కళాకారులు

పెనమలూరు: పరిసరాల పరిశుభ్రతకు ప్లాస్టిక్ వస్తువులు నివారించాలని కళాకారుడు ఎ.శేఖర్ బాబు బృందం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం గోసాల, గంగూరు గ్రామ పంచాయతీలో సింగిల్‌యూజ్ ప్లాసిక్ నివారణ, నగదు రహిత చెల్లింపులపై కళాకారులు కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు జాతాలో వివరాలు తెలుపుతూ ప్లాస్టిక్ వాడకం వలన మనిషి ఉనికిని మనిషే ప్రమాదకర స్థాయికి తీసుకువెళ్తున్నాడన్నారు. స్వచ్ఛ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపును గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో ప్రవేశపెట్టిన నగదురహిత చెల్లింపులపై ప్రజలు అవగాహన పొందాలని కోరారు. నగదు రహిత చెల్లింపులతోనే అవినీతిని నిర్మూలించగలుగుతామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగెపు శ్రీనివాసరావు, ఈవో ప్రసాద్, కళాకారులు ఎం.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేకాడుతున్న 10 మంది అరెస్ట్

పెనమలూరు: కానూరు వందడుగుల రోడ్డులో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. పెనమలూరు ఎస్ఐ అర్జున్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం కానూరు వందడుగుల రోడ్డులో అలంకార్ బార్ వెనుక ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో మెరుపు దాడి చేశామన్నారు. ఈ దాడిలో 10 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి రూ.48 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. మూడు కార్లు, ఇక బైక్, 11 సెల్‌ఫోన్లు సీజ్ చేశారు. నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. బార్‌లో క్యాషియర్‌గా ఉన్న రమేష్‌రెడ్డి అనే వ్యక్తి పేకాట నిర్వహిస్తున్నాడని ఎస్ఐ అర్జున్‌రాజు తెలిపారు .

రూ. లక్ష విలువైన గ్రంథాలు అందజేత



కళాపీఠం ప్రతినిధికి గ్రంథాలు అందజేస్తున్న కనకవల్లి

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లూరి శనివారం తన కార్యాలయంలో పిల్లలమర్రి పినవీరభద్ర కళాపీఠానికి చెందిన గ్రంథాలయాలకు రూ. లక్ష విలువైన గ్రంథాలను అందజేశారు. వాటిని కళాపీఠానికి చెందిన తెలంగాణ ప్రతినిధి శీల అవిలేనుకు కొల్లూరి సతీమణి కనకవల్లి వితరణగా ఇచ్చారు. కనకల్లి మాట్లాడుతూ విలువైన గ్రంథాలు అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో గ్రంథాలయానికి ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. శీల అవిలేను మాట్లాడుతూ మంచి పుస్తకాలను అందించటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు కందికొండ రవికిరణ్, ప్రధాన కార్యదర్శి బి.ఆంజనేయరాజు, ప్రచార కార్యదర్శి డాక్టర్ బి.వసంత్‌కుమార్, జాయింట్ సెక్రటరీ కె.రాము, వైస్ ప్రెసిడెంట్ గుర్రం ఏడుకొండలు, సుబ్బయ్య తతదితరులు పాల్గొన్నారు.

ఫొటో జర్నలిస్టులకు సత్కారం



ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఫొటో జర్నలిస్టులను కలెక్టర్ ఢిల్లీరావు సత్కరించారు. ఆయన ఫొటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ ఫొటో జర్నలిస్టులు విజయభాస్కర్, ఆనంద్, రూబెన్‌బెసాలియన్, నారాయణరావురావు, గిరిప్రసాద్, మస్తాన్ పలు పత్రికల ఫొటో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

–గాంధీనగర్(విజయవాడసెంట్రల్)

బతుకు పోరాటం తల్లి మమకారం



ఆమెది బతుకు పోరాటం.. కన్నబిడ్డను బాగా చూసుకోవాలనే ఆరాటం మరోవైపు. తెల్లారి లేస్తే బతుకు పోరు చేస్తూనే.. అమ్మ ప్రేమకు నిదర్శనంగా నిలుస్తున్నట్లు ఉంది కదూ ఈ చిత్రం. పెనమలూరు ప్రాంతంలో ఓ తల్లి తలపై బూజు కర్రలు, ఒడిలో చిన్నారితో జీవన పోరాటం చేస్తున్న దృశ్యాన్ని సాక్షి క్లిక్‌మనిపించింది.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

ఆర్‌యూబీ, ఆర్‌ఓబీలు నిర్మించాలి

డీఆర్‌ఎంతో ఎమ్మెల్యే విష్ణు



డీఆర్‌ఎం నరేంద్ర ఏ పాటిల్‌తో రైల్వే ప్రాజెక్టులపై భేటీ అయిన ఎమ్మెల్యే విష్ణు

సత్యనారాయణపురం(విజయవాడపశ్చిమ): పెరుగుతున్న జనాభా దృష్ట్యా ఆర్‌యూబీ, ఆర్‌ఓబీలు ఆవశ్యకత ఉందని ఎమ్మెల్యే విష్ణు తెలిపారు. రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు.. వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలసి శనివారం డీఆర్‌ఎం నరేంద్ర ఏ పాటిల్‌తో ఆయన కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని పలు రైల్వే అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు. కొన్ని పనులకు రైల్వే బోర్డు ఇప్పటికే ఆమోదం తెలిపిందని.. మరికొన్ని పెండింగ్‌లో ఉన్నట్లు ఎమ్మెల్యే విష్ణు తెలిపారు. నగరంలో ఆర్‌యూబీలు, ఆర్‌ఓబీపై చర్చించారు. గుణదలలో రెండు, మధురానగర్ పప్పులమిల్లు వద్ద, రాజరాజేశ్వరిపేట, వాంబే కాలనీల్లో గతి శక్తి ప్రాజెక్టు కింద రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ఆర్‌ఓబీ) నిర్మాణాలను చేపట్టాలన్నారు. రామకృష్ణాపురం-దేవీనగర్ రైల్వే అండర్ పాస్ వద్ద జరుగుతున్న రహదారి నిర్మాణం, యూజీడీ, వాటర్ లైన్ పనులు నిలిచిపోవడతో రైల్వే అనుమతులు వెంటనే ఇవ్వవలసిందిగా కోరారు. జీవీఆర్‌నగర్‌లో కొత్తగా వేసిన యూజీడీ లైన్లను అజిత్‌సింగ్‌నగర్లోని ఎస్‌టీపీ(సూయజ్ ట్రీట్మెంట్ ప్లాంట్)కి అనుసంధానించడానికి వీలుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే అనుమతులను క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. బసవతారకనగర్, రామకృష్ణాపురం రైల్వే ట్రాక్ వెంట డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి రైల్వేశాఖ అనుమతులు మంజూరు చేయవలసిందిగా కోరారు. వీటిపై డీఆర్‌ఎం సానుకూలంగా స్పందించినట్లు మల్లాది విష్ణు తెలిపారు. సమీక్షలో నగరపాలకసంస్థ చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకరరావు, ఎస్ఈ (ఇంజినీరింగ్) నరసింహమూర్తి, సిటీ ప్లానర్ ప్రసాద్, ఈఈ-2 వి.శ్రీనివాస్, ఈఈ-1 నారాయణ మూర్తి, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

బ్యానర్లపై టీడీపీ రాద్ధాంతం

– మేయర్ రాయన భాగ్యలక్ష్మి



పటమట(విజయవాడతూర్పు): నగరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌కు ఢిల్లీనుంచి సర్వే బృందాలు ప్రత్యక్ష సర్వే చేస్తున్నందున బ్యానర్లను తొలగిస్తున్నామని, దీన్ని టీడీపీ రాద్ధాంతం చేయడం తగదని వీఎంసీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నగరంలో ఈ నెల 15 నుంచి కేంద్ర బృందాలు సర్వే చేస్తున్నాయని, ప్రత్యక్ష సర్వే ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుండటంతో రహదారుల్లో ప్లాస్టిక్‌తో రూపొందించిన బ్యానర్లను తొలగిస్తున్నామని తెలిపారు. ఈ నెల 15న పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ జన్మదిన వేడుకలకు ఏర్పాటు చేసిన బ్యానర్లను కూడా తొలగించామని గుర్తు చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌పై నగరవాసులకు అవగాహనకు ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లపై కూడా బ్యానర్లు ఏర్పాటు చేయటం సిగ్గుచేటన్నారు. వీఎంసీ అధికారులు, కార్పొరేటర్లు, సిబ్బంది, కార్మికులు నిరంతరం ర్యాంకింగ్‌కు పని చేస్తున్నారన్నారు. వీరందరి కష్టాన్ని కాదని ర్యాకింగ్‌పై ప్రభావం చూపేలా ప్లాస్టిక్ బ్యానర్లు ఏర్పాటు చేయడం టీడీపీకి తగదని హితవు పలికారు. కొన్ని ప్రాంతాల్లో బ్యానర్లు తొలగిస్తున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బందిపై కూడా టీడీపీ నాయకులు దాడులకు తెగబడుతున్నారని అలాంటి వారిపై పోలీస్ ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరం ఇప్పటికే గార్బేజ్‌ఫ్రీ సిటీలో 5స్టార్, క్లైమెట్ స్మార్ సిటీలో 7స్టార్ రేటింగ్ పొందుతుందని మెరుగైన ర్యాంకింగ్‌కు తాము నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. కాల్వలు, రహదారుల శుభ్రతకు వీఎంసీ అత్యధిక ప్రాధాన్యమిస్తోందని, ఇప్పటి వరకు నగరంలోని మూడు ప్రధాన కాల్వల్లో బోట్లద్వారా 5 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించామని తెలిపారు. ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో నగరానికి ర్యాంకు రాకపోతే ఆ బాధ్యత టీడీపీదేనన్నారు.

గాంధీ విగ్రహం ఉంది

గతంలో వీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద ఉండే మహాత్మాగాంధీ విగ్రహం కనకదుర్గ ఫ్లై ఓవర్ సమయంలో 2016లో తొలగించారని, దీన్ని వీఎంసీ భద్రం చేసిందన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు దీన్ని వీఎంసీ అమ్ముకుందని దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విగ్రహం రాజీవ్‌గాంధీ పార్కులో భద్రతంగా ఉందని, విగ్రహం తొలగింపు సమయంలో కాస్త దెబ్బతిన్నదని దీన్ని మరమ్మతులు చేసి అక్టోబర్ 2వ తేదీన ఫ్లై ఓవర్ దిగువన ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

గ్రంథాలయాల అభివృద్ధికి పాతూరి కృషి



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న సంఘ సభ్యులు

పటమట(విజయవాడతూర్పు): గ్రంథాలయాల అభివృద్ధే తన ఊపిరిగా జీవించి ఏపీలో గ్రంథాలయోద్యమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లిన ఘన పాతూరి నాగభూషణంకు దక్కుతుందని న్యూఢిల్లీకి చెందిన సెంటర్‌ఫర్ మీడియా స్టడీస్ నిర్వాహకులు డాక్టర్ నాగులపల్లి భాస్కరరావు అన్నారు. శనివారం పాతూరి ఫౌండేషన్ ఆధ్వర్యాన నగరంలోని సర్వోత్తమ భవనంలో పాతూరి పురస్కార ప్రదానోత్సవం జరిగింది. ఆయన మాట్లాడుతూ వివాదరహితుడిగా ఈ రంగాన్ని నడిపారన్నారు. ఏపీ గ్రంథాలయ సంఘం అధ్యక్షుడు కేసీ కల్కురా మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి బాటలు వేసిన పాతూరి సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాతూరి పురస్కారం విశ్రాంత ఆచార్యులు, ప్రకృతి ఆరోగ్య శాస్త్ర గ్రంథాలయ స్థాపకులు డాక్టర్ గజ్జల రామేశ్వరానికి అందించారు. అనంతరం పలు పోటీల్లో గెలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందించారు. కార్యక్రమంలో రచయిత్రి చంద్రలత, గ్రంథాలయ సంఘం కార్యదర్శి రావి శారద, సర్వోత్తమ గ్రంథాలయ అధ్యక్షులు డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య, వెలిదండ్ల హనుమంతరామయ్య, గ్రంథాలయం అధ్యక్షులు డొకిపర్తి శంకరరావు, రామ్మోహన గ్రంథాలయ కార్యదర్శి వి. కేశవరావు, కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు, సాహితీవేత్తలు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, వెన్నా వల్లభరావు, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ పార్కు పరిశీలన



సైక్లింగ్ ట్రాక్‌ను పరిశీలిస్తున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్

పటమట(విజయవాడతూర్పు): నగరానికి మరో ఆకర్షణీయమైన ఉద్యానవనం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పార్క్ అని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ అన్నారు. ఆయన నగర పర్యటనలో భాగంగా శనివారం ఈ పార్కును సందర్శించి మరింతగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ఆరోగ్యకర, ఆహ్లాదకర వాతావరణం కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. పార్క్ ఆవరణలో పచ్చదనం పూర్తిస్థాయిలో పెంపొందించామని, నగర ప్రజలకు విశ్రాంతి, వ్యాయామానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికి పార్కును రూపొందించామని తెలిపారు. వచ్చే వారంలోగా పార్కును ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. సందర్భంగా ఆయన పార్క్ ఆవరణలో కొత్తగా నిర్మించిన సైకిల్ ట్రాక్‌పై ట్రయల్‌రన్‌ను పరిశీలించారు. పర్యటనలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, సూపరింటెండింగ్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్) కె. రామమోహనరావు, ఏడీహెచ్ శ్రీనివాస్, ఎస్ఎఫ్‌వో వెంకటేశ్వరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు



అవార్డుకు ఎంపికైన విశాల్ తీసిన చిత్రం



పవన్ అవార్డు సాధించిన చిత్రం



చక్రపాణి అవార్డు సాధించిన చిత్రం

సాక్షి ఫొటోగ్రాఫర్లకు అవార్డులు

అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకుని ఏపీ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్(ఏపీపీజేఏ) ఆధ్వర్యాన నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేశారు. ఫొటో కాంపిటేషన్‌లో విజేతలకు శనివారం బహుమతులు, అవార్డులు అందజేశారు. సాక్షి ఫొటోగ్రాఫర్లు మనువిశాల్, చక్రపాణి, లక్ష్మీ పవన్ అవార్డులు అందుకున్నారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

సాక్షి
ఫ్యామిలీ
IV
విజయవాడ
ఆదివారం ॥ 20-8-2023




దేశాలు వేరైనా డ్యాన్స్ నీదేనయా!

● టాంజానియాలో కంటెంట్ క్రియేటర్ కలీపాల్ తన సోదరి నీల్‌పాల్‌తో కలిసి చేసిన డాన్స్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. రణ్‌వీర్ సింగ్, ఆలియా భట్ 'రాఖీ ఔర్ రాణీకి ప్రేమ్ కహాని' సినిమాలోని 'ఝుమ్కా' పాటకు కలీపాల్, నీమ్‌పాల్‌లు స్టెప్పులు వేశారు. తమ సంప్రదాయ దుస్తులు ధరించి చేసిన ఈ డ్యాన్స్ వీడియో 1.4 మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

● ఏ దేశమేగినా గానం నుంచి నృత్యం వరకు ఏదో ఒక రూపంలో దేశం మనతో ఉంటుంది. తాజాగా ఐకానిక్ వాషింగ్టన్ మాన్యుమెంట్ (యూఎస్) బ్యాక్‌గ్రౌండ్‌గా స్వాతి జయశంకర్ భరతనాట్యం చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో లక్షలాది వ్యూస్‌ను సొంతం చేసుకుంది. 'బ్యూటిఫుల్ బ్యాక్‌గ్రౌండ్ బ్యూటిఫుల్ డ్యాన్స్' అంటూ కామెంట్ సెక్షన్ ప్రశంసలతో నిండిపోయింది.

వైరల్

మణికేరళం

ఎక్కడి కేరళ? ఎక్కడి మణిపుర్? అయితే మానవత్వానికి భౌగోళిక సరిహద్దులతో పని లేదు అని నిరూపించే విషయం ఇది. కేరళ కోచిలోని ఆర్‌సీపీ రెస్టారెంట్‌లో మణిపుర్‌కు చెందిన సుస్మిత పనిచేస్తుంది. సర్వీస్ స్టాఫ్‌లో ఒకరైన సుస్మిత ఎప్పుడూ చురుగ్గా ఉంటుంది. మూడుసార్లు 'బెస్ట్ ఎంప్లాయీ'గా అవార్డ్ కూడా అందుకుంది. అలాంటిది... ఓ రోజున సుస్మిత డల్‌గా ఉండడం చూసి 'ఏమైంది?' అని అడిగాడు జనరల్ మేనేజర్.

తన రాష్ట్రం మణిపుర్‌లో జరుగుతున్న అల్లర్లు, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తల్లి, సోదరి గురించి ప్రస్తావిస్తూ 'వారికేమైనా అవుతుందేమో' అంటూ భయపడింది.

విషయం తెలిసిన చెఫ్ పిళ్లై, అతని టీమ్ మణిపుర్ నుంచి ఆమె తల్లి, సోదరిలను రప్పించి కోచిలో బస ఏర్పాటు చేశారు. సుస్మిత తల్లి ఇబెంచదేవి, సోదరి సర్ఫ్రిదేవిలకు 'ఆర్‌సీపీ కోచి కిచెన్'లో ఉపాధి కల్పించారు. ఈ స్టోరీ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయింది.



సార్... దిస్ అబ్బాయి బీట్ మీ... బట్ ఐయామ్ నాట్ తిరిగి బీట్!

అస్సాంలోని పచిమ్ నగామ్ గ్రామంలోని 'న్యూ లైఫ్ హైస్కూల్'లో పిల్లలు ఇంగ్లిష్‌లో మాత్రమే మాట్లాడాలనే నిబంధన ఉంది. ఒక రోజు ఇద్దరు పిల్లలు గొడవ పడ్డారు. క్లాస్ టీచర్ వారిని పిలిపించి 'టెల్ మీ, వాట్ హ్యాపెన్డ్?' అని అడిగారు. 'ఇతడు నా మెడ పట్టుకున్నాడు' అని ఒకరు చెప్పాలనుకున్నారు. 'ఇతడు నా తలపై పంచ్ ఇచ్చాడు' అని మరొకరు చెప్పాలనుకున్నారు. అట్టి విషయాన్ని పూర్తిగా ఇంగ్లిష్ లాంగ్వేజ్‌లో చెప్పలేక సైన్ లాంగ్వేజ్‌ను కూడా అప్పు తెచ్చుకొని కాస్తో కూస్తో ఇంగ్లిష్‌లో ఆ పిల్లలు చెబుతున్న మాటలు నెటిజనులను నవ్వుల్లో ముంచెత్తాయి.



వేడి వేడి ఉల్లి పుష్పము

పకోడీలు, బజ్జీలు తెలుసు.
కాని ఉల్లిపాయను తామరపువ్వులా ఒలిచి శనగపిండిలో కలిపి నూనెలో వేయించి ఉల్లి పుష్పంగా తయారు చేసి సర్వ్ చేస్తే 11 లక్షల వ్యూస్ లొట్టలేశాయి.
వడోదర స్ట్రీట్‌ఫుడ్‌లో తాజా హల్‌చల్ ఇది.



స్ట్రీట్‌ఫుడ్ ఎంత నోరూరించేదిగా ఉన్నా శుభ్రత పాటించరనే కంప్లయింట్‌తో కొందరు తినరు. కాని వడోదరలోని ఈ తాజా చిరుతిండి హల్‌చల్ చేయడమే కాక అందరి మన్ననా పొందింది. 'చేస్తే ఇంత శుభ్రంగా చేయాలి' అనే మెచ్చుకోలు అందుకుంది. వడోదర (గుజరాత్)లోని ఇద్దరు వ్యక్తులు ప్రత్యేకమైన స్టాల్ పెట్టి ఈ 'ఉల్లి పుష్పం' (ఉల్లి బజ్జీ) అమ్ముతున్నారు. ఇందుకు పెద్దసైజు ఉల్లిగడ్డలను వాడుతున్నారు. వాటిని పువ్వులా కట్ చేసే మిషన్‌ను తయారు చేయించుకున్నారు. శుభ్రంగా వొలిచిన ఉల్లిపాయను ఈ మిషన్ కింద పెడితే పువ్వులా రెక్కలు వచ్చేలా కట్ చేస్తుంది. దానిని శనగపిండిలో ముంచి వేడి వేడి నూనెలో వేయిస్తే ఉల్లిపువ్వు ఆకారంలో బజ్జీలు తయారవుతున్నాయి. ఇవి చూడటానికి ఆకర్షణీయంగా ఉండటంతో జనం ఎగబడుతున్నారు. అంతే కాదు చేస్తున్న పద్ధతి శుభ్రంగా ఉండటంతో సంకోచం లేకుండా తింటున్నారు. ఒక వ్లోగర్ ఈ ఉల్లిపువ్వు బజ్జీ తయారీని వీడియో తీసి ఇన్‌స్టాలో పెడితే క్షణాల్లో 11 లక్షల వ్యూస్ వచ్చాయి. 'కొత్త కొత్త ఆలోచనలే వ్యాపారాన్ని నిలబెడతాయి' అంటున్నారు. అందరి దగ్గరా ఉల్లిపాయలు ఉంటాయి. అందరూ బజ్జీలు వేస్తారు. కాని 'ఉల్లిపువ్వు బజ్జీ' అనే ఐడియా వీరికే వచ్చింది. ఆ 'ఎక్స్' ఫ్యాక్టర్ ఉన్నవాళ్లనే విజయం వరిస్తుంది. కొత్తగా ఆలోచించండి... పెద్ద విజయం సాధించండి... అని ఈ ఉల్లిపువ్వు కరకరలాడుతూ సందేశం ఇస్తోంది. ●

కనబడని చెయ్యేదో ఆడిస్తున్న ఆటబొమ్మలం... తోలుబొమ్మలం

'రంగ రంగ రంగస్థలానా... కనబడని చెయ్యేదో ఆడిస్తున్న ఆటబొమ్మలం అంటా...తోలు బొమ్మలం అంటా' అంటూ 'రంగస్థలం'లో తాత్వికంగా పాడతాడు రామ్‌చరణ్. ఈ పాట సంగతి ఎలా ఉన్నా 'బొమ్మలు మన కుటుంబ సభ్యులు' అంటున్నాడు ఆలిఫ్. కోల్‌కతాకు చెందిన వ్లోగర్ ఆలిఫ్ బొమ్మలు తయారుచేసే కార్మికుల వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు.

లిక్విడ్ ప్లాస్టిక్‌ను వివిధ రకాల బొమ్మల మూసలలో పోయడం నుంచి బొమ్మల తలలకు ప్లాస్టిక్ వెంట్రుకలు అతికించడం వరకు రకరకాల దశలు ఈ వీడియోలో కనిపిస్తాయి.



'లైఫ్ ఇన్ ప్లాస్టిక్ నాట్ ఫంటాస్టిక్' అంటూ ఒక యూజర్ స్పందించాడు.

'అందమైన బొమ్మల వెనుక ఇంత కష్టం ఉంటుందా!' అని చెప్పేలా ఉన్న ఈ వీడియో వైరల్ అయింది.

జయహే!



గ్రామీ అవార్డ్ విజేత రికీ కేజ్ లండన్‌లోని ప్రసిద్ధ అబేరోడ్ స్టూడియోస్‌లో మన జాతీయ గీతానికి సంబంధించి 100 మందితో లార్జెస్ట్ ఆర్కెస్ట్రాను నిర్వహించి రికార్డ్ సృష్టించాడు. ఈ వీడియోకు నెటిజనులు ఫిదా అవుతున్నారు. 'చారిత్రాత్మకమైన 100 పీస్ బ్రిటిష్ ఆర్కెస్ట్రాను నిర్వహించినందుకు మ్యూజిక్ కంపోజర్‌గా గర్విస్తున్నాను. స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఈ వీడియోను ఎంతోమందికి షేర్ చేశాను. యూజ్ ఇట్, షేర్ ఇట్, వాచ్ ఇట్... బట్ విత్ రెస్పెక్ట్' అంటూ ట్విట్టర్‌లో రాశాడు రికీ కేజ్. 'వండర్‌ఫుల్' అంటూ ఈ వీడియోను రీషేర్ చేశారు ప్రధాని మోదీ.



75 కాదు 25!

సాధారణంగా 75 సంవత్సరాల వయసులో కొద్దిదూరం నడిచినా ఆయాసపడుతుంటారు. అస్సాంలోని దిబ్రూఘర్‌కు చెందిన 75 సంవత్సరాల హీర బోరా అలా కాదు. ఆరోగ్యకరమైన జీవనశైలి విషయంలో యువతను చైతన్యవంతం చేయడానికి త్రివర్ణ పతాకం చేతబూని పదికిలోమీటర్లు పాదయాత్ర చేసింది. ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో వైరల్ అయింది. 'ఆమె వయసు 75 నుంచి 25కు వచ్చింది' అంటూ నెటిజనులు స్పందించారు.



హెల్త్

దేహంలోని రక్తనాళాలు కొన్ని చోట్ల బలహీనంగా ఉండవచ్చు. మెదడులో అలా జరిగినప్పుడు బలహీనమైన చోట రక్తనాళం ఉబ్బి... ఒక్కోసారి ఆ ఉబ్బిన రక్తనాళంలోని లోపలి పొర మీద ఒత్తిడి పెరిగిపోయి, అది మరింత పలచబారి అకస్మాత్తుగా చిట్లిపోవచ్చు. ఈ పరిణామం మెదడులో జరిగితే అక్కడ జరిగే రక్తస్రావంతో మరిన్ని దుష్పరిణామాలు చోటు చేసుకునే ప్రమాదం ఉంది. ఒక్కోసారి ప్రాణాంతకమూ కావచ్చు. ఇలా మెదడులోని రక్తనాళాల్లో బలహీనమైన చోట రక్తం పేరుకుని, అది బుడగలా మారడాన్ని 'అన్యురిజమ్స్' అంటారు. అప్పటివరకూ అంతా బాగున్నట్టే అనిపిస్తూ... అకస్మాత్తుగా ప్రమాదాన్ని తెచ్చిపెట్టే ఈ కండిషన్‌పై అవగాహన కోసం ఈ కథనం.

అన్యురిజమ్స్ నుంచి రక్షణ సాధ్యమే!


మెదడు చుట్టూరా ఆవరించుకుని ఉండే స్థలాన్ని సబర్కనాయిడ్ ప్రాంతంగా చెబుతారు. అన్యురిజమ్ కేసుల్లో దాదాపు 90 శాతం మందిలో ఆ ప్రాంతంలో రక్తస్రావం అవుతుంది కాబట్టి దాన్ని 'సబర్కనాయిడ్ హేమరేజ్' (ఎస్‌ఏహెచ్) అంటారు. రక్తనాళాలు చిట్లిన ప్రతి ఏడుగురిలోనూ నలుగురిలో ఏదో ఒకరకమైన వైకల్యం చోటు చేసుకునే అవకాశం ఉంది. రక్తస్రావం కాగానే పక్షవాతం (స్ట్రోక్), కోమాలోకి వెళ్లే అవకాశాలెక్కువ.

అన్యురిజమ్స్ ఉన్న చాలామందిలో మెదడులో రక్తనాళాలు బలహీనంగా ఉన్నప్పటికీ అదృష్టవశాత్తు వారి జీవితకాలంలో అవి చిట్లకపోవచ్చు. కొందరిలో ఉబ్బు చాలా చిన్నగా ఉండవచ్చు. కానీ మరికొందరిలో ఇది ఎక్కువగా ఉన్నప్పుడు వాటిని 'జెయింట్ అన్యురిజమ్స్' అంటారు. ఇలాంటివి అకస్మాత్తుగా చిట్లే అవకాశాలుంటాయి. దాంతో బాధితుల్లో అకస్మాత్తుగా పక్షవాతం కనిపించవచ్చు. హార్ట్ ఎటాక్స్‌లోలాగే 'సబర్కనాయిడ్ హ్యామరేజ్' అకస్మాత్తుగా సంభవిస్తుంది.

కారణాలు

● పొగాకు వాడకం, అనియంత్రితమైన రక్తపోటు, డయాబెటిస్ వంటివి ● రక్తానికి వచ్చే ఇన్ఫెక్షన్ కారణంగా కలిగే దుష్పరిణామాలు (కాంప్లికేషన్స్) ● చాలావరకు పుట్టుకతో వచ్చే (కంజెనిటల్), అలాగే జన్యుపరమైన కారణాలు. ఫ్యామిలీ హిస్టరీలో ఈ సమస్య ఉన్నప్పుడు ముప్పు ఎక్కువ ● క్రమబద్ధంగా / ఆరోగ్యకరంగా లేని జీవనశైలి ● ఏదైనా ప్రమాదం కారణంగా రక్తనాళాలు గాయపడటం. ● కొన్ని అరుదైన కేసుల్లో... ఫైబ్రోమస్క్యులార్ డిస్‌ప్లేసియా వంటి కండరాల జబ్బు, మూత్రపిండాల్లో నీటితిత్తుల్లా ఉండే పాలిసిస్టిక్ కిడ్నీ డిసీజ్... అన్యురిజమ్‌కు దారితీసే అంశాలు.

చిట్లినప్పుడు కనిపించే లక్షణాలు



● జీవితంలో ఎప్పుడూ రానంత అత్యంత బాధతో కూడిన తలనొప్పి
● స్పృహ కోల్పోవడం
● పక్షవాతం / ఫిట్స్ కూడా
● మాట్లాడలేకపోవడం, మూతి వంకరపోవడం

ముందే తెలిస్తే ముప్పు నివారణకు అవకాశం...

అన్యురిజమ్స్ ప్రాణాంతకమే అయినా ముందే తెలిస్తే బాధితుల్ని రక్షించుకునేందుకు అవకాశాలు పెరుగుతాయి. మెదడు సీటీ స్కాన్, మెదడు ఎమ్మారై పరీక్షల ద్వారా తలలోని రక్తనాళాలను పరిశీలించినప్పుడు ఈ సమస్య బయటపడే అవకాశం ఉంది. అందుకే ఫ్యామిలీ హిస్టరీలో ఈ ముప్పు ఉన్నవారు సీటీ, ఎమ్మారై పరీక్షలు చేయించడం ఒకరకంగా నివారణ చర్యలాంటిదే అనుకోవచ్చు. ఈ పరీక్షల్లో సెరిబ్రల్ అన్యురిజమ్స్ ఎక్కువగా ఉన్నట్లు తేలితే... గుండెకు చేసినట్టే మెదడుకూ యాంజియోగ్రామ్ చేస్తారు. 'సెరిబ్రల్ యాంజియో' అనే ఈ పరీక్షతో అన్యురిజమ్స్‌ను ముందుగానే నిర్ధారణ చేయడం ద్వారా ప్రాణాపాయ ప్రమాదాల్ని చాలావరకు నివారించవచ్చు.

గుండెకు రక్తాన్ని చేరవేసే రక్తనాళాల్లో పూడిక చేరడం వల్ల అడ్డంకులతో గుండెపోటు వస్తే... అప్పటికే అన్యురిజమ్స్‌కు గురైన రక్తనాళాలు చిట్లడం వల్ల సబర్కనాయిడ్ హ్యామరేజ్ వస్తుంది.

చికిత్సా ప్రత్యామ్నాయాలు


● శస్త్రచికిత్స కాకుండా మందులిస్తూ చేసే చికిత్స (నాన్ సర్జికల్ మెడికల్ థెరపీ) ● శస్త్రచికిత్స లేదా క్లిప్పింగ్ ● ఎండోవాస్క్యులార్ థెరపీ లేదా కాయిలింగ్ (అడ్జంక్టివ్ డివైస్ లేకుండా చేసే చికిత్స / వీలునుబట్టి డివైస్ వాడటం). వీటి గురించి వివరంగా...

మెడికల్ థెరపీ : రక్తనాళాలు చిట్లకముందు చేసే చికిత్స ఇది. రక్తపోటును అదుపులో ఉంచేందుకు మందులిస్తూ, కొని ఆహారాలు, వ్యాయామాలు సూచిస్తారు. అన్యురిజమ్స్ సైజు తెలుసుకోడానికి నిర్ణీత వ్యవధుల్లో తరచూ ఎమ్మారై / సీటీ స్కాన్/యాంజియోగ్రఫీ) చేయించడం అవసరం.

శస్త్రచికిత్స / క్లిప్పింగ్ : పుర్రె తెరవడం ద్వారా చేసే శస్త్రచికిత్స (క్రేనియాటమీ) ద్వారా ఉబ్బిన రక్తనాళాల్ని నేరుగా పరిశీలిస్తూ, పరిస్థితిని అంచనా వేస్తారు. అన్యురిజమ్‌లను గుర్తించి, శస్త్రచికిత్సతో వాటిని జాగ్రత్తగా వేరుచేస్తారు. ఉబ్బిన చోట క్లిప్పింగ్ జరిపాక మళ్లీ మునపటిలా రక్తప్రసరణ జరిగేలా జాగ్రత్త తీసుకుంటారు.

ఎండోవాస్క్యులార్ కాయిలింగ్ : తొడ ప్రాంతంలోని రక్తనాళం నుంచి ఒక పైప్ (క్యాథెటర్)ను ప్రవేశపెట్టి... అందులోంచి మరింత చిన్న పైప్‌లతో మెదడులోని అన్యురిజమ్స్‌కు చేరి, అక్కడ రక్తనాళాన్ని చుట్టలుచుట్టలుగా చుట్టుకుపోయేలా చేస్తారు. దాంతో ఉబ్బిన ప్రాంతానికి రక్తసరఫరా ఆగుతుంది. ఫలితంగా చిట్లడం నివారితమవుతుంది. ప్రస్తుతం ఉన్నవాటిల్లో దీన్ని మేలైన చికిత్సగా పరిగణిస్తున్నారు. ఇందులోనే బెలూన్ కాయిలింగ్ అనే ప్రక్రియలో అన్యురిజమ్ ఉన్న ప్రాంతానికి దగ్గర్లో బెలూన్ లాంటి దాన్ని ఉబ్బేలా చేసి, అటు తర్వాత కాయిలింగ్ చేస్తారు. ఇలా పెద్ద రక్తనాళాల దగ్గరున్న ఉబ్బును చిట్లకుండా రక్షిస్తారు. ఇవిగాక... దాదాపు ఏడేళ్ల నుంచి రక్తప్రవాహపు దిశ మళ్లించడానికి 'ఫ్లో డైవర్టర్ స్టెంట్స్' ఉపయోగిస్తున్నారు. వీటితో అన్యురిజమ్‌లోని రక్తపు దిశను మళ్లించి క్రమంగా ఉబ్బు తగ్గిపోయేలా చేస్తారు.

బాధితుల పరిస్థితిని బట్టి చికిత్సా ప్రత్యామ్నాయాలను డాక్టర్లు ఎంచుకుంటారు.



డాక్టర్ పవన్ కుమార్ పెళ్లూరు
కన్సల్టెంట్ న్యూరో సర్జన్

మీనియర్స్ డిసీజ్ అంటే..!

మన లోపలి చెవి (ఇన్నర్ ఇయర్) వినికిడి సామర్థ్యానికీ, నిటారుగా ఉండేందుకు దోహదం చేస్తుంది. ఇక్కడ సమస్య వస్తే వినికిడి శక్తి తగ్గడంతో పాటు, నిటారుగా నిలబడి ఉండే సామర్థ్యం కూడా తగ్గిపోయి ఒళ్లంతా గిర్రున తిరుగుతూ, తూలి కిందికి పడిపోతామేమోనన్న ఫీలింగ్ కలుగుతుంది. అంతేకాదు... ఏదో ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర నిలబడిప్పుడు వినిపించే హోరు లాంటిది చెవిలోంచి వినబడుతుంటుంది. ఇలా వినికిడి తగ్గడం, తూలి కిందపడిపోయేలా బ్యాలెన్స్ కోల్పోవడం, చెవిలోంచి హోరు వినిపించడం వంటి లక్షణాలతో వ్యక్తమయ్యే మీనియర్స్ డిసీజ్‌పై అవగాహన కోసం ఈ కథనం.

మీనియర్స్ డిసీజ్‌ను 'ఇడియోపథిక్ ఎండోలింఫాటిక్ హైడ్రాప్స్' అని కూడా అంటారు. అది ప్రాణాంతకం కాదుగానీ... చికిత్స అందరకపోతే క్రమంగా వినికిడి శక్తి కోల్పోయే అవకాశమూ ఉంది. గతంలో కాస్త అరుదుగా కనిపించే ఈ సమస్య... ఇప్పుడు ఎక్కువగా కనిపిస్తుండటం వైద్యవర్గాల్లో ఆందోళనను కలిగిస్తోంది.


● **వర్టిగో లక్షణాలు :** పిల్లలు గిరగిరా తిరిగీ, తిరిగీ అకస్మాత్తుగా ఆగినప్పుడు బ్యాలెన్స్ కోల్పోయి తూలికింద పడిపోతామేమో అనిపించినట్లుగా లేదా రంగుల రాట్నంపై నుంచి విసిరివేసినట్లుగా అనుభూతి చెందుతూ ఆందోళన పడుతుంటారు. వర్టిగోలో కనిపించే ఇదే లక్షణం మీనియర్‌లోనూ కనిపిస్తుంది.

● **టినైటస్ లక్షణాలు :** ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గరి గుయ్ అనే శబ్దమే కొందరికి చెవుల్లోంచి వినిపిస్తూ, చికాకు కలిగిస్తుంది. టినైటస్‌లోని ఇదే లక్షణం... మీనియర్స్ డిసీజ్‌లోనూ కనిపిస్తుంది.

● **వినికిడి తగ్గడం :** లక్షణాలను నిర్లక్ష్యం చేయడం, చికిత్స తీసుకోకపోవడం వల్ల శాశ్వతంగా వినికిడి కోల్పోయి... పర్మనెంట్ డెఫ్‌నెస్ వచ్చే అవకాశం ఉంది. వినికిడి లోపం అన్నది ఒక్కోసారి పెరుగుతూ ఒక్కోసారి తగ్గుతూ ఉంటుంది. కొన్నిసార్లు ఒకేరోజులోనే ఈ పెరగడం తగ్గడం జరుగుతూ ఉంటుంది. చెవి నిండిపోయినట్లుగా ఉండే ఫీలింగ్ చికాకు కలిగిస్తూ ఉంటుంది.

లక్షణాలు
మీనియర్స్ డిసీజ్‌లో వర్టిగో, టినైటస్, వినికిడిలోపం (డెఫ్‌నెస్) ఈ మూడు లక్షణాలూ కలగలసి ఉంటాయి.

● **నిర్ధారణ పరీక్షలు:** ● బాధితులు చెప్పే లక్షణాలతో ● ఆడియాలజిస్టుల ఆధ్వర్యంలో వినికిడి సామర్థ్యం పరీక్షలు (ఆడియోమెట్రీ టెస్ట్), వెస్టిబ్యులార్ టెస్ట్ బ్యాటరీ పరీక్షలతో పాటు డాక్టర్ల ఆధ్వర్యంలో మెదడు ఎమ్మారై, 'ఎలక్ట్రో కాక్లియోగ్రఫీ', 'ఎలక్ట్రో నిస్టాగ్మోగ్రఫీ' వంటి పరీక్షలు మీనియర్స్ డిసీజ్ నిర్ధారణకు తోడ్పడతాయి.



డాక్టర్ ఈ.సీ. వినయ కుమార్
సీనియర్ ఈఎన్‌టి సర్జన్

చికిత్స : ● వికారం, వాంతుల వంటి లక్షణాలను తగ్గించేందుకు యాంటీ-నాసియా (యాంటీ-ఎమిటిక్) మెడిసిన్స్ ఇస్తారు ● చెవిలోని ఒక రకం ద్రవం పెరగడం వల్ల మీనియర్స్ డిసీజ్ వచ్చే అవకాశం ఉన్నందున దేహంలోని ద్రవాలను బయటకు పంపించేందుకు మూత్రం ఎక్కువగా వచ్చే మందులైన 'డై-యూరెటిక్స్' అనే మందుల్ని వాడతారు ● వర్టిగోలో కనిపించే కళ్లు తిరగడం, పడిపోవడం లాంటి లక్షణాలను తగ్గించేందుకు 'వెస్టిబ్యులార్ రీ-హ్యాబిలిటేషన్' అని పిలిచే ఫిజియోథెరపీ లాంటి చికిత్సలను అందిస్తారు. ఇందులో బాధితులతో కొన్ని రకాల వ్యాయామాలు చేయిస్తారు ● వినికిడి సామర్థ్యం కోల్పోయిన వారిలో... వారు ఏ మేరకు కోల్పోయారో దాన్ని బట్టి హియరింగ్ ఎయిడ్ మెషిన్‌నూ అమర్చవచ్చు. ● పై చికిత్సలేవీ పనిచేయనప్పుడు చాలా అరుదుగా కొందరిలో శస్త్రచికిత్స చేయాల్సి రావచ్చు. ఇందులో 'ఎండోలింఫాటిక్ శాక్' అనే ప్రొసీజర్ ద్వారా చెవిలో అత్యధికంగా స్రవించే ద్రవాన్ని డ్రెయిన్ చేస్తారు ● ఈ మధ్య అందుబాటులోకి వచ్చిన 'ఇంట్రాటింపానిక్ స్టెరాయిడ్ ఇంజెక్షన్స్' థెరపీ కూడా ఉపయోగపడుతుంది.

● **ఇతర పరీక్షలు:** మెదడులో గడ్డలు, కొన్ని రకాల మెదడు సమస్యలు ఉన్నప్పుడూ ఈ లక్షణాలే కనిపిస్తాయి కాబట్టి... 'మీనియర్స్ ప్రోటోకాల్' కూడా చేసి... సమస్య మెదడుకు సంబంధించింది కాదని రూల్ అవుట్ చేసుకుంటారు.

● **నివారణ / వ్యాధి ఉన్నవారికి చెప్పే జాగ్రత్తలు :** ● మీనియర్స్ డిసీజ్ ఉన్నవారిలో కొన్ని రకాల ఆహార నియంత్రణలను సూచిస్తారు. ఇవి కొంతమేరకు నివారణకూ తోడ్పడతాయి ● ఆహారంలో ఉప్పు తగ్గించడం ● చాక్లెట్లు, కెఫిన్ ఎక్కువగా ఉండే కాఫీ, కోలా్డ్రింక్స్ వంటి పానీయాలను పరిమితంగా తీసుకోవడం ● ఆల్కహాల్, పొగ అలవాట్లకు దూరంగా ఉండటం ● చైనా సాల్ట్‌కు దూరంగా ఉండటం.



పెద్దపేగు క్యాన్సర్ నివారణకు...

మెడిటిప్

మారిన ఆహారపు అలవాట్లతో గతంలో పాశ్చాత్య దేశాల్లోనే కనిపించిన పెద్దపేగు క్యాన్సర్ ఇప్పుడు మన దేశంలోనూ ఎక్కువగా కనిపిస్తోంది. చిన్న చిన్న జాగ్రత్తలతోనే దీన్ని నివారించవచ్చు. అవి... ● కొవ్వులు తక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకుంటూ... తాజా ఆకుకూరలను, పండ్లను అందులో భాగం చేయాలి ● మాంసాహారాన్ని పరిమితంగా తీసుకోవడంతో పాటు అందులో కొవ్వు మోతాదులు తక్కువగా ఉండే చికెన్, చేపల వంటి వైట్ మీట్‌ను మాత్రమే తీసుకోవాలి. వేటమాంసం, రెడ్‌మీట్ నుంచి దూరంగా ఉండాలి ● తేలిగ్గా విరేచనమయ్యేందుకు ఆహారంలో పీచు ఎక్కువగా ఉండే చిరుధాన్యాలూ, కాయధాన్యాలకు ప్రాధాన్యమివ్వాలి ● మంచి ఆరోగ్యకరమైన విసర్జక అలవాట్లు కలిగి ఉండాలి. అంటే రోజూ ఒకేవేళకు మల విసర్జనకు వెళ్లడం, అజీర్తి, గ్యాస్ ట్రబుల్ లేకుండా చూసుకోవడం లాంటివి. మలవిసర్జన సాఫీగా జరగాలంటే దేహానికి మంచి కదలికలూ, తగినంత వ్యాయామం ఉండాలి ● పొగ, మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలి. ఈ సూచనలు కేవలం పెద్దపేగు (కోలన్) క్యాన్సర్‌ను మాత్రమేగాక అనేక ఇతర క్యాన్సర్లలతోపాటు మరెన్నో జబ్బులనూ నివారిస్తాయి.